ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త
epaper.vaartha.com WWW.VAARTHA.COM
రాజమహేంద్రవరం fb.com/vaartha
PUBLISHED FROM RAJAHMUNDRY, VIJAYAWADA, HYDERABAD, VISAKHAPATNAM, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, GUNTUR, TADEPALLIGUDEM,SRIKAKULAM
14-2-2023 మంగళవారం సంపుటి : 29 సంచిక : 14, పేజీలు : 12 వెల : 6.50

సిఎం జగన్‌తో ఆస్ట్రేలియా ఎంపిల భేటీ 2లో
మార్చి 13కు రాజ్యసభ వాయిదా 5లో



సోమవారం బెంగళూరులోని యలహంకలో ఏరోఇండియా ఎయిర్ షోను ప్రారంభించి తిలకిస్తున్న ప్రధాని మోడీ. చిత్రంలో గవర్నర్ గెహ్లాట్, సిఎం బొమ్మయి తదితరులు

## ఆసియాలోనే అతిపెద్ద ఎయిర్‌షో

**ఏరో ఇండియా 2023ను ప్రారంభించిన ప్రధాని మోడీ** 2లో

# ఇక 'మా భవిష్యత్తు నువ్వు జగన్'

### మార్చి 18 నుంచి వైఎస్సార్సీ ప్రత్యేక కార్యక్రమం
### పనితీరు మారని ఎమ్మెల్యేలకు మరో అవకాశం
### సరిగ్గా పనిచేయని వారికి సీట్లు ఇవ్వను..
### 'గడపగడపకు' సమీక్షించిన సిఎం జగన్

**విజయవాడ,ఫిబ్రవరి13,ప్రభాతవార్తప్రతినిధి:** ఎంఎల్‌ఏలు పనితీరులో ఎప్పటికప్పుడు మెరుగుదల ఉండాలని ఎపి సిఎం వై.ఎస్.జగన్మోహనరెడ్డి స్పష్టం చేసారు. మార్చి 18 నుంచి నుంచి 'మా భవిష్యత్తు నువ్వు జగన్' పేరిట ప్రత్యేక కార్యక్రమం నిర్వహించాలన్నారు. నియోజకవర్గంలో సంక్షేమ పథకాల అమలు, గడప, గడపకు కార్యక్రమం అంశంలో ఎంఎల్‌ఎల పనితీరుపై తనకు కచ్చితమైన నివేదిక ఉందన్నారు. ఈ విషయంలో పనితీరు సరిగ్గాలేని ప్రజాప్రతినిధులకు వచ్చే ఎన్నికల్లో సీట్లు మళ్లీ ఇవ్వడం కష్టమనే విషయాన్ని గ్రహించాలన్నారు. మనకు పదవు లిచ్చింది, పనిచేయడానికి, ప్రజలు జరగని పనులు గురించి అడిగితే జవాబుదారీతనంతో ఉందాం. వాళ్లు అడిగినవి చేసి పెడదామని సిఎం జగన్ వ్యాఖ్యానించారు.సోమవారం ఆయన ఎంఎల్‌ఏ, ఎంఎల్‌సీ, మంత్రులు. ఇన్‌చార్జీలతో గడప, గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంపై సమీక్షను నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ≫2



సోమవారం 'గడప,గడపకు మన ప్రభుత్వం' కార్యక్రమంలో సిఎం జగన్ దివంగత రాజశేఖరరెడ్డి విగ్రహం వద్ద నివాళిని అర్పిస్తున్న దృశ్యం

### వ్యవసాయ, అనుబంధ రంగాల్లో..
# మహిళలకు కీలక భాగస్వామ్యం

### వారికి జీవనోపాధి, సుస్థిర ఆదాయమే లక్ష్యం: సిఎం జగన్

**విజయవాడ, ఫిబ్రవరి13, ప్రభాతవార్త ప్రతినిధి:** వ్యవసాయంతో అనుబంధ రంగాల్లో గ్రామీణ మహిళలకు కీలక భాగస్వామ్యం కల్పించేందుకు ఏపీ ప్రభుత్వం చర్యలు చేపట్టింది.ఇప్పటికే పాడిపరిశ్రమ,సన్నజీవులు,కోళ్ళపెంపకం వంటి అంశాల్లో స్త్రీలకు ప్రభుత్వం అన్ని రకాలు చేయూతను అందిస్తోంది.ఈ చర్యలతో పాటు వ్యవసాయరంగంలో స్త్రీలకు అండగా నిలవాలనే దిశలో ప్రణాళికయుతంగా చర్యలు చేపట్టాలని అధికారులకు సిఎం వైఎస్ జగన్మోహన రెడ్డి ఆదేశాలు జారీ చేసారు.అనుబంధరంగాల్లోను స్త్రీల భాగస్వామ్యం మరింత వృద్ధి చేసేందుకు ప్రభుత్వం సంపూర్ణ చేయూతను అందిస్తోందని ఏపీ సీఎం వైఎస్ జగనో మ్మహనరెడ్డి తెలిపారు.రైతులకు వ్యవసాయంతో పాటుగా ప్రత్యామ్నయ ఆదాయ వనరులను వృద్ధి చేసుకునేందుకు వీలుగా ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలను అందుబాటులోకి తీసుకుని వస్తుందని ముఖ్య మంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి అన్నారు, సిఎం జగన్ జీవనక్రాంతితో పాటుగా వ్యవసాయరంగంలో అందుబాటులోకి తీసుకుని వచ్చిన వివిధ పథకాల అమలుపై ఎప్పటికప్పుడు విస్తృత స్థాయిలో పర్యవేక్షణ నిర్వహిస్తున్నారు. అధికారులకు ఈ పథకాల అమలుకు సంబంధించి అధికారులకు మార్గదర్శకాలు జారీ చేస్తున్నారు. ప్రతి రైతు ఆర్థికంగా వ్యవసాయంతో పాటు అనుబంధ రంగాలపైన దృష్టిపెట్టాలన్నారు. వారు ఆర్థికంగా నిలద్రొక్కునేందుకు సంక్షేమ పథకాలను అమలు చేయాల్సి వుందన్నారు.ఆ దిశలోఅక్క చెల్లెమ్మలు తక్కువ శ్రమ, తక్కువ పెట్టుబడితో ఆర్థికంగా పరిపుష్టిని సాధించి, జీవనస్థాయిని పెంచు కునేందుకు ప్రభుత్వం వారిని ప్రోత్స హిస్తుందన్నారు.

అందులో భాగంగానే అమూల్ పాలవెల్లువ కార్యక్రమంలో భాగంగా అమూల్‌తో చేసుకున్న ఒప్పందంతో అనుహ్య లాభాలను పాల ఉత్పత్తిదారులు సాధిస్తున్నా రని వివరించారు.పాల ఉత్పత్తి రంగంలోమహిళలు గత ప్రభుత్వ హయంలో కన్నా రెట్టింపు ఆదాయాన్ని సాధిస్తున్నారన్నారు. మహిళలకు వ్యవసాయ అను బంధంగా జీవన క్రాంతి పథకం కింద 45 ఏళ్ల నుంచి 60 ఏళ్ల వారికి లబ్ధికల్పి స్తామన్నారు. మొత్తం మూడు విడతలుగా జీవన పథకాన్ని అమలు చేస్తారు. వ్యవసాయ అనుబంధరంగాలపై గత ప్రభుత్వాలు ఉదాశీనతను ప్రదర్శించా యన్నారు. వాటికి పునర్జీవం కల్పించాలని ప్రభుత్వం ఎన్నడు ఆలోచన చేయలేదన్నారు.తాను ప్రజాసంకల్ప పాదయాత్రం సందర్భంగా ఇచ్చిన ఈ రంగాలకు మంచి చేకూరుస్తామని వాగ్దానం చేసామన్నారు. ఈ రోజు నెరవేర్చా మన్నారు.చిత్తశుద్ధితో పథకాలు చేపడితే ఎలా ఉంటాయన్న అనే అందుకు ఉదా హరణగా మనం సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నామన్నారు. అక్కచెల్లె మ్మలకు తోడుగా నిలవాలన్నదే తమ ప్రభుత్వ ఆశయమన్నారు. వారికి జీవనోపాధి కోసం ఐటీసీ,అమూల్,రిలయెన్స్ ఫీఅండ్‌జీ,హెచ్‌ఎల్‌ఎల్,అల్లానా వంటి సంస్థలతో ఒప్పందం,ఆయా సంస్థల సహకారంతో అక్కచెల్లెమ్మలకు ఆయా వ్యాపారాల్లో తోడ్పాటుకల్పిస్తామన్నారు. ఆ విధంగా వారికి వ్యాపారంలో లాభాలు వచ్చే విధంగా ప్రభుత్వం సహకారమందిస్తోందన్నారు.గొర్రెలు,మేకల యూనిట్లుల్లో నాణ్యమైన జీవాలు రావడానికి వీలుగా ఇద్దరు పశువైద్యులు,సెర్ప్ అధికారులు,బ్యాంకు అధికారులతో కమిటీని ఏర్పాటు చేసామన్నారు.అవి లబ్దిదారులకు అడుగడుగునా తోడుగా నిలుస్తాయన్నారు,వారికి ధృవీకరణ తరువాతే వాటి కొనుగోలుకు అవకాశం కల్పిస్తామన్నారు. గ్రామాల్లో రైతు భరోసా కేంద్రాల ద్వారా జగనన్న జీవక్రాంతి,చేయూత,ఆసరా పథకాల ద్వారా అవసరమైన సేవలు అందిస్తామన్నారు,కీలకంగా పశువులు,జీవాలకు టీకాలు వేయండ,ఇతర వేటర్నరీ సర్వీసులు ఆర్బీకెల పరిధిలో చేస్తామన్నారు. రైతులకు మాదిరిగా పశువులకు పశు కిసాన్ క్రెడిట్ కార్డులు ఇస్తామన్నారు. వైఎస్సాఆర్ సన్నజీవుల నష్ట పరిహారం (ఇన్సు రెన్స్)ను ఆర్బీకెల పరిధిలోకి తీసుకుని వస్తు న్నామన్నారు.రాష్ట్రంలో మేకలు,గొర్రెలు పెంపకందారులకు అల్లానా గ్రూపు అందుబాటులో ఉంటుందన్నారు. వ్యవసాయ అనుబంధరంగా మరింత సృజనాత్మకతను సాదించే దిశలో మహిళలరు శిక్షణ అందిస్తామన్నారు. వ్యవసాయంతో పాటుగా మేకలు,పశువులు,కోళ్ళు. చేపల సాగు వంటివి చేపడితే రైతు కుటు ంబాలకు అండగా ఉంటుందన్నారు. కరువు,కాటకాలు వచి ్చనా అవి ఆదుకుంటాయన్నారు.

# 'సుప్రీం' కొత్త జడ్జిల ప్రమాణం



జస్టిస్ రాజేశ్‌బిందాల్, జస్టిస్ అరవింద్‌కుమార్

**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 13:** సుప్రీంకోర్టు న్యాయమూర్తులుగా నియమితులైన జస్టిస్ రాజేశ్ బిందాల్, జస్టిస్ అరవింద్‌కుమార్‌ల చేత సోమవారం ఉదయం భారత ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ డివై చంద్రచూడ్ ప్రమాణస్వీకారం చేయించారు. ఇప్పటివరకూ అలహాబాద్ హైకోర్టు చీఫ్ జస్టిస్‌గా ఉన్న జస్టిస్ రాజేశ్ బిందాల్, గుజరాత్ హైకోర్టు చీఫ్‌జస్టిస్‌గా ఉన్న జస్టిస్ అరవింద్‌కుమార్ సుప్రీంకోర్టు న్యాయమూర్తులుగా పదోన్నతి పొందారు.

కొత్తగా ఇద్దరు న్యాయమూర్తుల పదోన్నతితో సిజెఐతో కలిపి సుప్రీంకోర్టులో 34 మంది జడ్జీల నియామకం పూర్తయింది. ఈ ఇద్దరు న్యాయమూర్తుల పేర్లను సుప్రీంకోర్టు కొలీజియం జనవరి 31న ప్రతిపాదించగా, కేంద్ర న్యాయశాఖ క్లియరెన్స్ ఇవ్వడంతో రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ఆమోద ముద్ర వేశారు. 1961, ఏప్రిల్ 16న జన్మించిన బిందాల్ మూడేళ్ల 2 నెలలపాటు ఆ పదవిలో కొనసాగనున్నారు. 1962, జులై 14న జన్మించిన జస్టిస్ కుమార్ నాలుగేళ్ల 5 నెలలపాటు ఆ పదవిలో కొనసాగనున్నారు. సుప్రీంకోర్టు జడ్జిల పదవీ విరమణ వయసు 65 యేళ్లన్నది గమనార్హం.




## 17న కృష్ణాబోర్డు త్రిసభ్య కమిటీ భేటీ

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి,హైదరాబాద్, ఫిబ్రవరి13:** యాసంగి సీజన్‌లో ప్రాజెక్టుల కింద ఆయకట్టుకు సాగునీటి అవసరాలపై చర్చించి నీటి వాటాలను నిర్ణయించేందుకు ఈనెల 17న కృష్ణా నదీ యాజమాన్య బోర్డు త్రిసభ్య కమిటీ సమావేశం నిర్వహించనున్నారు. తెలంగాణ, ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రాలకు చెందిన ఈఎన్సీలతో పాటు కృష్ణా బోర్డు సభ్య కార్యదర్శి పాల్గొనే ఈ సమావేశం జలసౌధ బోర్డు కార్యాలయంలో జరగనుంది. ఈ నీటి సంవత్సరం కృష్ణా నదీ జలాల్లో తెలుగు రాష్ట్రాలు ఎంత నీటిని వినియోగించుకున్నదీ చర్చించి లెక్క తేల్చుటంతో పాటు రెండు రాష్ట్రాలకు ఆ నీటిని మినహాయించి ప్రస్తుతం శ్రీశైలం నాగార్జున సాగర్ రిజర్వాయర్‌లో ఉన్న నీటి లభ్యతను దృష్టిలో ఉంచుకుని రెండు రాష్ట్రాల అవసరాల మేరకు నీటి కోటాలపై నిర్ణయం తీసుకోనున్నారు. అంతేగాక వేసవిలో తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల తాగునీటి అవసరాలను కూడా చర్చించుకున్నారు.బోర్డు సభ్య కార్యదర్శి డి.ఎం రాయిపురే అధ్యక్షతన జరిగే ఈ సమావేశానికి రెండు రాష్ట్రాల ఈఎన్సీలు హాజరు కావాలని ఈ మేరకు బోర్డు కార్యాలయం సమాచారం అందజేసింది.



గవర్నర్ బిశ్వభూషణ్‌తో సిఎం జగన్

## రాజ్యాంగానికి వన్నె తెచ్చిన గవర్నర్ బిశ్వభూషణ్

### ఆయనతో మర్యాదపూర్వకంగా సిఎం జగన్ భేటీ

**విజయవాడ,ఫిబ్రవరి13,ప్రభాతవార్తప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్ సంపూర్ణంగా సర్వతోముఖాభివృద్ధి చెందాలన్న లక్ష్యానికి గవర్నర్ బిశ్వభూణ్ చక్కని మార్గదర్శనం చేసారని సిఎం జగన్మోహనరెడ్డి అన్నారు.ఛతీస్‌గఢ్‌కు బదిలీపై వెళ్లనున్న గవర్నర్ బిశ్వభూణ్ హరిచందన్,ఆయన సతీమణ సుప్రవ దంపతులను సిఎం జగన్ తనశ్రీమతి భారతీతో కలసి సోమవారం మర్యాదపూర్వకంగా కలుసు ≫2



హతురాలి తల్లిని పరామర్శిస్తున్న వాసిరెడ్డి పద్మ

## తాడేపల్లిలో అంధయువతి దారుణ హత్య

### గంజాయి మత్తులో ఈ దుశ్చర్యకు పాల్పడిన నిందితుడు

### హతురాలి కుటుంబానికి అండగా ఉంటామన్న మహిళా కమిషన్ చైర్‌పర్సన్ పద్మ

**విజయవాడ, ఫిబ్రవరి13, ప్రభాతవార్తప్రతినిధి:** తాడేపల్లిలోని ఎన్టీఆర్ కట్ట ప్రాంతంలో సోమవారం ఓ అంధయువతి దారుణ హత్యకు గురైంది.అదే గ్రామానికి చెందిన ఒక యువకుడు ఆమెను గంజాయి మత్తులో కత్తితోదాడి చేసి చంపినట్లు సమాచారం.ఈ ఘటనలో నిందితునిపై కఠిన చర్యలు తీసుకుంటామని, హతురాలి కుటుంబాన్ని ఆదుకుంటామని ఎపి ≫2

### భక్త కన్నప్ప ధ్వజారోహణంతో శివయ్య బ్రహ్మోత్సవాలకు శ్రీకారం 3లో



ఆదివారం ఢిల్లీ-ముంబయి ఎక్స్‌ప్రెస్ హైవేను ప్రారంభిస్తున్న ప్రధాని మోడీ. చిత్రంలో కేంద్రమంత్రి గడ్కరీ ప్రభృతులు

# తెలంగాణ సభ నిరవధిక వాయిదా

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, ఫిబ్రవరి12:** తెలంగాణ శాసనసభ సమావేశాలు ముగిశాయి. ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖరరావు ప్రసంగం అనంతరం సభను స్పీకర్ పోచారం శ్రీనివా స్‌రెడ్డి నిరవధికంగా వాయిదా వేశారు. మొత్తం 56.25 గంటల పాటు బడ్జెట్ సమావేశాలు కొనసాగాయి. ఈనెల 3న తెలంగాణ బడ్జెట్ సమావేశాలు గవర్నర్ ప్రసంగంతో మొదలయ్యాయి. 2నెల 6న ఆర్థిక శాఖ మంత్రి హరీశ్‌రావు అసెంబ్లీలో బడ్జెట్‌ను ప్రవే శపెట్టారు. ఆ తర్వాత గవర్నర్ ప్రసంగంపై ధన్యవాద తీర్మానంపై సభ చర్చించింది. అలా గే పలు బిల్లు, తీర్మానాలపై చర్చ సాగింది. సమావేశాలు చివరి రోజైన ఆదివారం ఆర్థిక మంత్రి హరీశ్‌రావు ద్రవ్య వినిమయ బిల్లును ప్రవేశపెట్టారు. అలాగే ప్రశ్నోత్తరాల్లో భాగంగా బస్తీ దవాఖానాలు, గురుకులాలు, హరిత వనాలు, పునరుత్పాదక ఇంధన వనరులు, సమీకృత వ్యవసాయ మార్కెట్లు, పంట రుణాల మాఫీ, అక్షరాస్యత తదితర అంశాలపై సమా ధానాలు ఇచ్చారు. చివరగా ద్రవ్య వినిమయ బిల్లుపై చర్చ అనంతరం సిఎం కెసిఆర్ సమా ధానం ఇచ్చారు. అనంతరం శాసనసభను నిరవధకంగా వాయిదా వేస్తున్నట్లు స్పీకర్ పోచారం ప్రకటించారు.

# సొంతింటి కల నెరవేరేనా?

≫న్నారు. టిటిడిలో తిరుమల, తిరుపతితోబాటు స్థానికంగా పలు ఆలయాల్లో, విద్యాసంస్థల్లో పనిచేస్తున్న ఉద్యోగులు మూడు దశాబ్దాలుగా ఇళ్ళస్థలాల కోసం వేయికళ్ళతో ఎదురుచూస్తున్నారు. గతంలో పదేళ్ల క్రిందట ఉద్యోగులకు ఇళ్ల స్థలాల కోసం ఎస్వీపూర్‌హోమ్, ఎస్వీ డైరీ ఫామ్, బ్రాహ్మణపట్టు, ఎస్‌జిఎస్ కళాశాలవద్ద, వినాయక నగర్ క్వార్టర్స్ ప్రాంతాల్లో అపార్టుమెంట్‌ల నిర్మాణానికి 3,500మంది ఉద్యోగులకు అవకాశం కల్పించేలా కార్యాచరణ రూపొందించారు. కానీ ఈ స్థలాలపై కొందరు సుప్రీంకోర్టువరకు వెళ్లడంతో ఎక్కడివేసిన గొంగళి అక్కడే ఉంది. ఇంత జరిగినా ఈ స్థలాలు కేటాయింపుపై కూడా టిటిడి ఉద్యోగులు చర్చించుకుంటున్నారు. మొత్తంమీద స్థలాలు చదును చేసి ప్లాటింగ్ కేటాయిస్తే తప్ప ఈఏడాదిలోఅయినా సొంతింటి కల సాకారమవుతుందో లేదోననే నిరాశతో ఉద్యోగులు మథనపడుతున్నారు.

# ఉపాధి కల్పనకు ప్రత్యేక ప్రణాళిక

≫ కల్పించినట్లు సిఎం స్పష్టం చేసారు. ఎస్సీ నిరుద్యోగులకు బ్యాంకింగ్ ఉద్యోగాల కోసం తిరపతి, సివిల్ సర్వీస్‌లకు వెళ్లే వారి కోసం విశాఖలో, గ్రూప్-1, గ్రూప్-2 ఉద్యోగాల కోసం విజయవాడలోను శిక్షణ ఇస్తున్నట్లు వివరించారు. ప్రభుత్వం ఎస్సీ, ఎస్టీ వర్గాలకు అందిస్తున్న సహకారానికి సంబంధించిన ప్రతి దళిత, ఆదివాసీ లబ్ధిదారునికి తెలియచేయాలన్న సిఎం ఆదేశాలుకు అనుగుణంగా ప్రభుత్వం చర్యలు చేపడుతుంది. ఎస్సీ. ఎస్టీల సంక్షేమంతో పాటుగా వారికి వర్తించాలని అన్నిహక్కులను ఇందుకు అనుగుణంగా సిఎం జగన్మోహనరెడ్డి కీలకాదేశాలను అధికార యంత్రాంగానికి ఇచ్చారు.

ఈ అంశానికి సంబంధించి సిఎం జగన్మోహనరెడ్డి అధికారుల పలు మార్గదర్శకాలు ఇవ్వడంతో పాటుగా ఎస్సీ, ఎస్టీ వర్గాల ప్రయోజనాలపై దృష్టి పెట్టాలని ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి అధికారులకు నిర్దేశించారు. వారి హక్కులను కాలరాయడానికి ప్రయత్నించే అరాచకశక్తులను అత్యంత కఠినంగా అణచివేస్తామని స్పష్టం చేసారు. దళిత, ఆదివాసీ వర్గాలకు వ్యతిరేకంగా నేరాలకు పాల్పడే వారు ఎవ్వరైప్పటికి ఉపేక్షించేది లేదని తెల్చిచెప్పారు. ఎస్టీ, ఎస్సీ చట్టానికి సంబంధించి రాష్ట్ర చరిత్రలో తొలిసారిగా పోలీసుశాఖ కఠిన నిర్ణయాలు తీసుకుందన్నారు. తప్పుచేసిన వారు తమ వారైనా సరే. సంబంధిత పోలీసు అధికారులపై ఆ శాఖ అత్యంత కఠినంగా చర్యలు తీసుకుందన్నారు. అణగారిన వర్గాలు పోలీసులు దగ్గరయ్యే విధంగా చర్యలు తీసుకుంటున్నామన్నారు. అధికారులతో కమిటీ సభ్యులు సమావేశమై. వీటిపై మరోసారి చర్చించాలన్నారు. ప్రత్యేక కోర్టులపైనా, ప్రత్యేకంగా న్యాయవాదుల నియామకంపైనా, బాధితులకు అందాల్సిన సహాయంపైన దృష్టి పెట్టాలన్నారు. హోంమంత్రి, పట్టణాభివృద్ధి, ఉపముఖ్య మంత్రులు, ఇతర మంత్రి పదవులను ఎస్సీ. ఎస్టీ వర్గాలకు చెందిన వారన్నారు. అణగారిన వర్గాలకు అన్యాయం జరుగకూడదనే ఉద్దేశంతోనే, వారికి కంపర్ట్ అవ్వడానికి ఈ నిర్ణయం తీసుకున్నామన్నారు. ఎస్సీఎస్టీ అత్యాచారం. హత్యకు గురైన వారి కుటుంబాలకు ప్రభుత్వ ఉదో్యగం కల్పిస్తున్నామన్నారు. ఎస్సీ. ఎస్టీలపై వేధింపుల నిరోధక చట్టం అమలుపై రాష్ట్ర స్థాయి(స్టేట్‌లెవల్) హైపవర్ విజిలెన్స్, మానిటరింగ్ కమిటీ సమావేశాల నిర్దేశిత వ్యవధిని పెట్టుకుని నిర్వహించాల్సి వుందన్నారు. ఈ సమావేశాల నిర్ణయాలు కచ్చితంగా అమలు చేయాలన్నారు. ఎస్సీలకు, ఎస్టీలకు అన్యాయం జరుగుతుంటే చూస్తూ ఉరుకునే స్థితిలో ప్రభుత్వం లేదన్నారు. కింది వర్గాలపట్ల గత ప్రభుత్వం చులకనగా వ్యవహరించిందన్నారు. తమ ప్రభుత్వం బలహీన, బడుగు వర్గాలను ఎవ్వరెన్ని అడ్డంకులు సృష్టించిన ఆదుకుంటుందన్నారు.

వారి పట్ల ఎవ్వరైనా నిర్లక్ష్యంగా వ్యవహరించిన సహించమన్నారు. చట్టానికి ఎవ్వరు అతీతులు కారనే దృక్పథానికి అనుగుణంగా నియమ, నిబంధనలను ప్రకారం చర్యలు తీసుకుంటున్నారన్నారు. ఎస్సీలపై హద్దులు మీరి ప్రవర్తించడమే కాకుండా నిర్లక్ష్యంగా వ్యవహరించిన ఎస్సై, సీఐలపై తీవ్రస్థాయిలో చర్యలు తీసుకున్నామన్నారు. వేధింపులకు గురైన కేసుల్లో బాధితులకు ఆర్థిక సహాయాన్ని ఎప్పటికప్పుడు అందిస్తున్నామన్నారు. గత ప్రభుత్వాలు ఎస్సీ, ఎస్టీల ఆత్మగౌరవానికి భంగం కలిగించేరీతిలో వ్యవహరించాయన్నారు, వారి కనీస హక్కులకు భంగం కలుగుతున్నా, నిమ్మకు నీరెత్తిన రీతిలో వ్యవహరించాయన్నారు.

ఎస్సీ, ఎస్టీ చట్టం అమలుపై క్రమం తప్పకుండా సమీక్ష జరుగాల్సి వుండగా 2013 తరువాత కాలంలో రాష్ట్రంలో ఎస్సీ, ఎస్టీల అభ్యున్నతి, వారి హక్కులకు సంబంధించి ఎస్సీ, ఎస్టీలపై వేధింపుల నిరోధక చట్టం అమలుపై రాష్ట్ర స్థాయి (స్టేట్‌లెవల్) హైపవర్ విజిలెన్స్, మానిటరింగ్ కమిటీ సమావేశం జరగని విషయాన్ని ప్రస్తావిస్తూ మన ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత ఈ సమావేశాన్ని నిర్వహించామన్నారు. గత ప్రభుత్వం చట్టం అమలులో గత ప్రభుత్వం దృష్టి పెట్టకపోగా, అత్యంత దుర్మార్గంగా వ్యవహరించిందన్నారు. ఉన్నత స్థాయిలో ఎన్నడు ఎస్సీ, ఎస్టీల సంక్షేమంపైన దృష్టి పెట్టలేదన్నారు. ఎస్టీ, ఎస్సీ వర్గాల హక్కుల పరిరక్షణ కోసం ప్రభుత్వం పూర్తి స్థాయి కార్యచరణ చేపట్టింది. ఎస్సీ, ఎస్టీ వర్గాలకు పూర్తి స్థాయి జీవన భద్రత కోసం అన్ని విధాలుగా చర్యలు చేపడుతుంది. వారికి సామాజిక భద్రత, విద్య, ఉపాధుల కల్పనలో ప్రణాళికాబద్ధంగా చర్యలు చేపట్టింది. ఇదే సందర్భంలో దళితుల సంక్షేమానికి రూ. 40వేల కోట్లను ప్రభుత్వం కేటాయించింది. మన ప్రభుత్వం ఆ శోచనీయ పరిస్థితులు లేకుండా తీసుకుంటున్న చర్యలు మంచి ఫలితాలను ఇచ్చిందన్నారు. ఇప్పుడు మనం ప్రత్యేక దృష్టి పెడుతున్నామన్నారు. మనం ప్రతి ఏటా తప్పని సరిగా హైపవర్, విజిలెన్స్, మానిటరింగ్ సమావేశాన్ని నిర్వహిస్తామన్నారు. ఆ విధంగా మనం ప్రతి ఏటా పరిస్థితులను సమీక్షించు కుందామన్నారు. ఎస్సీఎస్టీ వర్గాల సంక్షేమ విషయంతో పాటుగా వారికి ఉపాధి కల్పన అవకాశాలను మెరుగుపర్చే దిశలో ప్రభుత్వం కార్యచరణను అమలు చేస్తుంది.



ఆదివారం బెంగళూరులో ఏరో ఇండియా కాన్ఫరెన్స్‌లో పాల్గొన్న రక్షణ మంత్రి రాజ్‌నాథ్

# కొత్త గవర్నర్‌గా జస్టిస్ అబ్దుల్ నజీర్

≫ దాదాపు మూడున్నర ఏళ్లపాటు ఏపీ గవర్నర్‌గా వ్యవహరించి, ప్రజల మన్ననలను అందుకున్నారు. కేంద్రం వీరితో పాటుగా మహారాష్ట్రకు రమేష్‌బైస్, హిమాచల్‌ప్రదేశ్‌కు శివ ప్రతాప్ శుక్లా, అరుణాచల్‌ప్రదేశ్‌కు లెఫ్టినెంట్ జనరల్ కైవల్య త్రివిక్రమ్ పర్నాయక్, సిక్కింకు లక్ష్మణ్ ప్రసాద్ ఆచార్య, జార్ఖండ్‌కు సీపీ రాధాకృష్ణన్, అసోంకు గులాబ్‌చంద్ కటారియా, మణిపూర్‌కు అనుసూయ, నాగాలాండ్‌కు గణేశన్, మేఘాలయకు ఫాగు చౌహన్, బీహార్‌కు రాజేంద్ర విశ్వనాథ్, లద్దాఖ్ లెఫ్టినెంట్ గవర్నర్‌గా బీడీ మిశ్రా నియమితులయ్యారు. ఎపి నూతన గవర్నర్‌గా నియమితులైన జస్టిస్ అబ్దుల్ నజీర్‌ను సిఎం జగన్ అభినందించారు. ఆయన నియామకాన్ని స్వాగతించారు. రాష్ట్రంలో సర్వసమగ్రతాభివృద్ధికి జస్టిస్ నజీర్ సహకారంతో ముందుడుగులు వేస్తామన్నారు.

**బిశ్వభూషణ్‌కు సిఎం జగన్ అభినందనలు**

బిశ్వభూషణ్ హరిచందన్ చత్తీస్‌గడ్ గవర్నర్‌గా నియమితులైన సందర్భంగా ఆయనను సిఎం జగన్ అభినందించారు. తమ ప్రభుత్వం సంక్షేమాభివృద్ధి కార్యక్రమాల అమలులో సత్ఫలితాలను సాధించడంలో బిశ్వభూషణ్ హరిచందన్ అందించిన సహకారం మరువలేనిదన్నారు. ఆయన చేయూతతోనే ప్రతి కార్యక్రమాన్ని ఫలవంతంగా నిర్వహించామన్నారు. ఏ కార్యక్రమం అమలు విషయంలోనైనా ఆయన క్షుణంగా అవగాహన చేసుకుని చక్కటి మార్గదర్శనం చేసారన్నారు. గవర్నర్‌గా బిశ్వభూషణ్ హరిచందన్ అనితర సాధ్యమైన రీతిలో బాధ్యతలను నిర్వహించారన్నారు. ఆయన బదలీ అనుహ్యామైందన్నారు. ఆయన సహకారం ఎన్నటికి మరువలేమని స్పష్టం చేసారు. సామాన్యులకు సైతం అందుబాటులో ఉండే గవర్నర్‌గా ఆయన గుర్తింపు పొందారు. రాష్ట్ర ప్రభుత్వం అత్యంత సఖ్యంగా ఉంటూ, పలు సంక్షేమ కార్యక్రమాల అమలును స్వయంగా పర్యవేక్షించారు. రెడ్ క్రాస్ తదితర స్వచ్ఛంధ సంఘాలకు స్ఫూర్తిదాయకంగా నిలిచారు. పర్యావరణ పరిరక్షణాంశాల్లో కీలకంగా వ్యవహరించారు. స్వతహా రచయిత అయిన బిశ్వభూషణ్ హరిచందన్ సాహిత్యకారులను ప్రోత్సహించారు. సాహిత్యంలో అకాడమీ పురస్కారాన్ని అందుకున్న ఆయన ఒడిశాలో రచించిన స్వాతంత్ర సంగ్రామ నేపథ్య రూపకాన్ని ఆంధ్రాలోను ప్రదర్శించారు. ముఖ్యమంత్రి జగన్, గవర్నర్ బిశ్వభూషణ్‌ల నడుమ తండ్రి కొడుకులా అన్నట్లుగా సంబంధ బంధావ్యాలు కొనసాగాయి.

# ఆయన రూటే సెపరేటు!

≫ షికారు చేసినట్టు వచ్చిన ఆరోపణలపై మాత్రం ఉన్నతాధికారులు సీరియస్‌గా ఉన్నట్లు తెలుస్తోంది. అసలు గంజాయి కేసులో స్వాధీనం చేసుకున్న కారులో అనకాపల్లి డిఎస్పీ సునీల్ కుటుంబంతో షికార్లు చేయడం మరో కేసులోని వాహనం నెంబర్‌ను షికారు చేసిన కారుకు ఉపయోగించారని వెల్లువెత్తుతున్న ఆరోపణల్లో వాస్తం ఎంత ఉందని ఉన్నతాధికారులు ఇప్పటికే విచారణ జరుపుతున్నట్లు తెలుస్తుంది. దీనిపై అనకాపల్లి ఎస్పీ గౌతమి శాలిని ప్రభాతవార్త వివరణ అడిగేందుకు ఫోన్లో ప్రయత్నించగా స్పందించలేదు.

**తీగ లాగండి... డొంక కదులుతుంది...**

గంజాయి కేసులో దొరికిన షిఫ్ట్ డిజైర్ ఎపి 31 బిఎన్ 1116 నెంబర్ గల కారులో డిఎస్పీ సునీల్ షికార్లు చేయడం సోషల్ మీడియాలో వైరల్ అయ్యింది. అదే విధంగా కొన్ని రోజుల క్రితం విశాఖ బీచ్ రోడ్లో ఓ బైకును ఢీకొని పరారైనట్లు తెలుస్తుంది. ఈ విధంగా చెప్పుకుంటూ పోతే అనకాపల్లి డిఎస్పీ సునీల్‌పై అన్నీ ఇన్నీ ఆరోపణలు కావు. తీగ లాగితే డొంక కదులుతుందని, పూర్తిస్థాయిలో విచారణ జరిపితే అయ్యగారి వ్యవహారం బయట పడుతుందనే అభిప్రాయాలు సర్వత్రా వ్యక్తం అవుతున్నాయి. ఓ వైపు సివిల్ సెటిల్‌మెంట్స్ మరోవైపు సిఐలకు, ఎస్సైలకు పెట్టి ఇండెంట్స్, అక్రమ కేసులు బనాయిస్తానంటూ బెదిరింపులు తదితర ఆరోపణలపై డీజీపీ విచారణ జరిపితే అన్నీ బయటకు వస్తాయనే అభిప్రాయాలు వ్యక్తం అవుతున్నాయి.

**SINGAM KUIL BLUE SUNDAY**
**DrawDate on:12/02/23**

| DAY - SINGAM SERIES Dr No:173 | DAY - KUIL SERIES Dr No:173 |
|---|---|
| 1st Prize Rs.100000/- 339261 | 1st Prize Rs.100000/- 485293 |
| 2nd Prize Rs.7000/- 23340 | 2nd Prize Rs.7000/- 24679 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 02134 02338 31225 34650 45021 | 15098 16830 36795 43706 46318 |
| 53649 53951 56479 85152 95990 | 52253 55432 58318 61583 76571 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 0936 1014 3505 6163 7149 7434 8145 | 0174 0574 3046 3132 3297 3433 4491 |
| 8641 9235 9628 | 4820 6268 9315 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 0417 0724 0738 3599 4129 5055 6358 | 0377 1850 2647 3886 4477 6851 7201 |
| 6481 7391 9571 | 8259 8820 9532 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0123 2221 3671 5387 7009 8089 9094 | 0125 1922 4073 5299 6977 8272 9407 |
| 0162 2423 3997 5455 7027 8093 9120 | 0253 2101 4201 5300 7203 8360 9600 |
| 0278 2439 4040 5559 7063 8127 9274 | 0483 2172 4213 5448 7274 8384 9707 |
| 0561 2479 4041 5814 7102 8264 9280 | 0489 2312 4350 5458 7276 8406 9710 |
| 0843 2512 4068 5896 7179 8271 9407 | 0641 2533 4373 5491 7307 8448 9743 |
| 0902 2536 4077 6001 7201 8272 9484 | 0923 2606 4450 5815 7484 8561 9849 |
| 0933 2547 4280 6085 7227 8273 9634 | 1053 2620 4595 5860 7485 8602 9864 |
| 1036 2613 4441 6196 7585 8384 9689 | 1081 2925 4606 5904 7756 8697 9881 |
| 1233 2717 4567 6433 7586 8415 9759 | 1199 3044 4663 5996 7816 8749 9913 |
| 1303 2865 4705 6440 7788 8505 9975 | 1312 3307 4731 6000 7895 8801 9927 |
| 1484 2896 4796 6458 7812 8614 | 1376 3336 4755 6086 7937 8890 |
| 1653 3012 5039 6469 7825 8682 | 1415 3352 4909 6122 8061 8905 |
| 2027 3327 5120 6580 7958 8791 | 1422 3512 5076 6330 8076 8974 |
| 2064 3610 5230 6815 8009 8932 | 1472 3799 5089 6479 8212 9344 |
| 2148 3612 5363 6871 8073 9062 | 1905 3976 5281 6698 8251 9362 |

**ROSA DEAR SILVER SUNDAY**
**DrawDate on:12/02/23**

| DAY - ROSA SERIES Dr No:173 | DAY - DEAR SERIES Dr No:173 |
|---|---|
| 1st Prize Rs.100000/- 235385 | 1st Prize Rs.100000/- 553727 |
| 2nd Prize Rs.7000/- 91058 | 2nd Prize Rs.7000/- 19835 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 03828 09512 10633 35379 56089 | 02835 37020 38639 39128 42667 |
| 56868 57062 61414 68641 89501 | 45864 75329 85781 90939 93814 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 1256 5188 5468 5633 6116 6469 7550 | 0011 0768 1821 1870 4044 4167 5814 |
| 7680 7854 9253 | 6408 6910 9797 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 0724 1209 1827 1978 2364 4492 5956 | 0084 0114 2420 4711 6503 7375 7716 |
| 7728 8843 9330 | 8998 9333 9405 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0150 2105 4149 5699 7476 8190 9254 | 0014 1264 2842 4204 6374 7384 8808 |
| 0174 2241 4239 5862 7494 8211 9299 | 0088 1480 2890 4206 6462 7606 9146 |
| 0389 2309 4326 6130 7518 8287 9462 | 0147 1496 2919 4286 6475 7769 9195 |
| 0480 2658 4483 6226 7578 8399 9491 | 0211 1627 2927 4354 6511 7996 9296 |
| 0507 2793 4532 6378 7635 8511 9611 | 0304 1867 3032 4756 6526 8009 9376 |
| 0722 2972 4551 6398 7637 8645 9630 | 0570 1882 3058 4892 6580 8081 9428 |
| 0832 3355 4699 6416 7659 8714 9775 | 0640 1973 3309 4914 6603 8190 9505 |
| 1085 3493 4705 6480 7666 8796 9880 | 0682 1978 3404 4992 6627 8231 9547 |
| 1253 3523 4707 6687 7670 8882 9887 | 0716 2013 3465 5053 6782 8298 9649 |
| 1449 3558 4754 6902 7804 8911 9971 | 0845 2014 3703 5154 6861 8331 9690 |
| 1497 3599 4816 7018 7993 8965 | 0966 2046 3811 5269 6923 8400 |
| 1555 3818 4925 7086 7999 9060 | 1053 2203 3840 5390 6988 8438 |
| 1658 3864 5053 7127 8015 9087 | 1054 2516 3969 5690 7063 8499 |
| 1958 3923 5597 7200 8176 9134 | 1080 2660 4116 5765 7074 8670 |
| 2101 3995 5643 7292 8184 9166 | 1151 2706 4139 6153 7358 8733 |

**THANGAM VAIRAM EFFORT SUNDAY**
**DrawDate on:12/02/23**

| DAY - THANGAM SERIES Dr No:173 | DAY - VAIRAM SERIES Dr No:32 |
|---|---|
| 1st Prize Rs.100000/- 581239 | 1st Prize Rs.50000/- 824176 |
| 2nd Prize Rs.7000/- 36622 | 2nd Prize Rs.7000/- 66294 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 28889 37667 41387 45771 48054 | 00099 14267 17721 31893 33086 |
| 49133 54829 57623 64339 88191 | 33198 37707 45860 82438 99107 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 1333 2703 3092 3758 4419 6380 6405 | 2887 3718 4388 5198 5320 7679 8759 |
| 6664 7560 7679 | 8856 9058 9833 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 1817 2756 3207 4643 4657 4926 5385 | 0732 2128 2373 3747 3797 3859 4151 |
| 7192 7438 9691 | 5048 9482 9532 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0072 1449 2997 4689 5898 7735 9022 | 0193 2184 3659 5519 6507 7736 9150 |
| 0124 1528 3006 4814 5927 7897 9105 | 0231 2202 3828 5532 6531 8054 9199 |
| 0205 1661 3008 4894 6113 7917 9118 | 0273 2288 3853 5568 6534 8172 9242 |
| 0308 1696 3071 4931 6207 7941 9219 | 0407 2351 3877 5658 6600 8267 9279 |
| 0369 1750 3077 5194 6353 7980 9761 | 0412 2402 4140 5834 6648 8376 9347 |
| 0371 1755 3189 5220 6356 8046 9875 | 0694 2460 4236 5856 6659 8391 9647 |
| 0683 1801 3261 5274 6462 8085 9890 | 0820 2466 4306 5924 6927 8618 9688 |
| 0745 1883 3362 5311 6510 8229 9922 | 0874 2501 4498 5940 6960 8668 9859 |
| 0844 2001 3381 5354 6760 8237 9969 | 1259 2573 4588 6058 7087 8673 9933 |
| 1001 2018 3748 5371 6874 8249 9987 | 1284 2690 4591 6096 7137 8744 9938 |
| 1251 2375 3988 5505 6896 8265 | 1434 2753 4675 6106 7187 8785 |
| 1314 2517 4072 5509 7040 8308 | 1504 2831 4755 6281 7327 8794 |
| 1337 2547 4111 5659 7134 8465 | 1679 3131 4952 6474 7329 8796 |
| 1413 2743 4520 5666 7271 8699 | 1847 3381 5232 6482 7553 8857 |
| 1424 2811 4615 5813 7506 8816 | 2050 3383 5361 6491 7554 8997 |

**NALLANERAM MANI EFFORT SUNDAY**
**DrawDate on:12/02/23**

| DAY - NALLANERAM SERIES Dr No:173 | DAY - MANI SERIES Dr No:32 |
|---|---|
| 1st Prize Rs.50000/- 935166 | 1st Prize Rs.50000/- 155765 |
| 2nd Prize Rs.7000/- 50370 | 2nd Prize Rs.7000/- 55276 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 03269 27116 34140 50800 58395 | 07519 09790 11192 20605 24664 |
| 58449 79348 83546 91258 97676 | 27581 32037 56523 85725 92703 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 1250 1324 1524 2058 3666 3970 5167 | 0967 1292 3806 4395 4426 5299 6359 |
| 6450 6542 9060 | 7047 7530 8575 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 0591 1210 2287 2377 2470 4290 7344 | 1959 3028 3205 3603 4614 5717 7037 |
| 7818 8533 8556 | 7551 8085 9479 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0218 1423 3096 4253 5969 7034 8398 | 0100 1480 2584 4010 5202 7042 8730 |
| 0247 1549 3185 4354 6089 7105 8415 | 0202 1539 2596 4021 5534 7178 8770 |
| 0251 1598 3223 4578 6189 7183 8622 | 0294 1556 2598 4097 5537 7185 8833 |
| 0369 1703 3239 4674 6275 7243 8665 | 0339 1598 2668 4214 5565 7192 8879 |
| 0407 1741 3264 4736 6505 7397 8684 | 0646 1649 2753 4343 5752 7304 8947 |
| 0428 1761 3272 4851 6548 7701 8921 | 0708 1707 2781 4457 5944 7484 9206 |
| 0506 1914 3378 4915 6624 7745 8954 | 0713 1897 3147 4502 5955 7505 9461 |
| 0535 2341 3431 5065 6627 7913 9192 | 0740 2083 3164 4593 6141 7544 9721 |
| 0555 2616 3562 5217 6644 7947 9567 | 0774 2228 3350 4694 6180 7558 9743 |
| 0625 2637 3574 5338 6646 8004 9696 | 0791 2320 3374 4737 6341 7597 9757 |
| 0723 2669 3688 5395 6663 8039 | 0821 2400 3455 4776 6617 8001 |
| 0926 2727 3799 5526 6698 8080 | 1143 2432 3915 4853 6639 8251 |
| 1112 2778 3923 5614 6710 8128 | 1262 2492 3921 5064 6668 8320 |
| 1164 2934 4044 5682 6914 8175 | 1363 2536 3923 5139 6871 8704 |
| 1414 3016 4232 5693 6983 8213 | 1368 2542 3925 5165 7021 8712 |

**KUMARAN VISHNU THUNDER SUNDAY**
**DrawDate on:12/02/23**

| DAY - KUMARAN SERIES Dr No:173 | DAY - VISHNU SERIES Dr No:173 |
|---|---|
| 1st Prize Rs.50000/- 225527 | 1st Prize Rs.50000/- 838156 |
| 2nd Prize Rs.7000/- 45783 | 2nd Prize Rs.7000/- 72900 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 02456 05687 11076 44675 50300 | 09043 11386 12954 13841 32428 |
| 62175 77983 86055 92872 97598 | 41727 50276 57270 59530 73922 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 0391 0498 1216 2213 2455 3600 3865 | 0612 2565 2735 2875 3879 7033 7093 |
| 5757 7106 7726 | 7264 8059 9314 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 3351 3379 5808 5907 6161 6411 7111 | 0520 0692 2167 3976 5460 5504 7363 |
| 8009 8542 9942 | 7920 8432 8769 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0108 1523 3263 4462 6400 7297 8835 | 0267 0967 3027 4638 5595 7954 8979 |
| 0268 1546 3313 4508 6417 7307 8877 | 0359 0971 3066 4751 5668 7986 9040 |
| 0338 1806 3491 4596 6498 7349 9012 | 0369 1014 3099 4821 5884 7996 9652 |
| 0531 1865 3525 4646 6543 7482 9015 | 0459 1153 3168 4930 5956 8044 9674 |
| 0570 2116 3552 4748 6556 7624 9023 | 0476 1457 3440 4941 5966 8080 9736 |
| 0623 2243 3682 4773 6695 7708 9471 | 0484 1491 3776 4965 6257 8105 9794 |
| 0967 2280 3768 4857 6778 7792 9510 | 0506 1696 3949 5050 6371 8591 9838 |
| 1006 2283 3777 4859 6856 7810 9583 | 0568 1722 4081 5174 6879 8691 9856 |
| 1021 2465 3858 5031 6863 7996 9813 | 0581 2593 4124 5180 6927 8733 9860 |
| 1156 2714 3875 5036 6867 8045 9906 | 0599 2620 4211 5227 7150 8740 9890 |
| 1161 2784 3928 5290 6998 8126 | 0654 2672 4216 5237 7396 8754 |
| 1200 2789 4094 5306 7015 8223 | 0662 2686 4217 5256 7715 8761 |
| 1274 2849 4180 5513 7179 8260 | 0716 2805 4218 5397 7745 8766 |
| 1471 2954 4200 5661 7217 8301 | 0770 2928 4313 5509 7820 8826 |
| 1508 2965 4245 5679 7258 8332 | 0873 2946 4489 5549 7891 8965 |

**SWARNALAXMI LION RUBY SUNDAY**
**DrawDate on:12/02/23**

| SWARNALAXMI SERIES Dr No:173 | DAY - LION SERIES Dr No:32 |
|---|---|
| 1st Prize Rs.50000/- 546776 | 1st Prize Rs.50000/- 434940 |
| 2nd Prize Rs.7000/- 79138 | 2nd Prize Rs.7000/- 67923 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 13747 24411 35341 46103 57536 | 12536 12944 23824 34216 34837 |
| 68236 79973 81747 81987 92828 | 45395 56676 78125 89136 91331 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 0202 0247 2980 3036 3509 3681 5371 | 1567 1626 2157 2527 2925 3529 4566 |
| 6723 7583 9687 | 9301 9403 9798 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 0400 2176 2415 3587 5032 5948 7245 | 0130 0726 0840 2653 2953 4957 6241 |
| 8849 9271 9675 | 7113 8463 9889 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0075 1479 2995 4145 5904 7568 9176 | 0016 1496 3274 4408 5337 7639 8910 |
| 0089 1780 3017 4176 6100 7754 9276 | 0023 1624 3407 4455 5569 7656 8985 |
| 0191 1861 3172 4195 6122 7761 9349 | 0056 1723 3433 4465 5660 7665 9020 |
| 0397 1881 3178 4371 6454 7803 9350 | 0194 1848 3567 4601 5700 7734 9152 |
| 0450 1882 3285 4395 6602 7821 9409 | 0266 1876 3640 4661 5706 7769 9178 |
| 0457 1986 3295 4438 6972 8122 9471 | 0374 1921 3719 4740 5962 7783 9240 |
| 0610 2034 3348 4499 7035 8227 9772 | 0543 1945 3732 4753 6310 7877 9488 |
| 0620 2138 3368 4578 7038 8257 9881 | 0583 2214 3798 4831 6323 7882 9501 |
| 0768 2152 3455 4975 7086 8283 9899 | 0599 2329 3889 4874 6728 8051 9612 |
| 0791 2290 3502 5037 7097 8388 9948 | 0638 2378 4008 4931 6770 8084 9922 |
| 0936 2320 3555 5176 7165 8606 | 0819 2627 4042 4959 7195 8204 |
| 0979 2367 3744 5210 7218 8716 | 0883 2722 4138 5030 7259 8255 |
| 1226 2661 4035 5287 7466 8816 | 1062 2799 4187 5189 7342 8367 |
| 1239 2674 4065 5679 7485 9014 | 1312 2909 4217 5273 7502 8571 |
| 1243 2911 4072 5759 7535 9044 | 1488 3248 4286 5291 7522 8652 |

# నియామకం

≫ జస్వంత్‌సింగ్‌ను త్రిపుర హైకోర్టు ప్రధాన న్యాయమూర్తిగా పదోన్నతిపై నియమించారు. అలాగే గువాహతి హైకోర్టులో న్యాయమూర్తిగా ఉన్న ఎన్ కోటీశ్వర్ సింగ్‌ను జమ్ముకాశ్మీర్, లడక్ ప్రధాన న్యాయమూర్తిగా నియమిస్తూ ఆదేశాలు జారీ చేసామని కేంద్ర న్యాయశాఖ మంత్రి వివరించారు.

# బిజెపి పతనం ఖాయం

## మోడీ గెలిచారు.. ప్రజలు ఓడారు

## వచ్చేది బిఆర్ఎస్ ప్రభుత్వమే: తెలంగాణ అసెంబ్లీలో సిఎం కెసిఆర్

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, ఫిబ్రవరి12:** కేంద్ర ప్రభుత్వ జులుం.. అహంకారం ఎన్నోరోజులు ఉండదని, ప్రజాస్వామ్య దేశంలో ఎవరూ శాశ్వతం కాదని, 2024 తర్వాత బిజెపి కుప్పకూలడం ఖాయ మని తెలంగాణ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖరరావు అన్నారు. మన్మోహన్‌సింగ్ హయాంతో పోలిస్తే అన్ని రంగాల్లోనూ మోడీ ప్రభు త్వం వెనుకబడి ఉందని, కంప్ట్రోలర్ అండ్ ఆడిటర్ జనరల్ (కాగ్) గణాంకాలే చెబుతున్నాయని అన్నారు. తాను చెప్పే మాటలు అవాస్తవ మైతే రాజీనామా చేస్తానని సవాల్ విసిరారు. ఆదివారం అసెంబ్లీలో ద్రవ్య వినిమయ బిల్లుపై చర్చ అనంతరం సభను ఉద్దేశించి కెసిఆర్ మాట్లాడారు. సుదీర్ఘ ప్రసంగం చేశారు. ఎన్నికలు జరిగినప్పుడు పార్టీలు, నాయకులు గెలుస్తున్నారని కానీ, ప్రజలు ఓడిపోతున్నారని సిఎం కెసిఆర్ ఆవేదన వ్యక్తం చేశారు. కాంగ్రెస్ పార్టీకి మించి ఏదో చేస్తారని ఆశించి 2014లో బిజెపి, మోడీలకు ఓటు వేస్తే, వాళ్లు గెలిచారని, అయితే భారత దేశ ప్రజలు ఓడిపోయారని అన్నారు. ఇప్పుడు దేశ ప్రజల పరిస్థితి పెనం మీద నుంచి పొయ్యిలోకి పడినట్లు అయిందని అన్నారు. దేశంలో ఒక విచిత్రమైన పరిస్థితి నెలకొందని, ఈ పరిస్థితి కారణం ఏంటనేదాని గురించి ప్రతి ఒక్కరూ ఆలోచించాలని, ప్రజల ఆశలు, ఆకాంక్షలు, ఆక్రోశాలపై ప్రజా జీవితంలో ఉన్న వారు చర్చ జర పాలని కోరారు. అలాంటి వాటికే పవిత్ర దేవాలయం ఈ శాసనసభ అని అసలు విషయం పక్కన పెట్టి, ఇంకేదో మాట్లాడుతున్నారని తెలిపారు. 75 సంవత్సరాల స్వతంత్ర్య దేశంలో ఈ రోజుకీ పక్షపాత ధోరణలు కపడుతున్నాయని, కేంద్రం ప్రవేశపెట్టిన బడ్జెట్‌లో తెలంగాణ రాష్ట్రా నికి తీవ్రఅన్యాయం జరిగిందన్నారు. దేశంలో 157 మెడికల్ కాలేజ్‌లు ఇస్తే, ఒకటి కూడా రాదని, ఇది ప్రజాస్వామ్యమా? కో-ఆపరేటీవ్ ఫెడరలిజం అంటే ఇదేనా? 157 నర్సింగ్ కాలేజ్‌లు మంజూరు చేస్తే ఒకటి కూడారాదా? కేవలం తెలంగాణకు మాత్రమే కాదు, ఏ రాష్ట్రానికి అన్యాయం జరిగినా జరిగినట్లే అని తెలిపారు. తెలంగాణకు రావాల్సి న రూ. 495 కోట్లు వాళ్ల ఖాతాలోవేశారని, ఏడేళ్లుగా అడుగుతున్నా వాటిని ఇవ్వరేం అని ప్రశ్నించారు. కేంద్రం మాటలు చూస్తే కోటలు దాటుతున్నాయని, ఇంతా చేస్తే దేశ రాజధాని ఢిల్లీలో తాగటానికి నీరు లేదన్నారు. రత్న గర్భంలాంటి ఈ దేశంలో పరిస్థితులు చాలా దారుణంగా ఉన్నాయని, బిజెపి అధికారం చేపట్టిన నాటి నుంచి ఇప్పటి వరకు 20లక్షల మంది భారతీయ పౌరసత్వం వదిలేసుకున్నారని, సిటిజన్‌షిప్ వదులకునే దౌర్భాగ్యం ఏంతో అర్థం కావడం లేదన్నారు. బిజెపి గెలిచిందని, భారత దేశ ప్రజలు ఓడిపోయారని వ్యాఖ్యానించారు. మన్మోహన్‌సింగ్ మంచి వ్యక్తి అని, పని ఎక్కువ చేస్తారు, ప్రచారం తక్కువ చేసుకుంటారని, మోడీ కన్నా కూడా ఆయన ఎక్కువ పనిచేశారని, అయితే ఆయన అవేవీ చెప్పుకోలేదన్నారు.

గోద్రా అల్లర్లపై బీబీసీపై డాక్యుమెంటరీ తీస్తే దాన్ని బ్యాన్ చేశారు. సుప్రీంకోర్టులో అశ్వనీ ఉపాధ్యాయ అనే వకీలు బీబీసీని బ్యాన్ చేయాలని కేసువేశారని, అంత అహంకారమా? అంత ఉన్మాదమా? సుప్రీం కోర్టులో కేసు వేస్తే దేశానికి అలంకారమా? మన గురించి ప్రపంచం ఏమనుకుంటుంది. ఇంత అసహన వైఖరి అవసరమా? ప్రజాస్వామ్యాన్ని గౌరవించే పద్ధతి ఇదేనా? మనుషులన్నాక తప్పులు జరుగుతాయని, ఒప్పుకోవాలని, కొన్నిసార్లు నోరు జారి మాట్లాడుతారు సారీచెబితే తప్పేముంది? అని పేర్కొన్నారు. మాట్లాడితే జైలులో వేస్తామని బెదిరిస్తారు. జులుం, అహంకారం ఎన్నిరోజులు ఉంటుందని, 2024 తర్వాత కుప్పకూలడం ఖాయం, బంగ్లాదేశ్ వార్ గెలిచినప్పుడు పార్లమెంట్‌లో వాజ్‌పేయిగారు స్వయంగా దుర్గామాత ఆఫ్ హిందుస్తాన్' అని ఇందిరాగాంధీని పొగిడారని తెలిపారు.

ఆ తర్వాత అలహాబాద్ జడ్జిమెంట్ వల్ల మహానాయకురాలైన ఇందిరాగాంధీ లాంటి వారినే ఈ దేశం ఓడించిందని, ఈ ప్రజాస్వామ్యంలో ఎవరూ శాశ్వతం కాదని సంయమన ఉండాలని పేర్కొన్నారు. దేశంలో అంతులేని ప్రైవేటేజేషన్ తెస్తున్నారని, రైళ్లు రైల్వే స్టేషన్లు, పోర్టులు అన్నీ పోతున్నాయని, చివరకు ఎల్ఐసిని కూడా అమ్మేయాలా? సోషలైజేషన్ ఆఫ్ లాసెస్, ప్రైవేటేజేషన్ ఆఫ్ ప్రాఫిట్ అనే నీతిని మోడీ ప్రభుత్వం అనుసరిస్తోందని, నష్టం వస్తే సమాజంపైన వెయ్, లాభం వస్తే ప్రైవేటు వాళ్లకు అప్పగించు అన్నట్లు వ్యవహరిస్తున్నారని తెలిపారు. ప్రభుత్వం వ్యాపారాత్మక ధోరణిలో వ్యాపారం చేయకూడదని, అవసరమైన చోట మాత్రమే వ్యాపారం చేయాలని పేర్కొన్నారు. రైతుల ధాన్యం కొనాల్సి వచ్చినప్పుడు నష్టం వచ్చినా కొన్నాం, ఒక చోట అధిక లాభాలు రావచ్చు. మరొక చోట పెద్దగా రాకపోవచ్చు. అన్నింటినీ సమ్మిళితం చేయాలని పేర్కొన్నారు. ప్రభుత్వం వ్యాపారం చేయదు అంటే బాధ్యతల నుంచి తప్పుకోవడమే అని మోడీ ప్రభుత్వంపై విమర్శలు గుప్పించారు.

## వారం - వర్జ్యం

**13-2-2023 సోమవారం**

శ్రీ శుభకృత్ నామ సంవత్సరం, ఉత్తరాయనం
మాఘ మాసం, కృష్ణ పక్షం, కార్తి ధనిష్ఠ
అష్టమి తె.04-07; విశాఖ రా.10-16
వర్జ్యం రా.02-08 ల 03-41
రా.కా.ఉ.7-30 - 9-00 వ
యమగండం ఉ.10-30 ల 12-00 వ
దుర్ముహూర్తం మ.12-24 ల 1-12;
మ.2-48 ల 3-36 వ

## వార్తాఫలం

**మేషం:** సామాన్యంగా ఉంటుంది. ఉద్యోగులకు స్థాన చలనం.

**వృషభం:** ఉన్నత విద్యావకాశాలు లభిస్తాయి. శుభ కార్య చర్చలు ఫలిస్తాయి.

**మిథునం:** ఉద్యోగ ప్రయత్నం ఫలిస్తుంది. శుభ కార్యాలకు హాజరవుతారు.

**కర్కాటకం:** బ్యాంకు రుణాలు తీర్చి ఊరట పొందుతారు. ఉద్యోగంలో ఒత్తిడి.

**సింహం:** భూ తగాదాలు తీవ్రమవుతాయి. సంయమనంతో వ్యవహరించండి.

**కన్య:** సహనం అలవరచుకుంటే మంచిది. దేశాంతర ప్రయాణ సూచన.

**తుల:** వృద్ధుల ఆరోగ్యం మెరుగవుతుంది. నూతన వ్యక్తులతో పరిచయం ఏర్పడుతుంది.

**వృశ్చికం:** తీర్థ యాత్రలు చేస్తారు. సేవా కార్యక్రమాలు నిర్వహిస్తారు.

**ధనుస్సు:** సొంతింటి స్వప్నం సాకారం. దేవాలయాలు సందర్శిస్తారు.

**మకరం:** కుటుంబంలో మనస్పర్థలుంటాయి. వృథా ఖర్చులను నివారించలేరు.

**కుంభం:** ప్రముఖులతో పరిచయం. క్రీడాకారులకు, కళాకారులకు సన్మానం.

**మీనం:** ఉద్యోగులకు పనివత్తిడి పెరుగుతుంది. కుటుంబంలో శుభ కార్య ప్రస్తావన.

- పాలకుర్తి సంతోష శర్మ, విజయపురి కాలనీ, హైదరాబాద్

## 'కాటేజీ డోనర్ స్కీమ్'తో

# 13 విశ్రాంతి గృహాల పునర్నిర్మాణం!

### కొండపై వేగంగా సాగుతున్న పనులు



**ప్రభాతవార్తప్రతినిధి-తిరుమల:** ప్రపంచ ప్రసిద్ధిగాంచిన తిరుమల పుణ్యక్షేత్రం సందర్శనకు రోజువారీగా లక్షమందివరకు వస్తున్న భక్తులు....వసతి కోసం దాదాపు 7 వేలపైగా గదులు.. 30వేల మందిభక్తులు పైచిలుకుదాటితేనే వసతి కష్టాలు ఇదీ తిరుమలకొండపై ఇప్పుడు ఎదురవుతున్న ప్రధాన సమస్య. కలియుగ ప్రత్యక్షదైవమ్ ఏడుకొండల శ్రీవేంకటేశ్వర స్వామి దర్శనార్థమ్ రోజువారీగా వస్తున్న సామాన్యభక్తుల సంఖ్య అనూహ్యంగా రెట్టింపవుతోంది. భక్తుల సంఖ్యకు తగ్గట్లు తిరుమల కొండపై నూతన భవనాలు నిర్మించేందుకు ఎట్టి పరిస్థితులు అనుకూలంగా లేవు. పర్యావరణహితం కోరి కొండను కాంక్రీట్‌జంగిల్‌గా మార్చకూడదనే విషయంపై హైకోర్టు ఇచ్చిన నిబంధనలు అమలులో ఉన్నాయి. ఈ నేపథ్యంలో కొండపై సిఆర్ఓ, ఎంబిసి, కౌస్తుభం, పద్మావతి విచారణ కార్యాలయాల పరిధిలో ఉన్న కాటేజీ గదులు,విశ్రాంతి గృహాల గదులు, అతిధిగృహాలు మరమ్మతులు 116కోట్ల రూపాయలతో అధునీకరించారు. ఇంకా కొన్ని దాతల సహకారంతో నిర్మించిన, ప్రస్తుతం పాతబడిన కాటేజీలను, విశ్రాంతి గృహాలను ఆధునీకరించేందుకు తిరుమల తిరుపతి దేవస్థానం నిర్ణయించింది. ఇందుకోసం ఇప్పటికే "కాటేజీ డోనర్ స్కీమ్" క్రింద ఆసక్తి వున్న దాతలను ఆహ్వానించారు. ప్రస్తుతం తిరుమలలో మరో 13 వరకు పాత విశ్రాంతి గృహాల పునర్నిర్మాణం పనులు చేపట్టేందుకు దాతలు టెండర్లు దాఖలు చేశారు. హెచ్‌విడిసిలోని ఒకాటేజీ నిర్మాణానికి రికార్డుస్థాయిలో దాదాపు 21కోట్లరూపాయలకు టెండర్ వేశారు.

ఇంకా కొన్ని విశ్రాంతి గృహాలకు, కాటేజీల ఆధునీకరణకు 5.50కోట్ల రూపాయల నుంచి 12కోట్ల రూపాయల వరకు పలువురు టెండర్లు వేసి టిటిడికి విరాళాల రూపంలో అంద జేశారు. హెచ్‌విడిసిలోని 493,496 కాటేజీలతో బాటు మరో ఏడు కాటేజీల పునర్నిర్మాణానికి టిటిడి టెండర్లు ఆహ్వానించింది. టెండర్లు వేసిన దాతలు మొత్తం విరాళాలను నెలరోజుల్లోపు టిటిడికి చెల్లించాలి. కాటేజీ డోనర్ స్కీమ్ క్రింద నిర్మాణం పూర్తిచేసిన భవనంలో ఓ గదిని దాతకు కేటాయిస్తామని టిటిడి ప్రకటనచేసింది. గతనెలలో తిరుమలలో ఆప్కాన్స్ సంస్థ ఓ అతిధిగృహాన్ని ఆధునీకరించి 12గదులను టిటిడికి అప్పగించింది. ఈ విశ్రాంతి గృహం భక్తులకు అందుబాటులోకి వచ్చింది. ఇప్పటికే తిరుమలలోని నారాయణగిరి విశ్రాంతి గృహాలు, ఎస్వీ విశ్రాంతి గృహం, మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎంపిలు, ప్రజాప్రతినిధులు, ఐఎఎస్, ఐపిఎస్ కేడర్ అధికారులు వారివారి కుటుంబసభ్యులతో వచ్చినపుడు బసచేసే స్పెషల్‌టైప్ విశ్రాంతి గృహాల గదులను అన్ని సదుపాయాలతో టిటిడి ఆధునీకరించింది.

ఈ విశ్రాంతి గృహాల గదుల అద్దెను కూడా టిటిడి పెంపుదలచేసిన విషయం విదితమే. ఇంకా తిరుమలలో సామాన్యభక్తులేగాక విఐపిలుబసచేసే సూరాపురంతోట(ఎస్‌పిటి)విశ్రాంతి గృహాల గదులు కూడా ఆధునీకరించాలని భక్తులు కోరుతున్నారు. ఈ గదుల్లో కొన్నిట్లో మంచాలు,పడకలు బాగలేకపోవడం, కొన్ని గదుల్లో నీరు లీకేజీ అవుతున్నట్లు భక్తుల ఫిర్యాదు. ఈ నేపథ్యంలో రానున్న రెండు నెలల్లో మరో కొన్ని విశ్రాంతి గృహాలు ప్రారంభానికి నోచుకోనున్నాయి.తిరుమలలో ఉన్న గదుల్లో 2వేల వరకు ఆన్‌లైన్‌లో భక్తులు బుక్‌చేసుకునే వీలుకల్పించారు. మిగిలిన గదుల్లో కొన్ని ప్రత్యేక ప్రవేశ దర్శనాల టిక్కెట్లు బుక్‌చేసుకున్న భక్తులకు కేటాయిస్తున్నారు. మిగిలిన గదులన్నీ అధికశాతం సామాన్యభక్తులకే కేటాయించేలా టిటిడి ఇఒ ఏవి ధర్మారెడ్డి ప్రతిరోజూ వసతి కల్పన విభాగానికి సూచనలు ఇస్తుంటారు.

## 12 రాష్ట్రాలకు కొత్త గవర్నర్లు

### లడక్ యుటికి కూడా కొత్త గవర్నర్

**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 12:** దేశంలోని 12 రాష్ట్రాలు ఒక కేంద్రపాలిత ప్రాంతానికి కొత్త గవర్నర్లను నియమిస్తూ రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ఉత్తర్వులు జారీచేసారు. అలాగే మహారాష్ట్ర, లడక్ గవర్నర్ల రాజీనామాలను కూడా రాష్ట్రపతి ఆమోదించారు. వీరిస్థానాల్లో కొత్త గవర్నర్లను నియమిస్తూ ఆదివారం నోటిఫికేషన్ వెలువడింది. రాష్ట్రపతి సెక్రటేరియట్ విడుదలచేసిన నోటిఫికేషన్‌ప్రకారం మొత్తం 13 మంది కొత్త గవర్నర్లు నియమితులయ్యారు. లెఫ్టినెంట్ జనరల్ కైవల్య త్రివిక్రమ్ పర్నాయక్‌ను అరుణాచల్‌ప్రదేశ్‌కు లక్ష్మణ్ ప్రసాద్ ఆచార్యను సిక్కింగ్ గవర్నర్లుగా నియమించారు. సిపి రాధాకృష్ణన్‌ను జార్ఖండ్ గవర్నర్‌గాను శివప్రతాప్ శుక్లాను హిమాచల్‌ప్రదేశ్ గవర్నర్‌గా నియమించారు. అదేవిధంగా గులాబ్‌చంద్ కటారియాను అస్సాం గవర్నర్‌గాను, రిటైర్డ్ సుప్రీంకోర్టు న్యాయమూర్తి ఎస్ అబ్దుల్ నజీర్‌ను ఆంధ్రప్రదేశ్ గవర్నర్‌గా నియమిస్తూ ఉత్తర్వులు జారీచేశారు. రామమందిరం కేసు విచారణలో నజీర్ కూడా రాజ్యాంగ ధర్మాసనంలో ఒక న్యాయమూర్తిగా వ్యవహరించారు. అలాగే ప్రస్తుతం ఆంధ్రప్రదేశ్ గవర్నర్‌గా ఉన్న బిశ్వభూషణ్ హరిచందన్‌ను ఛత్తీస్‌ఘర్ గవర్నర్‌గాను, సుశ్రీఅనసూయ ఉయ్‌కేను మణిపూర్ గవర్నర్‌గాను పంపించారు. ఇప్పటివరకూ అనసూయ ఛత్తీస్‌ఘర్ గవర్నర్‌గా పనిచేస్తున్నారు. అదేవిధంగా మణిపూర్ గవర్నర్ లాగనేశన్‌ను నాగాలాండ్ గవర్నర్‌గాను, మేఘాలయ గవర్నర్‌గా ప్రస్తుతం బీహార్‌లో ఉన్న ఫగుచౌహాన్‌ను నియమించారు. హిమాచల్‌ప్రదేశ్ గవర్నర్‌గా ఉన్న రాజేంద్ర విశ్వనాథ్ అర్లేకర్‌ను బీహార్ గవర్నర్‌గా బాధ్యతలుచేపట్టాలని ఆదేశించారు. ఇక జార్కండ్ గవర్నర్‌గా ఉన్న రమేష్‌బైస్‌ను మహారాష్ట్ర కొత్తగవర్నర్‌గా నియమితులయ్యారు. రిటైర్డ్ బ్రిగేడియర్ బిడి మిశ్రా ఇప్పటివరకూ అరుణాచల్‌ప్రదేశ్ గవర్నర్‌గా ఉన్నారు. ఇపుడు ఆయన లడక్‌కు కొత్త లెఫ్టినెంట్ గవర్నర్‌గా బాధ్యతలుచేపడతారు. వీరి నియామకాలు వారు ఆయా రాష్ట్రాల్లో బాధ్యతలు చేపట్టినప్పటి నుంచి అమలులోకి వస్తాయని రాష్ట్రపతి సెక్రటేరియట్ ప్రకటించింది.

### విజయవాడ ఆరోగ్య విశ్వవిద్యాలయం

## వైస్ ఛాన్సలర్‌గా డా.కె బాబ్జి



**విజయవాడ,ఫిబ్రవరి12,ప్రభాతవార్తప్రతినిధి:**విజయవాడ వైఎస్సార్ హెల్త్ యూనివర్శిటీ వైఎస్ చాన్సలర్‌గా డాక్టర్ కె.బాబ్జి నియమితులయ్యారు. ఆయన కాకినాడలోని రంగరాయ మెడికల్ కాలేజీ పూర్వపు ప్రిన్సిపల్‌గా వ్యవహరించారు.ఆరోగ్యశాఖ ముఖ్య కార్యదర్శి ఎంటీ కృష్ణబాబు ఆ మేరకు ఉత్తర్వులు జారీ చేసారు.కె,బాబ్జి నియామకాన్ని రాష్ట్ర గవర్నర్,విశ్వవిద్యాలయం ఛాన్సలర్ గవర్నర్ విశ్వభూషణ్ హరిచందన్ ఇప్పటికే ఆమోదించారు. బాబ్జీ విశ్వవిద్యాలయం ఉప సంచాలకునిగా మూడేళ్లపాటు కొనసాగుతారు.ఈ నెల 9వతేదిన ప్రభుత్వం వీసీ ఎంపిక కోసం సెర్చ్ కమిటీని ఏర్పాటు చేసింది.ముగ్గురు వైద్యవిద్యా ప్రముఖులు డాక్టర్ బాబ్జి.డాక్టర్ శివరామరెడ్డి,డాక్టర్ పెద్దిరెడ్డి వెంకటసుధాకర్‌లతో పాటు మరో 25 మంది విశ్వవిద్యాలయ ఉప సంచాలక పదవి కోసం దరఖాస్తు చేనుకున్నారు. వీరిలో డాక్టర్ బాబ్జిని సెర్చ్ కమిటీ ఎంపిక చేసింది.

బాబ్జి కాకినాడలో న్యూర్యో సర్జరీ విభాగంలోను పనిచేసారు.డైరెక్టర్ మెడికల్ ఎడ్యుకేషన్ కార్యాలయంలో అకడమిక్ డీఎంఈగా. అనంతరం పదోన్నతిపై డైరెక్టర్ ఆఫ్ మెడికల్ ఎడ్యుకేషన్‌గాను పనిచేసారు.కాకినాడ రంగరాయ మెడికల్ కళాశాల ప్రిన్సిపాల్‌గా గత ఏడాది ఫిబ్రవరి28న పదవి విరమణ చేసారు.

## జగ్గయ్యపేటలో జాతీయ మెగా లోక్ అదాలత్‌లో 1560 కేసులు పరిష్కారం

**జగ్గయ్యపేట, ఫిబ్రవరి 12, ప్రభాతవార్త :** ఎన్‌టిఆర్ జిల్లా జగ్గయ్యపేట పట్టణంలోని కోర్టులో శనివారం నిర్వహించిన జాతీయ మెగా లోక్ అదాలత్‌లో 1560 కేసులు పరిష్కారించారు. లోక్ అదాలత్ ఇన్‌ఛార్జి చైర్మన్, అదనపు జూనియర్ సివిల్ జడ్జి శోభారాణి, బార్ అసోసియేషన్ అధ్యక్షులు యర్రమాసు ధనుంజయ, పలువురు న్యాయవాదులు, పోలీసు అధికారులు, బ్యాంకుల, కోర్టు సిబ్బంది పాల్గొన్నారు. 1526 క్రిమినల్ కేసులు, 7 సివిల్ కేసులు, 16 బ్యాంక్ రికవరి కేసులు, 3 ఎక్సైజ్ కేసులు, 5 చెక్‌బౌన్స్ కేసులు, 3 మనోవర్తి కేసులు పరిష్కరించి రూ.21,42,870 చెల్లింపజేసినట్లు సిబ్బంది వివరించారు.

## మోటారు సైకిళ్ల దొంగ అరెస్టు

### రూ.6 లక్షల విలువైన 11 మోటార్ సైకిళ్లు స్వాధీనం

**జగ్గయ్యపేట, ఫిబ్రవరి 12, ప్రభాతవార్త :** మోటార్ సైకిళ్లు చోరీచేస్తూ వాటిని అమ్ముకుని జల్సాలకు అలవాటుపడిన మోపిదేవి గ్రామానికి చెందిన నిందితుడు పులి వెంకటేశ్వరరావును ఎన్‌టిఆర్ జిల్లా జగ్గయ్యపేట పట్టణ పోలీసులు అరెస్ట్‌చేశారు. నిందితుడినుండి రూ.6లక్షల విలువైన 11 మోటార్ సైకిళ్లు స్వాధీనంచేసుకున్నారు. జగ్గయ్యపేట సిఐ అడపా నాగమురళి పట్టణ పోలీస్‌స్టేషన్‌లో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో నేరపరిశోధన వివరాలను వెల్లడించారు. ఇటీవలి కాలంలో మోటార్‌సైకిళ్లు చోరీకి గురవుతున్న నేపథ్యంలో విజయవాడ సిటి పోలీస్ కమిషనర్ క్రాంతి రాణా టాటా ఆదేశాలతో డిసిపి మేరిప్రశాంతి పర్యవేక్షణలో నందిగామ ఏసిపి నాగేశ్వరరెడ్డి ఆధ్వర్యంలో సిఐ నాగమురళి, జగ్గయ్యపేట ఎస్‌ఐబి వెంకట రామారావు, సిబ్బంది కానిస్టేబుళ్లు హరి, సురేష్, లక్ష్మీనారాయణలతో ఒక బృందంఏర్పడి నేర పరిశోధన చేశారు. జగ్గయ్యపేట, నల్గొండ, గుంటూరు, ప్రకాశం, మోపిదేవి, రొయ్యూరు తదితర ప్రాంతాల్లో నిందితుడు పులి వెంకటేశ్వరరావు మోటార్ సైకిళ్లు చోరీచేశాడు. దీంతో దర్యాప్తు విస్తృతం చెయ్యగా మొత్తం 11 మోటారు సైకిళ్లను గుర్తించి వాటిని స్వాధీనపర్చుకున్నారు. వీటి విలువ దాదాపు రూ.6 లక్షలు ఉంటుందని తెలిపారు.

## శివరాత్రికి సిద్ధమవుతున్న శతాబ్ది చరిత్ర గల శివాలయం



జెడ్డంగి భ్రమరాంబికా మల్లిఖార్జునస్వామి

**రాజవొమ్మంగి, ఫిబ్రవరి 12, ప్రభాతవార్త:** అల్లూరి సీతారామరాజు జిల్లా రంపచోడవరం డివిజన్ రాజవొమ్మంగి మండలంలో అన్ని శైవక్షేత్రాలు మహాశివరాత్రి ఉత్సవాలకు సిద్ధమవుతున్నాయి. 18 సం.తరువాత శనివారం రోజున మహాశివరాత్రి, మాసశివరాత్రి, శనిత్రయోదశి ఒకే రోజున రావడం విశేషం. జెడ్డంగి గ్రామంలో ఏకరాతి గృహాలో భూమి నుండి ఉద్భవించి స్వయంభూ వెలసిన భ్రమరాంబికా మల్లిఖార్జునస్వామి ఆలయానికి శతాబ్ధ చరిత్ర ఉంది. ఈఆలయానికి సమీపంలో ప్రవహిస్తున్న వాగుకు మడేరు అని పిలుస్తారు. సర్‌ఆర్థర్ కాటన్ జీవిత చరిత్రపై 1975 సం.ముద్రించి పుస్తకంలో ముఖ్య దేవాలయాలు ప్రస్తావించారు. 64 దేవాలయాల్లో జెడ్డంగి ఆలయ ప్రస్తావనలో ఈప్రాంతంలో మాండవ్యముని సంచరించడం వలన వాగుకు 'మడేరు' అని పేరు వచ్చిందని స్పష్టంగాఉంది. రంపచోడవరం ఐటిడిఏద్వారా గుర్తించి ప్రముఖ పర్యాటక కేంద్రాల్లో ఈఆలయం గుర్తింపు పొందింది. సంతాన, కుటుంబ, ఆర్థిక అనేక సమస్యలుతో ఉన్నవారు ఈఆలయంలో పూజలు చేయడంతో సమస్యలు తీరుతున్నట్లు భక్తులు వెల్లడిస్తున్నారు. కోరిన కోర్కెలు తీర్చే దేవుడుగా భక్తులు ప్రగాడ విశ్వాసం. విశాఖ శారదాపీఠం స్వామిజీ, ఎమ్మెల్యేలు, యంపిలు ఈ ఆలయానికి దర్శించి పూజలను చేయడం జరిగింది. మహాశివరాత్రి సందర్భంగా నాలుగురోజులుపాటు ఉత్సవాలు జరపడానికి ఆలయకమిటీ ఏర్పాటు చేస్తున్నారు. మొదటిరోజు రాత్రి జెడ్డంగి పురవీధులు గుండా భ్రమరాంబికా మల్లిఖార్జునస్వామి ఊరేగింపు జరుగుతుంది. ఇప్పటివరకూ పల్లకీలో స్వామి ఊరేగింపు జరిగేది.

ఈఏడాది ఆలయ ధర్మకర్త కుటుంబీకులుచే ఊరేగింపుకు రధాన్ని సిద్ధం చేస్తున్నారని కమిటీ అన్నారు. మొదటిరోజు అన్నదానంకు ఆలయ ధర్మకర్త కొంగర బాబ్జీదొర కుటుంబీకులు ఏర్పాటు చేస్తున్నారు. రెండు రోజులు కూడా భక్తులు అన్నదానం చేయనున్నట్లు ఆలయకమిటీ తెలిపారు. ఈకార్యక్రమంలో కమిటీ పెద్దలు శింగిరెడ్డి రామకృష్ణ, కొంగర మురళీకృష్ణ, గణజాల తాతారావు, శింగిరెడ్డి రవి, బదిరెడ్డి శ్రీధర్, వాశంశెట్టి గంగాధర్, తోట దుర్గాప్రసాద్, శింగిరెడ్డి సురేష్, గుడివాడ రాజేష్, దొంగర శ్రీనివాస్, వీరమళ్ళ సత్యనారాయణ పలువురు పాల్గొన్నారు. మండలంలో వాతంగి, రాజవొమ్మంగి, గొబ్బిలమడుగు, లబ్బర్తి, కిర్రాబు, అమ్మిరేకుల, వంచంగి కుంతీదేవి ఆలయాలు మహాశివరాత్రి పూజలకు సిద్ధమవుతున్నాయి. ఆలయాల కమిటీల ఆద్వర్యంలో భక్తులకు సౌకర్యాలను ఏర్పాట్లు చేస్తున్నారు.

## ప్రజాసేవకు అవకాశం పూర్వజన్మ సుకృతం

### సీనియర్ల సలహా సూచనలే తమకు శిరోధార్యం

### రైల్వేకార్మిక సంబంధాల ఉన్నతాధికారి చౌహాన్





రైల్వేలో సీనియర్లను గౌరవప్రదంగా సత్కరిస్తున్న సీనియర్ డిపిఒ చౌహాన్

**గుంతకల్లు రైల్వే, ఫిబ్రవరి 12 ప్రభాతవార్త:** మానవసేవయే-మాధవసేవగా భావించి, ఉద్యోగరూపంలో ప్రజాసేవచేసే అవకాశం రైల్వే పర్సనల్ బ్రాంచ్ సిబ్బందికి లభించడం పూర్వజన్మ సుకృతం అని దక్షిణ మధ్య రైల్వే గుంతకల్లు డివిజన్ సీనియర్ డిపిఓ జయశంకర్ చౌహాన్ పేర్కొన్నారు. స్థానిక రైల్వే ఉన్నత పాఠశాలలో ఆదివారం రైల్వే పర్సనల్ బ్రాంచి ఆడంబరంగా నిర్వహించిన పూర్వ ఉద్యోగుల సమ్మేళన కార్యక్రమం ఆనందోత్సాహాల మధ్య ఘనంగా జరిగింది. ఈసందర్భంగా సీనియర్ డిపిఓ చౌహాన్ మాట్లాడుతూ.. గత కొన్ని దశాబ్దాలుగా గుంతకల్లు రైల్వే డివిజన్‌లో పనిచేస్తున్న సిబ్బందితో తనకు సోదరభావ సంబంధం ఉందని, ప్రస్తుతం తాను గుంతకల్లు రైల్వే డివిజన్‌లో సీనియర్ డిపిఓగా నపిచేయడం అదృష్టంగా, ఆనందంగా ఉందన్నారు. ఆనందం ఎక్కడో ఉండదని ఎక్కడో ఉండదని బంధాల్లో, స్నేహ సంబంధాలలో మాత్రమే ఉంటుందని పలకరింపులు, ఆప్యాయత, అనురాగాలు లేకపోతే మనిషి జీవితం శూన్యం అని అన్నారు.

రెండు మూడు దశాబ్దాల సుదీర్ఘ కాలం అనంతరం కలుసుకున్న అలనాటి ఉద్యోగస్తులు తమ తమ యోగ క్షేమాల గురించి అడిగి తెలుసుకున్నారు. కోవిడ్-19లో ప్రాణాలు కోల్పోయిన తమ సహచారులతో గల అనుబంధాలను స్మరించుకుంటూ వేదన భరిత హృదయాలతో ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా రైల్వే కార్మిక సంబంధాల విభాగంలో పనిచేసి ఉద్యోగ విరమణ గావించిన అలనాటి తన సహచర అధికారులు డి.గురుప్రసాద్‌పాటు దాదాపు 65 మంది పర్సనల్ బ్రాంచి సిబ్బందిని ఈ సందర్భంగా ఆయన ఘనంగా గౌరవప్రదంగా సత్కరించారు.

కార్యక్రమంలో పర్సనల్ బ్రాంచి అధికారులు సెల్వకుమార్, కిశోర్‌కుమార్ బరోసీ, జితేంద్ర, రైల్వే పాఠశాల ప్రిన్సిపాల్ మధుసూధనరావు, అఖిల భారత రైల్వే పెన్షనర్స్ సమాఖ్య డివిజనల్ కార్యదర్శి సుంకప్ప, ప్రస్తుత సిబ్బంది మీనాకుమారి, విజయకళ, రాజేష్; అధిక సంఖ్యలో పర్సనల్ బ్రాంచిలో పనిచేసి ఉద్యోగ విరమణ గావించిన అలనాటి సీనియర్ ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.

## జనసేనలో భగ్గుమన్న వర్గ విభేదాలు

### పోలీ స్స్టేషన్‌కు చేరిన పంచాయితీ, కేసు నమోదు

### కేతంరెడ్డిపై సస్పెన్షన్ వేటు, సాయంత్రానికి నిలుపుదల

### పార్టీ నాయకులు, కార్యకర్తల్లో నెలకొన్న గందరగోళం


**నెల్లూరు,ఫిబ్రవరి12 ప్రభాతవార్త:** విద్య జిల్లా జనసేన పార్టీలో ఇన్ని రోజులు అంతర్గతంగా ఉన్న వర్గవిభేదాలు ఒక్కసారిగా ఉన్నాయి భగ్గుమన్నాయి. నగరంలోని స్థానిక 53వ డివిజన్‌లో పార్టీ జిల్లా అధ్యక్షులు, నగర నియోజకవర్గ ఇన్‌చార్జ్ నిర్వహించిన ప్రచార కార్యక్రమం ఈ విభేదాలకు కేంద్రమైంది. శనివారం సాయంత్రం ప్రచారం నిర్వహిస్తున్న మనుక్రాంత్ వర్గంపై జనసేన నగర నేత కేంతంరెడ్డి వినోద్‌రెడ్డి వర్గానికి చెందిన కొందరు దాదికి పాల్పడటం, మహిళా నాయకురాలు వారించినా ఫలితం లేకపోవటం విధితమే. కాగా దీనిపై బాధితులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు నెల్లూరు రెండవ పట్టన పోలీస్‌స్టేషన్‌లో కేసు కూడా నమోదైంది.

కేతంరెడ్డి వినోద్‌రెడ్డి వర్గానికి చెందిన హేమంత్, జాఫర్, వరప్రసాద్, పి.జీవన్‌లు మనుక్రాంత్ చెన్నారెడ్డి వర్గానికి చెందిన రేవంత్‌ను అడ్డుకుని దాడికి పాల్పడుతున్న సమయంలో అక్కడే ఉన్న మహిళా నాయకురాలు వారించినా ఫలితం లేకపోగా కేతంరెడ్డి వర్గం అమెను కూడా దుర్భాషలాడాదని బాధితుడు రేవంత్ పోలీసుకు ఫిర్యాధు చేశారు. ఫిర్యాదును స్వీకరించిన పోలీసులు కేసు నమోదు చేశారు. ఇది ఇలా ఉండగా తమ పార్టీలోఉంటూ పార్టీకి నష్టంకలిగించే పనులు చేస్తున్నారని, పార్టీ నాయకులపై దాడికి పాల్పడ్డారని, గతంలో నెల్లూరు కార్పొరేషన్ ఎన్నికల్లో కేతంరెడ్డి పార్టీకి చెందిన కొందరు వ్యక్తులను బ్లాక్‌మెయిల్ చేశారని, దాడి ఘటనలో కేసు నమెదుజరిగిందని, అందువల కేతంరెడ్డి వినోద్ రెడ్డిని పార్టీనుండి సస్పెండ్ చేయటం జరిగిందని జనసేన పార్టీ జిల్లా కార్యాలయం నుండి జిల్లా అధ్యక్షులు మనుక్రాంత్ చెన్నారెడ్డి ద్వారా ఆదివారం ఓ నోట్‌ను విడుదల చేశారు.

అలాగే కేతంరెడ్డి చేస్తున్న నష్ట కార్యక్రమాలను పార్టీ పెద్దలకు వివరింటచం జరిగిందని, వారి ఉత్తర్వులు వచ్చే వరకు కేతంరెడ్డి సస్పెన్షన్ అమలులో ఉంటుందని ఆ లేఖలో ఆయన పేర్కొన్నారు. దీనిని పార్టీ నాయకులు, కార్యకర్తలు విస్తృతంగా సోషల్ మీడియాలో ప్రచారం సైతం చేశారు. ఎం జరిగిందో ఏమో తెలియదు గానీ అదేజిల్లా పార్టీ కార్యాలయంనుండి జిల్లా అధ్యక్షులు ఆదివారం సాయంత్రానికి కేతంరెడ్డి సస్పెన్షన్‌ను నిలుపుదల చేస్తున్నామని మరో లేఖను విడుదల చేశారు. రెండురోజుల క్రితం జరిగిన గోడవ, అందుకు సంభందించిన చర్యలు తదితర విషయాలను అదినేత పవన్‌కళ్యాణ్‌కు అందిస్తామని వారు తీసుకునే నిర్ణయం వచ్చేవరకు తాము ప్రకటించిన సస్పెన్షన్ నిలిపేశామని ఆలేఖలో పేర్కొన్నారు. దీనిని చూసిన ఆపార్టీ నేతలు, కార్యకర్తలు గందరగోళానికి గురౌతున్నారు. ఉదయం సస్పెన్షన్ వేటు వేసిన జిల్లా అధ్యక్షులు, సాయంత్రానికి నిలుపుదల చేయటం ఏంటా అని విస్తుపోతున్నారు.

## రాయలసీమ నీటికోసం పోరాటం!

### త్వరలో సంతకాల సేకరణ: రాయలసీమ స్టీరింగ్ కమిటీ





**తిరుపతి, ఫిబ్రవరి12, ప్రభాతవార్త ప్రతినిధి:** రాయలసీమ ప్రాంత ప్రజలకు తాగు,సాగునీటి అవసరాలకు ఉద్యమాలు చేపట్టాల్సిన అవసరం ఏర్పడుతోందని, ఇందుకు సంబంధించి అన్ని రాజకీయ పార్టీలు జెండా, ఎజెండాలు పక్కనపెట్టి ముందుకు నడవాలని రాయలసీమ పోరాట సమతి కన్వీనర్, స్టీరింగ్ కమిటీ సభ్యుడు పి.నవీన్‌కుమార్ రెడ్డి పిలుపునిచ్చారు. నీటిప్రాజెక్టులకు కలుగుతున్న అడ్డంకులు, ఇతర రాష్ట్రాల్లో ఏర్పడుతున్న ఇబ్బందులపై ప్రజలనుంచి సంతకాల సేకరణతోబాటు రాష్ట్రంలోని అన్ని రాజకీయపార్టీలు తెలుగుదేశం, కాంగ్రెస్, జనసేన, సిపిఐ,సిపిఎం నాయకులతో చర్చించి ఉద్యమ కార్యాచరణను స్టీరింగ్ కమిటీ ఛైర్మన్ బైరెడ్డి రాజశేఖర్‌రెడ్డి ప్రకటిస్తారని నవీన్ కుమార్ తెలిపారు. రాయలసీమలోని నంద్యాల జిల్లా కొత్తపల్లిమండలం సిద్ధేశ్వరంవద్ద కృష్ణా నదిపై కేంద్ర ప్రభుత్వం నిర్మిస్తున్న ఐకానిక్(తీగల) వంతెనకు బదులు 'బ్యారేజీ కమ్‌బ్రిడ్జి' నిర్మాణం చేపట్టాలన్న డిమాండ్, కర్ణాటకరాష్ట్రంలో కేంద్ర ప్రభుత్వ నిధులతో నిర్మిస్తున్న 'అపరభద్ర'ప్రాజెక్టు కారణంగా భవిష్యత్తులో రాయలసీమలోని అన్ని జిల్లాలు తాగునీరు, సాగునీరులేక ఎడారిగా మారుతుందని ఆందోళన వ్యక్తం చేశారు. దీనిపై రాయలసీమ జిల్లాల్లోని అందరూ ఎమ్మెల్యేలు, ఎంపిలు, అధికార ప్రతిపక్ష పార్టీల నాయకులు ప్రజల ప్రయోజనాల కోసం సుప్రీంకోర్టును ఆశ్రయించేందుకు తగిన చర్యలు చేపట్టేలా ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డితో సీమ ప్రాంత ఎంపిలు, ఎమ్మెల్యేలు చర్చించాలని కోరారు.

రాయలసీమ స్టీరింగ్ కమిటీ ఛైర్మన్ బైరెడ్డి రాజశేఖరరెడ్డి పిలుపుమేరకు తిరుపతి జిల్లా పరిధిలోని ఉపముఖ్యమంత్రి కె.నారాయణస్వామి, తిరుపతి ఎమ్మెల్యే భూమన కరుణాకర్‌రెడ్డిని, సత్యవేడు ఎమ్మెల్యే ఆదిమూలంను, శ్రీకాళహస్తి ఎమ్మెల్యే మధుసూదనరెడ్డిని, రాజంపేట ఎమ్మెల్యే మేడ మల్లికార్జునరెడ్డిని రాయలసీమ స్టీరింగ్ కమిటీ సభ్యుడు నవీన్‌కుమార్‌రెడ్డి కలిసి వినతిపత్రం అందజేశారు. తిరుపతి ఎంపి డాక్టర్ గురుమూర్తి, చంద్రగిరి ఎమ్మెల్యేలకు ఫోన్‌ద్వారా సమాచారం తెలియజేసి మద్దతు కోరినట్లు తెలిపారు.

## భోళాశంకరుని సన్నిధిలో మహాశివరాత్రి సంబరాలు

### నేడు కన్నప్ప ధ్వజారోహణంతో శివరాత్రికి శ్రీకారం



స్వర్ణశోభితంగా కనువిందు చేస్తున్న భక్తకన్నప్ప నూతన ధ్వజస్తంభం

**శ్రీకాళహస్తి, ఫిబ్రవరి 12 ప్రభాతవార్త:** తిరుపతి జిల్లాలోని శ్రీకాళహస్తీశ్వరాలయంలో సోమవారం నుంచి మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలు ప్రారంభం కానున్నాయి. ఇందుకు అధికారులు చక్కటి ఏర్పాట్లు చేశారు. స్థానిక శాసనసభ్యుడు బియ్యపు మధుసూధనంరెడ్డి చొరవతో ఈ ఏడాది ధర్మకర్తల మండలి ఉండటంతో పనులు యుద్ధ ప్రాతిపదికపై సాగాయి, అంతేకాకుండా ఈ ఏడాది గతం కన్నా భిన్నంగా నిర్వహించాలని ఎంఎల్ఏ పదే పదే ఆదేశించారు. రెండేళ్ల పాటు కోవిడ్ నిబంధనలతో భయపడుతూ భయపడుతూ ఉత్సవాలు నిర్వహించారు.

ఈ ఏడాది అలాంటి ఇబ్బంది లేనందువల్ల భారీ ఎత్తున ఉత్సవాల నిర్వహణకు నిర్ణయం తీసుకున్నారు. ఇక్కడి ఉత్సవాల్లో అగ్రతాంబూలం భోళాశంకరుడు తనకు కన్నులు అర్పించిన తిన్నడికి ఇచ్చారు.ఇది ఈ దివ్యక్షేత్రంలో ప్రసిద్ధి. ఆలయానికి తూర్పున కొండపై భక్తకన్నప్ప ఆలయ నిర్మాణం గమనిస్తే మూగజీవాలకే కాకుండా తన భక్తులకు కూడా ఎంతటి ప్రాధాన్యత ఇచ్చారో మనకు అర్థమౌతుంది. ఈ ఏడాది ఉత్సవాలు సోమవారం నుంచి ప్రారంభం కానున్నాయి.ఈఏడాది ఉత్సవాలు సోమవారం రావటంతో ఎంతో ప్రాధాన్యత సంతరించుకుంది. సోమవారం సాయంత్రం భక్త కన్నప్ప ధ్వజారోహణతో ఉత్సవాలు ప్రారంభమౌతాయి. ఇందుకు అధికారులు ముస్తాబులు చేశారు. నెలరోజులనుంచి ధర్మకర్తలమండలి చైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులు పరుగులు తీస్తూ అధికారులు, సిబ్బందిని రేయింబవళ్లు తేడా లేకుండా కృషిచేసి ఏర్పాట్లు పూర్తి చేశారు.శివరాత్రికి అవసరమైన ఏర్పాట్లు అన్ని చేపట్టారు.

**స్వర్ణశోభిత ఆలయంలో బ్రహ్మోత్సవ సంబరం:**

దక్షిణకైలాసంగా బాలసిల్లుతున్న శ్రీకాళహస్తీశ్వరాలయం స్వర్ణశోభితంతో విరాజిల్లుతోంది.రెండేళ్ల క్రితం మహాశివరాత్రి వార్షిక బ్రహ్మోత్సవాలకు కైలాస నాధుని ఆలయం స్వర్ణశోభితంగా మారి భక్తజనాలకు కనువిందు చేస్తుంది. ఈ ఏడాది భక్త కన్నప్ప ఆలయంలోని ధ్వజస్థంభంను శ్రీసిటి ఎండి సౌజన్యంతో బంగారు తాపటం చేయించారు. ఇదో కొత్త ఆకర్షణ. సాధారణంగా పరమేశ్వరుడు స్మశానాధీశుడుగా విష్ణుమూర్తిని లక్ష్మీనిలయుడుగా వర్ణిస్తుంటారు. శివుని ఆలయాలు సాధారణ అలంకారాలతో కనిపిస్తుంటే, వైష్ణవాలయాలు స్వర్ణకాంతులతో కనువిందు చేస్తూంటాయి. ఇక్కడి పాలకమండలి ప్రత్యేక శ్రద్ధచూపడంతో దాతలసహకారంతో కైలాస నాధున్ని నిలయాన్ని స్వర్ణమయంగా మార్చారు. మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలకు శ్రీకాళహస్తికి తలమానికమైన గాలిగోపురం కూడా బ్రహ్మోత్సవాలకు ప్రత్యేక కళ సంతరించుకుంది. . ఇక ఆలయం లోపల స్వామివారి ధ్వజస్తంభానికి బంగారు తాపడం భక్తులు ఆనందపరవశులయ్యేలా చేస్తోంది. స్వామి గర్భాలయంలో స్వామివారికి పవిత్రమైన పానమట్టంకు స్వర్ణతాపడం చేయడంతో భక్తజనాన్ని విశేషంగా ఆకర్షిస్తోంది. స్వామి వారి గర్భాలయమే అత్యంత విశేష మహిమాన్వితమైనది స్వామివారి ఉచ్ఛ్వాసనిశ్వాసలకు నిలయమైన వాయుదీపం చూసి భక్తులు భక్తితత్వయత్వంలో మురిసి పోతుంటారు. అలాంటి మహాభాగ్యంతో పాటు శివరాత్రికి స్వామివారి పానమట్టం స్వర్ణతాపడం భక్తజనాన్ని మనో ఆనందాన్ని రెట్టింపుచేయనున్నది. నేటి నుంచి శ్రీకాళహస్తీశ్వరాలయంలో ఏటా బ్రహ్మోత్సవాలు భక్తకన్నప్ప ధ్వజారోహణంతో శ్రీకారం చుట్టనున్నారు. గత ఏడాది కన్నా ఈ ఏడాది రెట్టింపు భక్తులు వస్తారనే అంచనాలతో ఏర్పాట్లు చేస్తున్నారు.

వార్త

పరుల దయ కోరటం అంటే తన స్వాతంత్ర్యాన్ని అమ్ముకోవడమే.
-జాన్ రస్కిన్

-గాంధీజీ

# దాయాది ప్యాకేజికి ఆంక్షల ముళ్లు!

అటు ఉగ్రవాదం, ఇటు చొరబాట్లు, పొరుగు దేశాలపై దుష్ప్రవృత్తితో పోయడమే పనిగాపెట్టుకున్న పాకిస్థాన్ ఇప్పుడు అంతర్గత సంక్షోభంలో కూరుకుపోయింది. ఒకప్పుడు చైనాను మచ్చిక చేసుకుని గ్వదర్ ఓడరేవు ఆధునీకరణ పనులు అప్పచెప్పి వందలాదికోట్ల డాలర్ల ఆర్థికసాయం పొందుతున్నప్పటికీ వాటన్నింటినీ వడ్డీతోసహా తనవైనాయిత్రుడు ముక్కుపిండి వసూలుచేస్తున్నారు. దీనితో ఇప్పుడు గల్ఫ్ దేశాల కూటమినుంచి కూడా కొంత ఆర్థికసాయం అందుతుందని ఆశించిన దాయాదికి ఇప్పుడు ఆర్థికవనరులు అడుగంటిపోయి అంతర్గత ఆర్థికసంక్షోభంలో కూరుకుని పోయింది. గడచిన రెండేళ్లుగా ఐఎంఎఫ్‌వద్ద ప్రతిపాదించిన బెయిలౌట్ ప్యాకేజి ఇప్పటికీ ఒక కొలిక్కిరాలేదు. రానురాను,రోజురోజుకూ పాకిస్థాన్ పరిస్థితులు క్షీణిస్తుండటంతో ఐఎంఎఫ్ బెయిలౌట్ ప్యాకేజీ విడుదలకు పలు షరతులు విధించింది. ఇప్పటికీ సిబ్బందిస్థాయిలోనే చర్చలుకొనసాగుతున్నాయి. అత్యున్నతస్థాయి భేటీ ఎప్పుడు జరిగేనో? ఎప్పటికీ ఈ ఒప్పందం కొలిక్కివస్తుందన్నది పాకిస్థాన్ ప్రధానమంత్రి షరీఫ్‌కుసైతం అంతుబట్టని అంశంగా ఉంది. మరోపక్క తమకు మిత్రులుగా ఉన్న దేశాలు కూడా మొండిచెయ్యిచూపిస్తున్నాయి. ఉదారంగా ఆదుకునే సౌదీ నుంచి కూడా అంతంత మాత్రంగానే నిధులు సాయం అందాయి. దీనితో ఇప్పుడు ఐఎంఎఫ్ బెయిలౌట్ ప్యాకేజీ ఒక్కటే పాకిస్థాన్‌కు దిక్కయింది. ఒకవేళ ఐఎంఎఫ్ ప్యాకేజి అందినా పాక్‌లో ఆర్థిక సంస్కరణలు అమలు అనేవి అనివార్యం అవుతున్నది. ఇంతకీ ఐఎంఎఫ్‌నుంచి పాకిస్థాన్‌కు అందేసాయం 700 కోట్ల డాలర్లు. ఇందుకోసం ఆర్థిక, విధివిధానాల ఒడంబడికలు పూర్తయ్యాయి. అన్ని షరతులను విధిగా ఒప్పుకున్న పాకిస్థాన్‌కు మొదటి విడతగా 1.7బిలియన్ డాలర్లు అందుతుందన్న నమ్మకం ఎక్కడా కలగడంలేదు. పాక్ అందజేసిన నివేదికలు, శ్వేతపత్రం పరిశీలనకు ప్రపంచ బ్యాంకు ప్రతినిధిబృందం నాథన్ పోర్టర్ నేతృత్వంలో గతనెలలోనే పర్యటించి తన నివేదికను అందించింది. ఎగుమతులు లేవు. దిగుమతులు చేసుకుందామన్నా చెల్లింపులకు విదేశీకరెన్సీ నిధులులేవు. ఇప్పటికే పాకిస్థాన్‌లో విద్యుత్‌సమస్యలు, వంటగ్యాస్ లభించని పరిస్థితి. నిత్యావసరాలు కొండెక్కి కూర్చున్నాయి. ఒకవిధంగా చెప్పాలంటే ఒకప్పుడు శ్రీలంకలో నెలకొన్న పరిస్థితులు ఇప్పుడు పాకిస్థాన్‌లో అలుముకుని ఉన్నాయి. అందుకనే మో పాక్ యువతలో ఎక్కువశాతం ఇప్పుడు విప్లవ భావాలకు ఆకర్షితులవుతున్నారనిపిస్తోంది. ఈపరిస్థితులు ఇలా ఉంటే స్మగ్లింగ్,మత్తుపదార్థాల రవాణా,అఫ్ఘాన్‌సరిహద్దుల నుంచి గంజాయిని దిగుమతులు చేసుకోవడం లేదా సాగుచేసి అక్కడినుంచి డ్రోన్లసాయంతో భారత్ సరిహద్దుల్లో స్మగ్లర్లకు జారవిడవడం వంటి పనులుచేస్తున్న పాకిస్థాన్ పాలకులకు వీటిని అరికట్టడం మాట ఎలా ఉన్నా ముందున్న ప్రధాన సమస్య ఆర్థిక పతనం నుంచి గట్టెక్కడం. ఈపరిస్థితులపైనే ఇప్పుడు పాక్‌ప్రధాని షెహబాజ్‌షరీఫ్ తలమునకలవుతున్నారు. ఆర్థికపరిస్థితి ఎలా ఉందంటే ఆదేశంలో మూడు బిలియన్ డాలర్ల దిగువకు విదేశీ కరెన్సీ నిల్వలుపడిపోయాయి. మొదటి విడతగా అందాల్సిన 1.2 బిలియన్ డాలర్ల బెయిలౌట్ ప్యాకేజి ఇప్పటికీ రాలేదు. సరికదా వస్తుందన్న ఆశలు అడుగంటి ఉండిపోతున్నాయి.వీటన్నింటినీ అధిగమించాలంటేపాక్‌లో ఇప్పుడు ఐఎంఎఫ్ సూచించిన సంస్కరణలు రావాలి. వాటిలోప్రధానంగా 170 బిలియన్ రూపాయలు అంటే సుమారు 17వేల కోట్ల రూపాయల పన్నుల వసూళ్లు చేయాలి. ఇప్పటికేఉన్న పన్నులకుతోడు అదనంగా వీటిని విధిస్తారు. సామాన్యమానవునికి ఇబ్బందులు లేకుండా ఈ పన్నువసూళ్లు ఉంటాయని పాక్ ఆర్థికమంత్రి ఇషాక్ ధర్ చెప్తున్నా ఖచ్చితంగా సామాన్యులకు భారంపడక తప్పదని చెప్పకతప్పదు.ఇక విద్యుత్ చార్జీలను పెంచాలి. దేశంలో విద్యుత్‌ఉత్పత్తికి రెండునుంచి మూడులక్షలకోట్లు వ్యయం అవుతుంటే రాబడులు 1.8లక్షలకోట్లు మాత్రమే ఉన్నాయి. దీనివల్లనే ఆర్థికలోటుపెరిగడం, తద్వారా రుణ భారం కూడాపెరుగుతోంది.ఇక విధివిధానపరిస్థితుల్లోటారిఫ్‌ను కూడా పెంచాల్సి ఉంటుంది. ఇక విదేశీ కరెన్సీ ఖజానాకోసం మిత్రదేశాలను అభ్యర్థించామని, ఖచ్చితంగా చేయూతనిస్తాయన్న ధీమాతో ఉంది. ఏది ఎలా ఉన్నా ప్రస్తుతం దేశంలో ఉన్న విదేశీ కరెన్సీ నిల్వలు 2.916 బిలియన్ డాలర్లగానున్న ప్రకరోజుల దిగుమతులకు సరిపోతాయి.మూడేళ్లక్రితం ఐఎంఎఫ్‌తో ఆరుబిలియన్ డాలర్ల బెయిలౌట్‌ప్యాకేజికి ఒప్పందంచేసుకోగా అదికాస్తా ఇప్పుడు ఏడు బిలియన్ డాలర్లకుపెరిగింది.ఇపుడు పాకిస్థాన్ ఆర్థిక పరిస్థితి మొత్తం ఐఎంఎఫ్ బెయిలౌట్ ప్యాకేజి దేవింటే సంస్కరణల మాటున పన్నులపెంపుపైనే ఆధారపడి ఉన్నది.విద్యుత్ టారిఫ్‌లు పెంచడం, కస్టమ్స్‌సుంకాలు, అమ్మకపు పన్ను, ఇంధనపన్ను,ఇలా అందుబాటులో ఉన్న అన్ని పన్నులను పెంచక తప్పేపరిస్థితులు లేవు. ప్రజల్లో ప్రభుత్వంపట్ల వ్యతిరేకత ఎదురుకాకుండా జాగ్రత్తలుపడుతున్నా అలుముకున్న పరిస్థితులు ప్రజలు తెలుసుకోలేని అజ్ఞానులేమీ కాదు.ఒకవైపు ఉగ్రవాదంపై అటు ఐక్యరాజ్య సమితి నుంచి అగ్రరాజ్యాలపర్యంతం పాకిస్థాన్‌ను ఏకాకిని చేసే పనిలోపడ్డారు. గల్ఫ్‌దేశాలకూటమి తనకు చేతనైనంతగా ఆదుకుంటూవస్తోంది.స్వదేశంలో వస్తున్న పన్ను రాబడులు పాలకుల వ్యయానికే సరిపోతున్నాయి. ఈ పరిస్థితుల్లో మిత్రదేశాల చేయూతతోపాటు ఐఎంఎఫ్‌వంటి అంతర్జాతీయ సంస్థలనుంచి అందే భూరి ఆర్థిక సాయం ఒక్కటే పాక్‌కు కొండంత బలాన్ని ఇస్తుంది. ఈలోపు పన్నులపెంపుద్వారా మొత్తం 170 బిలియన్ రూపాయల వసూళ్లను లక్ష్యంగా పెట్టుకుంటున్న షరీఫ్ ప్రభుత్వం పన్నులపెంపుతో ప్రజావ్యతిరేకతను మూటగట్టుకుంటే మరోసారి ఎన్నికలకు వెళ్లక తప్పదన్నది నిర్వివాదాంశం.

యుద్ధకాలంలోనైనా, శాంతి సమయంలోనైనా ప్రభుత్వ ఆశయం ఒక్కటే కావాలి.



విలియం హెన్రీ హ్యారిసన్

శాస్త్రంలో అపార పరిజ్ఞానంగల మేధావి కఠిన పదాలను అతి తక్కువగా ప్రయోగిస్తాడు. అల్పజ్ఞాని మాత్రం అలాంటి పదాలపై ఎక్కువ మక్కువ చూపుతాడు.



హెర్మన్ మెల్‌విల్

## ప్రజావాక్కు

### రాజకీయాలలో సంయమనం అవసరం

రాజకీయాలలో సంయమనం, మాట నిలకడతనం వంటి లక్షణాలు ఉండటం ఎంతోఅవసరం. అయితే ఈ మధ్య రాజకీయ నాయకుల భాష చూస్తుంటే ఎంతో ఆందోళన కలుగుతోంది. ఉన్నతపదవులలో ఉన్నవారు,విస్తారమైన రాజకీయ అనుభవం ఉన్నవారు కూడా ఆవేశంతో రగిలిపోతూ ప్రత్యర్థులపై ప్రచురణార్హం కాని భాష వినియోగిస్తూండడం, అవి వైరల్ అయ్యి ప్రపంచ దేశాలలో ఉన్న మన తెలుగువారు చదవడం కూడా జరుగుతోంది. తిత్తి తీస్తా, నాలుక కోస్తా, చంపుతా, చెప్పుతో కొడతా,కుక్కలు,నక్కలు,తోడేళ్ల వంటిఅసభ్యకర పదజాలంతో పరస్పర విమర్శలు చేసుకుంటుండడం బాధాకరం. విమర్శలు నిర్మాణాత్మకంగా,మంచి పదజాలంతో, వ్యంగ్యంగా ఉంటే ఎవరికి ఏం బాధ కలగదు. తామువాడుతున్న పదజాలం యావత్ ప్రపంచంవింటోందన్న విషయం మననేతలకు ఎరుక కావాలి. అంతేగాని ఎంతఅసభ్య పదజాలం ప్రయోగిస్తేఅంతగా ప్రజలు మనల్ని ఇష్టపడతారనుకోవడం ఉట్టి భ్రమ. మీడియా కూడా ఇలాంటిపదజాలాన్ని ప్రింటులోగాని,టెలికాస్ట్‌లోగాని రాకుండా ఉండేలా స్వీయ నియంత్రణ విధించుకోవడం మంచిది.

-సి.హెచ్.ప్రతాప్, శ్రీకాకుళం

### బిజెపి పేదల పార్టీ కాదు

బిజెపిలో కోట్ల రూపాయలు అంతకన్న ఎక్కువ కరెన్సీ నోటు ఉన్నవారే అధికంగా ఉన్నారు. ఆనోట్లను తీసుకుని ఎన్నికలలో పోటీ చేసేందుకు వారికి అవకాశం కల్పిస్తున్నారు. పేదవారికి మాత్రం అవకాశం ఇవ్వడం లేదు. రాజకీయాల్లో సరే కనీస జీవనాన్ని గడిపే అవకాశం అయినా ఇవ్వటం లేదు. అధికారంలోకి వచ్చిన తొమ్మిదేళ్ల నుంచి పేదవారి పట్ల వివక్ష చూపుతూనేఉంది. బడ్జెట్‌లోను వారికి మొండిచేయి. భిన్నమైన పార్టీ బిజెపి అధికారంలోకి వస్తే తమకంతా మంచి జరుగుతుం దని తమ దరిద్రంపోతుందని ఆశించిన పేదలు, మధ్యతరగతి వారికి నిరాశ మిగిలింది.

-మిథునం, హైదరాబాద్

### మధ్యాహ్నభోజనంలో నాణ్యతాలోపం

మధ్యాహ్నభోజనం తిన్నపాఠశాల విద్యార్థులు అస్వస్థతకు గురవుతున్నారు.నిర్వాహకులకు బిల్లులు చెల్లించకపోవడంతో వారు నాసిరకం పదార్థాలతో మమ అనిపిస్తున్నారు. వండి వడ్డించే వారికి వేతనాలు కూడా సరిగా ఇవ్వడం లేదు. నాడు- నేడు విద్యారంగంలో విప్లవాత్మక మార్పులు అంటూ పత్రికల్లో భారీ ప్రకటనలు గుప్పిస్తున్న పాలకులు వాస్తవ పరిస్థితిని గుర్తించి మధ్యాహ్నభోజనం కాస్తనాణ్యతగా ఉండేలా చూడాలి.

-జి.భారతీదేవి, ఏలూరు, ఏలూరుజిల్లా

### బస్సుల్లో స్త్రీలకు సీట్లు పెంచాలి

హైదరాబాద్ నగరంలో ప్రతివెయ్యిమంది పురుషులకు తొమ్మిది వందల యాభైఐదు మందిమహిళలు ఉన్నారు. అంటే దాదాపు అంతే నిష్పత్తిలోఉన్నారు. స్త్రీలుకూడా మగవాళ్లతో సమానంగా విద్యలో, ఉద్యోగాల్లో పోటీపడుతున్నారు. వారు ప్రతి రోజు ఉద్యోగాలకు,కళాశాలలకు వెళ్లాలంటే సామాన్య ధరలతో అందుబాటులో ఉన్న రవాణాసౌకర్యం బస్ మాత్రమే. రోడ్డు రవాణా సంస్థ బస్సులలో మహిళలకు అతి తక్కువగా సీట్లు ఉండటం వలనచిన్నారిఆడపిల్లలు,బాలింతలు,ఉద్యోగినీలు చాలా దూరం అతికష్టంగా ప్రయాణిస్తున్నారు.కాలేజీ చదివేయువతీ, యువకులు స్మార్ట్‌ఫోన్ చూస్తూ సాటి మహిళలకు కూర్చోడానికి సీట్ ఇవ్వడంలేదు. యువస్త్రీ శిఖామణులు ముందుగావచ్చి స్నేహితురాళ్లతో ముచ్చటిస్తూ నిలబడి ఉన్న తోటి వృద్ధ స్త్రీలకు సీట్ ఇవ్వడం లేదు. చట్టసభల్లో, ఉద్యోగాల్లో స్త్రీలకు రిజర్వేషన్లకు అవకాశం కలిగిస్తున్నారు. కానీ రోజువారి బస్ ప్రయాణంలో వయస్సు మీరిన స్త్రీలు చాలా కష్టాలు ఎదుర్కొంటున్నారు.

-ఆళవందార వేణుమాధవ్, హైదరాబాద్

### స్వార్థ రాజకీయాలు విడనాడాలి

మనభారతదేశంలో స్వాతంత్ర్యం రాకముందు ఎంతో మంది భారతీయులు నిస్వార్థంగా స్వాతంత్ర్యపోరాటం చేసి అమరులయ్యారు. వారు బ్రిటిష్ కొలువులో ఉద్యోగాలు చేసి ఉండి ఉంటే లక్షలు సంపాదించే వారేమోకాని వారు అలా చేయలేదు. కాని నేడు మనదేశంలో రాజకీయ నాయకులు పదవులు అడ్డం పెట్టుకొని పందికొక్కుల్లా రాబందుల్లా ప్రజల సొమ్ము తింటున్నారు. బాబాసాహెబ్ అంబేద్కర్ రాజ్యాంగాన్ని రచిస్తే ఆయన పొందుపరిచిన రాజ్యాంగ సూత్రాలు తుంగలో తొక్కి స్వార్థపూరితంగా కోట్లు సంపాదిస్తున్నారు. ఇదే ఇలాగేపోతే ప్రజాస్వామ్యం అంతరించిపోయే అవకాశం ఉంది. కావునా రాజకీయ నాయకులు, పార్టీలు తమ పద్ధతులు మార్చుకోవాలి.

-సరికొండ రవిప్రకాశ్‌రాజు, సూర్యాపేట జిల్లా

### జోనల్ కార్యాలయాల ఏర్పాటు ఎప్పుడు?

రాష్ట్రంలోని కోస్తాప్రాంతం ప్రజల సౌలభ్యం కొరకు విజయవాడ, విశాఖపట్నంలో లోకాయుక్త జోనల్ కార్యాలయాలు ఏర్పాటు చేయాలని రాష్ట్ర లోకాయుక్త రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరి సంవత్సరం కాలం గడిచిపోయింది. అయినా ప్రభుత్వం వైపు నుంచి ఎటువంటిస్పందన లేదు. పాలన వికేంద్రీకరణతోనే అభివృద్ధి సాధ్యం అంటున్న పాలకులు లోకాయుక్త జోనల్ కార్యాలయాలను ఎందుకు విజయవాడ, విశాఖలో ఏర్పాటు చేయలేకపోయారో ప్రజలకు చెప్పాలి.

-జి.ఆర్.కృష్ణ, ముస్తాబాద, కృష్ణాజిల్లా

**ఎడిట్ పేజీకి..** ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు. e-mail : editpage@vaartha.com

# ఉప ప్రణాళికల అమలులో ఉదాసీనత!

**ఎస్సీ, ఎస్టీ ఉపప్రణాళిక చట్టం అమలుకు ఇప్పటికైనా పటిష్ట ఏర్పాటు జరగాలి. దళిత ఆదివాసీల ప్రాధాన్యాలను పరిగణనలోకి తీసుకొని పథకాలు సంఘాలను భాగస్వాములను చేయడం తప్పనిసరి. చట్టాన్ని ఉల్లంఘించిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలి. తెలుగు రాష్ట్రాల్లో ఉన్నత విద్యకు నోచుకొని ఎస్సీల్లో 22శాతం, ఎస్టీలలో 33శాతం విద్యార్థుల కోసం ప్రత్యేక ప్రణాళిక రచించి అమలు చేయాలి.మానవాభివృద్ధి సూచికలో అత్యంత ప్రధానమైన విద్యతో పాటు వైద్యాన్ని చేర్చాలి. తెలుగు రాష్ట్రాల్లో ఎస్సీ,ఎస్టీల జనాభా నిష్పత్తి మేరకు నిధులు ఖర్చు చేయడం ప్రభుత్వాల బాధ్యత. పాలకులు దానికి కట్టుబడి ఉన్నప్పుడే దళిత, గిరిజన సాధికారత సాకారమవుతుంది. ఎస్సీ,ఎస్టీల సంక్షేమం కోసం వారి జనాభాను గణనలోకి తీసుకుని ప్రత్యేక పథకాలను రూపొందించాలి.**



గుమ్మడి లక్ష్మీనారాయణ

షెడ్యూల్డు కులాలు, తెగల అభ్యున్నతి, సామాజిక భద్రతకు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో షెడ్యూల్డ్ కులాల ఉప ప్రణాళిక, షెడ్యూల్డ్ తెగల ఉప ప్రణాళిక (ఆర్థిక వనరుల ప్రణాళికా రచన, కేటాయింపు, వినియోగం) చట్టం-2013 తెచ్చారు. ఈ చట్టం ప్రకారం అన్ని శాఖలకు ప్రభుత్వ కేటాయింపుల్లో 16.4 శాతం నిధులను ఎస్సీలకు, 6.6శాతం నిధులు ఎస్టీలకు జనాభా ప్రకారం ఖర్చు చేయాలి. ఉమ్మడి రాష్ట్ర విభజన తరువాత కేటాయింపులు మారాయి. ఆంధ్రప్రదేశ్‌లో ఎస్సీలకు 16.4, ఎస్టీలకు 5.3 శాతం, తెలంగాణలో ఎస్సీలకు 15.45, ఎస్టీలకు 9.3 శాతం చొప్పున అభివృద్ధి వ్యయాన్ని బడ్జెట్‌లో కేటాయించాల్సి ఉంది. చట్టం అమలులోకి వచ్చి 2023 జనవరి 24 నాటికే పదేళ్లు గడిచింది. దాని అమలుకు చిత్తశుద్ధితో పని చేస్తున్నామని చెబుతున్న ప్రభుత్వాలు నేటికీ ఎస్సీ,ఎస్టీలకు చేసింది అంతంత మాత్రమే. ఎస్సీ,ఎస్టీ ఉప ప్రణాళిక చట్టం ద్వారా బడ్జెట్ కేటాయింపుల్లో 2011 జనాభా లెక్కలను కాకుండా 2001 లెక్కలనే పరిగణనలోకి తీసుకున్నారు. అంటే పదేళ్లలో పెరిగిన జనాభాను విస్మరించారు. చట్టం అమలుకు పదేళ్ల కాల పరిమితి విధించారు. చట్టం అమలు అనేది నిరంతర ప్రక్రియగా ఉండాలి తప్ప, కాలపరిమితితో సాధించేది ఏమీ ఉండదని ఇవి తేటతెల్లం చేస్తున్నాయి. సాధారణ పథకాల ఖర్చును సైతం ఎస్సీ, ఎస్టీ ఉప ప్రణాళికలో చూపించే అవకాశం కల్పించడం ఈ చట్టంలోని మరో లొసుగు. ఉపాధి హామీ పథకంలో పనిచేసే ఎస్సీ, ఎస్టీల మళ్లింపు వల్ల తీరని నష్టం జరుగుతోంది. వారికి ఇచ్చే వేతనం, షెడ్యూల్డు కులాలు, షెడ్యూల్డు తెగల ప్రజలకు ఇచ్చే పింఛన్, ప్రస్తుత ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం అమలు చేస్తున్న 'నవ రత్నాల'ను ఉపప్రణాళిక బడ్జెట్ ఖర్చుగానే చూపుతున్నారు. ఇది ఆ వర్గాలకు అన్యాయం చేయడమే. ఆర్థిక సంవత్సరంలో ఎస్సీ, ఎస్టీ ఉప ప్రణాళికలకు కేటాయించిన బడ్జెట్లో మిగిలిన మొత్తం మురిగిపోయేలా చట్టం చేశారు. మిగులు బడ్జెట్‌ను వచ్చే యేడాది కేటాయింపులకు కలపాలన్న సూచనలను గాలికి వదిలేశారు. 2017-22 మధ్య అయిదేళ్లకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ అభివృద్ధి వ్యయ బడ్జెట్ రూ.5,89,309 కోట్లు. అందులో 16.4 శాతం (రూ.96,647 కోట్లు) ఎస్సీలకు వెచ్చించాలి. కానీ రూ.69,213 కోట్లు మాత్రమే కేటాయించారు. ప్రత్యేకంగా ఎస్సీలకు ఉద్దేశించిన (లక్షిత)పథకాలకు రూ. 27,394 కోట్ల వ్యయం చేశారు. ఎస్టీలకు 5.3 శాతం (రూ.31,233 కోట్లు) వెచ్చించాల్సి ఉండగా రూ. 24,003 కోట్లు కేటాయించారు. రూ. 7,284 కోట్లు మాత్రమే లక్షిత తెలంగాణలో వెచ్చించారు. అయిదేళ్లకు అభివృద్ధి రూ. 4,97,719 కోట్లు.అందులో 145.45 శాతం(రూ.58,000కోట్లు) ఎస్సీలకు కేటాయించాలి. రూ. 81,070 కోట్లు కేటాయించిన లక్షిత పథకాలకు రూ.31,825 కోట్లు ఖర్చు చేశారు. ఎస్టీలకు 9.3 శాతం (48,288కోట్లు) బదులు రూ.79 కోట్లు కేటాయించారు.లక్షిత పథకాలకు రూ.18,915 కోట్లు వ్యయం చేశారు.





నిరుపేద ఎస్సీ,ఎస్టీ విద్యార్థులకు మండలాన్ని ప్రామాణికంగా తీసుకొని అక్కడ ఉన్న బెస్ట్‌కార్పొరేట్ స్కూల్‌ను గుర్తించి ఎస్సీ, ఎస్టీ విద్యార్థులనూ స్కూల్లో చదివించేందుకు అయ్యే ఖర్చును సబ్‌ప్లాన్ నిధుల ద్వారా మంజూరు చేసేందుకు ఉద్దేశించిన పథకం 'బెస్ట్ అవైలబుల్ స్కీం' ద్వారా చాలామంది లబ్ధిపొందారు. ఇతరదేశాల్లో డిగ్రీ అనంతర విద్యను చదువుకునేందుకు విద్యోన్నతి పథకం ద్వారా ఆ ప్రభుత్వం చేయూత నిచ్చింది. మెరిట్ అప్ గ్రేడేషన్, స్కిల్ అప్ గ్రేడేషన్, బుక్‌బ్యాంక్ వంటి పథకాల ద్వారా పోస్ట్ గ్రాడ్యుయేషన్ విద్యార్థులకు ప్రోత్సాహకాలు అలాగే కేంద్ర నిధులద్వారా స్వయం ఉపాధిపథకాలు గతంలో అమలుజరిగాయి. ఎస్సీ,ఎస్టీలు ఇతర వర్గాలతో సమాన స్థాయికి వచ్చేందుకు ఇటువంటి పథకాలు దోహదపడతాయి. ఎస్సీ సబ్‌ప్లాన్ గత వార్షిక బడ్జెట్‌లో ఎస్సీకార్పొరేషన్‌కు దాదాపు 2000 కోట్లుకేటాయింపులు చూపించగా, వాటిని నవరత్న పథకాలకు మళ్లించడం విచిత్రం. ఇదే తరహాలో ఉంటే అభివృద్ధి వేగవంతం ఎలా అవుతుంది? ప్రతి ప్రభుత్వానికి వారి ప్రాధాన్యతలు వారికి ఉంటాయి. వైఎస్సార్ పార్టీ నవరత్నాలకు అధిక ప్రాధాన్యత ఇవ్వడంలో ఏ విధమైన వ్యతిరేకత లేదు. కానీ ఎస్సీ,ఎస్టీ సబ్‌ప్లాన్ విషయంలో అలక్ష్యం వహిస్తూ, వారి నిధులను వారికేఖర్చు చేయాలనే ప్రాథమిక సూత్రాన్ని విస్మరిస్తున్నది. మొక్కుబడిగా బడ్జెట్ కేటాయింపులు చేసి సాధారణ పథకాల్లో ఎస్సీ,ఎస్టీల శాతాన్ని లెక్కగట్టి వారికి నిధులను కేటాయిస్తున్నట్లు చూపించడం ద్వారా సబ్‌ప్లాన్ అమలు తీరును అవహేళన చేస్తున్నారు. గతంలో సబ్‌ప్లాన్ నిధులను హైదరాబాద్ సుందరీకరణకు కూడా వాడారు.ఇరు రాష్ట్రాలలో ఎస్సీ,ఎస్టీ స్టేట్ కౌన్సిల్ సమావేశాలు జరగడం లేదు. నోడల్ ఏజెన్సీల సమావేశాలు జరిగిన సందర్భాలు చాలా తక్కువ. ఇక ఉన్నతస్థాయి వర్కింగ్ గ్రూప్ సమావేశం ఊసే ఎత్తడం లేదు. జిల్లా మానిటరింగ్ కమిటీల ఏర్పాటుకాని,సమీక్షలు కానీనివేదికలు భూతద్దంలో వెతికినా కనిపించవు. ఇది ప్రభుత్వ బాధ్యతారాహిత్యమే. చట్టాన్ని సక్రమంగా అమలు చేసే ఉద్దేశంగాని, ఎస్సీ,ఎస్టీల నిధులను కొన్ని ప్రత్యేక పథకాల ద్వారా వారికి ఉపయోగించాలనే శ్రద్ధ ఈ ప్రభుత్వాలకు లేదు.వారం రోజుల క్రితం చట్టాన్ని మరో 10 సంవత్సరాలకు పొడిగించేందుకు ఆర్డినెన్స్ ఇచ్చినట్లు తెలుస్తోంది. చట్టం అమలే సరిగా లేనప్పుడు పొడిగింపు ద్వారా ఒనగూరే ప్రయోజనం ఏమున్నది. ఉప ప్రణాళిక సక్రమ అమలు కొరకు ఉద్దేశించిన పాలనావ్యవస్థలను ఒకసారి అయిన సమావేశపరిస్తే అధికారులు, సంబంధితులు ఇచ్చే సూచనలు ఆధారంగా నైనా నిర్ణయాలు తీసుకునే అవకాశం ఉంటుంది. గతంలో ప్రభుత్వాలు రూపొందించిన సబ్‌ప్లాన్ నిబంధనలను ఒక్కసారి పరిశీలిస్తే నిబంధనల అమలు ఎలాఉందో అవగతమవుతుంది. ఎస్సీ, ఎస్టీ ఉపప్రణాళిక చట్టం అమలుకు ఇప్పటికైనా పటిష్ట ఏర్పాటు జరగాలి. దళిత ఆదివాసీల ప్రాధాన్యాలను పరిగణనలోకి తీసుకొని పథకాలు సంఘాలను భాగస్వాములను చేయడం తప్పనిసరి. చట్టాన్ని ఉల్లంఘించిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలి. తెలుగు రాష్ట్రాల్లో ఉన్నత విద్యకు నోచుకొని ఎస్సీల్లో 22శాతం, ఎస్టీలలో 33శాతం విద్యార్థుల కోసం ప్రత్యేక ప్రణాళిక రచించి అమలు చేయాలి.మానవాభివృద్ధి సూచికలో అత్యంత ప్రధానమైన విద్యతో పాటు వైద్యాన్ని చేర్చాలి. తెలుగు రాష్ట్రాల్లో ఎస్సీ,ఎస్టీల జనాభా నిష్పత్తి మేరకు నిధులు ఖర్చు చేయడం ప్రభుత్వాల బాధ్యత. పాలకులు దానికి కట్టుబడి ఉన్నప్పుడే దళిత, గిరిజన సాధికారత సాకారమవుతుంది. ఎస్సీ,ఎస్టీల సంక్షేమం కోసం వారి జనాభాను గణనలోకి తీసుకుని ప్రత్యేక పథకాలను రూపొందించాలి. ●

# అన్నదాతను ఆదుకోవడం అందరి బాధ్యత

**దుర్గమ్ భైతి**

మనది వ్యవసాయ ప్రధాన దేశం.రైతే రాజు. రైతు లేనిదే రాజ్యం లేదని గర్వంగా చెప్పుకుంటాం. జై జవాన్, జైకిసాన్ అని గట్టిగా నినాదాలు చేస్తాం. నిత్య కృషి వలురైన రైతుల పరిస్థితి దినదినగండమే. ప్రతిపాలక పక్షం తమది రైతు ప్రభుత్వమని చెబుతారు. తమని గెలిపిస్తే రైతులకు మేలు చేస్తామని ప్రతిపక్ష పార్టీలు వాగ్దానాలు చేస్తుంటాయి. గల్లీ నుండి ఢిల్లీ వరకు నాయకులు వేదికలపై రైతుల కోసమే తాము పని చేస్తున్నామని ప్రకటిస్తారు. మనది వ్యవసాయ ప్రధాన దేశం కాబట్టి అందరు రైతుల గురించి ప్రస్తావిస్తారు. ఇది మనమందరం గర్వపడాల్సిన విషయం. అయినప్పటికీ రైతులు సంతోషంగా వ్యవసాయం చేస్తున్నారా అనేది బాగా ఆలోచించవలసిన విషయం.వర్షాభావ పరిస్థితులపై ఆధారపడిన రైతులు ఆ సంవత్సరం వర్షాలు కురియనిచో వారు పొట్టకూటి కోసం నగరాలకు లేదా ఇతర ప్రాంతాలకు వెళ్లవలసిన దుస్థితి. ఇక నీటి వనరుల ద్వారా సేద్యం చేసే వారు అయితే విత్తన కొనుగోలు నుండి ధాన్యం అమ్మకం వరకు రైతులు ఎక్కడో ఒకచోట మోసపోతూనే ఉన్నారు. నకిలీ విత్తనాలు కావచ్చు, ట్రాక్టర్ యజమానులు కావచ్చు. పంట సమయంలో చీడపురుగుల బెడద కావచ్చు. చేతికి వచ్చిన పంట ప్రకృతి వైరీత్యాల వల్ల (అకాల వర్షం, వరదలు, రాళ్ల, గాలివానలు, కరవు మొదలైనవి) వచ్చే నష్టం కావచ్చు. మార్కెట్‌లో దళారీల దోపిడీ వలన ఇలా రైతు జీవనం దినదిన గండంగా మారింది. రైతు అంటే అందరికి అలుసే.ఏదో ఒక రకంగా రైతులను మోసం చేయాలనే చూస్తారు. ప్రకృతి కరుణించి, పంటలు మంచిగా పండినా రైతులకు పెద్దగా ప్రయోజనాలు లేవు. ఉదాహరణకు ఒక రైతు ఎకరం పొలంలో వరి పంట సాగు చేస్తే సగటున 18 నుండి 25 క్వింటాళ్ల దిగుబడి వస్తుంది. ప్రభుత్వ మద్దతు ధర 2060 రూపాయల ప్రకారం అతనికి సగటున దాదాపు 46 వేల రూపాయలు వస్తాయి. ఎకరానికి సాగుకి అయ్యే ఖర్చు,విత్తనాలకు 1800, సహజ ఎరువు లకు 3000, ట్రాక్టర్ దున్నకమునకు పదివేలు, కృత్రిమ ఎరు వులకు 2,500,చీడపురుగుల నివారణకు వెయ్యి,నారు, నాట్లు, కలుపు, కూలీలకు ఐదువేలు, గొర్రు, ఒడ్డు చదును చేయడానికి రెండువేలు (60 శాతం మంది ఈ పని రైతులే చేస్తారు), వరి కోత మిషన్‌కు2500,రవాణా, మార్కెట్ ఖర్చులు 1500, అద నపు ఖర్చులు వెయ్యి రూపాయలు అనుకున్నా రైతుకు మిగిలేది పదివేల నుండి 15వేలవరకు మాత్రమే.ఇది ఒక అంచనా మాత్రమే. అన్ని చోట్లా ఇలాగే ఉండకపోవచ్చు. ఒక్కొక్కసారి పెట్టుబడి కూడా గిట్టుబాటు కాకపోవచ్చు. ఎక్కువ లేదా తక్కువ అక్కడి పరిస్థితులను బట్టి మారవచ్చు అనే విషయాన్ని గమనించాలి. కౌలు రైతులయితే వారికి ఇంకా ఖర్చులు అదనంగా ఉంటాయి. కొన్ని నేల స్వభావం, విత్తనాల నాణ్యత, ఎరువుల వాడకం, నీటిపారుదల, రైతుచూపించే శ్రద్ధను బట్టి దిగుబడిలో హెచ్చు తగ్గులుంటాయి. ఏరకంగా చూసినా ఆరు నెలలపాటు శ్రమించిన రైతుకు మాత్రం సరైన ప్రతిఫలం రావలసి ఉంది. ఇప్పటికైనా ధాన్యం మద్దతు ధరను ప్రభుత్వం రైతుశ్రేయస్సుని దృష్టిలో పెట్టుకుని పెంచాలి. ఎరువుల ధరలు నియంత్రణ చేయాలి. నకిలీ విత్తనదారుల నుండి రైతులను రక్షించాలి. ఎక్కువ మంది రైతులకు సాంకేతికత గురించి తెలియదు. వ్యవసాయశాఖ నిత్యం రైతులకు అందుబాటులో ఉండి, వారిని జాగృతపరచాలి. పంట చేను సంరక్షణ కొరకు వ్యవసాయ అధికారులు ఎప్పటికప్పుడు రైతులకు సూచనలు తెలియచేయాలి. పంట నష్టపోయిన రైతులను ప్రభుత్వం ఆదుకోవాలి. డాక్టర్, ఇంజినీర్, లాయర్, పోలీసు, క్రికెటర్ నవుతాను అనే నేటి విద్యార్థులు నేను రైతునై మట్టిలో మాణిక్య సిరులు పండిస్తాను అని గర్వంగా చెప్పిన రోజు మన రైతులకు మంచి రోజులు వచ్చినట్లుగా భావించవచ్చు. పారిశ్రామిక వేత్తలు, స్వచ్ఛంద సంస్థలు, క్రికెటర్లు, సినిమారంగ ప్రముఖులు రైతుల గురించి ఆలోచన చేయాలి. చిన్న,సన్నకారు రైతులకు పెట్టుబడి సహాయం చేయాలి. ప్రకృతి వైపరీత్యాలు సంభవించిన సమయంలో చేయూతనివ్వడానికి ముందుకు రావాలి. లాభం వచ్చినా, నష్టం వచ్చినా నేలతల్లిని నమ్ముకుని వ్యవసాయాన్ని అంకితభావంతో చేస్తూ దేశంలో ఆహార కొరత లేకుండా నిత్యం శ్రమిస్తున్న ఓ అన్నదాత నీకు వందనం. అటువంటి అన్నదాతలను ఆదుకోవడం మనందరి బాధ్యతగా ప్రతి వారు భావించాలి. నిజమైన భారతం వ్యవసాయ క్షేత్రంలో ఉన్నదని ప్రపంచానికి చాటి చెప్పాలి. భావి భారత పౌరులైన విద్యార్థులను క్షేత్రపర్యటనల నిమిత్తం వ్యవసాయ పొలాలకు తీసుకెళ్లి రైతుల గొప్పదనం గురించి తెలియపరచాలి. ●

# రాజకీయాలలో యువత పాత్ర పెరగాలి

**పి.సుష్మ**

రాజకీయాలంటే వయసు మళ్లీ పోవాలి. తలలు పండిపోవాలి అన్నది ఒకప్పటి మాట. కానీ ప్రస్తుత పరిస్థితులు మారాయి. అదొక అంతుపట్టని ఆట.ఒక వర్గానికో ఆర్థికంగా బాగా కలిగి ఉన్న వ్యక్తులకో సంబంధించిన విషయం. ఇది సామాన్యుడికి ఆలోచించడానికి కూడా అర్హత లేని విషయంగా పరిగణించబడుతుంది. అదే ఆలోచన ధోరణితో తరాలు అడుగులేస్తున్నాయి అని చెప్పుకోవడంలో ఎలాంటి అతిశయోక్తి లేదు. ఈ సువిశాల భారతదేశంలో 14 సంవత్సరాల నుంచి 40 సంవత్సరాల వయసు గల వ్యక్తులతో కూడిన తరగతి అనగా యువతే అత్యధిక సంఖ్యలో ఉన్నారు. శారీరకంగానూ, మానసికంగానూ అత్యంత శక్తివంతమైన తరగతి కాకుండా దేశాభివృద్ధికి తమ కుటుంబాల అభివృద్ధికి అన్ని విధాలా కృషి చేసేవారు వీరే. భారతదేశానికి వెన్నముక యువత. నేటి యువతే రేపటి దేశభవిత అన్న సూక్తులతో తప్పవారి శక్తిసామర్థ్యాలను రాజకీయాల్లో ఉపయోగించుకునే అవకాశం ఏ రాజకీయపార్టీలు ఇవ్వడం లేదనే చెప్పుకోవాలి. వ్యక్తిగతంగాను సామాజికంగానూ కుటుంబపరంగాను వాటిగల కారణాలు కూడా లేకపోలేదు. రాజకీయం అంటే పెట్టుబడులతో కూడుకున్న వ్యాపారంలా మారిపోయింది. అందులోనూ వారసత్వ రాజకీయాలు, తండ్రితాతలు ఇతర రక్తసంబంధీకుల అండదండలతో బరిలోకి దిగేవాళ్లు ఎక్కువ సంఖ్యలో ఉన్నారు. కొత్తగా అభివృద్ధి సమాజసేవ అనే ఆశలతో వచ్చేవాళ్లు ఆర్థికంగా బలంగా ఉన్నవారైతే ఏఅధికార పార్టీలోనూ నామమాత్రపు పదవుల్లోనూ, ఆర్థికంగా లేనివారు కార్యకర్తలుగానో నిలదొక్కుకోవడానికి నానా అవస్థలు పడుతున్నారు. బరిలో దిగేముందు కర్తవ్యాల గురించి దిగాక కహానీలు చెప్పే నాయకులు కూడా కోకొల్లలు. వరుస వారసత్వ రాజకీయాల చరిత్రలు విని అది మనకు సంబంధం లేని విషయంగా తీసుకున్న యువత కూడా లేకపోలేదు. కొత్త సీసాల్లో పాతసారా లాగానే పరిస్థితులను చూసి రాజకీయాల పట్ల చైతన్యవంతం అయ్యే యువత కంటే విసిగిపోయి అసహ్యించుకొని, మనకు అనవసరమైనదని భావించేవాళ్లే ఎక్కువ మోతాదులో ఉన్నారు. సమాజంలో వ్యక్తిగతంగా తమ కాళ్లపై తాము నిలబడటమే నిలువెత్తు ప్రశ్నలా మిగిలిపోయింది. కుటుంబం దగ్గరే సగం యువత జీవితాలు అగాధంలో నెట్టి వేయబడుతున్నాయి. ఆర్థిక వెనుకబాటుతనం ఒక కారణమైతే దాన్ని అధిగమించడానికి గల ఉపాధి అవకాశాలు లేకపోవడం ఇంకో కారణం.ఇంకో 20ఏళ్లపాటు జనాభా పరంగా భారతదేశంలో యువతే అత్యధికంగా ఉంటారని మరే దేశం భారతదేశాన్ని అందుకోలేదనే అంచనాలు ఆనందంతోపాటు ఎన్నడూ లేని స్థాయిలో నిరుద్యోగిత ఉందని చేదు వార్తను కూడా చేరవేసింది. నూతన విద్యావిధానాలు యువతను విద్యావంతులుగా తీర్చిదిద్దడంలో అభివృద్ధిచెందుతున్న ఆర్థికంగా నిలదొక్కుకునే అవకాశాలను కల్పించడంలో కొంత మేరకు వెనుకబాటుతనంలోనే ఉంది.వారి శక్తిసామర్థ్యాల మేరకు ఉపాధి కల్పన యువత దేశానికి వరమవుతుంది. పని దొరకని, దొరికినా భద్రత లేని జీవితాన్ని జీవిస్తున్నారు. అలాంటివారు సమాజాభివృద్ధికి తమవంతు తోడ్పాటును ఎలా అందిస్తారు?తమ జీవితానికి మనుగడ ముప్పు ఉన్నప్పుడు ఉపాధి అవకాశాల కోసం తప్ప వేరే ఆలోచన లేకుండా దేశం పట్ల కుటుంబపట్ల తమ హక్కులను బాధ్యతలను రోజు



రోజుకు మర్చిపోతున్నారు. దీనికితోడు తల్లిదండ్రులు ఒక నిర్దిష్ట లక్ష్యంతో పిల్లల్ని తయారు చేస్తున్నారు. వారు వారికి సంబంధించిన పనులతోనే భవిష్యత్తు నిర్మించుకోమని చెప్తున్నారేతప్ప సామాజిక కార్యక్రమాలు సహకరించాలని కోరుకోవడం లేదు.నిరుద్యోగం, ప్రభుత్వ ఉద్యోగాలు చేరడానికి లంచాలు, రికమండేషన్లు అంటూ అసాంఘిక కార్యకలాపాలని చూసిన యువత రాజకీయ అధికారానికి దూరంగా ఉండాలని కోరుకుంటున్నారు. దేశ అభివృద్ధిలో యువతను భాగంచేస్తూ రాజకీయ చైతన్యం కలిగించే కార్యక్రమాలు ఏప్రభుత్వాలుకానీ పార్టీలుకాని చేయడంలేదు.తమ తాత్కాలిక ప్రయోజనాలకోసం పార్టీలు ప్రలోభాలు పలుకుతూ, శాశ్వత ప్రయోజనాలను విస్మరిస్తూ దేశభక్తి అనే మాటను పక్కకు పెట్టి కులతత్వం, మతతత్వం, ప్రాంతీయతత్వం అంటూ సమాజాన్ని నాలుగు రకాలుగా విడగొట్టి విద్వేషపూరితమైన చర్యలకు పాటుపడుతున్నాయి. రోజురోజుకి నాయకుల అవినీతి కథలు బయటికి వస్తున్న తీరు కూడా దేశ యువతకు రాజకీయాల పట్ల అసహనాన్ని పెంచుతున్నది. ప్రభుత్వాలు సరైన యువజన విధానాలను అమలుపరచకపోగా కార్పొరేట్ పెట్టుబడులతో ఆకర్షణీయంగా తెలియకుండానే విలువైన సమయాన్ని, మన ఆర్థిక సంపదను ఏకపక్షంగానూ ప్రభుత్వ అనుమతితో ఉన్నా అది బయటకు కనిపించకుండా గుట్టుచప్పుడుగా యువతశక్తిని సమయాన్ని దోచేస్తున్నాయి. మద్యపానాలు, ధూమపానం సామాజిక మాధ్యమాలు అంటూ తమ ఒత్తిడిని తగ్గించుకోవడానికి అలవాటుగా వాడుతూ అది కాస్త వ్యసనంగా మారి పెడదారి పడుతున్నారు. ప్రస్తుత రాజకీయాలలో సుభాష్‌చంద్రబోస్, భగత్‌సింగ్, ఆజాద్, తిలక్ మొదలైనటువంటి మార్గదర్శకత్వం చూపించే నాయకులు లేరు. తమ భావాలతో ఆలోచనలతో యువత మదిలో కొత్త విప్లవాన్ని తీసుకువచ్చే రాజకీయ గురువులు కరవయ్యారు. తమ స్వార్థాల కోసమే పని చేస్తూ ప్రజాసంపద కొల్లగొడుతూ అక్రమ ఆస్తులు ఆర్జిస్తూ వారసత్వ రాజకీయాలను విస్తరింప చేసుకుంటున్నారు తప్పా ఓ కొత్తతరం, ఓ కొత్త ఒరవడి సృష్టించడానికి సహాయసహకారాలు అందించట్లేదు.రాజకీయ వాతావరణం రోజురోజుకు క్షీణించడమే కాక నిజమైన రాజకీయ నాయకుల స్థానంలో అధికారం, సంపద కోసం అత్యాశగా వచ్చి అనవసరమైన అలజడులను సమాజంలో సృష్టించేవ్యక్తులే ఎక్కువ. ఏదిఏమైనప్పటికీ సామాజిక స్పృహ లేని యువత దాన్ని కల్పించలేని, కప్పిపుచ్చుకొనే ప్రభుత్వాలు పార్టీలు, నాయకులు ఉన్నంతవరకు ఏ దేశాభివృద్ధి జరగదు. ముందు తరాలకు ఆర్థికసామాజిక న్యాయం జరగాలంటే నేటియువతను చైతన్యపరిచే దిశగా ముందుకువెళ్లాలి. ఉన్నతమైన లక్ష్యాలతో, ప్రణాళికలతో సమాజాన్ని నిర్మించే నాయకులను ప్రభుత్వాలు, పార్టీలే తయారు చేయాలి.దానికి కావాల్సిన అవకాశాలను అర్హతలను కల్పించాలి. ఒకప్పటితో పోలిస్తే ప్రస్తుతం ఉన్న సమాజంలో అన్ని రంగాల్లో యువతకు ప్రాధాన్యం లభిస్తుంది. అలాగే రాజకీయాల్లోకూడా యువత క్రియాశీల పాత్రవహించే సదుపాయాలను కల్పించాలి. అందుకు రాజకీయ పార్టీల్లో ప్రక్షాళన జరగాల్సిన అవసరం ఉన్నది. కళాశాలలో, విశ్వవిద్యాలయాల్లో జరిగే ఎన్నికల పోటీ చేసే విద్యార్థినాయకుల ద్వారా ఇంకా చైతన్యం కల్పించి రాజకీయ అవకాశంతో పెంపొందించి కృషి చేయాలి. రేపటి సమాజ నిర్మాణానికి తమ వంతు బాధ్యత ఎంత ఉందో యువతకు తెలియచేస్తూ మార్గదర్శకత్వం చేయాలి. రాజకీయాల్లోకి యువత ప్రవేశించడం ద్వారా ఎంతో కొంత రాజకీయ పరిస్థితి మారి నవ యువ సమాజం రూపుదిద్దుకుంటుంది. ●



# జిఎస్‌టి పరిహారం జాప్యంలో రాష్ట్ర ప్రభుత్వాలదే లోపం

## ఎజి సర్టిఫికెట్ ఇస్తే..బకాయిలు చెల్లిస్తాం

## 2017-18 నుంచి కేరళ ఆ సర్టిఫికెట్లు ఇవ్వలేదు

## ఆర్థికమంత్రి నిర్మలాసీతారామన్

**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 13:** జిఎస్‌టి పరిహారం చెల్లింపుల్లో కేంద్రం జాప్యం చేస్తోందంటూ ప్రతిపక్షాల అధికారంలో ఉన్న పలు రాష్ట్రాల నుంచి విమర్శలు వస్తున్న నేపథ్యంలో కేంద్ర ఆర్థికమంత్రి నిర్మలాసీతారామన్ వివరణ ఇచ్చారు. సోమవారం ఈ అంశంపై లోక్‌సభలో పలువురు సభ్యులు అడిగిన ప్రశ్నకు ఆమె సమాధానమిచ్చారు. ఆయా రాష్ట్రాలు అకౌంటెంట్ జనరల్ (ఎజి) సర్టిఫికెట్ సమర్పించకపోవడం వల్లే జిఎస్‌టి పరిహారం చెల్లింపు ఆలస్యమవుతోందని ఆమె వెల్లడించారు. 2017..18 నుంచి కేరళ ప్రభుత్వం ఇప్పటివరకు ఒక్కసారి కూడా అలాంటి సర్టిఫికెట్ సమర్పించలేదని ఆమె గుర్తు చేశారు. గతేడాది మే 31 వరకు అన్ని రాష్ట్రాలకు రూ.86,912 కోట్లమేర జిఎస్‌టి పరిహారం విడుదల చేశామని ఆమె తెలిపారు. జిఎస్‌టి పరిహారాన్ని ఎవరికి విడుదల చేయాలనేది చట్టప్రకారం జిఎస్‌టి కౌన్సిల్ నిర్ణయిస్తుంది తప్ప..కేంద్ర ప్రభుత్వం కాదని ఆమె అన్నారు. జిఎస్‌టి చెల్లింపులకు ఎజి ధ్రువీకరణ పత్రం తప్పనిసరని ఆమె తెలిపారు. ఒకవేళ ఆ సర్టిఫికెట్ పొందడంలో ఆలస్యం జరిగితే..అది ఎజికి, ఆ రాష్ట్ర ప్రభుత్వానికి సంబంధించిన అంశమని, అది వారే పరిష్కరించుకోవాలని ఆమె సూచించారు. సర్టిఫికెట్ కేంద్రానికి చేరడంలో ఆలస్యం జరగడం వల్ల జిఎస్‌టి పరిహారం బకాయి పడుతోందని ఆమె పేర్కొన్నారు. ఈ అంశంలో కేరళఎంపి ఎన్‌కెప్రేమచంద్రన్ అనుబంధ ప్రశ్న సంధించగా, రాష్ట్ర ప్రభుత్వంతో ఓసారి కూర్చొని ఎజి సర్టిఫికెట్ పంపించాలని కోరాలని ఆమె సూచించారు. ఆ సర్టిఫికెట్‌ను స్వీకరించాక బకాయిలను క్లియర్ చేస్తామని హామీ ఇచ్చారు. తమిళనాడు ప్రభుత్వం 2017-18కి ఎజి సర్టిఫికెట్ ఇచ్చాక నిధులు విడుదల చేశామని ఆమెగుర్తుచేశారు. తమిళనాడువిషయంలోనే 2020-21కి రూ.4223 కోట్ల పరిహారానికి ఎజి సర్టిఫికెట్టు రాగా, కొన్ని వివాదాలు ఉన్నప్పటికీ ప్రాసెస్ చేశామని, బకాయిలను క్లియర్ చేస్తామని ఆర్థిక మంత్రి తెలిపారు.

## ఒక్కరోజులో కరోనా కేసులు 82, మృతులు ముగ్గురు

## దేశంలో మొత్తం బాధితులు 4,46,84,200

**ప్రజాశక్తి ప్రధాన ప్రతినిధి హైదరాబాద్,ఫిబ్రవరి 13:** భారత్‌లో కరోనా వైరస్ వ్యాప్తి కొనసాగుతోంది.గడిచిన 24గంటల్లో దేశవ్యాప్తంగా 82 కేసులు నమోదయ్యాయి. మృతి ముగ్గురు. ఇప్పటివరకు దేశంలో కరోనా బారిన పడిన మొత్తం బాధితుల సంఖ్య 4,46,84,200కి చేరిందని కేంద్ర ఆరోగ్య,కుటుంబ సంక్షేమ శాఖ వెల్లడించింది.మొత్తం బాధితుల్లో ఇప్పటి వరకు 4,41,51,610మంది కోలుకోగా 1837మంది దేశంలోని వివిధ ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్నారు. ఇప్పటివరకు దేశంలో కరోనా కారణంగా మృతి చెందినవారి సంఖ్య 5,30,753 కు చేరుకున్నట్లు కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది.ప్రస్తుతం దేశంలో కరోనా వైరస్ బారినపడి కోలుకుంటున్నవారి(రికవరీ రేటు) 98.81శాతంగా ఉంది.దేశంలో కరోనా కారణంగామరణాల రేటు 1.19శాతంగా ఉంది. మహారాష్ట్రలో కరోనా పాజిటివ్ కేసులసంఖ్య 81,37,294కిచేరగా,79,88,788మంది వరకు కోలుకున్నారు.1,48,421మంది ప్రాణాలు కోల్పోయారు.కేరళలో కరోనా పాజిటివ్ కేసులసంఖ్య 68,30,136కిచేరింది.అందులో 67,57,314మంది కోలుకున్నారు.71,579మందిమరణించారు.కర్నాటకలో కరోనా పాజిటివ్‌కేసుల సంఖ్య 40,73.197కిచేరింది.అందులో40,32,751మందికోలుకున్నారు.40,309 మంది మరణించారు.తమిళనాడులో కరోనాబాధితులసంఖ్య 35,94,728కి చేరింది. అందులో 35,56,632మంది కోలుకున్నారు. 38,049మంది మరణించారు.

## జమ్మూకశ్మీర్ నియోజకవర్గాల పునర్విభజనపై పిటిషన్ కొట్టివేత



**శ్రీనగర్, ఫిబ్రవరి 13:** జమ్మూకశ్మీర్ రాష్ట్రంలో చేపట్టిన నియోజకవర్గాల పునర్విభజన కసరత్తు చెల్లుబాటును సుప్రీంకోర్టు సమర్థించింది. రాజ్యాంగం పరిధిలో శాసనసభ, లోక్‌సభ నియోజకవర్గాల పునర్విభజనకు ఏర్పాటు చేసిన డీలిమిటేషన్ కమిషన్, సంబంధిత ప్రక్రియ చెల్లుబాటును ప్రశ్నిస్తూ శ్రీనగర్ వాసులు దాఖలు చేసిన పిటిషన్‌ను జస్టిస్ సంజయ్ కిషన్ కౌల్, జస్టిస్ ఎఎస్ ఓకాతో కూడిన ధర్మాసనం విచారించింది. జమ్మూకశ్మీర్‌లో ఆర్టికల్ 370 రద్దు, జమ్మూకశ్మీర్‌ను రెండు కేంద్రపాలిత ప్రాంతాలుగా పునర్విభజన చేయడంపై పెండింగ్‌లో ఉన్న పిటిషన్ల విచారణపై తాజా తీర్పు ప్రభావం ఉండదని పేర్కొంది. నియోజకవర్గాల పునర్విభజన ప్రక్రియ బిజెపికి అనుకూలంగా చేశారన్నది ప్రతిపక్షాల ఆరోపణగా ఉంది. 2026కి ముందు దేశంలో ఎక్కడా కూడా నియోజకవర్గాల పునర్విభజన చేయడం కుదరదని, కనుక ప్రభుత్వ నిర్ణయం రాజ్యాంగం కింద చెల్లుబాటు కాదని పిటిషనర్లు హాజీ అబ్దుల్ ఘని, మహమ్మద్ అయూబ్ మట్టూ పేర్కొన్నారు. దేశంలో నియోజకవర్గాలను 1971 జనాభా లెక్కల ప్రకారం చేశారని, 2026 వరకు దీన్ని మార్చడానికి లేదని వాదించారు. 2019లో పార్లమెంట్‌లో ఆమోదం పొందిన జమ్మూకశ్మీర్ పునర్విభజన చట్టం కింద డీలిమిటేషన్ కమిషన్‌ను ఏర్పాటు చేసినట్లు ప్రభుత్వం కోర్టుకు తెలిపింది. జమ్మూకశ్మీర్ నియోజకవర్గాల పునర్విభజన ప్రక్రియ గతేడాది మేలోనే పూర్తికావడం విశేషం. నూతన జమ్మూకశ్మీర్ అసెంబ్లీలో 114 సీట్లు ఉంటాయి. ఇందులో పాక్ ఆక్రమిత కశ్మీర్‌కు 24 స్థానాలు కేటాయించారు. ఇవి పోను 90 స్థానాలకు ఎన్నికలు జరుగుతాయి. ఇందులో జమ్మూ ప్రాంతానికి 43 ఇవ్వగా, కశ్మీర్ ప్రాంతానికి 47 కేటాయించారు.

## మార్చి 13కు రాజ్యసభ వాయిదా

**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 13:** పార్లమెంట్ బడ్జెట్ సమావేశాలు మొదలైనప్పటి నుంచి పలు అంశాలపై చర్చ జరపాలంటూ విపక్ష పార్టీలు ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తూనే ఉన్నాయి. ఈ క్రమంలో అదానీ గ్రూప్‌పై వచ్చిన ఆరోపణలపై సంయుక్త పార్లమెంటరీ కమిటీ (జెపిసి) వేయడంతో పాటు కాంగ్రెస్ ఎంపీ రజనీ పాటిల్ సస్పెన్షన్ ఎత్తివేయాలంటూ విపక్షపార్టీలు ఆందోళన చేపట్టాయి. ఈ నిరసనల నడుమనే సోమవారం కూడా కొనసాగింది. ఈ నేపథ్యంలో సభను మార్చి 13 వరకు వాయిదా వేస్తున్నట్లు రాజ్యసభ చైర్మన్ జగదీప్ ధన్‌ఖడ్ ప్రకటించారు. సోమవారం రాజ్యసభ కార్యకలాపాలు ప్రారంభమైనప్పటి నుంచి విపక్ష ఎంపీలు నిరసనలు కొనసాగాయి. రాజ్యసభలో విపక్ష నేత, కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే మాట్లాడేందుకు చైర్మన్ అనుమతి ఇవ్వాలంటూ ప్రతిపక్ష ఎంపీలు పట్టుబట్టడంతో చైర్మన్ అందుకు అంగీకరించారు. దీన్ని వ్యతిరేకిస్తూ అధికార పార్టీ సభ్యులు కూడా నినాదాలు చేయడం మొదలుపెట్టారు. దీంతో ఖర్గే చేసిన వ్యాఖ్యలను తొలగిస్తున్నట్లు చైర్మన్ వెల్లడించారు. ఇలా అధికార, విపక్ష ఎంపీల నినాదాలు చేయడంతో పాటు పలువురు ఎంపీలు పోడియం ముందు నిరసన చేపట్టారు. ఇలాసభ్యుల ఆందోళనల నడుమ సభను వాయిదా వేస్తున్నట్లు చైర్మన్ ప్రకటించారు. అనంతరం మీడియాతో మాట్లాడిన పార్లమెంటరీ వ్యవహారాల శాఖ మంత్రి ప్రహ్లాద్ జోషీ, సభా కార్యకలాపాలను అడ్డుకున్నందుకు విపక్షనేతలు ప్రభుత్వానికి క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. పార్లమెంట్ బడ్జెట్ సమావేశాలు రెండు విడతలుగా జరగనున్నాయి. తొలి విడతలో భాగంగా జనవరి 31న మొదలైన ఈ సమావేశాలు నేటి వరకు కొనసాగాయి. కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ ఫిబ్రవరి 1న బడ్జెట్ 2023- 24ను ప్రవేశపెట్టారు. అయితే కొంత విరామం తర్వాత రెండో విడత బడ్జెట్ సమావేశాలు మార్చి 13న తిరిగి ప్రారంభమవుతాయి.

# 35 వేలు దాటిన భూకంప మృతులు

## 90 వేలమందికిపైగా గాయాలు, 4.7 తీవ్రతతో మరోసారి టర్కీలో ప్రకంపనలు





**ఇస్తాంబుల్, ఫిబ్రవరి 13:** టర్కీ, సిరియాల్లో 7 రోజుల క్రితం సంభవించిన భూకంపం వల్ల మరణించినవారి సంఖ్య ఈ నెల 13 వరకెల్లా 35 వేలు దాటింది. టర్కీలో 31,643మంది, సిరియాలో 3581 మంది మరణించినట్లు అధికారులు తెలిపారు. ఈ రెండు దేశాల్లో కలిపి మొత్తం 35,224మంది మరణించారు. మరో 90 వేలమందికిపైగా గాయపడినట్లు అధికారులు తెలిపారు. ఒక్క టర్కీలోనే గాయపడినవారి సంఖ్య 80 వేలు దాటింది. శవాలను ఖననం చేయడానికి టర్కీలోని భూకంపప్రాంతాల్లోని శ్మశానాల్లో బుల్డోజర్లు, పొక్లెయిన్లు నిరంతరం పని చేస్తున్నాయి. భూకంపం సంభవించి ఆదివారానికి 6 రోజులు గడిచినా..శిథిలాల నుంచి ఇంకా కొందరు ప్రాణాలతో బయటపడ్డారు. హతాయ్ ప్రావిన్స్‌లో ఓ గర్భిణీని గుర్తించిన సహాయక సిబ్బంది ఆమెను ఆస్పత్రికి తరలించారు. అదియామన్ నగరంలో ఇద్దరు చిన్నారులను శిథిలాల నుంచి సజీవంగా కాపాడారు. వీరిలో ఒకరు ఆరేళ్ల బాలుడు కాగా, మరొకరు బాలిక. కిరిఖాన్ నగరంలో 88 యేళ్ల వృద్ధురాలిని రక్షించినట్లు టర్కీ, జర్మనీ సహాయక బృందాలు తెలిపాయి. శిథిలాల కింద చిక్కుకున్నవారిని గుర్తించేందుకు థర్మల్ కెమెరాలులాంటి ఆధునిక పరికరాలను వినియోగిస్తున్నారు. భారీ భూకంపం వల్ల జరిగిన ప్రాణ, ఆస్తి నష్టం నుంచి కోలుకోవడానికి ఈ రెండు దేశాలకు ఎంత సమయం పడుతుందన్నది చెప్పలేని పరిస్థితి. భూకంపం ధాటికి కుప్పకూలిన వేలాది భవనాల శిథిలాల కింద ఇంకా ఎవరైనా సజీవంగా ఉన్నారా.? అన్నదానిపై స్పష్టత రావాల్సి ఉంది. శిథిలాల తొలగింపు పూర్తయినపుడే ప్రాణ నష్టం గురించిన స్పష్టత వస్తుంది. ఈ భూకంపం నుంచి బతికి బయటపడినవారిలోనూ లక్షలాదిమంది నిరాశ్రయులుగా మారారు. వారందరికీ పునరావాసం కల్పించాల్సి ఉంది. తక్షణం వారికి కనీస వసతులు కల్పించే పనిలో టర్కీ ప్రభుత్వంతోపాటు ప్రపంచ దాతృత్వ సంస్థలు నిమగ్నమయ్యాయి. మరోవైపు సిరియా పరిస్థితి కాస్త భిన్నమైందన్నది గమనార్హం. టర్కీతో పోలిస్తే భూకంపం వల్ల జరిగిన ప్రాణ నష్టం తక్కువే అయినా..ఆ దేశంలో స్థిరమైన ప్రభుత్వం లేకపోవడం మరో సమస్య. కొన్ని ప్రాంతాలు ఇంకా తీవ్రవాదుల ఆధీనంలోనే ఉన్నాయి.

**టర్కీలో మళ్లీ భూకంపం, తీవ్రత 4.7:** టర్కీలో మొదటి ప్రకంపనలు వారం రోజుల క్రితం(గత సోమవారం) రాగా, తాజాగా ఆదివారం అర్ధరాత్రివేళ పలు చోట్ల భూమి కంపించింది. రిక్టర్ స్కేల్‌పై 4.7గా ప్రకంపనలు నమోదయ్యాయని అమెరికా జియోలాజికల్ సర్వే తెలిపింది. దక్షిణ టర్కీ నగరం కహ్రామన్మరాస్ సమీపంలో 15.7 కిలోమీటర్ల లోతులో భూకంప కేంద్రాన్ని గుర్తించినట్లు అధికారులు తెలిపారు. అయితే, ఈ భూకంపం వల్ల ప్రాణ, ఆస్తి నష్టం జరిగినట్లు సమాచారం లేదు.

# రాహుల్‌గాంధీకి లోక్‌సభ సెక్రటేరియట్ నోటీసు

## రేపటిలోగా పార్లమెంట్‌కు వివరణ ఇవ్వాలి



**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 13:** కాంగ్రెస్ అగ్రనేత రాహుల్‌గాంధీ పార్లమెంట్‌కు తప్పనిసరిగా క్షమాపణలు చెప్పాలని బిజెపి ఎంపి నిశికాంత్‌దూబే సోమవారం అన్నారు. లేదంటే లోక్‌సభలో ప్రధాని నరేంద్రమోడీపై అనుచిత వ్యాఖ్యలు చేసినందుకు రాహుల్‌గాంధీ తన సీటు కోల్పోవాల్సి వస్తుందని ఆయన అన్నారు. ప్రధాని మోడీపై కాంగ్రెస్ అగ్రనేత రాహుల్‌గాంధీ చేసిన వ్యాఖ్యలపై ఇద్దరు బిజెపి ఎంపిలు దూబే, ప్రహ్లాద్‌జోషి అధికార ఉల్లంఘన నోటీసు దాఖలు చేశారని, దానికి సమాధానం పార్లమెంట్‌కు నివేదించాలని ఆదివారం లోక్‌సభ సెక్రటేరియట్ రాహుల్‌గాంధీని అడిగింది. దీనిపై బుధ వారం కల్లా సభలో స్పందించాలని లోక్‌సభ సెక్రటేరియట్ కోరింది. బిజెపి ఎంపి దూబే మీడియాతో మాట్లాడుతూ లోక్‌సభ స్పీకర్‌కు నోటీసు ఇవ్వ కుండా ప్రధాని మోడీపై రాహుల్‌గాంధీ అటువంటి ఆరోపణలు చేయకూ డదన్నారు. లోక్‌సభ సెక్రటేరియట్‌కు తాము ఇచ్చిన నోటీసులో ప్రధానిపై రాహుల్‌గాంధీ చేసిన ఆరోపణలకు బుధవారం నాటికల్లా స్పీకర్‌కు ఆధా రాలు సమర్పించాలని తాము కోరామని, లేదంటే పార్లమెంట్‌కు ఆయన తప్పనిసరిగా క్షమాపణ చెప్పాలని తాము ఆ నోటీసులో కోరామని ఆయన అన్నారు. అలా రుజువులు దాఖలు చేయని పక్షంలో ఆయన సభలో సభ్య త్వం కోల్పోవాల్సి వస్తుందన్నారు. దేశ ప్రధాని, పార్లమెంట్ గౌరవాన్ని భంగపరిచేలా, సభను తప్పుదోవ పట్టించేలా, అవమానకరంగా ఉన్న ఎంపి రాహుల్‌గాంధీ చేసిన వ్యాఖ్యలపై బిజెపి ఎంపి దూబే ఈ నెల 8న లోక్‌సభ స్పీకర్ ఓంబిర్లాకు లేఖ రాశారు. ప్రధానిపై సభలో రాహుల్‌గాంధీ చేసిన వ్యాఖ్యలకు ఆధారాలతో కూడిన సాక్ష్యాలను సమర్పించలేదని స్పీకర్‌కు రాసిన లేఖలో దూబే పేర్కొన్నారు.ఆయన వ్యాఖ్యలు పార్లమెంట్‌ను తప్పుదోవ పట్టించేలా ఉన్నాయని దూబేఅన్నారు. సభాహక్కులను ఉల్లంఘించిన ఎంపి రాహుల్ గాంధీపై తక్షణమే చర్యలు తీసుకోవాలని దూబే ఆ లేఖలో కోరారు.



## ఉత్తరకొరియా అధినేత కిమ్ కుమార్తె పేరు పౌరులెవరూ పెట్టుకోకుండా నిషేధం!

**ప్యాంగ్యాంగ్, ఫిబ్రవరి 13:** ఉత్తరకొరియా అధినేత కిమ్‌జోంగ్ ఉన్ తన పదేళ్ల కుమార్తె జుయేను తన వారసురాలిగా ప్రకటించనున్నట్లు వార్తలు వస్తున్న నేపథ్యంలో ఆ బాలిక పేరును ఇతరులెవరూ కలిగి ఉండకూడదన్న ఆదేశాలు జారీ అయినట్లు తెలుస్తోంది. ఇటీవల ఆ బాలికను బాహ్య ప్రపంచంలోకి పదే పదే తీసుకురావడం, ఆమెను గౌరవనీయమైన కుమార్తె అంటూ ఆ దేశ అధికారిక మీడియా అభివర్ణించడం తెలిసిందే. ఈ నేపథ్యంలో జుయే పేరున్న వారంతా తమ పేరు మార్చుకోవాలని ఆ దేశ పౌరులకు అధికారులు అంతర్గత ఆదేశాలు జారీ చేసినట్లు తెలుస్తోంది. కిమ్ కుమార్తె పేరు జుయేను ఎవరూ వాడకుండా నిషేధం విధించినట్లుగా భావిస్తున్నారు.

దాంతో, జుయే పేరున్న మహిళల కోసం అధికారులు జల్లెడ పడుతున్నారు. పేరు మార్చుకోవాలని వారిపై ఒత్తిడి తెస్తున్నారని రేడియో ఫ్రీ ఏషియా వార్తా సంస్థ తెలిపింది. తమ నాయకులను గౌరవించేలా..వారి పేర్లను ప్రజలు ఉపయోగించకుండా ఉత్తరకొరియా చట్టాలున్నాయి. కిమ్ ఉల్ సంగ్ కాలం నుంచే ఇలాంటి చట్టాలున్నాయని చెబుతున్నారు. కిమ్‌జోంగ్ ఉన్ అధికారం చేపట్టిన తర్వాత ఆయన పేరుతోపాటు ఆయన భార్య సోల్‌జు పేరును పౌరులు కలిగి ఉండకుండా నిషేధం విధించారు. కిమ్ మొదటిసారి గతేడాది తన కుమార్తెను ప్రపంచానికి పరిచయం చేశారు. ఖండాంతర బాలిస్టిక్ క్షిపణి ప్రయోగస్థలం వద్దకు ఆమెను వెంట తీసుకెళ్లారు. తాజాగా మిలిటరీ వ్యవస్థాపక దినోత్సవం సందర్భంగా రాజధాని ప్యాంగ్యాంగ్‌లో ఆ దేశంలోని కీలక ఆయుధాలను ప్రదర్శించారు. ఆ కార్యక్రమానికి కిమ్ తన కుమార్తెను తీసుకెళ్లడం గమనార్హం. దాంతో,ఆ బాలికను మూడునెలల వ్యవధిలో ఐదుసార్లు బయటకు తీసుకు వచ్చినట్లయింది.

# ఎల్టీటీఇ ప్రభాకరన్ జీవించే ఉన్నాడు!

## ప్రపంచ తమిళ సమాఖ్య అధ్యక్షుడు నెడుమారన్



**చెన్నై, ఫిబ్రవరి 13:** ఎల్టీటీఇ అధినేత ప్రభాకరన్ ఇంకా బతికే ఉన్నారంటూ ప్రపంచ తమిళ సమాఖ్య అధ్యక్షుడు, కాంగ్రెస్ మాజీ నేత నెడుమారన్ సంచలన వ్యాఖ్యలు చేశారు. త్వరలోనే ఆయన బయటకు వస్తారని ఈలం తమిళుల మెరుగైన జీవనం కోసం ఒక ప్రకటన చేయబోతున్నారని తెలిపారు. తంజావూరులో ముల్లివైక్కల్ మెమోరియల్‌లో మీడియాతో ఆయన మాట్లాడుతూ ఈ వ్యాఖ్యలు చేశారు. శ్రీలంకలో ప్రభుత్వంపై ఇటీవల చోటుచేస్తున్న ప్రజా తిరుగుబాటు, రాజపక్ష దేశాధ్యక్ష పదవికి రాజీనామా చేసి, విదేశాలకు పారిపోవడం వంటి పరిణామాల నేపథ్యంలో ప్రభాకరన్ మళ్లీ బయటకు రావడానికి ఇదే సరైన సమయమని ఆయన చెప్పారు. ప్రభాకర్‌కు ఈలం తమిళులు, ప్రపంచవ్యాప్తంగా ఉన్న తమిళులు సంపూర్ణ మద్దతును పలకాలని కోరారు. ప్రభాకర్‌కు తోడుగా తమిళనాడు ప్రభుత్వం, తమిళ రాజకీయ పార్టీలు, తమిళనాడు ప్రజలు నిలవాలని అన్నారు. కుటుంబసభ్యులతో ప్రభాకరన్ టచ్‌లో ఉన్నారని చెప్పారు. ఆయన సంపూర్ణ ఆరోగ్యంతో ఉన్నారని తెలిపారు. అయితే ప్రభాకరన్ ఎక్కడ ఉన్నారనే ప్రశ్నకు బదులుగా ఆ వివరాలను తాను ఇప్పుడు వెల్లడించలేనని చెప్పారు. మరోవైపు ప్రభాకరన్ చనిపోయారంటూ 2009 మే 18న శ్రీలంక ఆర్మీ ప్రకటించింది. ప్రభాకరన్ మృతదేహం ఫోటోలను కూడా విడుదల చేసింది. ప్రభాకరన్ కుమారుడు కూడా చనిపో యాడని తెలిపింది. ముల్లైతీవు ప్రాంతంలో శ్రీలంక సైన్యంతో జరిగిన పోరులో ప్రభాకరన్ చనిపోయారని వెల్లడించింది. ఈ నేపథ్యంలో ఇన్నేళ్ల తర్వాత ప్రభాకరన్ బతికే ఉన్నారంటూ నెడుమారన్ చేసిన వ్యాఖ్యలు తమిళనాడులో కలకలం రేపుతున్నాయి.

# అమెరికా గగనతలంలోకి వస్తున్నవి గ్రహాంతర జీవులేనా?



**వాషింగ్టన్, ఫిబ్రవరి 13:** గగనతలంలో అనుమానాస్పద వస్తువుల కదలికలు అమెరికాను కలవరపెడుతున్నాయి. వరుసగా మూడో రోజు నింగిలో ఎగురుతున్న గుర్తుతెలియని వస్తువులను అగ్రరాజ్యం కూల్చేసింది. మిచిగాన్ రాష్ట్రంలోని హ్యూరన్ సరస్సుపై ఆదివారం 20వేల అడుగుల ఎత్తులో కల్పించిన ఆ వస్తువును ఎఫ్-16 యుద్ధ విమానంతో కూల్చేసినట్లు పెంటగాన్ మీడియా కార్యదర్శి వెల్లడించారు. చైనాకుచెందిన ఓ అనుమానిత బెలూన్‌ను ఇటీవల అమెరికా ధ్వంసం చేసిన విషయం విదితమే. ఆ తర్వాత కొద్ది రోజులు నుంచి ఇలాంటి అనుమానాస్పద వస్తువుల కదలికలు తరచుగా వెలుగులోకి వస్తున్నాయి. గత శుక్రవారం అలస్కాలో, శనివారం కెనడాలోని యూకాన్ ప్రాంతంలో ఈ గుర్తుతెలియని వస్తువులు కల్పించగా, అధ్యక్షుడు జో బైడెన్ ఆదేశాలతో యుఎస్ మిలిటరీ వాటిని కూల్చేసింది. తాజాగా మిచిగాన్ రాష్ట్రంలో కూల్చివేత జరిగింది. పౌర విమానాల రాకపోకలకు ముప్పుగా భావించి ఆ వస్తువును కూల్చేసినట్లు పెంటగాన్ తెలిపింది. అయితే ఆ శకలాల నుంచి ప్రజలకు ఎలాంటి ప్రమాదం రాకుండా అన్ని జాగ్రత్తలు తీసుకున్నట్లు తెలిపింది. అయితే ఆ శకలాలనుంచి ప్రజలకు ఎలాంటి ప్రమాదం రాకుండా అన్ని జాగ్రత్తలు తీసుకున్నట్లు తెలిపింది.

అయితే ఈ మూడు వస్తువులు ఏంటీ? అవిఎక్కడి నుంచి వచ్చాయి అనే దానిపై ఇంత వరకూ ఎలాంటి సమాచారంలేదు. ప్రస్తుతం అమెరికా మిలిటరీ ఆవస్తువుల శకలాలను స్వాధీనం చేసుకునే పనిలో ఉంది. అయితే వరుసగా ఇలాంటి వస్తువులు కనిపిస్తుండడంతో అవన్నీ గ్రహాంతరవాసుల సంబంధించినవి అయి ఉండొచ్చని కొందరు అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు. ఇదేవిషయం గురించి ఉత్తర అమెరికా గగనతలాన్ని పర్యవేక్షించే యుఎస్ ఎయిర్‌ఫోర్స్ జనరల్ గ్లెన్ వాన్‌హెర్క్‌ను ప్రశ్నించగా, ఆ అనుమానాలను కొట్టి పారేయలేమని ఆయన సమాధానమివ్వడం విశేషం. ఆ వస్తువులు ఎక్కడి నుంచి వస్తున్నాయి? వాటి లక్ష్యమేంటనేది మేం ఇప్పుడే కచ్చితంగా చెప్పలేం. ప్రస్తుత పరిస్థితుల్లో మేం అన్ని కోణాల్లో ముప్పును అంచనా వేస్తున్నాం. అయితే అవి బెలూన్లు అని కాకుండా వస్తువులనే చెప్పగలం. దానికి కొన్ని కార ణాలు న్నాయి. ఆ వస్తు వులు ఏంటీ అనేది గుర్తించేందుకు ప్రయత్ని స్తున్నాం. ఇంటెలిజెన్స్ నిపుణులు వాటిని గుర్తిస్తారు. అయితే వీటి వెనుక ఎలాంటి అనుమానాలనూ ప్రస్తుతానికి కొట్టి పారేయలేం అని వాన్‌హెర్క్ తెలిపారు.


## గూగుల్‌కు బాంబు బెదిరింపు కలకలం



**ముంబై, ఫిబ్రవరి 13:** సెర్చ్ ఇంజిన్ దిగ్గజం గూగుల్‌కు బాంబు బెదిరింపు కాల్ కలకలం రేపింది. మహారాష్ట్ర పుణెలోని గూగుల్ కార్యాల యంలో బాంబు పెట్టినట్లు ముంబైలోని బాంద్రా కుర్లా కాంప్లెక్స్ లో ఉన్న గూగుల్ ఆఫీస్‌కు కాల్ రావడంతో తీవ్ర ఆందోళన నెలకొంది. వెంటనే అప్రమత్తమైన సిబ్బంది పోలీసులు ఫిర్యాదు చేశారు. అయితే సంఘటనా స్థలంలో ఎలాంటి బాంబు లేకపోవడంతో గందరగోళం సద్దుమణిగింది. ముంబైలోని బాంద్రా కుర్లా కాంప్లెక్స్‌లో ఉన్న గూగుల్ కార్యాలయానికి ఆదివారం రాత్రి కాల్ వచ్చిందని, దీనిపై సిబ్బంది ఫిర్యాదు మేరకు పోలీసులు రంగంలోకి దిగారని తెలిపారు. ఇక ఈ ఫోన్ కాల్ హైదరాబాద్ నుంచి వచ్చినట్లు పోలీసులు గుర్తించారు. ఫోన్ సిగ్నల్స్ ఆధారంగా కాల్ చేసిన వ్యక్తిని హైదరాబాద్‌లో అరెస్ట్ చేశారు. ఈ సందర్భంగా పుణె జోన్ 5 డిప్యూటీ పోలీస్ కమిషన్ విక్రాంత్ దేశ్ ముఖ్ మాట్లాడుతూ, పుణెలోని మంధ్వా ప్రాంతంలోని ఒక బహుళ అంతస్తుల కమర్షియల్ బిల్డింగ్ 11వ ఫ్లోర్‌లో గూగుల్ కార్యాలయం ఉందని, ఆఫీస్ ప్రాంగణంలో బాంబ్ పెట్టినట్లు ఆదివారం రాత్రి ఫోన్ వచ్చిందని చెప్పారు. వెంటనే పోలీస్ శాఖ అలర్ట్ అయిందని, బాండ్ స్క్వాడ్‌తో గూగుల్ కార్యాలయంలో తనిఖీలు నిర్వహించిందని, కానీ ఎలాంటి బాబు దొరకలేదని తెలిపారు. హైదరాబాద్ నుంచి ఫేక్ బెదిరింపు కాల్ వచ్చినట్లు గుర్తించామని చెప్పారు.తాగిన మైకంలోఅతడు ఈ కాల్ చేశాడని తెలిపారు. అతన్ని హైదరాబాద్‌లో అరెస్ట్ చేయడం జరిగిందని, ఘటనకు సంబంధించి విచారణ జరు గుతోందని చెప్పారు.

## మా గగనతలంలోనూ అమెరికా బెలూన్లు

## ఆరోపించిన డ్రాగన్ దేశం



**బీజింగ్, ఫిబ్రవరి 13:** అమెరికా గగన తలంలోకి ప్రవేశించిన చైనా నిఘా బెలూన్‌ను అగ్రరాజ్యం కూల్చేయడం ఇరుదేశాల మధ్య ఉద్రిక్తతలను పెం చింది. ఈ పరిణామాలపై తాజాగా డ్రా గన్ స్పందిస్తూ అమెరికాపై తీవ్ర వ్యా ఖ్యలు చేసింది. అగ్రరాజ్యం కూడా తమ దేశ గగనతలంలోకి బెలూన్లను పంపిం దని ఆరోపించింది. ఇతరదేశాల గగన తలాల్లోకి అమెరికా కూడా అక్రమంగా ప్రవేశిం చడం అసాధారణమేమీ కాదు. 2022 జనవరి నుంచి పదిసార్లకు పైగా అమెరికా బెలూన్లు మా అనుమతులు తీసుకోకుండా మా గగనతలంలో ప్రయాణించాయి అని చైనా విదేశాంగశాఖ అధికార ప్రతినిధి వాంగ్ వెన్‌బిన్ సోమవారం జరిగిన మీడియా సమావేశంలో ఆరోపించారు. అయితే ఆ చొర బాట్లపై చైనా ఎలా స్పందించిందని అడగ్గా ఆ ఘటనల్లో మేం చాలా బాధ్యతగా, ప్రొఫెషనల్‌గా ప్రవర్తించాం అని చెప్పడం గమనార్హం. అయితే ఆ బెలూన్లు ఏంటి? ఎందుకు పంపించారన్న వివరాలను మాత్రం వాంగ్ వెల్లడించలేదు. అమెరికాలో కనిపించిన భారీ నిఘా బెలూన్‌ను అగ్రరాజ్యం కూల్చేసిన విషయం తెలిసిందే. క్షిపణి స్థావరాలపై గూఢచర్యం కోసమే ఆ ఎయిర్‌షిప్‌ను తమ దేశంపైకి చైనా ప్రయోగించిందని ఆరోపించిన అగ్రరాజ్యం దాన్ని కూల్చేసింది. అయితే ఈ చర్యను డ్రాగన్ తీవ్రంగా ఖండించింది. అది వాతావరణ పరిశోధనలకు ఉద్దేశించిన బెలూన్ అని, గాలుల ప్రభావం వల్ల దారి తప్పి, అమెరికాకు వెళ్లిందని వాదించింది. ఈ విషయంలో అమెరికా అతిగా స్పందించిందని విమర్శించింది. అయితే ఈ బెలూన్‌ను కూల్చివేసిన తర్వాత ఆ శకలాలను డ్రాగన్‌కు ఇచ్చేందుకు అగ్రరాజ్యం నిరాకరించింది. ఆ బెలూన్‌లో కమ్యూనికేషన్ సంకేతా లను సేకరించగలిగే పరికరాలు ఉన్నట్లు తెలిపింది. ప్రస్తుతం వాటిపై అమెరికా దర్యాప్తు సాగిస్తోంది.

## పసిఫిక్ మహాసముద్రంలో పెను తుఫాన్

## విమానాలు రద్దు, స్కూళ్లకు సెలవులు




**అక్లాండ్, ఫిబ్రవరి 13:** దక్షిణ పసిఫిక్ మహాసముద్రంలో ఏర్పడిన పెను తుఫాన్ ధాటికి న్యూజిలాండ్ అల్లకల్లోలానికి గురవుతోంది. అతలాకుతలమవుతోంది. భారీ నుంచి అతి భారీ వర్షాలు ద్వీప దేశాన్ని ముంచెత్తు తున్నాయి. బలమైన ఈదురుగాలులల ప్రభావానికి చివురుటాకులా వణికిపోతోంది. అక్లాండ్ సహా పలు నగరాలు తుఫాన్ బారి నపడ్డాయి. ఈ పరిస్థితుతలను దృష్టిలో పెట్టుకుని ప్రభుత్వం ఎమర్జెన్సీ ప్రకటించింది. ముందు జాగ్రత్త చర్యగా పలు చర్యలు తీసుకుంది. ఈ తుఫాన్ పేరు గాబ్రియెల్లె. పసిఫిక్ మహాసముద్రం దక్షిణ ప్రాంతంలో ఏర్పడింది. నార్త్ ఐలండ్‌లోని అతి పెద్ద నగరం అక్లాండ్ వద్ద తీరాన్ని తాకింది. ఈ తుపాన్ తీరానికి తాకిన సమయంలో 140 కిలోమీటర్ల వేగంతో ఈదురుగాలులు వీచినట్లు రేడియో న్యూజిలాండ్ తెలిపింది. సౌత్ ఐలండ్‌పైనా దీని ప్రభావం కనిపించింది. వెల్లింగ్టన్, క్రైస్ట్ చర్చ్ సహా పలు నగరాల్లో భారీ నుంచి అతి భారీ వర్షాలు కురిశాయి. ముందు జాగ్రత్త చర్యగా అధికారులు పలుకీలక నిర్ణయాలను తీసుకున్నారు. అక్లాండ్‌కు విమాన సర్వీసులను రద్దుచేశారు. అక్లాండ్ ఇంటర్నేషనల్ ఎయిర్ పోర్ట్‌ను తాత్కాలికంగా మూసివేశారు. షెడ్యూల్ ప్రకారం, ఈ విమానాశ్రయంనుంచి టేకాఫ్ తీసుకోవాల్సిన విమానాలు రద్ద య్యాయి. న్యూజిలాండ్ నార్త్ ఐలండ్‌లోని తీరప్రాంత నగరాలు కోరమాండల్, గిస్ బోర్న్, విటియంగా, కువాటును, వైటై బే, ఒపిటో బే అల్లకల్లోలానికి గురయ్యాయి. ఆయా నగరాల్లో బీచ్‌లను అధికారులు యుద్ధ ప్రాతిపదికన ఖాళీ చేయించారు. విటియంగా, కోరమాండల్, గిస్ బోర్న్ నగరాలు అంధకారంలో చిక్కుకున్నాయి. విద్యుత్ సరఫరా వ్యవస్థ స్తంభిం చిపోయింది. అత్యవసర సేవలను మాత్రమే అందుబాటులో ఉంచిన అక్లాండ్ కౌన్సిల్‌మిగిలిన వాటన్నింటినీ మూసివేసింది. అక్లాండ్‌లో గల అన్ని పాఠశాలలు, యూనివర్సిటీలకు కౌన్సిల్ అధికారులు సెలవు ప్రకటించారు. నార్త్ అక్లాండ్‌లో 15వేల సర్వీసులకు విద్యుత్ సరఫరా నిలిపివేసినట్లు వెక్టార్ కంపెనీ తెలిపింది.



# అన్నదాతల అగచాట్లు..

**అనుకూలించని పరిస్థితులు..**

- మిగతా 7లో..



తూర్పుగోదావరి, కాకినాడ
డా.బి.ఆర్ అంబేడ్కర్ కోనసీమ

తెలుగు జాతీయ దినపత్రిక
వార్త

మంగళవారం, ఫిబ్రవరి 14, 2023



# వెరైటీ ప్రేమ లేఖ..

**ప్రియమైన పార్వతికి..**

ప్రియా... క్షణాలు యుగాల్కె పోవడమంటే ఇదేనేమో..
నువ్వెప్పుడో బాహుబలి సినిమాకు కనిపించావు..
చివరకు అవతార్ విడుదల్కెపోయినా అదృశ్యంగానే ఉన్నావు..
సొగసరి.. గయ్యాలీ గడసరి...
యానాం ఈఫిల్ టవర్ లాంటి నీ ఎత్తు..
కోనసీమ కొబ్బరిలాంటి నీ సొగసు..
వైనతేయను పోలిన నీ ఒంపుసొంపులు...
రాజమండ్రి హేవలాక్ వంతెనలాంటి నీ హొయలు..
అబ్బో.. ఎన్నెని చెప్పగలను..
ఎన్నికలకోసం ప్రతిపక్షాలు ఎదురుచూస్తున్నట్లు..
నీకోసం నేనెంతగా ఎదురు చూస్తున్నానో తెలుసా..
కోనసీమ రైలుకూత కూతవేటు దూరంలోనే ఉందంటున్నారు..
కానీ నీ కలువ కనుల చూపు
ఆమడ దూరంలోనే ఆగిపోతోంది..
ఓఎన్జీసీలో ఆయిల్ గ్యాస్ తరిగిపోతుందేమోకానీ..
సీఎస్సార్ నిధుల్లా నీ నవ్వు మాత్రం రాలడంలేదు..
అందుకే కాబోలు
బెల్లంపూడి పొద్దుతిరుడులా నీవైపే తిరుగతున్నాను..
నువ్వు ఊ అనాలే కానీ..
కోటిపల్లి తీర్థంలో నాటు నాటు స్టెప్పులేయనూ..
అంతర్వేది రథోత్సవంలో రథం లాగి మొక్కు తీర్చనూ..
కనికరించాలే కానీ కాకినాడ కాజా తెచ్చి రుచి చూపనూ..
ప్రియా.. నీకోసం గడప గడపకు తిరిగాను.. నాకిదేం ఖర్మ
అంటూ దూరం పెడుతున్నావు..
జగమంత తోడు..! నవరత్నాలతో
నవహారం చేయించి మెడలో వేస్తాను..
ఆత్రేయపురంలో అలా కరిగిపోయే పూతరేకులు..
మండపేటలో మడతకాజాలు.. అల్లవరంలో మల్లారపు
ఉండలను నీకోసం చేయిస్తున్నాను.. కానీ నువ్వు కాదంటే
నాగుండె ఉప్పాడ తీరంలా కోతకు గురవుతుందని గ్రహించు..
కోరంగిలో మడ తరిగిపోవచ్చు..
సంక్షోభంలో ఆక్వా కూరుకుపోవచ్చు..
కానీ నీపై నా ప్రేమ జలతరంగణి జలపాతమేనని గుర్తించు..
జిల్లాల విభజన జరిగిపోయింది.. 216 రోడ్డు పనులు కొలిక్కి
వస్తున్నాయి. కానీ పలకరింపు మాత్రం
సిగ్నల్‌లేని సెల్‌ఫోన్‌లా మూగబోతోంది..
ప్రేమగళం పేరుతో
400 రోజులు రాష్ట్రాన్ని చుట్టేయలని ఉంది..
ఇస్రో రాకెట్ ఎక్కి నువ్వెక్కడుంటే అక్కడకు వచ్చేయాలని ఉంది..
నువ్వేమో పుష్పా -2 సినిమా రిలీజ్ అవ్వనీయంటున్నావు..
అయినా పరవాలేదు.. ఎమ్మెల్సీ ఆశావహునిలా
ఎదురుచూస్తునే ఉంటాను..
నోటిఫికేషన్ కోసం పడిగాపులు కాసే
నిరుద్యోగిలా వెయిట్ చేస్తూ ఉంటాను..
నీకోసం ఎదురు చూసే శాలువా కప్పుకున్న నీ దేవదాసు...

**- అల్లవరం, (ప్రభాత వార్త)**



# ఆర్థిక అక్షరాస్యత వారోత్సవాలలో భాగంగా గోడ ప్రతి ఆవిష్కరణ

**జిల్లా కలెక్టర్ కే. మాధవీలత**




**రాజమహేంద్రవరం ఫిబ్రవరి 13, ప్రభాత వార్త బ్యూరో**

జిల్లాలో ఈ నెల 13 తేదీ నుండి 17 వ తేదీ వరకు నిర్వహిస్తున్న ఆర్థిక అక్షరాస్యత వారోత్సవాలను జయప్రదం చేయాలని జిల్లా కలెక్టరు డా. కె. మాధవీలత ప్రజలకు పిలుపునిచ్చారు. సోమవారం స్థానిక కలెక్టరేట్ స్పందన కార్యక్రమంలో రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా రూపొందించిన ఆర్థిక అక్షరాస్యతపై ప్రజల్లో అవగాహన కోసం రూపొందించిన గోడ ప్రతులను జిల్లా కలెక్టరు మాధవీలత ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కలెక్టరు కె. మాధవీలత మాట్లాడుతూ సమాజంలో ప్రతి పౌరుడు బ్యాంకింగ్ వ్యవహారాలపై అవగాహన కలిగి ఉండాలన్నారు. ఈ క్రమంలో బ్యాంకు ఖాతాల నిర్వహణ, ఆర్థిక పరంగా నిధులు భద్రతతో సురక్షితమైన ప్రవర్తనకు సమాజం అలవాటు పడాలని కోరారు. జిల్లాలోని అన్ని బ్యాంకులు, ప్రభుత్వ శాఖలు, గ్రామ, వార్డు సచివాలయాల సిబ్బంది సమన్వయంతో ప్రజలను, బ్యాంకు ఖాతాదారులను చైతన్య పరచాలని కోరారు. బ్యాంకులు ద్వారా అందిస్తున్న రుణ పరపతి సౌకర్యాలు, ఫిర్యాదులు పరిష్కారం, ఆర్థిక సైబర్ నేరాల నియంత్రణపై అక్షరాస్యత, నిరక్షరాస్యత అనే బేధం లేకుండా ప్రతి ఒక్కరిలో అవగాహన అవసరం అన్నారు. ఈ క్రమంలో బ్యాంకులు ప్రతి ఒక్కరికి అవగాహన కల్పించాలని కోరుతూ మంచి కార్యక్రమానికి శ్రీకారం చుట్టిన రిజర్వ్ బ్యాంకు చెప్పట్టిన ఈ ప్రచార కార్యక్రమాన్ని కలెక్టరు అభినందించారు. అధికారులు కూడా ఈ కార్యక్రమంలో భాగస్వామ్య మవ్వాలని కలెక్టర్ పేర్కొన్నారు. పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమంలో లీడ్ బ్యాంక్ అధికారి జీ. దిలీప్ కుమార్, డిఆర్వో జి. నరశింహులు, బ్యాంకు సిబ్బంది జీ.శ్రీధర్, జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

**చంద్రబాబుకు లోకేష్‌కు వస్తున్న ఆదరణ చూసి**

# ఓర్వలేకే కేసులు పెడుతున్న ప్రభుత్వం



**జగ్గంపేట ఫిబ్రవరి 13 ప్రభాతవార్త**

చంద్రబాబుకు, లోకేష్ కు వస్తున్న ఆదరణ చూసి ఓర్వలేకే రాష్ట్ర ప్రభుత్వం కేసులు పెడుతుందని మాజీ మంత్రివర్యులు పత్తిపాటి పుల్లారావు అన్నారు. సోమవారం తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు పర్యటన స్థలాలను పరిశీలించడానికి విచ్చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈనెల 15, 16, 17 తేదీల్లో ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా పర్యటనలో భాగంగా జగ్గంపేట లో చంద్రబాబు పర్యటన ఏర్పాట్లు, ఎన్టీఆర్ కాంస్య విగ్రహం స్మారక మందిరం పనులు, కాకినాడ రోడ్ లోని హెచ్ పి పెట్రోల్ బంక్ పక్కన కార్యకర్తల సమావేశ వేదిక ఏర్పాట్లను పరిశీలించడం జరిగిందన్నారు. సీనియర్ నాయకులు జ్యోతుల నెహ్రూ తన నియోజకవర్గంలోని ముఖ్య నాయకులు 2650 మంది తో సమావేశం నిర్వహించడానికి చక్కని సభా వేదిక ఏర్పాటు చేశారని ఆహ్లాదకరంగా ఉందన్నారు. ఈ రాష్ట్రంలో జగన్ రాక్షస పాలన తట్టుకోలేక ప్రజలు తీవ్ర అసహనం వ్యక్తం చేస్తున్నరన్నారు. మూడు రోజుల చంద్రబాబు పర్యటన ప్రతి ఒక్కరూ విజయవంతం చేయాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రివర్యులు నిమ్మకాయల చినరాజప్ప,ఎస్ వి ఎస్ అప్పలరాజు, మారిశెట్టి భద్రం, సుంకవిల్లి రాజారావు, దాపర్తి సీతారామయ్య, ఎస్వీ ప్రసాద్, మండపాక అప్పన్న దొర, వైభోగుల కొండబాబు యాదవ్, కురుమళ్ళ నాగేశ్వరరావు డేగల సత్తిబాబు, మానేపల్లి సాయి నలమాటి ఆనంద్, తదితరులు పాల్గొన్నారు.

# పోగొట్టుకున్న 90 సెల్‌ఫోన్‌లు స్వాధీనం

- బాధితులకు అందజేత
- మోబి ట్రాక్ తో మొబైల్ ఫోన్లు మిస్ కు చెక్
- జిల్లా ఎస్పీ రవీంద్రనాథ్ బాబు



**కాకినాడ సిటీ, పిభ్రవరి 13,(ప్రభాతవార్త)**

జిల్లా లో గత కొంత కాలంగా మిస్ అయిన దొంగిలించ బడిన 90 మొబైల్ ఫోన్లు సోమవారం జిల్లా ఎస్పీ కార్యాలయంలో సంబంధిత ఫోన్ల యజమానులకు జిల్లా ఎస్పీ రవీంద్రనాథ్ బాబు అందచేసారు. సోమవారం ఎస్పీ కార్యాలయలో ఏర్పాటు చేసిన పాత్రికేయులు సమావేశంలో ఎస్పీ మాట్లాడుతూ గత కొంతకాలంగా జిల్లాలో పలు ప్రాంతాల్లో సంబంధిత పోలీస్ స్టేషన్ లలో, మీ సేవ నందు తమ ఫోన్లు పోయినట్టుప్రజలు దరఖాస్తు చేసుకున్న ఫిర్యాదులు నమోదు అవుతూ ఉన్నాయనీ దీనిపై ప్రత్యేక దృష్టి సారించి ఐ.టి. కోర్ టీం,సి.సి.ఎస్ వారికీ తగు సూచనలు ఇచ్చి సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించి పోగొట్టుకున్న సెల్ ఫోన్ లను రికవరీ చేసే దిశగా ఆదేశాలు ఇవ్వడం జరిగిందన్నారు. ఈ ప్రక్రియ అతి తక్కువ కాలంలోనే సత్ఫలితాలను ఇచ్చిందనీ,కాకినాడ ఐ.టి. కోర్ బృందం, కాకినాడ,పెద్దాపురం సి.సి.ఎస్ బృందం, ఆయా పోలీస్ స్టేషన్ ల సిబ్బంది సంయుక్త కృషితో తక్కువ కాలంలోనే ప్రజలు పోగొట్టుకున్న 90 ఫోన్ లను రికవరీ చేయడం జరిగిందనీ సదరు ఫోన్లు వాటి యజమానులకు అందచేయటం జరగిదని తెలిపారు. ఈ సెల్ ఫోన్ ల రికవరీ విషయంలో విశేషమైన కృషి చేసిన ఐ.టి. కోర్ టీం - ఇన్స్పెక్టర్ శ్రీ పి.శ్రీనివాసరావు, ఎస్.ఐ.శ్రీ. డి. రామక్రిష్ణ, కానిస్టేబుల్స్ దుర్గా ప్రసాద్, అయ్యప్ప స్వామి,ఇతర సభ్యులను, కాకినాడ సి.సి.ఎస్. ఎస్.ఐ. టి.క్రాంతికుమార్ బృంద సభ్యులను, ఆయా పోలీస్ స్టేషన్ ల ఎస్.ఐ. లు సిబ్బందిని అభినందిం. అలాగే వారందరికీ తగిన రివార్డ్ లను కూడా ఇవ్వనున్నట్లు. తెలియజేసారు. ఈ సమావేశంలో జిల్లా అడిషనల్ ఎపి అడ్మిన్ శ్రీ పి.శ్రీనివాస్, డిఎస్పి లు ఎం. అంబికా ప్రసాద్ పి.మురళీకృష్ణా రెడ్డి, ఎస్.రాంబాబు, ఐ.టి. కోర్ ఇన్స్పెక్టర్ పి.శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

**మోబీ ట్రాక్ తో ఫోన్లు మిస్ కు చెక్...**

సెల్ ఫోన్ లు పోగొట్టుకున్న బాధితుల కోసం మొబీ ట్రాక్ కాకినాడ పోలీస్ సేవలను సోమవారం జిల్లా ఎస్పీ రవీంద్రనాథ్ బాబు ప్రారంభించారు.
ఈ సేవ ద్వారా మొబైల్ పొయినా లేక దొంగలించబడినా బాధితులు వెంటనే 9490617852 నెంబర్ కు వాట్సాప్ ద్వారా వివరాలు అందించడం ద్వారా వారి ఫోన్ ట్రాక్ చేయటం ద్వారా కనుగొనవచ్చునని తెలిపారు. ఈ సేవలు అందరూ ఉపయోగించకోవచ్చునని సూచించారు.

# స్థానిక సంస్థల ఎమ్మెల్సీ అభ్యర్థిగా కుడిపూడి..!

**ముఖ్యమంత్రి జగన్‌ను కలిసిన సూర్యనారాయణ**





**కోనసీమ బ్యూరో, పిబ్రవరి 13, ప్రభాతవార్త:**

ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా స్థానిక సంస్థల అభ్యర్థిగా రాష్ట్ర శెట్టిబలిజ మహానాడు కన్వీనర్ కుడిపూడి సూర్యనారాయణరావు పేరు దాదాపు ఖరారైంది. సోమవారం ఈ మేరకు ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డిని కలిసి ఆయన ఆశీస్సులు అందుకున్నారు. దాదాపు అరగంట సేపు ముఖ్యమంత్రితో సమావేశమై పలు విషయాలను చర్చించారు. స్థానిక సంస్థల ఎమ్మెల్సీ అభ్యర్థిగా మాజీ శాసన సభ్యులు దివంగత కుడిపూడి చిట్టబ్బాయి కుమారుడు భరత్ భూషణ్ ఆశించారు. అదేవిధంగా మాజీ మంత్రి దివంగత కుడిపూడి ప్రభాకరరావు కుమారుడు కుడిపూడి బాబు కూడా రేసులో కలబడ్డారు. కాగా మాజీ మున్సిపల్ ప్రతిపక్షనేత చెల్లుబోయిన శ్రీనివాసరావుకు మంత్రి విశ్వరూప్ అండదండలు పుష్కలంగా ఉండడంతో ఆయన పేరు దాదాపు ఖరారు అయినట్లు ప్రచారం జరిగింది. దానికితోడు మరో మంత్రి చెల్లుబోయిన వేణుగోపాలకృష్ణకు ఆయన బంధువు కావడంతో మరింత బలం చేకూరింది. దాంతో చెల్లుబోయినకు టిక్కెట్టు అంటూ ప్రచారం ముమ్మరంగా సాగింది. ఈ దశలో కుడిపూడి సూర్యనారాయణరావు రంగ ప్రవేశం చేశారు. రాజ్యసభ సభ్యులు పిల్లి సుభాష్‌చంద్రబోస్, ఎమ్మెల్సీ తోట త్రీమూర్తులు చకచకా పావులు కదిపారు. పార్లమెంటు సమావేశాల్లో ఉన్న ఉభయగోదావరి జిల్లాల

- తరువాయి 7లో..

# ముగ్గురికి జైలు శిక్ష

**సీతానగరం ఫిబ్రవరి 13 ప్రభాతవార్త.**

మండలంలో చినకొండేపూడి గ్రామంలో గెడ్డం కల్యాణి చనిపోయిన ఘటనలో నిందితులు ముగ్గురికి నేడు కోర్టు జైలు శిక్ష విధించింది. 3 డిసెంబర్ 2018న చిడిపి అబ్బులు మేనకోడలు గెడ్డం కల్యాణి చనిపోగా ఆ ఘటనలో రాజమహేంద్రవరం అడిషనల్ అసిస్టెంట్ సెషన్ జడ్జ్ తీర్పు ఇస్తూ కేసులో ఏ1 గా ఉన్న ముద్దాయి సోడదాసి పాల్ ఫ్రాన్సిస్ కి ఏడు సంవత్సరాలు జైలు శిక్ష ఐదువేల రూపాయలు జరిమానా, ఎ2, ఎ3లు ఐన సోడా దాసి బేబీ చెరుకూరి సరోజినీలకు రెండు సంవత్సరాల ఆరు నెలల జైలుశిక్ష 5000 రూపాయలు జరిమానా ఇరువురికీ వేసినారు. సంఘటన జరిగిన సందర్భంలో అప్పుడు ఎస్సైగా పనిచే స్తున్న ఏ వెంకటేశ్వరరావు కేసు నమోదు చేయగా సర్కిల్ ఇన్స్పెక్టర్ రవికుమార్ దర్యాప్తు చేసి ముద్దాయిలను అరెస్ట్ చేశారు. కేసులో నిందితులను హెడ్ కానిస్టేబుల్ లోవకుమార్, వెంకటేశ్వరరావు సాక్షులను ప్రవేశపెట్టారు ఈ కేసులో 22 మంది సాక్షులను ఏపీపీ వెంకటరత్నం జడ్జి ముందు విచారించారు. నిందితులకు శిక్ష పడడానికి బాధితులకు న్యాయం జరగడానికి పూర్తిగా సహకరించినందుకు నార్త్ జోన్ డిఎస్పి కడలి వెంకటేశ్వరరావు సర్కిల్ ఇన్స్పెక్టర్ ఉమామహేశ్వరరావు ఎస్సై కే శుభ శేఖర్, హెడ్ కానిస్టేబుల్ లోవ కుమార్ వెంకటేశ్వరరావులను అభినందించారు ఈ కేసులో ఫిర్యాది మృతురాని బంధువులు న్యాయం గెలిచిందని తీర్పు వెలువరించిన జడ్జి గారిని పోలీసు వారిని అభినందించి కృతజ్ఞతలు తెలిపారు.



## జాతీయ కుష్టి వ్యాధి నిర్మూలనా కార్యక్రమ ర్యాలీ

**రాజవొమ్మంగి, ఫిబ్రవరి 13 ప్రభాతవార్త**

రాజవొమ్మంగిలో సోమవారం రాజవొమ్మంగి పీహెచ్ సి వైద్యాధికారిణి డా.లిఖిత ఆధ్వర్యంలో జాతీయ కుష్టి వ్యాధి నిర్మూలనపై ర్యాలీని వైద్యసిబ్బంది నిర్వహించారు. అల్లూరి జంక్షన్ వద్ద జరిగిన కార్యక్రమంలో డా.లిఖిత మాట్లాడుతూ కుష్టి వ్యాధికి వయస్సుతో పనిలేదన్నారు. స్పర్శ లేని మచ్చలు, రాగి రంగు మచ్చలు ఉన్నట్లయితే వెంటనే ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి వచ్చి పరీక్షలు చేయించుకోవాలన్నారు. పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని ఐ. ఇ. సి. మెటీరియల్ ద్వారా ప్రజలందరికీ అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో డా. లిఖిత, పి.పద్మావతి, గొడుగు నాగవాసు, టి.రమాబాయి, లక్ష్మమ్మ, ఎం పి హెచ్ వి. లు, ఏ.ఎన్. యం, ఆశవర్కర్లు, హెల్త్ అసిస్టెంట్లు, సిబ్బంది పాల్గొన్నారు ..



## వైయస్ వివేకానంద రెడ్డి హత్య కేసులో టిడిపి కో కన్వీనర్ నామన రాంబాబు డిమాండ్

**పి గన్నవరం ఫిబ్రవరి 13 (ప్రభాతవార్త)**

వైయస్ వివేకానంద రెడ్డి హత్య కేసులో సిబిఐ విచారణ పై ముమ్మరం చేయాలని పి. గన్నవరం నియోజకవర్గ టిడిపి కో కన్వీనర్ నామన రాంబాబు డిమాండ్ చేశారు. ఈ మేరకు పి. గన్నవరం మండలంలోని లంకల గన్నవరంలో ఆయన జగనాసుర రక్త చరిత్ర అనే పుస్తకాన్ని ఆవిష్కరించారు. ఆయన మాట్లాడుతూ వివేకానంద రెడ్డి హత్య కేసును ఎన్నికల సమయంలో సీఎం జగన్ రాజకీయ లబ్ధి కొరకు వినియోగించుకున్నారన్నారు. వైయస్ వివేకానంద రెడ్డి హత్య కేసులో వారి కుటుంబ సభ్యుల హస్తం ఉండడం, హత్య కేసులో వారి కుటుంబానికి చెందిన పలువురు నిందితులుగా ఉండడం చూస్తున్నామన్నారు.ఈ కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి డొక్కా నాథ్ బాబు, సాంసాని పెద్ది రాజు పాల్గొన్నారు.

## ఈ నెల 25 నుంచి మార్చి 1 వరకు ఆత్రేయపురం శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి వారి బ్రహ్మోత్సవాలు.

### ఆలయ వ్యవస్థాపక చైర్మన్ పాతపాటి రమణ రాజు



**ఆత్రేయపురం, ఫిబ్రవరి 13( ప్రభాత వార్త )**

డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా మండల కేంద్రమైన ఆత్రేయపురంలో వేంచేసి ఉన్న శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి వారి అష్టమ వార్షిక బ్రహ్మోత్సవాలు ఈనెల 25 నుంచి మార్చి 1 వరకు నిర్వహించడానికి ఏర్పాట్లు చేస్తున్నట్లు ఆలయ వ్యవస్థాపక చైర్మన్ పాతపాటి వెంకట సత్యనారాయణ రాజు ( రమణ రాజు) శ్రీమతి రాజ్యలక్ష్మి దంపతులు తెలియజేశారు. ఈ మేరకు ఏర్పాట్లు ప్రారంభించినట్లు ఈనెల 18 నుంచి గోవింద మాలాదారులు దీక్షలు ప్రారంభించి మార్చి 1 వరకు కొనసాగిస్తారని ఎందుకు ఆలయ కమిటీ సహాయ సహకారాలు అందిస్తున్నట్లు తెలిపారు.

## జాతీయ స్థాయి తైక్వాండో పోటీలకు ఎంపిక..



**అంబాజీపేట, ఫిబ్రవరి 13, ప్రభాతవార్త..**

జాతీయ స్థాయి తైక్వాండో పోటీలకు ఇరువురు క్రీడాకారులు ఎంపికైనట్లు తైక్వాండో సీనియర్ కోచ్ పితాని త్రిమూర్తులు తెలిపారు. అంబాజీపేట జెడ్పీ హైస్కూల్ క్రీడాప్రాంగణంలో క్రీడాకారులను సోమవారం పలువురు అభినందించారు. కాకినాడలో ఈనెల 12న రాష్ట్ర స్థాయి 38వ సీనియర్ ఇంటర్ డిస్ట్రిక్ట్ కోరియోగి, పూమ్ సే రాష్ట్ర స్థాయి తైక్వాండో చాంపియన్ షిప్ పోటీలు జరిగాయని త్రిమూర్తులు తెలిపారు. ఈ పోటీలలో పూమ్ సే విభాగంలో ప్రధమ స్థానం, కోరియోగి విభాగంలో తృతీయ స్థానంలో నందంపూడికి చెందిన పితాని భార్గవి శ్రీకళ, అంబాజీపేటకు చెందిన కుసుమ వైష్ణవిలు నిలిచి జాతీయ స్థాయి పోటీలకు ఎంపికయ్యారన్నారు. మార్చి 24 నుండి 26 వరకు మద్రాస్ లో జరిగే జాతీయ స్థాయి సెలక్షన్లో పాల్గొనున్నారన్నారు. కె. ధర్మశాస్త్ర, శ్రీనివాస్, ఏపీ తైక్వాండో అసోసియేషన్ ప్రెసిడెంట్ అచ్యుత్ రెడ్డి,బి. అర్జునరావులు క్రీడాకారులకు పతకాలను అందజేశారు. కోచ్ లు కె.దుర్గారావు, పి.మణికంఠలు క్రీడాకారులను అభినందించారు.

# స్థానిక సంస్థల ఎమ్మెల్సీ అభ్యర్థిగా కుడిపూడి..!

(మొదటి పేజీ నుంచి)

ఇంచార్జి మిథున్‌రెడ్డిని కలిసే విధంగా వ్యూహం రచించారు. అందుకనుగుణంగా సూర్యనారాయణరావును ఢిల్లీ కు తీసుకెళ్లారు. అక్కడ రాజమండ్రి పార్లమెంటు సభ్యుడు మార్గాని భరత్, కాకినాడ పార్లమెంటు సభ్యురాలు వంగా గీత, అమలాపురం పార్లమెంటు సభ్యురాలు చింతా అనురాధతోపాటు పలువురు ఎంపీలు సూర్యనారాయణరావు అభ్యర్థిత్వాన్ని బలపరిచారు. ప్రస్తుతం కోనసీమలో ఉన్న పరిస్థితుల్లో దూరమైన శెట్టిబలిజలను పార్టీకి దరిచేర్చాలంటే ఒక్క సూర్యనారాయణరావు వల్లనే సాధ్యమవుతుందన్న విషయాన్ని అధిష్టాన దృష్టికి తీసుకెళ్లారు. దాంతో ఆశావాహుల ఆశలు ఆవిరి అయిపోయాయి. ఆదివారం రాత్రి హుటాహుటీన తాడేపల్లికి రమ్మని ఆయనకు వర్తమానం అందడంతో కుడిపూడి బయలుదేరివెళ్లారు. మిథున్‌రెడ్డితోపాటు సజ్జల రామకృష్ణారెడ్డి తదితరులతో సమావేశమయ్యారు. ఇదిలా ఉండగా దళిత నాయకుడు కాశీ రామకృష్ణ మిథున్‌రెడ్డిని కలిసి కుడిపూడి సూర్యనారాయణరావుకు ఎమ్మెల్సీ ఇవ్వవద్దంటూ వినతిపత్రాన్ని అందించారు. అయినప్పటికీ మంత్రి విశ్వరూప్ బలమైన అనుచరుడ్కెన చెల్లుబోయిన పేరును పరిగణనలోకి తీసుకోలేదు. సోమవారం సాయంత్రం ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డితో సమావేశం కావడంతో ఆయన అభ్యర్థిత్వంపై క్లారిటీ వచ్చేసింది. ముఖ్యంగా తోట త్రిమూర్తులు, రాజ్యసభ సభ్యులు పిల్లి సుభాష్‌చంద్రబోస్ పట్టు ఈ విషయంలో ఎంతో ఉందని చెప్పవచ్చు.

# ఆదిత్య ఇంజనీరింగ్ కళాశాలలో ఐఈటీఈ స్టూడెంట్ ఫోరమ్

**గండేపల్లి ఫిబ్రవరి 13 (ప్రభాతవార్త):**



ఆదిత్య ఇంజనీరింగ్ కళాశాల ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్ విభాగం అద్వర్యం లో ఇన్స్టిట్యూషన్ అఫ్ ఎలక్ట్రానిక్స్ అండ్ టెలికమ్యూనికేషన్ ఇంజనీర్స్ స్టూడెంట్ ఫోరమ్ ప్రారంభమైంది. ఈ కార్యక్రమం లో విశిష్ట అతిథి జె ఎన్ టి యూ యూనివర్సిటీ ప్రొఫెసర్ ప్రస్తుత ఐఈటీఈ కాకినాడ సెంటర్ చైర్మన్ డాక్టర్ బి టి కృష్ణ మాట్లాడుతూ ఉభయ గోదావరి జిల్లాలలో ఉన్న ఇంజనీరింగ్ కాలేజీలలో స్థాపించే ఐఈటీఈ స్టూడెంట్ ఫోరమ్ కాకినాడ సెంటర్ అనుబంధ సంస్థలు గా ఉంటాయి అని పేర్కొన్నారు. ఐఈటీఈ స్టూడెంట్ ఫోరమ్ ద్వారా ఇంజనీరింగ్ విద్యలో నాణ్యత ప్రమాణాలను మెరుగుపరిచే అవకాశం ఉంటుంది మరియూ ఇంజనీరింగ్ విద్య తర్వాత ఉద్యోగం చేసుకుంటూ ఇంజినీరింగ్ లో మాస్టర్స్ చేసే అవకాశం ఐఈటీఈ స్టూడెంట్ ఫోరమ్ విద్యార్థులకు ఉంటుంది అని తెలిపారు. ఈ కార్యక్రమం లో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ మేడపాటి శ్రీనివాస రెడ్డి మాట్లాడుతూ ఆదిత్య కళాశాలకు 2009 నుండి ఉన్న ఐఈటీఈ కార్పొరేట్ మెంబెర్ హోదా తో పాటు ప్రస్తుతం నెలకొల్పిన ఐఈటీఈ స్టూడెంట్ ఫోరమ్ ఈ సి ఈ విభాగ విద్యార్థులకు సాంకేతిక శిక్షణ నైపుణ్యాలపై మరిన్ని అవకాశాలు కలుగుతాయని తెలిపారు. కళాశాల డీన్ డాక్టర్ జి సురేష్ మాట్లాడుతూ ఐఈటీఈ స్టూడెంట్ ఫోరమ్ ద్వారా ఎలక్ట్రానిక్స్ రంగం లో ఉండే వినూత్న అంశాల పై సదస్సులు నిర్వహించటం తో పటు ఆయా రంగాలలో విశిష్ట కృషి చేసే వ్యక్తులను ఆహ్వానించటం ద్వారా మరింత విజ్ఞాన సముపార్జన కి అవకాశం ఉంటుంది అని తెలిపారు. ఈసీఈ విభాగ అధిపతి డాక్టర్ రాధ మాట్లాడుతూ 310 మంది విద్యార్థులు ప్రస్తుతం ఐఈటీఈ స్టూడెంట్ ఫోరమ్ సభ్యులు గా ఉన్నారని తెలిపారు. ఐఈటీఈ న్యూ ఢిల్లీ మరియూ కాకినాడ సెంటర్ వారి ఉమ్మడి అద్వర్యం లో ఐఈటీఈ నిర్దేశించిన లక్ష్యాలను చేరుకునే విధంగా ప్రణాళికలు రూపొందించి వివిధ సాంకేతిక కార్యక్రమాలు క్రమం తప్పకుండా జరిగే ఏర్పాటు చేస్తామని తెలిపారు. ముఖ్య అతిధి డా. బి.టి.కృష్ణ ను ఆదిత్య విద్యాసంస్థల తరుపున దుశ్శాలువా జ్ఞాపిక అందజేసి ఘనంగా సత్కారించారు. ఈ కార్యక్రమానికి విచ్చేసిన అతిధులు అధ్యాపక సిబ్బంది మరియూ విద్యార్థులకు విభాగ అధిపతి వెల్ల సత్యనారాయణ ధన్యవాదాలు తెలియజేసారు. అధ్యాపకులు డాక్టర్ గమిని శ్రీదేవి, అమరాడి కొండబాబు, టి శ్రీనివాస రావు, వై యామిని దేవి, పి బుజ్జిబాబు, ఐఈటీఈ కోఆర్డినేటర్ ఎస్ జగదీశ్, ఇతర సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.



# అన్నదాతల అగచాట్లు.. అనుకూలించని పరిస్థితులు..

**అంబాజీపేట, ఫిబ్రవరి 13, ప్రభాతవార్త..**



రైతే రాజు, రైతే దేశానికి వెన్నెముక అంటూ ఊదరగొట్టే ప్రసంగాలు ఇచ్చేవారు, ఆ రైతుకే కష్టం వచ్చినప్పుడు కనుచూపుమేరలో కనిపించకుండా పోతారు. ఆరుగాలం కష్టించి పండించిన పంట చేతికొచ్చేవరకు ఆ రైతుకు దినదిన గండమే.. పంట అమ్ముకుంటే డబ్బులు రాని పరిస్థితి.. పంట ఉంచుకుంటే అప్పు తీర్చలేని స్థితి.. వీటికి తోడు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నుండి రైతులకు ఇచ్చే పెటుబడి రాయితీలు సకాలంలో రాకపోవడం. మాగోడు ఎవరు పట్టించుకుంటార%శీ%టూ రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మాచవరం రైతు సమాఖ్య సభ్యులు పీఎం, సీఎం కిసాన్ నగదును రైతుల ఖాతాలో వెంటనే జమ చేయాలని కోరుతూ అంబాజీపేట తహసీల్దార్ కార్యాలయం వద్ద రైతు సమాఖ్య నాయకులు నిరసన కార్యక్రమాన్ని సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా సమాఖ్య సభ్యులు మాట్లాడుతూ రైతులకు, కౌలు రైతులకు ఇచ్చే పెట్టుబడి రాయితీలను జనవరి నెలలో ఇచ్చేలా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చర్యలు తీసుకోవాలన్నారు. పంట పొలాలకు వచ్చే సాగునీరు కాలువలు, మురుకు బోదెలు ఆక్రమణలకు గురయ్యాయని తక్షణమే వాటిపై చర్యలు తీసుకోవాలని కోరారు. అనంతరం ఆర్ఐ. ఎండీ. ఇబ్రహీంకు డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని అందజేశారు. ఏజీఎల్ మోటరులకు ఇచ్చే విద్యుత్ సరఫరాను వచ్చే వేసవి కాలంలో నీటి తడులకు ఎటువంటి అంతరాయం లేకుండా చూడాలని, 9 గంటల విద్యుత్తు నిరంతరంగా ఇవ్వాలని విద్యుత్ శాఖ ఏఈకి వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో రైతు సమైక్య అధ్యక్షుడు కొర్లపాటి కోటబాబు, నక్కా భాస్కర్, ఎం.పరమేశ్వరరావు, ఎన్.వి.సుబ్బారావు, దొమ్మేటి సత్యనారాయణ, నిట్టాల విజయసాయి, అత్తిలి వెంకటేశ్వరరావు, డి. త్రిమూర్తులు మట్టపర్తి గోపాలకృష్ణ, రామారావు, కె.వి రమణమూర్తి, ఎండి జాకీర్ తదితరులు పాల్గొన్నారు.

**వరిచేలు ఎండిపోతున్నాయి.. సాగునీరు ఇవ్వండి..**

మండలంలోని పలు గ్రామాల్లో శివారు భూములకు సాగునీరు సక్రమంగా అందించడం లేదని వర్షాలు ఎటు పోతున్నాయి సాగునీరు ఇవ్వనట్టు వ్యాఘ్రేశ్వరం ఐక్య రైతు సభ్యులు జిల్లా కలెక్టర్కు సోమవారం ఫిర్యాదు చేశారు. వంతుల వారి విధానంతో సమయం తెలియక పోవడం వల్ల శాలల్లోకి సాగునీరు వేలడం లేదని రైతు సంఘం అధ్యక్షులు కొప్పిశెట్టి ఆనంద వెంకటప్రసాద్, సభ్యులు వీరా రవి, ఎం. శ్రీనివాస్, కేవీవే రమణ, ఎ. వీరభద్రరావులు ఆవేదన వ్యక్తం చేశారు.

**ఆంబోతులను వారి కట్టాలి..**

చేతికొచ్చిన పంటలను ధ్వంసం చేస్తున్న ఆంబోతులను అరికట్టాలంటూ గ్రామానికి చెందిన రైతులు తహసిల్దార్ కార్యాలయంలో సోమవారం ఫిర్యాదు చేశారు. గ్రామంలో 8 ఆంబోతులు సంచరిస్తున్నాయని వీటి వలన పంటలు నష్టపోవడమే కాకుండా భయభ్రాంతులకు గురవుతున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. వరి చేలు, అరటి తోటలను ధ్వంసం చేయడమే కాకుండా, ఇటీవల మూడేళ్ల ఆవు దూడను పొడిచి చంపేశాయన్నారు.తక్షణమే అధికారులు స్పందించి ఆంబోతులను సుదూర ప్రాంతాలకు తరలించేలా చర్యలు తీసుకోవాలని కోరారు. బొక్కా శ్రీనివాసరావు, మట్టపర్తి శ్రీకృష్ణ బాలకృష్ణారావు, చిన్నం రామారావు, వారా వెంకట సుబ్బారావు, అరిగెల వెంకటేశ్వరరావు, బండి సురేష్ లో పాల్గొన్నారు.

# దరియాలతిప్ప పంటకాల్వలను పరిశీలించిన ఎమ్మెల్యే గొల్లపల్లి

## నీటి విడుదల పెంపుపై కాకినాడ జిల్లా కలెక్టర్, ఇరిగేషన్ అధికారులతో సంప్రదింపులు

**యానం ఫిబ్రవరి 13, ప్రభాతవార్త:**



యానం నియోజకవర్గం యానాం దరియాలతిప్పలోని పంటపొలాలకు సాగునీరు అందకపోవడంతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని రైతులు సమస్యను ఎమ్మెల్యే గొల్లపల్లి శ్రీనివాస్ అశోక్ దృష్టికి తీసుకురావడంతో ఆయన వెంటని స్పందించి పరిపాలన అధికారి మునిస్వామి, పిడబ్ల్యుడి, మున్సిపాలిటీ అధికారులతో కలిసి నీటి ఎద్దడి ప్రాంతాల్లో సోమవారం పర్యటించారు. ఈ సందర్భంగా దరియాలతిప్ప సాగునీటికాలువలను పరిశీలించి రైతులతో మాట్లాడారు. సాగునీరు అందకపోవడంతో సుమారు 300 ఎకరాల్లో వేసిన దాళ్వాపంట పొలాలు ఎండిపోతున్నాయని తాము తీవ్రంగా నష్టపోతామని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గొల్లపల్లి శ్రీనివాస్ అశోక్ మాట్లాడుతూ పంటపొలాలు ఎండిపోతున్న నేపధ్యంలో ఫ్రెంచికెనాల్ నుంచి సాగునీటిని ఎక్కువగా విడుదల చేయాలని కాకినాడజిల్లా కలెక్టర్, ఏపి ఇరిగేషన్ అధికారులతో మాట్లాడతానన్నారు. దరియాలతిప్ప వాటర్ పైప్ లైన్ నుండి మురికి నీరు రావడంతో ఆ నీరు త్రాగడంతో రోగాల బారిన పడుతున్నామని అధికారులకు ఎన్నిసార్లు ఫిర్యాదు చేసినా స్పందించడం లేదని ఎమ్మెల్యే గొల్లపల్లికి ఫిర్యాదు చేశారు. వెంటనే అక్కడే ఉన్న అధికారులతో మాట్లాడి సమస్యను పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. అనంతరం దరియాలతిప్ప మంచినీటి చెరువును సైతం ఆయన పరిశీలించారు.



# కంటి వైద్య శిబిరంలో ఉచిత వైద్య పరీక్షలు....

**అమలాపురం రూరల్, ఫిబ్రవరి 13, (ప్రభాత వార్త):**

అమలాపురం రూరల్ మండలం కామనగరువు గ్రామ పంచాయితీ వద్ద సోమవారం ఏర్పాటు చేసిన వైయస్సార్ కంటి వెలుగు వైద్య శిబిరాన్ని గ్రామ సర్పంచ్ నక్కా అరుణకుమారి చంద్రశేఖర్ ప్రారంభించారు. కంటి వైద్య డాక్టర్ల బృందం నేతృత్వంలో 60 సంవత్సరాలు పైబడిన వారందరికీ ఉచితంగా కంటి వైద్య పరీక్షలు చేశారు. అవసరమైన వారికి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. అంతేకాకుండా పలువురిన్ని ఆపరేషన్ కు రిఫర్ చేశారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ రాజులపూడి భాస్కరరావు, పంచాయితీ కార్యదర్శి ఏఎస్ వి ఎస్ఎస్ రాజేశ్వరరావు, జెఎబిసి ఆదినారాయణ,కృష్ణ, హెల్త్ సిబ్బంది, వాలంటీర్లు తదితరులు పాల్గొన్నారు

# రేషన్ బియ్యం పట్టివేత

**బిక్కవోలు ప్రభాత వార్త పిబ్రవరి 13**



తూర్పుగోదావరి జిల్లా అనపర్తి నియోజకవర్గం బిక్కవోలు మండలంలో విశ్వసనీయ సమాచారం మేరకు బిక్కవోలు ఎస్సై బుజ్జి బాబు వాహన తనిఖీలు నిర్వహించగా సుమారు మూడు టన్నుల రేషన్ బియ్యం పట్టుబడింది ఈ సందర్భంగా బుజ్జిబాబు మాట్లాడుతూ తూర్పుగోదావరి జిల్లా ఎస్పీ సుధాకర్ రెడ్డి ఆదేశాల మేరకు అనపర్తి సిఐ వి. శ్రీనివాస్ పర్యవేక్షణలో బిక్కవోలు ఎస్సై బుచ్చిబాబు వాహన తనిఖీలు నిర్వహించడం జరిగిందని రాబడిన విశ్వసనీయ సమాచారం మేరకు అనుమానాస్పదంగా ఉన్న ఏపీ 39 టి హెచ్ 4555 అశోక్ లైలాండ్ బండిని విచారించగా అందులో సుమారు మూడు టన్నుల రేషన్ బియ్యం ఉండడంతో వాహనాన్ని ఇద్దరు వ్యక్తుల్ని అదుపులోకి తీసుకున్నట్టు వారిపై కేసు నమోదు చేసి కోర్టులో హాజరు పరుస్తున్నట్టు ఆయన తెలిపారు.

# ఆటో బోల్తా.. నుజ్జు నుజ్జు అయిన ఆటో..


**అల్లవరం, ఫిబ్రవరి 13, ప్రభాతవార్త**



అల్లవరం మండలం గోడిలంక పెనుమాల వారి పేట వద్ద ప్రధాన రోడ్డుపై ఆటో బోల్తాపడి అందులో ప్రయాణిస్తున్న మహి ళకు, ఆటో డ్రైవర్ కు గాయాలయ్యాయి. కొమరగిరిపట్నం నుంచి అమలాపురం వెళ్తుండగా గోడిలంక వద్ద జరిగిన ప్రమాదానికి కారణం కుక్క అడ్డురావడం వల్లనే వేగంగా వెళ్తున్న ఆటో బోల్తాపడిందని డ్రైవర్ తెలిపాడు. ఆటోలో ఉన్న మహిళకు, డ్రైవర్ కు స్వల్ప గాయాలవ్వడంతో ఊపిరి పీల్చుకున్నారు.

# ఇళ్ల స్థలాలపై పునరాలోచించాలి

**సీతానగరం ఫిబ్రవరి 13 ప్రభాతవార్త**



మండల పరిషత్ కార్యాలయంలో సోమవారం స్పందన కార్యక్రమం జరిగింది. వివిధ శాఖల అధికారులు పాల్గొనగా స్పందనకు ఒకే ఒక్క దరఖాస్తు వచ్చింది. పేదలకు ఇళ్ళు స్థలాలు కేటాయించడం పూర్తిగా సంతృప్తికరమే ఐనప్పటికీ అధికారులు ప్రభుత్వ లక్ష్యం నెరవేరకుండా ముంపుకు గురైన ప్రాంతాలను ఎంపిక చేయడం జరిగిందని ఎంపిక చేసిన లే అవుట్లు లో మట్టిని నింపి స్థలాలు ఏర్పాటు చేయడం వల్ల ముంపు నీరు స్థలాలు అనుకునివున్న గ్రాలపై పడి ప్రజలు ఇబ్బందులు పడే అవకాశం ఉందని అధికారులు స్థలాలు కేటాయించారని అన్నారు. 2021వ సంవత్సరంలో ఇస్రో ప్రభుత్వానికి ఇచ్చిన నివేదిక ప్రకారం చినకొండేపూడి, కాటవరం, నల్గొండ, రఘుదేవపురం, నాగంపల్లి, ముగ్గుల, ములకల్లంక గ్రామాలు ముంపుప్రాంతాలుగా నివేదిక ఇచ్చిందని, ఇప్పటికే ముంపుకు గురైతే ఇబ్బందులు వస్తాయని అనేకమంది లబ్ధిదారులు స్థలాలు తిరస్కరించారని అన్నారు. కావున పర్యావరణ పరిరక్షణ మనందరి బాధ్యత అనేది అధికారులు గుర్తించకుండా కేటాయింపులు చేయడం భాద్యతరహిత్యమని కావున ప్రభుత్వ లక్ష్యాన్ని నెరవేర్చడం కోసం పేదలకు ఇళ్ళు అందించడం కోసం అధికారులు ప్రత్యామ్నాయ మార్గాలను అన్వేషించి ఇళ్ల నిర్మాణాలు పూర్తిచేసేందుకు చర్యలు తీసుకోవాలని చినకొండేపూడి గ్రామానికి చెందిన నకుల సురేష్ అర్జీలో కోరారు. దీనిపై అధికారులు స్పందిస్తూ ఇది రెవెన్యూ అధికారులకు పంపించడం జరిగిందని మండలపరిషత్ కార్యాలయ సిబ్బంది తెలిపారు. స్పందన కార్యక్రమంలో ఎంపిడిఓ రమేష్, కార్యదర్శులు పాల్గొన్నారు.

# శివరాత్రి మహోత్సవ సందర్భంగా భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా చర్యలు

### -ప్రత్తిపాడు సిఐ కే.కిషోర్ బాబు.

**ఏలేశ్వరం ఫిబ్రవరి 13 (ప్రభాతవార్త):**



ఏలేరు నది ఒడ్డున వేంచేసి ఉన్న శ్రీ శ్రీ శ్రీ రాజరాజేశ్వరీ సమేత రామలింగేశ్వర స్వామి ఆలయం లో ఈనెల 18వ తేదీన జరుగు మహా శివరాత్రి మహోత్సవానికి ఏజెన్సీ, మైదాన ప్రాంతాల నుండి వేలాది మంది భక్తులు పాల్గొంటారని వారికి ఎటువంటి అసౌకర్యం కలగకుండా చూడాలని ప్రత్తిపాడు పోలీస్ సర్కిల్ ఇన్స్పెక్టర్ కె. కిషోర్ బాబు మున్సిపల్ అధికారులను రెవెన్యూ, ఏలేరు రిజర్వాయర్ ప్రాజెక్ట్ అధికారులకు సూచించారు. సోమవారం ఆయన ఏలేశ్వరం సబ్ ఇన్స్పెక్టర్ జి. సతీష్ తో పాటు నగర పంచాయతీ కౌన్సిలర్, వైఎస్ఆర్ పార్టీ జిల్లా నాయకుడు అలమండ చలమయ్య, మున్సిపల్ అధికారులతో పాటు ఏలేరు రిజర్వాయర్ ప్రాజెక్ట్ అధికారులతో అప్పన్నపాలెం వంతెన వద్ద భక్తులు స్నానాలు చేసే ప్రాంతాలను పరిశీలించారు. ఈ సందర్భంగా కిషోర్ బాబు మాట్లాడుతూ ఏలేశ్వరం లో ఉన్న శివాలయంలో కి వచ్చే భక్తులు దైవదర్శనం కోసం ఎటువంటి ఇబ్బందులకు గురికాకుండా తీసుకోవలసిన జాగ్రత్తలు గూర్చి చర్చించి నిర్ణయం తీసుకున్నారు. అలాగే అప్పన పాలెం బ్రిడ్జి శిథిలావస్థలో ఉండుటవలన శివరాత్రి రోజున వచ్చే భక్తులు బ్రిడ్జి పై నుండి రాకపోకలు జరుగుతున్న దృశ్య ప్రమాదం అంచున ఉన్న ఆ బ్రిడ్జిని పూర్తిగా రాకపోకలను నిషేధించాలని తెలిపారు. ఆ బ్రిడ్జికి ప్రత్యామ్నాయంగా ఏలేరు కాలువలో తక్కువ నీరు ఉన్నచోట నుండి కర్రలతో ఏర్పాటు చేసిన మార్గాన్ని ఏర్పాటు చేయమని సి. ఐ. కిషోర్ బాబు మున్సిపల్ అధికారులకు సూచించారు. ఏలేశ్వరం , అప్పన్నపాలెం మధ్యనున్న శిధిలావస్థలో ఉన్న బ్రిడ్జి పై నుండి వాహనాలు భక్తులు నడవకుండా చర్యలు చేపట్టి పోలీసులకు సహకరించాలని ఆయన కోరారు. ఎటువంటి ప్రమాదాలకు భక్తులు లోను కాకుండా ముందుగానే ఆ బ్రిడ్జిని పూర్తిగా మూసివేయాలని కోరారు.





## అంగన్వాడీలకు కనీస వేతనం చెల్లించాలి

**ముమ్మిడివరం ఫిబ్రవరి 13 ప్రభాతవార్త**

అంగన్వాడీలకు కనీస వేతనం 20 వేలు ఇవ్వాలని ఉద్యోగ భద్రత కల్పించాలని తెలుగు నాడు అంగన్వాడి, డ్వాక్రా, సాధికార ఆర్గనైజింగ్ కార్యదర్శులు వాసంశెట్టి అమ్మాజీలు డిమాండ్ చేశారు స్థానిక సిడిపిఓ కార్యాలయం వద్ద సోమవారం జరిగిన సమావేశంలో వారు మాట్లాడుతూ అంగన్వాడీలకు పదవీ విరమణ బెనిఫిట్స్ ఇవ్వాలని ప్రభుత్వం కొత్తగా ప్రవేశపెట్టిన పేస్ యాప్ ను రద్దు చేయాలని మెనూ చార్జీలు పెంచి పెండింగ్ టిఏ బిల్లులు విడుదల చేయాలని అంగన్వాడీలకు అన్ని సంక్షేమ పథకాలు వర్తింప చేయాలని వారు డిమాండ్ చేశారు ఆరోగ్య బీమా కల్పించి 500 మంది జనాభా దాటిన మినీ అంగన్వాడి కేంద్రాలను మెయిన్ అంగన్వాడి కేంద్రాలుగా గుర్తించాలని తదితర డిమాండ్స్ తో కూడిన వినతి పత్రాన్ని సిడిపిఓ కార్యాలయ సీనియర్ అసిస్టెంట్ పప్పు సుబ్బారాయుడికి అందజేశారు ఈ కార్యక్రమంలో కొండేటి వెంకటలక్ష్మి కుడుపూడి మల్లేశ్వరి పెదపూడి రుక్మిణి అనసూయలతో పాటు పలువురు పాల్గొన్నారు

## ఎమ్మెల్సీ ఎన్నికల కోడ్ అమలు

**ముమ్మిడివరం ఫిబ్రవరి 13 ప్రభాతవార్త**

ఎమ్మెల్సీ ఎన్నికల షెడ్యూల్ విడుదల అయినందున ఈ నెల 9 తేదీ నుండి ఎన్నికల కోడ్ అమలులో ఉందని ముమ్మిడివరం ఎంపీడీవో ఏ ఎన్ శ్రీనివాస్ తెలిపారు ఈ కోర్టు ఎమ్మెల్సీ ఎన్నికలు ముగిసే మార్చి 21వ తేదీ వరకు అమల్లో ఉంటుందని ప్రభుత్వ కార్యాలయాల్లో రాజకీయ నాయకుల ఫోటోలకు విగ్రహాలకు ముసుగులు వేసి భద్రపరుస్తున్నట్లు ఆయన తెలిపారు రాజకీయ నాయకుల ఫ్లెక్సీలు క్యాలెండర్ తొలగిస్తున్నామన్నారు

## పురుగుల మందు తాగి వ్యక్తి ఆత్మహత్యాయత్నం

**ముమ్మిడివరం ఫిబ్రవరి 13 ప్రభాతవార్త**

ఉపాధి నిమిత్తం గల్ఫ్ వెళ్లిన భార్య తిరిగి రావడానికి ఇష్టపడకపోవడంతో జీవితం పై విరక్తి చెందిన ఆమె భర్త పురుగుల మందు తాగి ఆత్మహత్యాయత్నం పాల్పడ్డాడు ముమ్మిడివరం మండలం కునాలంకకు చెందిన నల్లా వెంకటేశ్వరరావు 35 ఆదివారం ఈ అఘాయిత్యానికి పాల్పడ్డాడు వెంకటేశ్వరరావు భార్య భాను ఉపాధి నిమిత్తం గల్ఫ్ వెళ్ళింది ఆమెను అక్కడినుండి వచ్చేయాలని భర్త వెంకటేశ్వరరావు ఒత్తిడి చేస్తున్న ఆమె తిరిగి రాకపోవడంతో జీవితంపై విరక్తి చెంది ఆదివారం పురుగుల మందు తాగి అపస్మారక స్థితికి లోనవటంతో బంధువులు అమలాపురం ప్రైవేట్ ఆస్పత్రికి తరలించారు ఈ మేరకు ముమ్మిడివరం ఎస్ఐ కె సురేష్ బాబు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు



## పనిఒత్తిడిలో ప్రాణం కోల్పోయిన అంగన్వాడీ కార్యకర్త

**కాట్రేనికోన ఫిబ్రవరి13ప్రభాతవార్త:**

కాట్రేని కోన మెయిన్ సెంటర్ లోఅంగన్ వాడి కార్యకర్తగా గత 30 సంవత్సరా లు నుండి చిట్టూరి కనక మహా లక్ష్మీ విధులు నిర్వహిస్తున్నారు. గత2022 డిశంబర్ లో రిటైర్ మెంట్ అయింది. ఆనాటి నుండి హెల్ప్ విధులు కూడా అంగనవాడి టీచరే నిర్వహిస్తున్నారు. ఇవికాక మహిళా పోలీస్ ఆర్ సి హెచ్ నెంబర్ సర్వే అని పేరుతో ది11/2/2023 తేదీన ఇంటింటికి సర్వే చెయ్యాలి అనిచెప్పి సచివాలయం1 మహిళా పోలీస్ విజయలక్ష్మి సర్వే కి తీసుకెళ్లడం జరిగింది. సర్వే చేస్తుండగా మహాలక్ష్మి కళ్ళు తిరిగి పడిపోవడంతో తలకి బలమైన గాయం కావడంతో బ్రెయిన్ లో బ్లడ్ క్లాట్ అయింది. అమలాపురం శ్రీనిధి హాస్పిటల్ లో వైద్యంఅందించారు. ప్రాణాలు దక్కలేదు సోమవారం 10 గంటలకు మృతి చెందారు దీనికి కారణం పని ఒత్తిడి . అంగన్వాడీ వర్కర్సు ,హెల్పర్సు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు లేనిపోని యాప్ లతో ప్రాణాలు తీసే పరిస్థితి ఏర్పడుతుందని సీఐటీయూ జిల్లా కార్యదర్శి గుదే దుర్గా ప్రసాద్ ఆరోపించారురాష్ట్ర .ప్రభుత్వం మహాలక్ష్మి కుటుంబానికి 10 లక్షలు ఎక్స్ గ్రేషియా ఇవ్వాలని డిమాండ్ చేశారు. మృతురాలు కుటుంబ సభ్యులను పరామర్చి%శీ% చారు మహాలక్ష్మి బౌ తిక కాయనికి పూలదండ వేసి నివాళులర్పించారు.అంగన్వాడీ వర్కర్స్ హెల్పర్స్ పై పని భారం తగ్గించాలని డిమాండ్ చేశారు. మండలంలో ఉన్న అంగన్వాడీ వర్కర్ హెల్పర్స్ మహాలక్ష్మి మృతి పట్ల కన్నీరు మున్నూరుఅయ్యారు. ముమ్మిడివరం ప్రాజెక్ట్ కార్యదర్శి %ఎ% వెంకటలక్ష్మి కాట్రేనికోన సీఐటీయూ మండల అధ్యక్షు విపర్తి మోహన్ రావు కోన మహాలక్ష్మి నివాసం ఉంటున్న ఇంటికి చేరుకుని నివాళు లర్పించారు. సిఐటియూ మండల కమిటీ సభ్యులు కమిడి శ్రీనివాసరావు,%o% దుర్గా మహేశ్వరి,శ్యామల, తలుపులమ్మ ,శ్రీదేవి ,దుర్గా, ఇందిర పెద్ద సంఖ్యలో అంగన్వాడి కార్యకర్తలు హాజరై నివాళులర్పించడం జరిగింది.

## కుష్ఠు వ్యాధి గ్రస్తులకు నిత్యావసర సరుకుల పంపిణీ



**మామిడికుదురు. ఫిబ్రవరి 13 ప్రభాతవార్త.**

నగరం ప్రాథమిక ఆరోగ్యకేంద్రం వద్ద కుష్ఠు వ్యాది నివారణ పక్షోత్సవాల్లో భాగంగా సోమవారం సమావేశం జరిగింది. ఈసమావేశంలో జిల్లా పారామెడికల్ అధికారిణి కె.వి.వరలక్ష్మి మాట్లాడుతూ వ్యాది గ్రస్తులు తీసుకోవలసిన జాగ్రత్తలపై అవగాహన కల్పించారు. అనంతరం పలువురు దాతలు అందించిన నిత్యావసర సరుకుల కిట్లను 28 మంది రోగులకు అందించారు.అందించిన కిట్లలో కిరాణా,కూరగాయలు,దుప్పట్లు, కంచం,గ్లాసు,పాలు,రొట్లు, పండ్లు ఉన్నాయి.ఈ కార్యక్రమంలో సర్పంచ్ జాలెం రమణ కుమారి,హెచ్.ఎం.సిహెచ్. నిరంజని, పి.హెచ్.సి.వైద్యురాలు కె.స్వర్ణలత,కుసుమ శ్రీధర్ రాజోలు లయన్స్ క్లబ్ ఎల్.చిన్మయుడు, కంచర్ల కృష్ణ మోహన్, కిష్వర్ మొహిద్దీన్ తదితరులు పాల్గొన్నారు..

# గురుకులం విద్యార్థిది ముమ్మాటికీ ప్రభుత్వ హత్యే

- జిఎం హరీష్ బాలయోగి
- బయపెట్టి విద్యార్థి కుటుంబంతో తప్పుడు స్టేట్మెంట్
- వైకాపాతో విద్యార్థుల భవిష్యత్తు అంధకారం
- బాధిత కుటుంబానికిపరామర్శ 50 వేల రూపాయల ఆర్థికసాయం చేసిన హరీష్ బాలయోగి







**కాట్రేనికోన ఫిబ్రవరి13ప్రభాతవార్త:**

ఇటీవల ఆత్మహత్య చేసుకున్న అల్లవరం మండలం గోడి గురుకుల పాటశాల విద్యార్థి రాజ్ వర్ధన్ ది ప్రభుత్వ హత్యే అనే అమలాపురం పార్లమెంట్ నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంఛార్జ్ జియం హరీష్ బాలయోగి అన్నారు.ప్రభుత్వ అసమర్థతతో ప్రాణం కోల్పోయిన విద్యార్థి కుటుంబాన్ని బెదిరించి పోలీసులు తప్పుడు స్టేట్మెంట్ ఇప్పించి సమస్యని పక్కదారి పట్టిస్తున్నారని దీనిపై న్యాయం జరిగేలా చూడాలని జిల్లా కలెక్టర్ వారికి వినతిపత్రాన్ని పంపడం జరిగిందని తెలిపారు.సోమవారం మృతి చెందిన విద్యార్థి తల్లిదండ్రులను ఆయన పరామర్శించారు ఈ సందర్భంగా మాట్లాడుతూ వసతిగృహంలో సమస్యల కారణం,సరైన భోజనం,త్రాగునీరు లేకనే ఎక్కడ తన తండ్రి గురుకుల హాస్టల్ కి పంపించేస్తరనే భయంతోనే విద్యార్థి ఆత్మహత్య చేసుకున్నాడని హరీష్ ఆరోపించారు.వసతిగృహంలో సౌకర్యాలు లేమితో విద్యార్థులు అవస్థలు పడుతున్నారని చదువు మీద శ్రద్ధ చూపించలేక వత్తిడికి లోనై ఆత్మహత్యలకు పాల్పడుతున్నారని తెలిపారు.స్థానిక మంత్రి విశ్వరూప్ సైతం గతంలో వసతిగృహాన్ని పరిశీలించి లోటుపాట్లను కోటిరూపాలయలతో అభివృద్ధి చేస్తామని ప్రకటించమే గోడి గురుకుల వసతిగృహంలో అసౌకార్యాలకు అర్థం పడుతుందని హరీష్ బాలయోగి ఆరోపించారు.ముడున్నర సంవత్సరాలుగా అభివృద్ధి చేస్తాం చేస్తాం అని మంత్రి చెప్పడమే తప్ప పట్టించుకున్న పాపాన పోలేదని,నేడు విద్యార్థులు ఆత్మహత్యలు చేసుకునే పరిస్థితికి తీసుకొచ్చారని హరీష్ ఆవేదన వ్యక్తం చేశారు.మంత్రి కుమారుడు సైతం వెళ్ళి వచ్చారే తప్ప సమస్యలపై స్పందించకపోవడం బాధాకరమని అన్నారు.పార్లమెంటు సభ్యురాలు చింతా అనురాధ సైతం సైతం గోడి గ్రామానికి,వసతిగృహాలకు కూతవేటు దూరంలో వున్నా వీటి అభివృద్ధిపై,విద్యార్థుల భవిష్యత్తుపై పట్టించుకోకపోవడం వారి పాలనా రాహిత్యానికి అర్థం పడుతుందని హరీష్ అన్నారు.పలుమార్లు వసతిగృహ సమస్యలపై పోరాటం చేసినా పట్టించుకున్న నాధుడే కరువయ్యారని తెలిపారు.అధికారం వుంది కదా అని ఆత్మహత్యకు పాల్పడిన విద్యార్థి కుటుంబాన్ని ఇబ్బందులకు గురిచేసి వారిచేత బలవంతంగా తప్పుడు స్టేట్మెంట్ ఇస్తే ఊరుకునేది లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు.విద్యార్థి కుటుంబానికి అండగా వుంటామని,వారి తరుపున ఎటువంటి పోరాటానికి సిద్ధంగా వుంతామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు.విద్యార్థుల భవిష్యత్తు కోసం పోరాటం చేస్తే కోనసీమ అభివృద్ధి ప్రధాత పేరు మార్చారే తప్ప సమస్యలు తీర్చలేకపోయారని ఎద్దేవా చేశారు.బంగారు భవిష్యత్తు వున్న విద్యార్థిని వైకాపా ప్రభుత్వం పొట్టన పెట్టుకుందని ఆరోపించారు

## కడియం నర్సరీలు ఉద్యానవన శాస్త్ర పరిశోధనా కేంద్రాలు

**కడియం, పిబ్రవరి13,(ప్రభాతవార్త):**

అంతర్జాతీయంగా గుర్తింపు పొందిన తూర్పుగోదావరి జిల్లా కడియం నర్సరీలు ఉద్యాన పరిశోధన కేంద్రాలుగా పనిచేస్తున్నాయని తమిళనాడుకు చెందిన హార్టికల్చరల్ మేనేజ్మెంట్ ఇనిస్ట్యూట్ ప్రొపెషర్ల బృందం తెలిపింది .సోమవారం కడియపులంక సత్యదేవ నర్సరీని 52 మంది విద్యార్థులతో కలిసి ఈ నిపుణుల బృందం పరిశీలించింది .ఈ సందర్భంగా హార్టికల్చరల్ మేనేజ్మెంట్ ఇన్స్టిట్యూట్ ప్రొఫెసర్లు డాక్టర్ ఏ ఎలెవెన్ మేరీ ,కే. మురుగంధం, ఎం ఇజాస్ తదితరులు మాట్లాడుతూ, దేశ విదేశీ ఉద్యానవన సంపద ఒకేచోట నిక్షిప్తమైన ఏకైక ప్రదేశం కడియం ప్రాంతం అన్నారు. ఇక్కడ ఉన్న కొన్ని వేల రకాల మొక్కజాతులు వాటి శాస్త్రీయ నామాలు గురించి క్షుణ్ణంగా



తెలుసుకోవచ్చున్నారు. ఉద్యానవన శిక్షకులకు, విద్యార్థులకు ఈ ప్రదేశాలు ఎంతో మేలు చేస్తాయని తెలిపారు. అందుకే తమ కళాశాలలు ఏర్పాటు చేసే విజ్ఞాన పర్యటనల్లో తప్పనిసరిగా కడియం ప్రాంతాన్ని ఎప్పుడూ ఎంచుకుంటారని వారు పేర్కొన్నారు. ఈ సందర్భంగా సందర్శన బృందానికి కడియం సర్ ఆర్థర్ కాటన్ నర్సరీమెన్ అసోసియేషన్ అధ్యక్షులు పుల్ల చంటియ్య ఆయన తనయులు పెద్ద సత్యనారాయణలు ఘన స్వాగతం పలికారు .సత్యదేవ నర్సరీ యాజమాన్యం అతిధ్యానికి వారు కృతజ్ఞతలు తెలిపారు.



## శ్రీ ధనలక్ష్మి కళ్యాణ లక్ష్మి అమ్మవారి నూతన విగ్రహ ప్రతిష్ట మహోత్సవం

**యానం ఫిబ్రవరి 13, ప్రభాతవార్త:**

యానం నియోజకవర్గం యానం గోపాల్ నగర్ లోని రామరాజు గార్డెన్లో వెలసిన శ్రీ ధనలక్ష్మి కళ్యాణ లక్ష్మి అమ్మవారి నూతన ఆలయ విగ్రహ ప్రతిష్ట మహోత్సవానికి ఏర్పాట్లు పూర్తి చేసామని నిర్వాహకులు తెలిపారు. 14వ తేదీ నుండి 16వ తేదీ వరకు విగ్రహ ప్రతిష్ట మహోత్సవ కార్యక్రమలు జరగనున్నాయి. చింతా బుల్లెయ్య వెంకటలక్ష్మి పుణ్య దంపతుల కుమారులచే గోపాల్ నగర్ లోని రామరాజు గార్డెన్ లో నిర్మించిన నూతన ఆలయంలో వాడపల్రు వాస్తవ్యులు ఆంధ్ర రాష్ట్ర ప్రభుత్వ అవార్డు గ్రహీత, ఆగమ అడ్వైజర్ ఎండోమెంట్ దేవాలయ ఆగమ సిద్ధాంతి, ఆగమ శిరోమణి వైఖానస ఆగమ శాస్త్ర భాస్కర, శతాధిక ప్రతిష్టాపనాచార్య శ్రీమాన్ సుదర్శనం వెంకట జనార్ధనాచార్యులు ఆధ్వర్యంలో చింతా వెంకట గణేష్, సీత మరియు చింత సాంబమూర్తి (శివ), నాగరత్నకుమారి పుణ్య దంపతులచే స్వస్తిశ్రీ చంద్రమాన శ్రీ శుభకృత నామ సంవత్సర మాఘ బహుళ ఏకాదశి గురువారం మూలా నక్షత్ర యుక్త మీన లగ్నమందు ఉదయం 9గంటల 6 నిమిషములకు ధనలక్ష్మి కళ్యాణ లక్ష్మి అమ్మవారి శిలావిగ్రహ ఆలయ శిఖర ప్రతిష్ట మహోత్సవములకు ఏర్పాట్లు పూర్తి చేసామని నిర్వాహకులు తెలిపారు.

## మట్టి సప్లయర్స్‌లో సీఐ సమావేశం



**కడియం, ఫిబ్రవరి 13 (ప్రభాతవార్త):**

నర్సరీలకు అత్యంత అవసరమైన మట్టి సరఫరాదారులతో కడియం సీఐ తిలక్ సమావేశం నిర్వహించారు. సోమవారం కడియపులంకలో ఉన్న సర్ అర్థర్ కాటన్ నర్సరీ ఫార్మర్స్ అసోసియేషన్ కార్యాలయంలో నర్సరీ అసోసియేషన్ అధ్యక్షులు పుల్లా సత్యనారాయణ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ సమావేశంలో ఆయన సప్లై దారులకు పలు సూచనలు సలహాలు చేశారు. కడియం మండలంలో విస్తారంగా ఉన్న నర్సరీలకు ఎర్ర మట్టి, నల్ల మట్టి అవసరం ఎంతో ఉందని, దానిని ఆసరాగా తీసుకుని అధిక ట్రిప్పుల కోసం సప్లయర్స్, డ్రైవర్లు మితిమీరి వాహనాలు నడిపితే సహించేది లేదన్నారు. ప్రధాన కుడళ్ళలోను, ట్రాఫిక్ ఉన్నచోట, గృహ సముదాయాలు మధ్య లారీలు నెమ్మదిగా వెళ్లాలని అనుభవం లేని డ్రైవరులను ఎక్కించవద్దని సూచించారు. ఈ కార్యక్రమంలో ,హెడ్ కానిస్టేబుల్ వెంకటరమణ, ఉపాధ్యక్షులు కొత్తపల్లి నాగశివాజీ కార్యదర్శి బొర్సు సుబ్బారాయుడు ట్రెజరీ చెక్కపల్లి పొలారాజు డైరెక్టర్లు సింగంశెట్టి శ్రీను ఆకుల గోపాల కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ లక్ష్మీనరసింహస్వామి దివ్య కళ్యాణ మహోత్సవాలపై సమన్వయ సమావేశం

**కోరుకొండ ఫిబ్రవరి 13 (ప్రభాతవార్త)**



న్వయంభు కోరుకొండ శ్రీలక్ష్మీ నరసింహ స్వామి వారి దివ్య కళ్యాణ మహోత్సవాలు మార్చి రెండవ తేదీ నుండి ఎనిమిదవ తేదీ వరకు నిర్వ హించనున్న ఏర్పాట్లపై స్థానిక అధికారులు, అనధికారులతో సమన్వయ సమావేశం ఈనెల 15వ తేదీ న లక్ష్మీనరసింహస్వామివారి కళ్యాణ మండ పంప్రాంగణంలో నిర్వహించ నున్నామని కార్య నిర్వహణాధికారి తెలిపారు. ఈ కార్యక్రమం ఉదయం 10 గంటల నుండి ప్రారంభించిన ఉన్నామని, ఈ సమావేశానికి ముఖ్యఅతిథులుగా రాజానగరం నియోజకవర్గ శాసనసభ్యులు జక్కంపూడి రాజా, సబ్ కలెక్టర్, ఆలయ అధికారులతో ఈసమావేశం నిర్వహించనున్నారని తెలిపారు. ఈ కార్యక్రమానికి అందరూ హాజరు కావాలని కోరారు.



## చంద్రబాబునాయుడు పర్యటన, గజమాల సత్కారాన్ని విజయవంతం చేయండి

**కోరుకొండ ఫిబ్రవరి 13(ప్రభాతవార్త)**

తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారాచంద్రబాబు నాయుడు ఈ నెల 15వ తారీక ,బుధవారం మధ్యాహ్నం మూడుగంటలకు మధురపూడి ఎయిర్పోర్ట్ నుండి కోరుకొండ మీదుగా గోకవరం,జగ్గంపేట వెళుతున్నారని, రాజానగరం నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ బీసీ నేత బర్ల బాబురావు తెలిపారు. సోమవారం ఆయన స్థానిక విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ బుధవారం మధ్యాహ్నం 3 గంటలకు కోరుకొండ బస్టాండ్ వద్ద 11 అడుగుల భారీగజమాలతో (క్రేన్ సహాయంతో) చంద్రబాబునాయుడుకి ఘనస్వాగతం పలికి పూలవర్షంతో కార్యకర్తల ఆనందాన్ని రాజానగరం నియోజకవర్గ ప్రజల అభిమానాన్ని తెలియజేద్దాంఅని అన్నారు. అంతేకాకుండా కోరుకొండ బస్టాండ్ సెంటర్ నుండి భారీ బైక్ ర్యాలీతో గుమ్మలదొడ్డి వరకు నాయకులు, కార్యకర్తలతో సాగనంపుతామన్నారు. ఈ కార్యక్రమానికి రాజానగరం నియోజకవర్గం తెలుగుదేశం పార్టీనాయకులు కార్యకర్తలు అభిమానులు పెద్దఎత్తున వచ్చి ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని తెలుగుదేశం పార్టీ బీసీ నేత బర్ల బాబురావు కోరారు. ఈ కార్యక్రమంలో కోరుకొండ ఆటో యూనియన్ గౌరవాధ్యక్షులు గోకరకొండ శ్రీనివాసులు,సత్యనారాయణ, పలువురు పాల్గొన్నారు.

## శ్రీఉమా కొప్పేశ్వర స్వామి వారి దివ్య కళ్యాణ మహోత్సవాల గోడ పత్రికలను ఆవిష్కరించిన ప్రభుత్వ విప్ చిర్ల

**కొత్తపేట ఫిబ్రవరి13 ప్రభాతవార్త:**

ఈ నెల 16 నుండి 21 వరకు జరగనున్న కొత్తపేట మండలం పలివెల శ్రీ ఉమా కొప్పేశ్వర స్వామి వారి దివ్య కళ్యాణ మహోత్సవాల గోడ పత్రికలను ప్రభుత్వ విప్ మరియు శాసనసభ్యులు చిర్ల జగ్గిరెడ్డి సోమవారం గోపాలపురం గ్రామంలోని స్వగృహం వద్ద ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో పరివెల్లి ఉమా కొప్పేశ్వర స్వామి దేవస్థానం చైర్మన్ ధర్మకర్తల మండల సభ్యులు, ఆలయ కార్య నిర్వహణ అధికారి తదితరులు పాల్గొన్నారు.



## వివాహిత అదృశ్యంపై కేసు నమోదు

**యు.కొత్తపల్లి, ఫిబ్రవరి 13 (ప్రభాతవార్త) :**

వివాహిత అదృశ్యంపై కేసు నమోదు చేసినట్లు సోమవారం పోలీసులు తెలిపారు. వారు తెలిపిన వివరాల ప్రకారం మండలంలోని నాగులపల్లి గ్రామానికి చెందిన ముదదా భవాని గత నెల 30వ తేదీ నుండి కనిపించడం లేదని తల్లి దడాల మణి ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఎస్సై రామలింగేశ్వర రావు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

## విమర్శలు హుందాగా ఉండాలి : ఎంపీపీ జ్యోతిర్మయి

**బిక్కవోలు ప్రభాత వార్త పిబ్రవరి 13**

బిక్కవోలు మండల ఎంపీపీ కొవ్వూరి జ్యోతిర్మయి ఈ రోజు ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ మాజీ ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి గతంలో చేసిన వ్యాఖ్యలపై విరుచుకుపడ్డారు ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ సత్తి సూర్యనారాయణ రెడ్డి ఆదిలక్ష్మి దంపతులపై విమర్శలు చేయడం మీకు తగదని అవినీతిపరులు ఎవరనేది అనపర్తి నియోజకవర్గం ప్రజలకు తెలిసే గత ఎన్నికల్లో మిమ్మల్ని మూలన కూర్చోబెట్టారని అయితే ఇప్పుడు ఉన్న తెలుగుదేశం పార్టీ పరిస్థితిలో మీరు ముక్తకంఠంతో లేనిపోని నిందలు ఎన్ని మా



ఎమ్మెల్యే పై వేసిన ప్రజలు నమ్మే స్థితిలో లేరని అదే విధంగా మీకు ఓటు వేసే పరిస్థితిలో కూడా లేరని ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి తన తమ భేదం లేకుండా సంక్షేమ పథకాలు అందించడంతో ప్రజలందరూ మా పార్టీ వైపే చూస్తున్నారని ఆమె అన్నారు అంతేకాకుండా మా నాయకురాలు మా ఎమ్మెల్యే సతీమణి సత్తి ఆదిలక్ష్మి పై మీరు చేస్తున్న అర్థం లేని ఆరోపణలు,అసత్య విమర్శలు, మానుకోవాలనీ గత ఎన్నికల్లో ఆదిలక్ష్మిని విమర్శించే ఘోరమైన ఓటమిని చవిచూడడం జరిగిందని అయినా మీ బుద్ధి మారలేదని చరిత్రలో పురాణ, ఇతిహాసాల్లో స్త్రీని అగౌరపరిచిన ఎవ్వరు బాగుపడినట్టు లేదని ఇప్పటికైనా పద్ధతి మార్చుకోకపోతే మా మహిళా శక్తిని చవిచూడాల్సి వస్తుందని ఆమె హెచ్చరించారు ఈ కార్యక్రమంలో పెదపూడి ఎంపీపీ కేతా తులసి శ్రీనివాస్. పెదపూడి జడ్పిటిసి వేపకాయల వెంకటలక్ష్మి వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు.

Print and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at 11-37, Morampudi, Rajamahendravaram-533 103. Phone : 2469407, 2469408. RNI No.64863/96,
Editor : *Damerla Sai Baba, *Responsible for s election of News-under the PRB Act. Regd.: No.H/SD/337/09-11 Air Surcharge: Delhi : 40Ps

# ప్రేమలో ప్రశ్నలుండాలి..

**ఇరువురిమధ్య ప్రేమ చిగురించడమే కాదు, అది శాశ్వత బంధంగా మారాలంటే వారిమధ్య ప్రశ్నలు కూడా ఉండాలంటున్నారు నిపుణులు. అప్పుడే ఒకరి మనసు మరొకరికి బాగా తెలిసే వీలుంటుంది అంటున్నారు.**

- రోజులో ఏ సమయమంటే ఇష్టం. తమ మనసుకు నచ్చిన పనిని ఎప్పుడు చేయాలనిపిస్తుంది అని భాగస్వామిని అడగాలట. అప్పుడే వారి మనసుకు నచ్చినట్లుగా నడుచుకోవడానికి లేదా వారికిష్టమైనది చేయడానికి ఆ సమయాన్ని వినియోగించుకొనేలా చేయడానికి వీలుంటుందట. అలా చేస్తే అవతలివారి మనసులో సుస్థిరస్థానాన్ని సంపాదించుకోవచ్చుట.



- ఎప్పటికప్పుడు వారి లక్ష్యాలేంటో అడిగి తెలుసుకోవడం మరవకూడదు. వారికంటూ కొన్ని సాధించాల్సిన కలలు ఉండొచ్చు. అవేంటో తెలుసుకుంటేనే కదా. కావాల్సినంత చేయూతనివ్వొచ్చు. వారి ఆశయానికి తోడుగానూ నిలవొచ్చు.
- భాగస్వామికి మీలో మార్చుకోవాల్సినవి ఏవైనా ఉన్నాయేమో అడగడం మంచిదంటున్నారు నిపుణులు. కోపం, కంగారు, ఆందోళనపడటం లేదా సమయానికి సరైన నిర్ణయం తీసుకోవడంలో వెనుకబడటం వంటివి ఏవైనా మీ లోపాలు కావొచ్చు. వాటిని ఇరువురు గుర్తించలేకపోయినా అవతలివారికి అర్థమవుతుంది. అదేంటో ప్రశ్నిస్తే వారే చెబుతారు. వాటిని మార్చుకోవడానికి కూడా సిద్ధంగా ఉంటేనే ఇరువురి మధ్య బంధం బలపడుతుంది.
- ఇష్టమైన ఆహారం, పర్యాటకం, ఆహారం వంటివన్నీ భాగస్వామిని ప్రశ్నిస్తేనే తెలుసుకోగలరు. మనసుకు నచ్చిన వారికిష్టమైన వంటకం మీరు చేసివ్వడానికి వీలుంటుంది. తనకిష్టమైన ప్రాంతానికి తీసుకెళ్లి సర్‌ప్రైజ్ ఇచ్చి చూడండి. వారి ముఖంలో కనిపించే ఆనందం, అనుభూతిని జీవితాంతం మరవలేరు.
- బకెట్ లిస్ట్ గురించి ప్రశ్నించడంలో తప్పులేదు. ప్రతి ఒక్కరికీ ఎప్పటికైనా చేసి తీరాలనే లిస్ట్ తప్పనిసరిగా ఉంటుంది. అవి తెలిస్తే వాటిని నెరవేర్చుకోవడంలో మీ వంతు కృషి చేయొచ్చు. ఆ విషయంలో మీది చిన్న సాయమే అయినా.. వారు కోరుకున్న లక్ష్యాన్ని చేరుకోవడంలో మీ చేయూత భాగస్వామికి కొండంత బలాన్నిస్తుంది.
- కెరియర్‌ను మార్చుకోవాలి అనుకున్నారనుకోండి. కారణాన్ని ప్రశ్నించాలి. దానిపై మీ అభిప్రాయాన్ని చెప్పడానికి అప్పుడే అవకాశం ఉంటుంది. దానివల్ల ప్రయోజనాలున్నాయో లేదో మీకు తెలిసుండొచ్చు. వాటిని మీరు చెప్పాలంటే ఎదుటివారి కారణం తెలుసుండాలి. దాన్ని బట్టి వారు ఎంచుకున్న మార్గానికి మీ చేయూతనిస్తే చాలు. ❑




# ప్రేమే జగతికి మూలం

**ఫిబ్రవరి 14న ప్రతి సంవత్సరం ప్రపంచమంతటా అత్యంత ఆనందోత్సాహాలతో ప్రేమికుల దినోత్సవం జరుపుకోవటం ఆనవాయితీగా మారింది.** కేలండర్లో ఎన్నో దినోత్సవాలు ఉన్నప్పటికీ దీనికి ఉన్నంత క్రేజ్ ఫాలోయింగ్ ఇక ఏ దినోత్సవాలకు ఉండదనటంలో అతిశయోక్తి కాదు. రోమ్ నివాసి అయిన వాలెంటైన్ జ్ఞాపకార్థం ఈ దినోత్సవాన్ని జరుపుకోవడంలో ఒక ఆసక్తికరమైన కథను ప్రేమికులందరూ విశ్వసిస్తారు. క్రీస్తుపూర్వం 270లో రోమ్‌చక్రవర్తి క్లాడియస్ కుమార్తె వాలెంటైన్ పట్ల ఆకర్షితులవటం, వలెంటైన్ ప్రేమ ఉపన్యాసాలు యువతలో జీర్ణించుకుపోవడం మొదలై కారణాలతో కాడియస్‌యువతను తప్పుడు మార్గం చూపిస్తున్నాడని నేరంమోపి ఫిబ్రవరి 14న వాలెంటైన్‌ను ఉరితీయడం జరిగింది. ఈ సంఘటన రోమ్ చరిత్రలో ఒక ఆధ్యాయంగా మిగిలింది. సరిగా 20 సంవత్సరాల తర్వాత అప్పటికి పోప్ గెలాసియన్స్ వాలెంటైన్ మరణించిన రోజును ప్రేమికుల అత్యంత విలువైన, ఆనందకరమైన రోజుగా భావిస్తారు. తమ మనసులోని, భావాలు ప్రతిబింబించేలా ఒకరికొకరు ఎంతో విలువైన కానుకలను ఇచ్చిపుచ్చుకుంటారు. కొన్ని చోట్ల ఈ దినోత్సవాన్ని వివిధ వారోత్సవాలుగా జరుపుకోవడం కూడా ప్రేమికులకు ఎంతో ఉత్సాహాన్ని ఇస్తుంది. ఫిబ్రవరి 7 రోజ్‌డే, 8 ప్రపోజ్ డే, 9 చాక్లెట్ డే, 10 టెడ్డీ డే, 11 ప్రామిస్ డే, 12హగ్ డే, 13 కిస్‌డే మరియు 14 వాలెంటైన్స్ డే గా జరుపుతారు. సృష్టికి మూలం ప్రేమే అని, ప్రేమకు మేమే వారసులం, ప్రేమే మాకు మూలధనం అంటూ ప్రేమికులు లోకాన్ని మరిచి ఆనందపు అంచులు చూసే మధురమైన రోజు, మరపురాని రోజుగా జరుపుకునే ప్రేమ పండుగ ఇది. ప్రేమలో గొప్పతనం ప్రేమించే వారికే తెలుస్తుంది అంటూ ప్రేమికులు పవిత్రంగా భావించే పండుగగా దీనిని పేర్కొనవచ్చు. గుండెల్లో నిక్షిప్తం చేసుకున్న అనంతమైన ప్రేమను కుల, మత, జాతి భాష మతాలకు అతీతీగా ఒకరికొకరు పంచుకునే పండుగ ప్రేమికుల దినోత్సవం. ఐతే ఇది పాశ్చాత్యుల దినోత్సవం అని దీనిని నిషేధించాలని కొన్ని దేశాలలో అక్కడక్కడా వివాదాలు చెలరేగడం కూడా జరుగుతుంది. అమెరికా ఫ్రాన్స్, ఇటలీ, ఆస్ట్రేలియా వంటి దేశాలలో క్రిస్మస్ గ్రీటింగ్స్ కంటె వాలెంటైన్ గ్రీటింగ్స్ ఎక్కువగా పంచుకుంటారు. ప్రేమికుల దినోత్సవం రోజు ప్రేమికులు ధరించే దుస్తులు కూడా వివిధ భావాలను వ్యక్తం చేయడానికి సాధనాలుగా ఉపయోగిస్తున్నారు. గులాబీ- ప్రపోజ్‌కు వెలిసాయి. నీలం-వ్యక్తీకరణకు స్వాగతం, నారింజ అప్పటికే ప్రేమతో పడటం, నలుపు-ప్రేమపై ఆసక్తి లేకపోవడం. పసుపు-ప్రేమలో ఫెయిల్ అవడం, ఆకుపచ్చ-ప్రేమను అంగీకరించడం, తెలుపు-ఇరువైపులా అంగీకారంగా భావించడం జరుగుతుంది. మాతృ, పితృ పూజాదినోత్సవం, నిరసన దినత్సవం క్రమ శిక్షణ దినోత్సవం అక్కచెల్లెళ్ల దినోత్సవంలాంటివి. భారతదేశంలో ప్రేమికుల రోజు విషయం పక్కన పెడితే ఆ రోజుకి శత్రువులు పాకిస్థాన్‌లో చాలా ఎక్కువగా ఉన్నారు. ఆ దేశంలో ప్రేమికుల దినోత్సవాన్ని సిస్టర్స్‌డేగా జరుపుతారు. ఏది ఏమైనా ప్రేమికుల దినోత్సవాన్ని ఎంతో వేడుకగా జరుపుకునే వారి సంఖ్య ఏ ఏడాదికాఏడాది పెరుగుతూనే ఉంది. పాశ్చాత్య సంస్కృతి అయినప్పటికి యువతలో జోష్ నింపే పండుగగా దీన్ని అభివర్ణించవచ్చు. అత్యంత ఎదురుచూపులు చూసే పండుగ కూడా ప్రపంచ వ్యాప్తంగా ఇదే అనటంలో అనుమానం లేదు. తమ మనస్సులోని ప్రేమను వ్యక్తికరించడానికి ప్రేమికుల రోజును శుభదినంగా కూడ యువత భావిస్తుంది. అలాగే ఇచ్చిపుచ్చుకునే బహుమతుల విషయంలో కూడా ప్రేమికులు వెరైటీని ఆశ్రయిస్తున్నారు. సృజనాత్మకంగాను ఆలోచనాత్మకంగాను, మనస్సులోని ప్రేమను వ్యక్తపరిచేదిగాను ఉండేవాటిని ఎంత ఖరీదైనా సరే కొనుగోలు చేయడానికి వెనుకాడటం లేదు. ప్రియమైన వారిని వేడుక చేసే అత్యంత విలువైన రోజు ఈరోజు. వారిని జీవితాంతం ప్రేమను, సంరక్షణను శ్వాశ్వతంగా అందించి తోడునీడగా ఉన్నామని భరోసా ఇచ్చే రోజుగా కూడా ఇదేనని ప్రేమకులు భావించాలి. అప్పుడే స్వచ్ఛమైన ప్రేమ ఇరుజీవితాలలో సాకారం అవుతుంది. జీవితాంతం ప్రేమ శ్వాశతమై నిలుస్తుంది.








**- రేపాక రఘునందన్**

# ప్రేమ, అందం పెంచే గులాబీ

ప్రేమలో మునిగి తేలుతున్న ప్రేమికులంతా వేలంటైన్స్‌డే కోసం ఎన్నో రోజుల ముందు నుంచే రెడీ అయిపోతూ ఉంటారు. మామూలు సందర్భాల్లోనే మనసుకి నచ్చిన వారికి ప్రత్యేకంగా, అందాల బొమ్మలా కనిపించాలనుకొనే క్రమంలో.. ఈ ప్రత్యేకమైన సందర్భంలో మరింత అందంగా మెరిసిపోవాలని కోరుకోవడం సహజం. అయితే ప్రేమికుల రోజున ఇచ్చిపుచ్చుకునే రోజా పూలతో ప్రేమనే కాదు.. అందాన్ని కూడా పెంచుకోవచ్చు. అదెలాగో తెలుసుకుందాం..

**గులాబీ పూల రేకలతో...** గుప్పెడు గులాబీ పూరేకులు తీసుకుని మెత్తని పేస్టులా చేసుకోవాలి. ముఖం బాగా శుభ్రం చేసుకున్న తర్వాత ఈ మిశ్రమాన్ని ప్యాక్‌లా వేసుకోవాలి. తర్వాత 15 నుంచి 20 నిమిషాలు ఆరనిచ్చి సబ్బు ఉపయోగించకుండా నీటితో కడిగేసుకోవాలి. ఫలితంగా చర్మం మృదువుగా మారడమే కాకుండా కాంతిని సంతరించుకొని, పరిమళాన్ని వెదజల్లుతుంది.





ఈ మిశ్రమానికి తాజా ఫేస్ క్రీం కొద్దిగా కలిపి ముఖానికి మాస్క్‌లా కూడా వేసుకోవచ్చు. ఫలితంగా చర్మాన్ని నిగారించేలా చేయడమే కాకుండా పెదవులు కూడా పగిలిపోకుండా సంరక్షించుకోవచ్చు.

**చర్మం ప్రకాశించడానికి....** తాజా గులాబీ పూరేకలు కొద్దిగా తీసుకుని చిక్కగా ఉన్న పెరుగులో వేసి మెత్తని పేస్టులా చేసుకోవాలి. ఈ మిశ్రమాన్ని ముఖం, మెడకి ప్యాక్‌లా అప్లై చేసుకుని 15 నిమిషాలు ఆరనివ్వాలి. తర్వాత చల్లని నీళ్లతో ముఖాన్ని శుభ్రం చేసుకోవాలి. ఈ ప్యాక్ ద్వారా చర్మం కొత్త మెరుపును సంత రించుకుంటుంది. అయితే ఇందుకు ఉపయోగించే గులాబీ రేకలు బాగా శుభ్రం చేసినవై ఉండాలి. అప్పుడే ఈ ప్యాక్ వల్ల సత్ఫలితాలు ఆశించవచ్చు.

**మచ్చలేని చందమామలా....** గులాబీ రేకలతో తయారుచేసి పొడి ప్రత్యేకంగా మార్కెట్లో లభ్యమవుతుంది. లేదంటే కొన్ని గులాబీ పూల రేకల్ని ఎండబెట్టి కూడా పొడి చేసుకోవచ్చు. ఇలా తయారుచేసుకున్న పొడి కొద్దిగా తీసుకుని, అందులో చెంచా తేనె వేసి బాగా కలపాలి. ఈ మిశ్రమాన్ని ముఖానికి ప్యాక్‌లా అప్లై చేసుకుని 20 నిమిషాలు ఆరనివ్వాలి. తర్వాత చల్లని నీటితో శుభ్రం చేసుకోవాలి. ఈ ప్యాక్‌ను క్రమం తప్పకుండా వేసుకోవడం వల్ల చర్మం నిగారింపును కోల్పోకుండా ఉండటమే కాకుండా మెరుస్తూ తాజాగా కనిపిస్తుంది.

**నవయవ్వనంతో.....** రెండు చెంచాల సహజసిద్ధమైన గంధం, పావుకప్పు పాలు, గుప్పెడు గులాబీ రేకలు తీసుకుని బాగా మెత్తని పేస్టులా చేసుకోవాలి. ఈ మిశ్రమాన్ని ముఖానికి ప్యాక్‌లా అప్లై చేసుకుని ఆరనివ్వాలి. తర్వాత చల్లని నీటితో శుభ్రం చేసుకోవాలి. ఈ ప్యాక్ వల్ల చర్మం మెరుపుని సంతరించుకోవడంతోపాటు యవ్వనంగా కూడ ఆకనిపిస్తుంది.

**గులాబీలతో.....**
- గులాబీ రేకలను మరగబెట్టిన నీళ్లను ఫేస్ ప్యాక్‌లు కలపడానికి ఉపయోగించడం వల్ల చక్కని ఫలితాలు కనిపిస్తాయి.
- రోజ్‌వాటర్‌లో ముంచిన దూదితో ముఖాన్ని రోజూ తుడుచుకోవడం వల్ల చర్మం నిగారిస్తుంది.
- గులాబీ రేకల్ని మెత్తని ముద్దలా చేసి వారానికి ఒకటి లేదా రెండుసార్లు చొప్పున ప్యాక్‌లా వేసుకోవడం వల్ల చర్మం మృదువుగా మారడమే కాదు. పరిమళాలను ఊడా వెదజల్లుతుంది.
- స్నానానికి ఉపయోగించే నీటిలో గులాబీ రేకల్ని వేసుకోవడం వల్ల ఒత్తిడి నుంచి ఉపశమనం కూడా లభిస్తుంది. ❑

**చెలి చిట్కా**

దుస్తుల మీద చెమట మరకలు పోవాలంటే ముందుగా వెనిగర్‌తో రుద్ది తర్వాత సబ్బుతో ఉతకాలి.




# మహిళలకు డబ్బు నిర్వహణ..

డబ్బు సంపాదించడమే కాదు.. డబ్బు నిర్వహణ గురించి కూడా మహిళలకు తెలుసుండాలంటున్నారు ఆర్థిక రంగ నిపుణులు. అప్పుడే కుటుంబం ఆర్థికంగా దృఢంగా ఉంటుందంటున్నారు. అంతేకాదు. మహిళలు ప్రతి దశలోనూ కొన్ని పొదుపు సూత్రాలు పాటించాలని సూచిస్తున్నారు.

**ప్రతి రూపాయీ లెక్కే!** పెళ్లయ్యాక అందరు మహిళలు ఉద్యోగం చేయాలని లేదు. ఒక్కోసారి కుటుంబ బాధ్యతలు, ఇతర కారణాలు రీత్యా వివాహం తర్వాత ఉద్యోగానికి రాజీనామా చేసి గృహిణిగా కొనసాగాల్సి రావచ్చు. అలాంటప్పుడు సైతం ఇంట్లో ఉన్నా డబ్బు నిర్వహణపై దృష్టి పెట్టి ప్రతి రూపాయీ వృథా కాకుండా బడ్జెట్ వేసుకోవడం ఎంతో ముఖ్యంటున్నారు. ఈ క్రమంలో నెలనెలా ఇంటి అవసరాలు, ఖర్చులకు సంబంధించి భార్యాభర్తలిద్దరూ చర్చించుకొని కొంత బడ్జెట్‌ను నిర్దేశించుకోవాలి. అందులో అత్యవసరమైన వాటికే ఖర్చు పెట్టి మిగిలిన మొత్తాన్ని వివిధ పొదుపు పథకాల్లో పెడితే నష్టభయం ఉండదు.



**వాళ్ల అవసరాలే ముఖ్యం..** అనుకోకుండా భర్తను కోల్పోవడం లేదంటే భర్త నుంచి విడిపోవడం.. ఈ రెండు సందర్భాల్లో సింగిల్ మదర్‌గానే మహిళలు తమ పిల్లల బాధ్యతలు నిర్వర్తించాల్సి ఉంటుంది. ఇలాంటప్పుడు పిల్లల చదువు, పెళ్లి.. వంటి దీర్ఘకాలిక లక్ష్యాల పైనే ఎక్కువ దృష్టి పెట్టాలంటున్నారు నిపుణులు. ఈ క్రమలో అప్పటికే వీటికి సంబంధించిన పొదుపు పథకాల్లో డబ్బు జమ చేస్తుంటే వాటిని కొనసాగించడం.. అలాగే టర్మ్ ఇన్సూరెన్స్ పాలసీ వంటివి తీసుకోవడం. అవసరమంటున్నారు. దీనివల్ల పిల్లల భవిష్యత్తు అవసరాలను తీర్చచ్చంటున్నారు. దీంతో పాటు కనీసం ఆరు నెలలకు సరిపడా అత్యవసర నిధిని జమ చేసుకోవ దమూ ముఖ్యమేనంటున్నారు. అలాగే మీ పెట్టుబడులు, వాటిలోని లాభ-నష్టాల గురించి కూడా ఏ నెలకానెల చెక్ చేసుకోవడమూ మర్చిపోవద్దు.


**రిటైర్మెంట్ తర్వాతా....** సాధారణంగా చాలామంది విషయంలో.. రిటైర్మెంట్ వయసొచ్చే నాటికే పిల్లల చదువులు-పెళ్లిళ్లు, ఇంటి రుణం.. వంటి పెద్ద లక్ష్యాలన్నీ తీరిపోయి ఉంటాయి. ఈ క్రమంలో మిగిలిన సొమ్మును సీనియర్ సిటిజన్స్ సేవింగ్ స్కీమ్,పోస్టాఫీస్ మంత్లీ ఇన్‌కమ్ స్కీమ్, ఎఫ్‌డి, మ్యూచువల్ ఫండ్స్‌లో పెట్టుబడి పెట్టచ్చు. అలాగే పన్ను రహిత బాండ్లలోనూ పెట్టుబడి పెట్టడం లవ్ల ఎక్కువ రాబడి పొందడంతో పాటు. రాబడిపై ఎలాంటి పన్ను ఉండదు. ఇలా మీరు పొదుపు చేసిన డబ్బును ఇటు మీ అలవసరాలకు ఉపయోగించుకోవచ్చు. అలాగే అత్యవసర పరిస్థితుల్లో మీ పిల్లలకూ అందించి సాయపడచ్చు. ❑

దీర్ఘకాలంలో వీటిని ఉపయోగించు కోవచ్చు. అలాగే గోల్డ్ మ్యూచువల్ ఫండ్స్/ఈటిఎఫ్‌లలో పెట్టుబడి పెట్టచ్చు.

## ఇవి తింటే.. తాజా శ్వాస !

ఇంట్లోంచి బయట కొచ్చామంటే కాలుష్యం బారిన పడుతున్నట్టే. ఈ ప్రభావానికి ముందుగా లోనయ్యేవి ఊపిరితిత్తులే. అందుకే వాటి ఆరోగ్యాన్ని కాపాడే ఆహారం గురించి తెలుసుకుందాం.

**బీట్‌రూట్ :** ఈ దుంపలో నైట్రేట్‌లు ఎక్కువగా ఉంటాయి. ఇవి ఊపిరితిత్తుల సామర్థ్యాన్ని పెంచి ఎక్కువ ఆక్సిజన్ తీసుకొనేలా చేస్తాయి.



**యాపిల్:** ధూమపానం చేసి ఊపిరితిత్తుల సామర్థ్యం తగ్గినవారిలోనూ.. ఇవి తిరిగి పుంజుకోవడానికి యాపిల్స్‌ఐ సహకరిస్తాయని అధ్యయనాలు చబుతున్నాయి. వారినికి ఐదు నుంచి ఆరు యాపిల్స్ తినడం వల్ల ఊపిరితిత్తు లసామర్థ్యం గణనీయంగా పెరుగుతుందట.

**పసుపు:** దీనిలోని కర్క్యుమిన్ అనే ప్రత్యేక మూలకం ఉండటంతోపాటు.. యాంటీ ఇన్‌ఫ్లమేటరీ గుణాలు పుష్కలంగా ఉండటం వల్ల ఊపిరితిత్తులకు మేలు జరిగి వాటి సామర్థ్యం పెరుగుతుంది.

**పెరుగు :** శ్వాస సంబంధ సమస్యలకు కారణమయ్యే సి ఓపిడిని పెరుగులోని క్యాల్షియం అడ్డుకుంటుందని జపాన్‌లో తాజాగా జరిగిన అధ్యయనాలు చెబుతున్నాయి. ❑

## అర్ధనారీశ్వరుడు



సృష్టి ఆదిలో నారాయణుని నాభికమలం నుంచి ఆవతరించిన చతుర్ముఖ బ్రహ్మ పరమాత్మఆదేశానుసారం సృష్టకార్యానికి పూనుకొని మహాత్ముల సహకారం వాక్కు విని, బ్రహ్మ ఆ శక్తి తనకు కలగాలని తపస్సు చేయడం ప్రారంభించాడు. చాలాకాలం తర్వాత పరమేశ్వరుడు అర్ధనారీశ్వరుడి రూపంలో బ్రహ్మముందు ప్రత్యక్షమయ్యాడు. బ్రహ్మ మనోగతం తెలుసుకొని, తన శరీరంలోని అర్ధభాగంలో అమరిఉన్న పార్వతీదేవిని పరాశక్తిగా వేరుచేసి బ్రహ్మ సృష్టకి సహకరించమన్నాడు. ఆమె 'అలాగే' అని తన కనుబొమ్మల నుంచి తనతో సమానమైన కాంతిమతి అయిన ఒక నారీశక్తిని ప్రకాశింపజేసింది. ఆ పరాశక్తే బ్రహ్మదేవుని సృష్టికార్యాన్ని అవిఘ్నంగా జరిగేలా చేసింది. సృష్టి తర్వాత, ఆమె తిరిగి పరమేశ్వరుని శరీరంలో ప్రవేశించి, అర్ధనారీశ్వరి అయింది. ఆనాటి నుంచి శివుడు అర్ధనారీశ్వరుడు అయ్యాడు. కాళిదాసు మహాకవి పార్వతీపరమేశ్వరులను ఇలా స్తుతించడానికి కారణం శివుడి అర్ధనారీశ్వరతత్వమే! వాగర్థా వివసంపృక్తౌ.. వాగర్థ ప్రతిపత్తయే! జగతః పితరౌవందే, పారవతీ పరమేశ్వర్!! మనందరిలనూ అర్ధనారీశ్వర స్వభావం ఉంటుందని తెలుసుకోవాలి అని అర్థం. ❑



అర్థించాడు. 'ముందు స్త్రీ జాతిని సృష్టించు నీ కార్యం సఫలం అవుతుంది' అని ఆకాశవాణి

ఆధ్యాత్మికం

# నూనె పుక్కిలిస్తారా ?

అందంలో చిరునవ్వుదీ ప్రధాన పాత్రే. కాబట్టే దంతసిరికీ ప్రాధాన్యమివ్వాలి. మన హీరోయిన్లూ ఇందులో భాగంగానే తప్పనిసరిగా 'ఆయిల్ పుల్లింగ్' చేస్తామని చెబుతుంటారు. మీకూ ఆ అలవాటుందా? అయ్యో దాని గురించే తెలియదా.. అయితే చదివేయండి. నోట్లో 600 రకాల సూక్ష్మజీవులుంటాయట. కొన్ని ఆరోగ్యాన్ని కలిగించేవైతే మరికొన్ని పళ్ల పుచ్చడ, నోటి దుర్వాసన, చిగుళ్ల నుంచి రక్తం మొదలైన సమస్యలకీ దారి తీస్తాయి. ఆయిల్ పుల్లింగ్‌తో ఈ సమస్యలకు చెక్ పెట్టొచ్చు. ఆయుర్వేదంలో దీన్ని 'గంధుష క్రియ' అంటారు.



**ఎలా చేయాలంటే.....** ఉదయాన్నే బ్రష్ చేశాక.. రెండు టేబుల్ స్పూన్ల నూనెను నోట్లో వేసుకొని 5-10 నిమిషాలు బాగా పుక్కిలించి ఊసేయాలి. పొట్టలోకి పోకుండా చూసుకోవాలి. కొద్దిసేపు అలానే ఉండి, ఆపై గోరువెచ్చని నీటితో మరో సారి పుక్కిలించేస్తే సరి. ఇది చేశాక కనీసం పావుగంట సేపు ఏదీ తినకూడదు. నూనెతో పుక్కిలించి నప్పుడు నోటిలోపల చర్మానికి గట్టిగా అతుక్కొని ఉండే సూక్ష్మ జీవుల నూనెలోకి వచ్చేస్తాయి. దుస్తుల నుంచి దుమ్ము కణాలు డిటర్జెంట్‌తో ఉతికేప్పుడు ఎలా వదులు తాయో అలాగన్నమాట! అన్నట్టూ దీన్ని ఖాళీ కడుపుతోనే చేయాలి.

**ఏ నూనె మేలు ?** కొబ్బరి నూనెలో యాంటీ మైక్రోబియల్ గుణాలెక్కువదీనిలో ఉండే లారిక్ యాసిడ్ దంత సంరక్షణకీ సాయపడుతుంది. కాబట్టి, ఎక్కువమంది దీన్నే ఎంచుకుంటున్నారు. పుచ్చు పళ్లు, చిగుళ్ల నుంచి రక్తం కారడం వంటి సమస్యలకు నువ్వుల నూనె దివ్యౌషధం. కాబట్టి, దీన్నీ ఎంచుకోవచ్చు. నోటి ఆరోగ్యం బాగుంటేనే జీర్ణవ్యవస్థపైనా దుష్ప్రభావం ఉండదు. అంటే.. చిరునవ్వు అందంగా కనిపించడాకీ, ఆరోగ్యానికీ ఆయిల్ పుల్లింగ్ ప్రయోజకరమే ! ❑

## ఆపిల్ హల్వా



**కావలసిన పదార్థాలు :** ఆపిల్స్ - నాలుగు, నెయ్యి- నాలుగు స్పూన్లు, జీడిపప్పు పలుకులు-8, చక్కెర - పావు కప్పు, కేసరి రంగు, యాలకుల పొడి-పావు స్పూను, వెనీలా ఎక్స్‌ట్రాక్ట్ - స్పూను.

**తయారుచేసే విధానం :** ఆపిల్‌ను తురుముకోవాలి. ఓ పాన్‌లో నెయ్యి వేసి, జీడిపలుకులను వేయించి పక్కన పెట్టాలి. మిగతా నెయ్యిలో ఆపిల్‌ను తురుమును వేసి మెత్తగా అయ్యేవరకు వేయించాలి. ఆ తరువాత చక్కెర, కేసరి వేసి బాగా కలపాలి. చక్కెరంతా కరిగి హల్వా అంతా దగ్గరయ్యాక వెనీలా ఎక్స్‌ట్రాక్ట్, యాలకుల పొడి, జీడిపప్పు పలుకులు కలిపితే ఆపిల్ హల్వా రెడీ. ❑

## ఉపాధిహామీ వేతనదారులు ఆధార్ సీడింగ్ చేసుకోవాలి

### డ్వామా పిడి రమేష్ రామన్

**రాజవొమ్మంగి, ఫిబ్రవరి 13, ప్రభాతవార్త:** అల్లూరి సీతారామరాజు జిల్లాలో గల 22 మండలాల్లో 70 వేల మంది ఉపాధిహామీ వేతనదారులు ఆధార్ సీడింగ్ చేసుకోవాలని జిల్లా పిడి రమేష్ రామన్ అన్నారు. రాజవొమ్మంగి మండలంలో 17 మందిలో 3వేల మందికి బ్యాంక్‌ల్లో ఎన్‌పిసిఐ ( నేషనల్ పేమెంట్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా) చేయించుకున్న తరువాత పనికి రమ్మని చెప్పామని రాజవొమ్మంగి ఉపాధిహామీ ఏపిఓ సురేష్ కుమార్ సోమవారం ప్రభాతవార్త అడుగగా తెలిపారు. ఈవిషయంపై జిల్లా పిడి రమేష్ రామన్ ను పోన్‌లో వివరణ కోరగా అంతమంది ఉండరని తప్పుడు సమాచారం మన్నారు. అనంతరం ప్రభాతవార్తతో మాట్లాడుతూ జిల్లాలో 4 లక్షలు మంది వేతనదారులు పనికి రావడానికి వీలుగా ఎన్‌పిసిఐ పూర్తి అయ్యిందన్నారు.70 వేల మందికి ఆధార్ సీడింగ్, అప్‌డేషన్ అయిన తరువాత ఎన్‌పిసిఐ చేసుకోవాలని వెల్లడించారు. వీరిలో చాలా మంది వలస పోయిన వారు, చనిపోయినవారు, రెండు ఆధార్‌కార్డులు ఉన్నవారిని గుర్తిస్తున్నట్లు వివరించారు. రంపచోడవరం డివిజన్ దేవీపట్నంలో పోలవరం ముంపుకు గురౌతున్న 30 గ్రామాలకు చెందిన 35 వేల మంది గోకవరం మండల ప్రాంతానికి వెళ్లిపోయార న్నారు. వారు పనులకు వచ్చే అవకాశం లేదన్నారు. జిల్లాలో ఉపాధిహామీ పనులకు వచ్చి చేసుకోవడానికి 98 శాతం మంది అర్హత కలిగేలా చేసామన్నారు.

# రాష్ట్రస్థాయి ఆహ్వానిత కబడ్డీ పోటీల విజేత ప్రకాశం



రాష్ట్రస్థాయి మొదటి బహుమతి సాధించిన విజేత ప్రకాశం జట్టుకు, రెండవ బహుమతి సాధించిన నెల్లూరు జట్టుకు బహుమతి పంపిణీ చేస్తున్న దృశ్యం

**కోవూరు(నెల్లూరు),ఫిబ్రవరి 13 ప్రభాతవార్త :** పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా కోవూరులోని గాదిరాజు గార్డెన్స్ గత మూడు రోజుల నుంచి జరిగిన రాష్ట్రస్థాయి ఆహ్వానిత కబడ్డీ పోటీల్లో ప్రకాశం జట్టు ప్రథమస్థానాన్ని కైవసం చేసుకుని 80 వేల రూపాయల నగదు, వెండి కప్పును కైవసం చేసుకుంది. ఆదేవిధంగా రెండవ స్థానాన్ని నెల్లూరు జట్టు 50 వేల నగదు, వెండికప్పును గెలుచుకున్నారు. ఫైనల్ పోటీలో ప్రకాశం జట్టు 25 పాయింట్లు సాధించగా.. నెల్లూరు జట్టు 20 పాయింట్లు సాధించి ఓటమి పాలైంది. అదేవిధంగా కృష్ణా-తూర్పు గోదావరి జిల్లాల మధ్య జరిగిన పోటీల్లో కృష్ణా జిల్లా 27 పాయింట్లు, తూర్పు గోదావరి జిల్లా 19 పాయింట్లు సాధించింది. మూడవ స్థానాన్ని తూర్పు గోదావరి జిల్లా కైవసం చేసుకుని 30 వేల రూపాయల నగదు, వెండికప్పును కైవసం చేసుకున్నారు. నాల్గవ బహుమతి కృష్ణా జట్టు 20 వేల రూపాయలు, వెండికప్పును కైవసం చేసుకున్నారు. ఈ పోటీల్లో గెలుపొందిన విజేతలకు రాష్ట్ర వ్యవసాయ సలహా మండలి సభ్యులు ఓ. నిరంజన్‌బాబురెడ్డి , డీసీఎంఎస్ చైర్మన్ వీరిచలపతి రావు, కోవూరు సీఐ రామకృష్ణారెడ్డి, బహుమతులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఆంధ్ర కబడ్డీ అసోసియేషన్ కార్యదర్శి వీర్ల అంకయ్య, ఉపాధ్యక్షుడు రంగారావు, రాష్ట్ర కబడ్డీ రెఫరీస్ బోర్డు చైర్మన్ బాల స్వామి, కబడ్డీ అసోసియేషన్ జిల్లా కార్యదర్శి లవకుమార్, ఉపాధ్యక్షుడు దేవేద్ జాన్సన్, సంయుక్త కార్యదర్శి జె. విజయానంద్, టోర్నమెంట్ ఆర్గనైజింగ్ కార్యదర్శి దారా విజయ్‌బాబు, తదితరులు ఉన్నారు. రాష్ట్ర కబడ్డీ అసోసియేషన్ సౌజన్యంతో జిల్లా కబడ్డీ అసోసియేషన్ సహకారంతో నిర్వహిస్తున్న ఈ పోటీలకు న్యాయనిర్ణేతలుగా అనంతపూర్, కర్నూల్, తదితర ప్రాంతాల నుంచి వచ్చినఅంపైర్లుగా ఆర్. రమణయ్య, బి. రామ కృష్ణ, ఎన్. మంగరాజు, పి. బసవయ్య, కె.గోపిరాజు, పి. నరేంద్ర, ఎస్.గంగాధర్, ఏ.హరికృష్ణలు న్యాయనిర్ణేతలుగా వ్యవహరించారు.



క్రికెట్ టోర్నమెంట్స్ ప్రారంభోత్సవ సభలో ప్రసంగిస్తున్న ఎంఎల్ఏ సామినేని ఉదయభాను

## క్రీడలు యువతలో ఆత్మవిశ్వాసాన్ని,సామర్థ్యాన్ని పెంపొందిస్తాయి

### ప్రభుత్వవిప్, జగ్గయ్యపేట ఎంఎల్ఏ సామినేని ఉదయభాను

**జగ్గయ్యపేట, ఫిబ్రవరి 13, ప్రభాతవార్త :** క్రీడలు యువతకు శారీరక ఆరోగ్యంతోపాటు మానసిక ఉల్లాసాన్ని, ఆత్మవిశ్వాసాన్ని పెంపొందిస్తాయని ప్రభుత్వవిప్, జగ్గయ్యపేట ఎంఎల్ఏ సామినేని ఉదయభాను అన్నారు. ఎన్‌టిఆర్ జిల్లా జగ్గయ్యపేట పట్టణంలోని ఆర్టీసి డిపో క్రీడామైదానంలో సోమవారం రామిశెట్టి సాయి సంగమేష్ మెమో రియల్ క్రికెట్ టోర్నమెంట్స్‌ను విప్ ఉదయభాను ప్రారంభించారు. కోవిడ్ మహమ్మారిగా విస్తరించిన సమయంలో వైఎస్ఆర్‌సిపి కార్యకర్త రామిశెట్టి సాయి కోవిడ్ బారినపడి మరణించటంతో స్నేహితులు రామలక్ష్మణ్ ఆధ్వర్యంలో ఈటోర్నమెంట్స్‌ను ఏర్పాటుచేశారు. ఈకార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్‌రంగాపురం రాఘవేంద్ర, వైస్‌చైర్మన్స్ తుమ్మల ప్రభాకరరావు, పఠాన్ హాఫీజున్నీసా, కౌన్సిలర్లు, నాయకులు వట్టెం మనోహర్, కొలగాని రాము, ఆవాల భవానీప్రసాదు, షేక్ మొహిద్దీన్, బద్దూనాయక్, చారుగుండ్ల కొండ, గోగుల వెంకయ్య, శేషం ప్రసాదు, దువ్వల రామకృష్ణ, మారిశెట్టి కోటేశ్వరరావు, చిరంజీవి, డిపో మేనేజర్ ప్రసాదు, పట్టణ ఎస్ఐ బివి రామారావు, క్రికెట్‌కోచ్ రాజేంద్ర, రామిశెట్టి సాయి సంగమేష్ మెమోరియల్ సభ్యులు పాల్గొన్నారు.

# మహిళా సాధికారత అందరి బాధ్యత

### జాతీయ సదస్సులో విసి ఆచార్య పట్టేటి రాజశేఖర్

**ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం,ఫిబ్రవరి13, ప్రభాతవార్త:** సమాజంలో మహిళలు ఆర్థికంగా, సామాజికంగా సాధికారత పొందుతున్నా హింసలు కూడా జరుగుతుండటం బాధాకరమని ఏఎన్‌యు



సదస్సు సావనీర్‌ను ఆవిష్కరిస్తున్న వీసి ఆచార్య రాజశేఖర్, రెక్టార్ వరప్రసాదమూర్తి తదితరులు

వీసి ఆచార్య పట్టేటి రాజశేఖర్ అన్నారు. వర్సిటీలోని మహిళా అధ్యయన కేంద్రం ఆధ్వర్యంలో యూనివర్సిటీ గ్రాంట్స్ కమీషన్ ఆర్థిక సహాకారంతో వైలెన్స్ యాన్ ఇంపిడిమెంట్ టు ఉమెన్ ఎంపవర్‌మెంట్ అనేఅంశంపై రెండు రోజుల జాతీయ సదస్సు సోమవారం వర్సిటీలోని బాలమోహన్ దాస్ సెమినార్ హాల్‌లో ప్రారంభమైంది. ఈ సదస్సుకు ముఖ్య అతిథిగా పాల్గొన్న వీసి రాజశేఖర్ మాట్లాడుతూ మహిళలపై హింస అనేది అనాదిగా వస్తున్నదేనన్నారు. పురుషుల దృష్టిలో మహిళలపై ఎప్పటికీ చులకనభావం ఉందని వారిని ఒక ఉత్పత్తి కేంద్రంగా పరిగణి స్తున్నారని వాపోయారు. ఇది ఎంత వరకు సమంజసం అంటూ ప్రశ్నించారు. ఇటువంటి ఆలోచ నలతో మహిళలను కించపరుస్తు న్నారని పేర్కొన్నారు. చాలా మంది హింసలోకి బలవంతంగా నెట్టబ డుతున్నారన్నారు. ఇందుకు రేసిజం, క్యాస్టిజం ప్రధాన భూమి కపోషిస్తున్నట్లు పలు సర్వేలు చెప్తున్నాయని అన్నారు. దీంతో మహిళా సాధికారత దూరమౌతుం ద న్నారు. అయితే మహిళలను గౌర వించేవారు కూడా ఉన్నారన్నారు. ఫ్రెంచ్, బ్రిటీష్, ఆసియా దేశాలకు చెందిన ప్రముఖ రచయితలు కూడా మహిళా సమస్యలపై వారి రచనల ద్వారా సమాజంలో మార్పులకు శ్రీకారం చుడుతున్నారన్నారు. ఇటువంటి సదస్సుల ద్వారా మహిళలపై జరుగుతున్న హింసలకు కారణాలను అంతర్జాతీయ స్థాయిలో అధ్యయనం చేయాలన్నారు. అప్పుడు వారు పూర్తిస్థాయిలో సాధికారత సాధించేందుకు అవకాశాలుంటాయన్నారు. కీలకోపన్యా సకులుగా పాల్గొన్న హైద్రాబాద్ సెంట్రల్ యూనివర్సిటీలోని మహిళా అధ్యయన కేంద్రం ప్రొఫెసర్ ఆచార్య సీలా నారాయణన్ మాట్లాడుతూ ప్రతీ ఏడాది ఎంతోమంది మహిళలు హింసకు గురౌతున్నారన్నారు. విద్య, ఉపాధి, ఉద్యోగాలలో రాణించినప్పుడు సాధికారత సాధ్యమౌతుందని అభిప్రాయం వ్యక్తం చేశారు. ఆంధ్రప్రదేశ్ హైకోర్టు న్యాయవాది నీరూ మిశ్రా మాట్లాడుతూ మహిళా చట్టాలపై మాట్లాడారు. ప్రతీ మహిళా వారికి ఉన్న చట్టాలపై పూర్తి అవగాహన పెంచుకోవాలన్నారు. మహిళల రక్షణకు ఎన్నో చట్టాలున్నాయని గుర్తు చేశారు. ఎన్‌జి రంగా వర్సిటీ నుంచి పాల్గొన్న ఆచార్య చైతన్య కుమారి మాట్లాడుతూ మహిళలపై జరుగుతున్న హింసలపై జరిగిన అధ్యయనాలను విశదీకరించారు. కుటుంబం నుంచే మహిళలను గౌరవించే సాంప్రదాయం రావాలని సూచించారు. డా॥ప్రభాకరరావు మాటా్లడుతూ మహిళలు శారీరకంగా, మానసికంగా ఎదుర్కొంటున్న సమస్యలపై మాట్లాడారు. సదస్సు డైరెక్టర్ డా॥కె.శాంతిశ్రీ మాట్లాడుతూ మహిళలపై జరుగుతున్న హింసలపై, వారి సాధికారతపై ఎదురౌతున్న ఆటంకాలపై సదస్సు నిర్వహిస్తున్నామని సదస్సును అర్థవంతమైన లక్ష్యాల సాధనకు కృషిచేస్తామన్నారు. ఈ సదస్సులో రిజిస్ట్రార్ ఆచార్య బి.కరుణ, ఆర్ట్స్ కళాశాల వైస్ ప్రిన్సిపాల్ ఆచార్య ఎం.రవిశేఖర్, దూరవిద్యా కేంద్రం డైరెక్టర్ డా॥ బట్టు నాగరాజు, పూలే అధ్యయన కేంద్రం డైరెక్టర్ ఆచార్య త్రిమూర్తిరావు, డా॥ బ్రహ్మాజీరావు, అధ్యాపకులు, విద్యార్థులు, పరిశోధకులు పాల్గొన్నారు.

## అన్ని రంగాల్లో అణచివేతకు గురవుతున్న ఎస్సీ,ఎస్టీలు!

### రద్దు చేసిన 27 సంక్షేమ పథకాలను పునరుద్ధరించాలి

### ఆర్‌పిఐ దక్షిణ భారత అధ్యక్షుడు పి.అంజయ్య

**తిరుపతి ప్రెస్‌క్లబ్,ఫిబ్రవరి 13 ప్రభాతవార్త:** 75 సంవత్సరాల స్వతంత్ర్య భారతావనిలో నాటి నుండి నేటి వరకు ఎస్సీ ఎస్టీలు అన్ని రంగాలలో అణగదొక్కబడుతున్నారని రిపబ్లికన్ పార్టీ ఆఫ్ ఇండియా(ఆర్‌పిఐ) దక్షిణ భారత అధ్యక్షుడు పి.అంజయ్య ఆవేదన వ్యక్తంచేశారు.సోమవారం స్థానిక ప్రెస్‌క్లబ్‌లో ఆయన మాట్లాడుతూ మన దేశంలో రాజ్యాంగబద్ధ పాలన,అణగారిన కులాల హక్కుల పరిరక్షణ కోసం ఉద్యమించాల్సి రావడం వారన్నారు.ఆ పథకం ఇప్పుడు లేదని,ఆ విధంగా 27 సంక్షేమ పథకాలను దూరం చేయడం ద్వారా విద్య,ఉద్యోగాలకు దళిత,గిరిజనులు దూరమవుతున్నారని విచారం వ్యక్తం చేశారు.ఎస్సీ ఎస్టీలను పాలకులు కేవలం ఓటు బ్యాంకుగా చూస్తున్నారు తప్ప వారికి రాజ్యాంగబద్ధంగా వచ్చిన హక్కులను అమలు చేయడంలేదని దుయ్యబట్టారు.అందుకే రద్దు చేసిన 27 సంక్షేమ పథకాలు పునరుద్ధరించాలని, ఎస్సీ ఎస్టీల హక్కులు,చట్టాలను



అత్యంత బాధాకరమన్నారు.షెడ్యూల్డ్ కులాలు, షెడ్యూల్డ్ జాతులకు సంబంధించి రాష్ట్రంలో కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు విద్య,అభివృద్ధి,ఎస్సీ కార్పొరేషన్ నిధులు, ఎస్సీ,ఎస్టీ సబ్‌ప్లాన్ నిధులను బడ్జెట్‌లో కేటాయించే విషయంలో కానీ,ఖర్చు చేసే విషయంలో కానీ పూర్తిగా నిర్లక్ష్యం వహిస్తున్నాయని ఆరోపించారు.పాలకుల అనాలోచిత నిర్ణయాలు,నిర్లక్ష్యం వలన దళితులు,ఆదివాసీలు,బడుగు బలహీనవర్గాలు అణచివేతకు గురవుతున్నారని వాపోయారు. రాష్ట్రంలో వైసిపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక 27 ఎస్సీ ఎస్టీ సంక్షేమ పథకాలను రద్దు చేసిందని మండిపడ్డారు.గత ప్రభుత్వంలో విదేశీ విద్యకు దళిత, గిరిజనులకు 15 లక్షల నుండి 25 లక్షల వరకు ఒక్కో విద్యార్థికి కేటాయించే రాజ్యాంగబద్ధంగా అమలు చేయాలని,41ఏ సిఆర్‌పిసి నోటీసు ద్వారా స్టేషన్ బెయిల్ ఇచ్చి ఎస్సీ ఎస్టీ అత్యాచార నిరోధక చట్టాన్ని నిర్వీర్యం చేస్తున్న ప్రక్రియను నిలుపుదల చేసి దోషులను శిక్షించాలనే డిమాండ్లతో ఈనెల 17న స్థానిక బైరాగిపట్టెడలోని గంధమనేని శివయ్యభవన్ నందు దళిత గిరిజన జేఏసి రాయలసీమ సదస్సు నిర్వహిస్తున్నామని తెలిపారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జేఏసి చైర్మన్,విశ్రాంత ఐఏఎస్ అధి కారి టి.గోపాలరావు హాజరవుతున్నట్లు అంజయ్య తెలియచేశారు. ఈ సమావేశంలో నేతలు గిరి, కృష్ణవేణి, చందమామల కోటయ్య,గొడుగుచింత గోవిందయ్య, సుబ్రహ్మణ్యం, రామచంద్రయ్య, అమర్నాథ్,డా॥ఎం.ప్రసాదరావు, తదితరులు పాల్గొన్నారు.

# వైఎస్సార్సీ, బిజెపి హయాంలో అభివృద్ధికి నోచుకోని సాగునీటి ప్రాజెక్టులు

### పోలవరానికి నిధులివ్వకుండా మొండికేసిన కేంద్రం

### ఎన్నికల లబ్ధికోసమే అప్పర్‌భద్రకు 5,300 కోట్లు

### అప్పర్‌భద్రనిర్మిస్తే రాయలసీమ ఎడారికాక తప్పదు

### సిపిఐ రాష్ట్ర కార్యదర్శి రామకృష్ణ

**అనంతపురం, ఫిబ్రవరి 13 ప్రభాతవార్త బ్యూరో:** గత నాలుగేళ్లుగా రాష్ట్రంలో ఒక్క నీటి ప్రాజెక్టు కూడా అభివృద్ధికి నోచుకోలేదని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి రామకృష్ణ విమర్శించారు. ఏపి సాగునీటి ప్రాజెక్టులపై 8 రోజుల పర్యటనలో భాగంగా సోమవారం రామకృష్ణ నేతృత్వంలో ఆ పార్టీ రాష్ట్ర నాయకత్వం కర్ణాటక రాష్ట్రం తుంగభద్ర రిజర్వాయర్‌ను పరిశీలించారు. ఈ సందర్భంగా రామకృష్ణ మాట్లాడుతూ.. వైసిపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాలుగేళ్ల పాలనలో సాగునీటి ప్రాజెక్టులకు సక్రమంగా నిధులు కేటాయించడం లేదని తద్వారా ఏ ఒక్క ప్రాజెక్టు పనులు పూర్తి కావడం లేదని ఘాటుగా వ్యాఖ్యానించారు. కేంద్ర ప్రభుత్వం పోలవరం ప్రాజెక్టును జాతీయ ప్రాజెక్టుగా ప్రకటించేదేకానీ నిధులు కేటాయించకుండా జాప్యం చేస్తోందని మండి పడ్డారు. పోలవరం ప్రాజెక్టుకు నిధులు విడుదల చేయకపోవడంతో ఎక్కడికక్కడ పనులు ఆగిపోయి నర్వాసితులకు సైతం పరిహారం అందలేదని అసహనం వ్యక్తం చేశారు. ఇది చాలదన్నట్లుగా గోరుచుట్టు మీద రోకలి పోటులా కేంద్ర ప్రభుత్వం అప్పర్ భద్రా లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టుకు రూ.5,300 కోట్లు నిధులు కేటాయించి ఆంధ్రప్రదేశ్‌కు ద్రోహం చేస్తోందని ఏకరువు పెట్టారు. అప్పర్‌భద్ర నిర్మాణం జరిగితే ఏపిలో త్రాగునీరే కాకుండా లక్షల ఎకరాలకు సాగునీరు అందకుండా ఎడారిగా మారే ప్రమాదం ఉందని ఆగ్రహం వ్యక్తం చేశారు. కర్ణాటక రాష్ట్రంలో రాబోయే ఎన్నికలను దృష్టిలో ఉంచుకుని అప్పర్ భద్రకు నిధులు కేటాయించి ఎపికి అన్యాయం చేశారని బిజెపి ప్రభుత్వంపై విరుచుకుపడ్డారు. ఇప్పటికే రాష్ట్రానికి కేటాయించిన నీరు సక్రమంగా రావడం లేదని విచారం వ్యక్తం చేశారు. పోలవరం ప్రాజక్టుకు న్యాయం ఇవ్వాల్సిన నిధులు ఇవ్వ కుండా కేంద్ర ప్రభుత్వం రాజకీయ దురుద్దేశ్యంతోనే అప్పర్ భద్రాకు నిధులు కేటాయించిందని తూర్పా రబట్టారు. కనీసం ఇప్పటి వరకు పోలవరానికి రాష్ట్ర ప్రభుత్వం ఖర్చు చేసిన నిధులు సైతం ఇవ్వకుండా కేంద్ర ప్రభుత్వం మొండి వైఖరి ప్రదర్శిస్తోందని అసహనం వ్యక్తం చేశారు. ఇటు రాష్ట్ర ప్రభుత్వం.. అటు కేంద్ర ప్రభుత్వం ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర తాగునీరు, సాగునీరు ప్రాజెక్టులపై చూపిస్తున్న నిర్లక్ష్య వైఖరిని వ్యతిరేకిస్తూ సిపిఐ రాష్ట్ర నాయకత్వ బృందం తుంగభద్ర డ్యాం నుంచి శ్రీకాకుళం పలాస నీటి ప్రాజెక్టు వరకు అన్ని ప్రాజెక్టులను 8 రోజులపాటు పరిశీలిస్తామన్నారు. అనంతరం ప్రాజెక్టుల వారీగా నివేదికలు తయారు చేసి అన్ని రాజకీయ పార్టీల సమక్షంలో చర్చిస్తామన్నారు. అనంతరం నీటి ప్రాజెక్టులన్ని పునరుద్దరించే విధంగాకేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలపై ఒత్తిడి తీసుకువస్తామన్నారు. అనేక సందర్భాల్లో వేలాది టిఎంసిల నీరు వృథా సముద్రంలో కలిసి పోతుందని ఇంతజరుగుతున్నా రాష్ట్రప్రభుత్వానికి చీమ కుట్టినట్లైనా లేదని నిప్పులు చెరిగారు. ఈ కార్యక్రమంలో సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు జగదీష్, ఓబులేసు, ఈశ్వరయ్య, జంగాల



మీడియాతో మాట్లాడుతున్న సిపిఐ రాష్ట్ర కార్యదర్శి రామకృష్ణ

అజయ్‌కుమార్, అక్కినేని వనజ, రైతు సంఘం రాష్ట్ర అధ్యక్షులు రామచంద్రయ్య, వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆవుల శేఖర్, ఏఐవైఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి లెనిన్‌బాబు, చేతివృత్తి దారుల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రామాంజినేయులు, సిపిఐ అనంతపురం జిల్లా కార్యదర్శి జాఫర్, పుట్టపర్తి సత్యసాయి జిల్లా కార్యదర్శి వేమయ్య యాదవ్, కర్నూలు జిల్లా కార్యదర్శి గిడ్డయ్య, నంద్యాల జిల్లా కార్యదర్శి రంగనాయుడు, అనంతపురం జిల్లా సహాయ కార్యదర్శిలు నారాయణస్వామి, మల్లికార్జున, కార్యవర్గ సభ్యులు రాజారెడ్డి, సంజీవప్ప, కేశవరెడ్డి, శ్రీరాములు, లింగమయ్య, రామకృష్ణ, రమ, రాజేష్‌గౌడ్, రైతు సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు కాటమయ్య, నాయకులు రాధాకృష్ణ, సుంకయ్య, రంగన్న, రాధాకృష్ణ, ఆంధ్రప్రదేశ్ గిరిజన సమైక్య రాష్ట్ర అధ్యక్షులు రామాంజినేయులు సిపిఐ అనుబంధ సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.



శ్రీశైల మల్లన్నకు పట్టువస్త్రాల సమర్పణలో ఇంద్రకీలాద్రి ఆలయ పాలకమండలి చైర్మన్, ఆలయ ఈవో, పాలకమండలి, వేదపండితులు, వైదిక కమిటీ

## శ్రీశైల మల్లన్నకు ఇంద్రకీలాద్రి నుండి పట్టువస్త్రాలు

**ఇంద్రకీలాద్రి, ఫిబ్రవరి 13, ప్రభాతవార్త:** ఇంద్రకీలాద్రి, శ్రీ ఇంద్రకీలాద్రి, దుర్గామల్లేశ్వర దేవస్థానం మహాశివరాత్రి సందర్భంగాశ్రీశైలం మల్లిఖార్జున స్వామివారికి ఇంద్రకీలాద్రి తరపున సోమవారం ఆలయ పాలక మండలి చైర్మన్ కర్నాటి రాంబాబు దంపతులు, ఆలయ ఈవో దర్భముళ్ళ భ్రమరాంబ, పాలక మండలి సభ్యులు, అర్చక బృందముతో శ్రీశైల దేవస్థానమునకు విచ్చేయగా వారికి ఆలయ ఈవో లవన్న ఆలయ మర్యాదలతో స్వాగతించగా, ఇంద్రకీలాద్రి తరపున శ్రీశైల శ్రీ భ్రమరాంబ మల్లిఖార్జున స్వామివార్లకు పట్టు వస్త్రాలు అందచేశారు. వీరికి స్వామి అమ్మవార్ల దర్శనానంతరం వేదపండితులు ఆశీర్వచనం చేయగా శ్రీశైలం ఆలయ ఈవో లవన్న స్వామి అమ్మవార్ల చిత్రపటము, శేషవస్త్రము, ప్రసాదము అందచేశారు. ఈ పట్టు వస్త్ర సమర్పణలో పాలక మండలి సభ్యులు కేసరి నాగమణి, కట్టా సత్తయ్య, దేవిశెట్టి బాలకృష్ణ, బచ్చు మాధవీకృష్ణ, అనుమోలు ఉదయలక్ష్మి, నిడమానూరి కళ్యాణి, నంబూరి రవి, చింకా శ్రీనివాసరావు, అల్లూరి కృష్ణవేణి, తొట్టడి వేదకుమారి, ఆలయ వైదిక కమిటీ సభ్యులు ఆర్.శ్రీనివాస శాస్త్రి, ఈఈ ఎల్. రమాదేవి, వేదపండితులు, అర్చకులు, తదితర దేవస్థాన సిబ్బంది పాల్గొన్నారు.

**నిత్యాన్నదాన పథకానికి విరాళం :** ఇంద్రకీలాద్రి, శ్రీ దుర్గామల్లేశ్వర దేవస్థానంలో దుర్గమ్మ సన్నిధిలోని నిత్యాన్నదాన పథకానికి విజయవాడకు చెందిన గుడిపాటిగోపాలరావు కుటుంబసభ్యులు రూ. 1,00,116/-లు విరాళాన్ని ఆలయ అధికారులకు అందజేశారు.వారికి స్వామి అమ్మవార్ల దర్శనానంతరం, వేద పండితులు ఆశీర్వచనం చేయగా, అమ్మవారి ప్రసాదం, శేషవస్త్రం, మొమెంటోలను అందజేశారు.



# ఒక్క ఛాన్స్ పేరుతో రాష్ట్రాన్ని నాశనం చేశారు

### గత ఎన్నికల్లో ఓడింది టిడిపి కాదు, ఆంధ్రరాష్ట్రం: వైఎస్సార్సీపై నారా లోకేష్ ధ్వజం

**పుత్తూరు, ఫిబ్రవరి 13 ప్రభాతవార్త :** ఒక్క ఛాన్స్ ఇవ్వాలని ప్రజలను ప్రాధేయపడి అధికారంలోకి వచ్చిన ముఖ్యమంత్రి జగన్మోహనరెడ్డి రాష్ట్రాన్ని అన్ని విధాలా నాశనం చేశారని తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ ధ్వజమెత్తారు. గత మూడున్నర ఏళ్లలో ముఖ్యమంత్రి విపరీత విధానాలు, పరిపాలన వల్ల గత ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ ఓడిపోలేదని, ఆంధ్రరాష్ట్రం ఓడిపోయిందని అర్థమవుతోందని పేర్కొన్నారు. యువగళం పాదయాత్రలో భాగంగా తిరుపతి జిల్లా నగరి నియోజకవర్గంలోని పుత్తూరు మునిసిపాలిటీ పరిధిలోని చినరాజు కుప్పం వద్ద సోమవారం జరిగిన బహిరంగ సభలో ఆయన ప్రసంగించారు. తన పాదయాత్రకు వచ్చే వేలాది మంది జనాని ్న చూసి విజయవాడలో ముఖ్యమంత్రి జగన్మోహనరెడ్డి, ఐపిఎస్ అధికారి రఘురామిరెడ్డి గడగడ వణుకుతున్నారన్నారు. లండన్ నుంచి తెప్పించుకున్న మందులు కూడా జగన్‌కు పనిచేయడం లేదని ఎద్దేవా చేశారు. వందల మంది పోలీసులతో తన పాదయాత్రకు ఆటంకాలు సృష్టిస్తున్నారని మూడున్నర ఏళ్ల పాలనలో జగన్ ఏం పీకాడో తెలియదుకాని, తాను బహిరంగ సభలో మాట్లాడకుండా మైక్ మాత్రం పీకాడని తెలిపారు. పదో తరగతి ఫెయిలైన జగన్‌కే అంత తెలివి వుంటే



పుత్తూరులో పాదయాత్ర చేస్తున్న లోకేష్

అమెరికాలోని స్టాన్‌ఫోర్డ్ విశ్వవిద్యాలయంలో చదువుకున్న తనకు ఇంకెంత తెలివి వుండాలన్నారు. జగన్ తన మైకు మాత్రమే పీక్కున్నాడని, పేదల కోసం, న్యాయం కోసం మాట్లాడే తన గొంతును మాత్రం కాదని తెలిపారు. పాదయాత్రలో ఇప్పటికే తనపై 20 కేసులు పెట్టారని, 400 రోజుల పాదయాత్రలో తనపై 400 కేసులు పెట్టుకోవాల్సిందిగా జగన్‌కు బంపర్ ఆఫర్ ఇస్తున్నానని సవాల్ విసిరారు. అవినీతి కేసుల్లో జైలుకెళ్లిన జగన్ పాదయాత్రలో 9 మంది మృతి చెందినా తమ ప్రభుత్వంలో ఇబ్బంది పెట్టలేదని, తన యాత్రకు మాత్రం జిఒ నెంబరు 1 రిలీజ్ చేసి రూల్స్ పేరిట ఇబ్బంది పెడుతున్నారన్నారు. జగన్‌ది రాజారెడ్డి రాజ్యాంగం అయితే తనది మాత్రం అంబేద్కర్ రాజ్యాంగమని పేర్కొన్నారు. పోలీసులకు చాలా నెలలుగా టిఎ, డిఎ, మెడికల్ బిల్లులు ఇవ్వలేదని దీని వల్ల ఒకొక్క కానిస్టేబుల్ రూ. 75,000 వేలు నష్ట పోతున్నారని తెలిపారు. కడపలో వున్న అన్నమయ్య సాగు నీటి ప్రాజెక్ట్ తెగిపోయి 60 మంది మృతి చెందితే ఇప్పటికీ వారికి పరిహారం పూర్తి స్థాయిలో అందలేదని తెలిపారు. వంద కోట్లు ఖర్చు పెడితే పూర్తయ్యే హంద్రీ-నీవా ప్రాజెక్టును కూడా పూర్తి చేయలేదన్నారు. వచ్చే ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ గెలిచి అధికారంలోకి వస్తేనే రాష్ట్రానికి మంచి రోజులు వస్తాయన్నారు. ఆ మేరకు తెలుగుదేశం పార్టీని ఆదరించి ప్రజలంతా ఓట్లేసి చంద్రబాబునాయుడును ముఖ్యమంత్రి చేయాలని కోరారు. సమావేశంలో నగరి నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇన్‌ఛార్జ్ గాలి భానుప్రకాష్ ఇంకా పలువురు రాష్ట్ర, జిల్లా స్థాయి నాయకులు పాల్గొన్నారు.


## నేటి నుంచి పలు రైళ్లకు అదనపు బోగీలు

**గుంతకల్లు రైల్వే, ఫిబ్రవరి 13 ప్రభాతవార్త:** పేద, మధ్య తరగతి ప్రజల సౌకర్యార్థం దక్షిణ మధ్య రైల్వే సోమవారం నుంచి వివిధ ప్రాంతాల మధ్య తిరిగే పలు రైలు సర్వీసులకు అదనంగా సెకండ్ క్లాస్ జనరల్ తరగతి బోగీలను ఏర్పాటు చేసినట్లు రైల్వే వర్గాలు తెలిపాయి. తిరుపతి-మన్నార్‌గుడి-తిరుపతిల మధ్య తిరిగే నెంబర్ 17407/08పామని త్రైవీక్లీ ఎక్స్‌ప్రెస్ తోపాటు, గుంటూరు-విశాఖపట్నం-గుంటూరుల మధ్య తిరిగే నెంబర్ 17239/40 సింహాద్రి ఎక్స్‌ప్రెస్ రైళ్లకు అదనంగ మరోమూడు సెండ్‌క్లాస్ జనరల్ తరగతి బోగీలను ఏర్పాటుచేశారు. అలాగే గుంటూరు- వికారాబాద్- గుంటూరుల మధ్య తిరిగే నెంబర్ 12747/48పల్నాడు సూపర్ ఫాస్ట్ ఎక్స్‌ప్రెస్ రైలు సర్వీసులకు, తిరుపతి-కదిరిదేవర పల్లి-తిరుపతిల మధ్య తిరిగే నెంబర్ 07589/90 ప్రత్యేక పాసింజర్ రైళ్లకు అదనంగా మరో సెండర్ క్లాస్ జనరల్ బోగీలను ఏర్పాటు చేశారు. తిరుపతి-గుంతకల్లు-తిరుపతిల మధ్య తిరిగే నెంబర్ 07656/55 ప్రత్యేక పాసింజర్ రైళ్లతోపాటు, గుంతకల్లు-చిక్‌బజార్-గుంతకల్లుల మధ్య తిరిగే నెంబర్ 07586/85 ప్రత్యేక పాసింజర్ రైళ్లకు అదనంగా మరో రెండు సెకండ్‌క్లాస్ జనరల్ తరగతి బోగీలను ఏర్పాటు చేస్తామన్నారు.

## గుంటూరు-గుంతకల్లు డబ్లింగ్ రైలు మార్గం పనులతో మరికొన్ని రైళ్ల నిర్వహణకు బ్రేక్

**గుంతకల్లు రైల్వే, ఫిబ్రవరి 13 ప్రభాతవార్త:** దక్షిణ మధ్య రైల్వే జోన్ పరిధిలో గుంటూరు-గుంతకల్లు ప్రధాన రైలు మార్గంలో మునుమాక, శావళ్యపురం, సంతమంగళూరు రైల్వే స్టేషన్ల మధ్య యుద్ధం ప్రాతి పదికన జరుగుతున్న డబ్లింగ్ రైలు మార్గం, ప్రి-నాన్ ఇంటర్‌లాకింగ్, నాన్ ఇంటర్‌లాకింగ్ సాంకేతిక పనులకారణంగా ఈ మార్గంలో తిరిగే మరికొన్ని రైళ్ల రాకపోకలకు అంతరాయం ఏర్పడింది. మచిలీప ట్నం నుంచి కర్నూలు వెళ్లే నెంబర్07067 త్రై వీక్లీ ఎక్స్‌ప్రెస్‌ను, ఈనెల 14 ,16, 18, 21, 23, 25, 28 తేదీల్లో రద్దు చేశారు. అలాగే కర్నూలు నుంచి మచిలీపట్నం వెళ్లే నెంబర్ 07068 త్రై వీక్లీ ఎక్స్‌ప్రెస్ రైలును ఈనెల 15, 17, 19, 22, 24, 26మార్చి 01 తేదీలలో, గుంటూరు నుంచి కాచి గూడ వెళ్లే నెంబర్ 17251రోజు వారి ఎక్స్‌ప్రెస్ రైలును ఈ నెల 28 వరకు, కాచిగూడ నుంచి గుం టూరు వెళ్లే నెంబర్ 17252 రోజు వారి ఎక్స్‌ప్రెస్ రైలును మార్చి 1 వరకు, కాచిగూడ నుంచి మెదక్ వెళ్లే నెంబర్07577 రోజువారి ఎక్స్‌ప్రెస్ రైలును, మార్చి 1 వరకు, మెదక్ నుంచి కాచిగూడ వెళ్లే నెంబర్ 07578 రోజువారి ఎక్స్‌ప్రెస్ రైలు సర్వీసులను మార్చి 1 వరకు రద్దుచేశారు. అలాగే గుంటూరు నుంచి సికింద్రాబాద్ వెళ్లే నెంబర్ 17253 రోజువారి ఎక్స్‌ప్రెస్‌ను ఈ నెల 19 నుంచి 28 వరకు, సికింద్రాబాద్ నుంచి గుంటూరు వెళ్లే నెంబర్ 17254 రోజు వారి ఎక్స్‌ప్రెస్ రైలు సర్వీసులను ఈ నెల 18 నుంచి 27 వరకు గుంటూరు-దొనకొండలమధ్య పాక్షికంగా రద్దు చేశారు.గుంటూరు నుంచి తిరుపతి వెళ్లే నెం బర్ 17261రోజు వారి ఎక్స్‌ప్రెస్ రైలును ఈనెల 19 నుంచి 28 వరకు, తిరుపతి నుంచి గుంటూరు వెళ్లేనెంబర్ 17262 డైలీఎక్స్‌ప్రెస్ రైలుసర్వీసులను ఈనెల 18నుంచి27వరకు గుంటూరు-మార్కాపురం మధ్య పాక్షికంగా రద్దు చేశారు.

## తాడేపల్లి అంధయువతి హత్య శాంతి భద్రతల వైఫల్యం: పవన్



**విజయవాడ, ఫిబ్రవరి 13,ప్రభాతవార్తప్రతినిధి:** తాడేపల్లి అంధయువతి హత్య పూర్తి శాంతి భద్రతల వైఫల్యమని జనసేన అధినేత పవన్ కల్యాణ్ ఆవేదన వ్యక్తం చేసారు.ప్రభుత్వం నిర్లక్ష్యం వలనే రాష్ట్రంలో పదే,పదే ఆడపిల్లల హత్యలు జరుగుతున్నాయన్నారు. రాష్ట్రంఓ ఆడబిడ్డలకు అసలు రక్షణ ఉందా అని ఆయన ట్వీటరు వేదికగా ప్రశ్నించారు.తాడేపల్లి అసాంఘిక శక్తులకు,గంజాయికి అడ్డాగా మారిందన్నారు.తాడేపల్లిలోనే గతంలో జరిగిన రేప్ కేసులో ఇప్పటికి నిందితున్ని పోలీసులు పట్టుకోలేక పోయారన్నారు.తన నివాసం పరిసరాల పరిస్థితులనే సీఎం జగన్ సమీక్షించుకోలేకపోతే ఎలా? అన్నారు.తల్లి పెంపకంలో లోపం ఉందని చెప్పే ప్రభుత్వం ఇప్పుడు అధికారంలో ఉందానన్నారు.ఈ విషయంలో మహిళా కమీషన్ ఏమీ చేస్తుందని ప్రశ్నించారు. గంజాయికి కేరాప్ అడ్రసుగా ఆంధ్రప్రదేశ్‌ని మార్చారు.ఇన్ని జరుగుతన్నా మనంగా ఉండే నాయకుడు కోటలో ఉన్నా,పేటలో ఉన్నా ఒక్కటే అన్నారు.యువతిని కిరాతకంగా చంపిన మృగాడిని కఠినంగా శిక్షించాలన్నారు.ఇలాంటా దారుణ సంఘటనలపై అన్ని వర్గాల ప్రజలు స్పందించాలన్నారు.

## 20 నుంచి జగనన్నే మా భవిష్యత్తు పేరిట వైఎస్సార్సీ ఇంటింటి ప్రచారం




కె కె రాజు, ముత్తంశెట్టి శ్రీనివాసరావు

**విశాఖపట్నం, ఫిబ్రవరి 13, ప్రభాతవార్త:** ఆంధ్రప్రదేశ్‌లో అసెంబ్లీ ఎన్నికలకు అంతా సిద్ధమవుతున్నారు. ఈ క్రమంలో రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను. చేపట్టిన అభివృద్ధి పనులను ఇంటింటికి తీసుకెళ్లేందుకు అధికార పార్టీ ప్రచార కార్యక్రమం చేపడుతున్న నేపథ్యంలో ఈనెల 20 నుంచి రాష్ట్రంలోని 175 నియోజకవర్గాల్లో జగనన్నే మా భవిష్యత్తు పేరుతో ప్రచారం చేపట్టనున్నట్లు వైసీపీ నేతలు వెల్లడించారు. రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి సోమవారం సాయంత్రం తాడేపల్లిలో నిర్వహించిన పార్టీ ఎమ్మెల్యేలు, సమన్వయకర్తలు, కోఆర్డినేటర్ల సమావేశంలో ప్రధానంగా గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంపై సమీక్ష నిర్వహించారు. గతంలో నిర్వహించిన సమావేశాల్లో శాసనసభ్యులు, సమన్వయకర్తల పనితీరును కొలబద్ధగా తీసుకొని రా ్యంకులు ఇవ్వడం జరిగేది ఈ సమావేశంలో కూడా శాసనసభ్యులు సమన్వయకర్తలు రా ్యంకులు ఇచ్చారు. మాజీ మంత్రి భీమిలి నియోజకవర్గం ఎమ్మెల్యే ముత్తంశెట్టి శ్రీనివాసరావు, విశాఖ ఉత్తర నియోజకవర్గం సమన్వయకర్త రాష్ట్ర నెడ్‌క్యాప్ చైర్మన్ కె కె రాజు మొదటి 10 ర్యాంకుల్లో ఉండడం విశేషం, ఈ విషయానిన సీఎం స్వయంగా ప్రకటించడంతో వారిద్దరి ఆనందానికి అవధులు లేవు.ఇదే తరహాలో రాష్ట్ర డిప్యూటీ సీఎం బూడి ముత్యాలనాయుడు, గాజువాక ఎమ్మెల్యే తిప్పల నాగిరెడ్డి ని రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి అభినందించారు. ఈ నేపథ్యంలో జగన్మోహన్‌రెడ్డి ప్రసంగిస్తు ఉత్తరాంధ్ర జిల్లాల సౌత్ వెనుకబడి వుందని అసంతృప్తిని వ్యక్_ం చేశారు. కె కె రాజుకు విశాఖపట్నం ఉత్తర నియోజకవర్గం టికెట్ ను ఇప్పటికే ఖరారు చేయగా ముత్తంశెట్టి శ్రీనివాసరావుకు టికెట్ ఖరారు చేయాల్సి ఉంది, గత మూడు నెలలుగా వీరిద్దరూ నిత్యం నియోజకవర్గం ప్రజలతో మమేకమవుతూ ప్రజా సమస్యలు పరిష్కరించేందుకు అధిక ప్రాధాన్యత ఇస్తూ వస్తున్నారు.

ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహ న్‌రెడ్డి అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజల వద్దకు తీసుకెళ్లడంతో విజయవంతం అయ్యారు. పార్టీ శ్రేణులు ఇతర నేతలతో సమన్వయం చేసుకుంటూ గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమానికి కొత్తదనాన్ని తీసుకొచ్చారు. ముఖ్యంగా మహిళా ఓటర్లను ఆకర్షించడంలో ప్రధాన పాత్ర పోషించారు. ఈ నేపథ్యంలో ఇద్దరికీ ముఖ్యమంత్రి వద్ద మంచి మార్కులు వచ్చాయి. దీంతో ఆయా నియోజకవర్గాల్లోని పార్టీ శ్రేణులు హర్షాతిరేకాలు వ్యక్తపరుస్తున్నాయి. ఈ సందర్భంగా ఇతర నాయకులకు కూడా పార్టీని ప్రజలలో మరింత బలోపేతం చేయడానికి పార్టీ నాయకులకు సీఎం జగన్మోహన్‌రెడ్డి మరింత ఉత్సాహాన్ని నింపారు.

# ఆడపిల్లల జోలికి వస్తే తాట తీస్తాం

## మహిళా కమిషన్ చైర్ పర్సన్ వాసిరెడ్డి పద్మ

### టిడిపి నాయకుల దాడిలో గాయపడిన కుటుంబాన్ని పరామర్శించిన చైర్‌పర్సన్

### నిరంతర గస్తీ,పోలీస్ పికెట్ ఏర్పాటు చేయమని సిపికి ఆదేశాలు

### వినోద్‌జైన్ విషయంలో చంద్రబాబు ఎందుకు మాట్లాడలేదు?

**విజయవాడ,ఫిబ్రవరి 13,ప్రభాతవార్త:** ఓ వివాహితను ఈవ్‌టీజింగ్ చేయడమే కాకుండా ఆమెపై చాకుతో ఇష్టానుసారంగా టిడిపికి చెందిన అన్నదమ్ములు దాడి చేసిన ఘటన విజయవాడ, వించిపేటలో జరిగింది. సోమవారం ఉదయం మహిళా కమిషన్ చైర్‌పర్సన్ వాసిరెడ్డి పద్మ భాధితురాలి ఇంటికి చేరుకుని ఆమెను పరామర్శించి ధైర్యం చెప్పారు. ఇక్కడ నిరంతర గస్తీని ఏర్పాటు చేయాలని నగర పోలీస్ కమీషనర్ క్రాంతి రాణాటాటాను ఆమె ఆదేశించారు. నరేష్ అనే వ్యక్తి పట్టపగలు ఒక వివాహితను ప్రతి రోజు రోడ్డు మీద నువ్వు నాకు లొంగిపోతావా?లేదా? అని వేధిస్తుంటే ఆమె భరించలేక చివరికి ఒక రోజు పోలీస్ ఇంట్లో వాళ్ళకు చెప్పుకుందని, భర్తకు,అత్తమామలకు ఈ వేధింపుల గురించి చెబితే టిడిపి పార్టీ నాయకుడని చెబుతున్న రమణ తమ్ముడు నరేష్ ఇంటికి వెళ్ళి ఇది సరైనదేనా అని ప్రశ్నించినందుకు వాళ్ళందరూ కలిసి రాత్రి భాధితురాలి ఇంటిపై దాడి చేశారని, రాళ్ళతోటి,లైట్లు పగులగొట్టి, కత్తులతో సదరు మహిళను చంపబోయారని,అడ్డు వెళ్ళిన ఆమె అత్త చెయ్యి నరికారని ఆమె తెలిపారు. ఇంకా ఇద్దరు,ముగ్గురికి కూడ చేతులు కాళ్ళు నరికారని, వాళ్ళంతా ప్రాణాపాయస్థితిలో ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నారన్నారు. కాల్‌మనీ,సెక్స్ రాకెట్ విషయంలో చాలా ఆగడాలు జరుగుతున్నాయని,చాలా పెద్ద ఎత్తున ఆ రోజుల్లో టిడిపి పార్టీ నాయకులు ఉండి ఈ దందాని నడిపిస్తున్నారని తెలియవచ్చిందన్నారు.

విజయవాడ నగరంలో ఇంకా ప్రక్షాళన జరగాల్సి ఉందని,రౌడీయిజం ముసుగులో కుటుంబాలతో ఆడుకుంటున్నారని ఆమె విమర్శించారు. ఈ గూం డాయిజానికి పుల్‌స్టాప్ పడాల్సిన అవసరం ఉందన్నారు. విజయ వాడలో కాల్‌మనీ,సెక్స్ రాకెట్‌ల నుండైన గుణపాఠాలు నేర్చుకో లేదన్నారు. ఒక ప్రత్యేకమైన పోలీస్ పికెట్‌ని ఈ ప్రాంతంలో ఏర్పాటు చేయాలని తాను కమీషనర్‌కు సూచించానన్నారు.ఈ కుటుంబానికి తాము అండగా ఉంటా మని,ఏదో కేసే కదా మళ్ళా బయటకు వస్తాం,మీ అంతు చూస్తాం అని బెదిరింపులకు దిగితే తాట తీస్తామన్నారు. బాధ్యులందరినీ అరెస్ట్ చేశారని, కఠినమైన హత్యాయత్నంతో పాటు అనేక సెక్షన్ల క్రింఆద కేసు నమోదు అవుతుందని, కఠిన శిక్ష పడటానికి పూర్తి చర్యలు తీసుకుంటామన్నారు. భవిష్యత్తులో ఇటువంటివి పునరావృతం కాకుండా ఒక నిరంతర గస్తీ ఉండే విధంగా చర్యలు తీసుకుంటామన్నారు.

పోలీసు వైఫల్యం ఉంటే దాని పైన కూడ చర్యలు తీసుకుంటామన్నారు. దీనికి టిడిపి పార్టీనే భాధ్యత వహించాలని, విజయవాడ నగరంలో ఒక 14 సంవత్సరాల అమ్మాయి ప్రాణాలను బలిగొన్న నాయకుడిపై మాట్లాడకపోవడంతో ఇవ్వాల అట్లాంటి వారు అనేక మంది చెలరేగిపోతున్నారన్నారు. భవిష్యత్తులో ఇటువంటి సంఘటనలు జరుగకుండా అందరం కలిసి ఉమ్మడిగా చర్యలు తీసుకోవాలన్నారు. ఘటనపై కఠినంగా వ్యవహరిస్తామన్నారు. శాసనసభ్యులు వెల్లంపల్లి శ్రీనివాసరావు తదితరులు ఆమెతో పాటు వెళ్లి బాధితులను పరామర్శించారు.



బాధితులను పరామర్శిస్తున్న మహిళా కమిషన్ చైర్ పర్సన్ వాసిరెడ్డి పద్మ

## జిఓ 317 ఉపాధ్యాయుల నుంచి 6,982 దరఖాస్తులు

### నేటి వరకు బదలీలకు ఆన్‌లైన్‌లో స్వీకరణ

**హైదరాబాద్, ఫిబ్రవరి 13, ప్రభాతవార్త:** రాష్ట్రంలో 317 జీవో మూలంగా బదలీలు కాబడిన ఉపాధ్యాయుల నుంచి కూడా ప్రస్తుతం జరుగుతున్న బదలీలకు దరఖాస్తులను స్వీకరిస్తున్నారు. ఆన్‌లైన్‌లో దరఖాస్తులను ఆదివారం నుంచే స్వీకరిస్తున్నారు. సోమవారం మధ్యాహ్న 2.30 గంటల వరకు 6982 దరఖాస్తులు వచ్చినట్టు పాఠశాల విద్య డైరక్టర్ శ్రీదేవసేన తెలిపారు. జీవో 317లో వేరే జిల్లాకు బదలీ అయిన ఉపాధ్యాయులకు పూర్వ జిల్లా సర్వీసును పరిగణనలోకి తీసుకొని బదలీలకు దరఖాస్తు చేసుకోవడానికి హైకోర్టు ఇచ్చిన మధ్యంతర ఉత్తర్వుల నేపథ్యంలో ఉపాధ్యాయుల నుంచి ఆన్‌లైన్‌లో దరఖాస్తులను స్వీకరిస్తున్నారు. మొదటి రోజైన ఆదివారం 2866 దరఖాస్తులు రాగా.. సోమవారం మధ్యాహ్నం వరకు 6982 దరఖాస్తులు వచ్చాయి. నేడు(మంగళవారం) కూడా దరఖాస్తులను ఆన్‌లైన్‌లో స్వీకరించనున్నారు. ఈ దరఖాస్తులను కూడా పరిగణనలోకి తీసుకున్న అనంతరం 16, 17 తేదిల్లో వారి సీనియారిటీ లిస్టును ప్రకటిస్తారు. 18 నుంచి 20 వరకు సీనియారిటీ లిస్టుపై అభ్యంతరాలను స్వీకరిస్తారు. 21, 22 తేదిలోన తుది సీనియారిటీ లిస్టును ప్రకటిస్తారు. 23న హెడ్మాష్టర్స్‌కు ఎడిట్ ఆప్షన్ అవకాశం కల్పించారు. 24న హెడ్మాష్టర్స్ బదలీలు చేస్తారు. 25న హెడ్మాష్టర్స్ బదలీల అనంతరం ఖాళీలను ప్రకటిస్తారు. 26 నుంచి 28 వరకు స్కూల్ అసిస్టెంట్స్‌కు హెడ్మాష్టర్స్‌గా పదోన్నతులు కల్పిస్తారు. మార్చి 1, 2 తేదిల్లో స్కూల్ అసిస్టెంట్ వెకెన్సీ లిస్టు ప్రకటించడం.. స్కూల్ అసిస్టెంట్స్ బదలీలకు వెబ్ ఆప్షన్లు కల్పిస్తారు. మార్చి 3న ఎడిట్ ఆప్షన్ కల్పించారు. మార్చి 4, 5 తేదిల్లో స్కూల్ అసిస్టెంట్ బదలీలను చేపడతారు. మార్చి 6న స్కూల్ అసిస్టెంట్స్ ఖాళీల వివరాలను ప్రకటిస్తారు. మార్చి 7 నుంచి 9 వరకు ఎస్‌జీటీల నుంచి ఎస్‌ఏలుగా ప్రమోషన్లను చేపడతారు. మార్చి 10 నుంచి 12 ఎస్‌జీటీల వెకెన్సీల లిస్టును ప్రకటించి.. బదలీలకు వెబ్ ఆప్షన్లను ఇస్తారు. మార్చి 13న ఎడిట్ ఆప్షన్ ఇచ్చారు. మార్చి 14న ఎస్‌జీటీల బదలీలను చేపడతారు. మార్చి 16 నుంచి 30 వరకు అన్ని రకాల అభ్యంతరాలను స్వీకరిస్తారు. మార్చి 14తో బదలీలు, పదోన్నతుల మొత్తం ప్రక్రియ ముగియనుంది.

## విద్యార్థి ఆత్మహత్యపై విచారణ జరిపించాలి

### నిబంధనలు పాటించని కాలేజీల గుర్తింపు రద్దు చేయాలి: పిడిఎస్‌యు రాష్ట్ర కమిటీ

**హైదరాబాద్, ఫిబ్రవరి 13, ప్రభాతవార్త:** మేడ్చల్ జిల్లా పీర్జాదిగూడలోని ఒక కార్పొరేట్ కాలేజీలో ఇంటర్ మొదటి సంవత్సరం చదువుతున్న విద్యార్థిని ఆత్మహత్య ఘటనపై విచారణ జరిపించాలని పీడీఎస్‌యూ తెలంగాణ రాష్ట్ర కమిటీ డిమాండ్ చేసింది. కళాశాల యాజమాన్యంపై కఠిన చర్యలు తీసుకోవానలి సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఎం పరుశురాం, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి విజయ్ కన్నా డిమాండ్ చేశారు. ఆత్మహత్యలకు నిలయాలుగా మారుతున్న కార్పొరేట్ విద్యాసంస్థలపై తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పూర్తిస్థాయిలో విచారణ జరిపించి.. కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఇంటర్ వార్షిక పరీక్షలు సమీపిస్తున్న నేపథ్యంలో ప్రతి కళాశాలలో సైకాలజిస్టులను, డాక్టర్స్‌ను అందుబాటులో ఉండే విధంగా ఆదేశాలు జారీ చేయాలన్నారు. ర్యాంకుల వేటలో ప్రాణాలను వదులుతున్న విద్యార్థులను ప్రభుత్వం కాపాడి.. వారికి మనోస్థైర్యంనింపే విధంగా తగు కార్యాచరణ తీసుకోవాలన్నారు. నిబంధనలను పాటించని కార్పొరేట్ విద్యా సంస్థలను ప్రభుత్వం స్వాధీనం చేసుకొని వాటి గుర్తింపు రద్దు చేయాలని గతంలో కార్పొరేట్ విద్యా సంస్థల్లో ఆత్మహత్యలపై వేసిన ప్రొఫెసర్ నీరదారెడ్డి కమిటీ సిఫారసులను బహిర్గతం చేసి కొర్పొరేట్ విద్యా సంస్థల ఆగడాలను అరి కట్టాలని డిమాండ్ చేశారు.విద్యార్థి ఆత్మహత్యపై విచారణ జరిపి కుటుంబానికి న్యాయం చేయాలని పరుశురాం, విజయ్ కన్నా డిమాండ్ చేశారు.

## మేకలు, గొర్రెలకు కేంద్రం 50 శాతం సబ్సిడీ

**హైదరాబాద్, ఫిబ్రవరి 13, ప్రభాతవార్త:** మాంసం ఉత్పత్తులను పెంచేందుకుగాను కేంద్రం 50 శాతం సబ్సిడీని ఇస్తోంది. నేషనల్ లైవ్ స్టాక్ మిషన్ ద్వారాఈ పథకం కింద యూనిట్ విలువ 12 లక్షల రూపా యల నుండి కోటి రూపాయల వరకూ మం జూరు చేయ నున్నట్లు కేంద్ర పశుసంవర్ధక మంత్రిత్వ శాఖ అధికారవర్గాలు వెల్లడించాయి. ఈ మొత్తంలో 50 శాతం సబ్సిడీని కూడా అం దిస్తోంది. యూనిట్లను 5 విభాగాలుగా కేటాయిం చారు. 105 గొర్రెలకు 12 లక్షల రూపాయలు, 210 గొర్రెలకు 40 లక్షల రూపాయలు, 315 గొర్రెలకు 60 లక్షల రూపాయలు, 420 గొర్రెలకు 80 లక్షల రూపాయలు, 525 గొర్రెలకు కోటి రూపాయల వరకూ విభజించారు.

## అదానీ కుంభకోణంపై జెపిసి వేయాలి

### తెలంగాణ సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని డిమాండ్



రిజర్వు బ్యాంక్ ఎదుట ఆందోళన చేస్తున్న సిపిఐ నేతలు

**హైదరాబాద్(సైఫాబాద్), ఫిబ్రవరి 13, ప్రభాతవార్త:** అదానీ కుంబకోణంపై జాయింట్ పార్ల మెంటరీ కమిటీ వేయడానికి ప్రధాని నరేంద్రమోదీకి భయ మెందుకని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు ప్రశ్నించారు. జెపిసిలో అధికార బిజెపికి సంబంధించిన పార్లమెంట్ సభ్యులు కూడా ఆ కమిటీలో ఉంటారని, మోదీ ఎలాంటి తప్పులు చేయకుంటే జెపిసిని వేయ డానికి ఎందుకు వెనుకాడుతున్నారని ఆయన నీలదీశారు. ఆదానీ కుంబకోణాలపై జాయింట్ పార్లమెంటరీ కమిటీని వేయాలని, తక్షణమే అదానీని అరెస్టు చేయాలని డిమాండ్ చేస్తూ సిపిఐ జాతీయ సమితి ఇచ్చిన పిలుపు మేరకు దేశవ్యాప్తంగా జరుగుతున్న ఆందోళనా కార్యక్రమాల్లో భాగంగా సోమవారం సైఫాబాద్‌లోని రిజర్వు బ్యాంక్ ఆఫ్ ఇండియా ఎదుట సిపిఐ ఆందోళన చేపట్టింది. ఈ సందర్భంగా కూనంనేని మాట్లాడుతూ అదాని ఆర్థిక సామ్రాజ్యం గాలిబుడగ లాంటిదన ఆది అవినీతి పునాదులపై నిర్మించిందని ఆరోపించారు. హిండెన్‌బెర్గ విడుదల చేసిన నివేదిక తదుపరి అదాని అవినీతి సంపాదన గుట్టు రట్టైయిందన్నారు. మోదీ కనుసన్నల్లోనే ఎల్ఐసి నుంచి 80 వేల కోట్లు, ఎస్‌బిఐ నుంచి 25 వేల కోట్లు పెట్టుబడులు అదానీ కంపెనీలలో పెట్టారన్నారు. సిపిఐ జాతీయ కార్యవర్గ సభ్యుడు చాడ వెంకటరెడ్డి మాట్లాడుతూ నరేంద్రమోదీ గుజరాత్ ముఖ్యమంత్రి కానప్పుడు ఆదానీ అనేవారు ఎవరో సమాజానికి తెలియదన్నారు.అదానీ నరేంద్రమోదీ అండదండలతో ప్రపంచంలోని కుబేరుల జాబితాలో స్థానం పోందారని ఆరోపించారు. ఈ ఆందోళన కార్యక్రమంలో సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు టి.శ్రీనివాసరావు, ఎన్.బాలమల్లేష్, వి.ఎస్.బోస్, ఇటి నర్సింహ్మా తదితరులు పాల్గొన్నారు.

## బిజెపి, బిఆర్ఎస్ రెండూ బిసి వ్యతిరేక పార్టీలే

### వైఖరి మార్చుకోకపోతే వచ్చే ఎన్నికల్లో గుణపాఠం

### కలెక్టరేట్ల ముట్టడిలో బిసి సంఘాల నేతల హెచ్చరిక

**హైదరాబాద్, ఫిబ్రవరి 13, ప్రభాతవార్త:** అటు కేంద్ర బడ్జెట్, ఇటు రాష్ట్ర బడ్జెట్‌లో బిసిలకు జనాభా దమాషా ప్రకారం నిధులు కేటాయించకుండా అన్యాయం చేశారని, బిసిలంటే బిజెపి, బిఆర్ఎస్ ప్రభుత్వాలకు లెక్క లేకుండా పోతుందని బిసి సంక్షేమసంఘం రాష్ట్ర అధ్యక్షులు బైరి రవికృష్ణ, వర్కింగ్ ప్రెసిడెంట్ కుల్కచర్ల శ్రీనివాస్ ఆరోపించారు. ఈ మేరకు సోమవారం జాతీయ అధ్యక్షులు జాజుల శ్రీనివాస గౌడ్ ఇచ్చిన పిలుపుమేరకు రాష్ట్ర వ్యాప్తంగా కలెక్టరేట్ల ముట్టడి కార్యక్రమంలో భాగంగా హైదరాబాద్ కలెక్టరేట్ ముందు వందలాది మంది బిసిసంఘాల కార్యకర్తలు ముట్టడించారు. ఈ సందర్భంగా బిసి బడ్జెట్ పెంచాలని, బిసిల కులగణన చేపట్టాలని, పెరిగిన జనాభాకు అనుగుణంగా రిజర్వేషన్లు పెంచాలని పెద్దఎత్తున నినాదాలు చేశారు. అనంతరం బైరి రవికృష్ణ, కుల్కచర్ల శ్రీనివాస్‌లు మాట్లాడుతూ రాష్ట్రప్రభుత్వం 2లక్షల 90వేల 396కోట్ల బడ్జెట్ ఉంటే బిసిలకు జనాభా దామాషా ప్రకారం 50శాతం నిధులు కేటాయించాలని అలా కేటాయించకుండా కేవలం రాష్ట్రబడ్జెట్‌లో 2శాతమే నిధులు కేటాయించి, బిసిలను అవమానపరిచిందని ఆరోపించారు. అలాగే కేంద్ర పెట్టిన 45లక్షల కోట్ల బడ్జెట్‌లో దేశంలోని 70కోట్లమంది బిసిల సంక్షేమానికి కేవలం 2వేల కోట్లు కేటాయించిందని వారు అన్నారు. బిసి ప్రధాని ఉన్నప్పటికీ కేంద్ర బడ్జెట్‌లో బిసిలకు అన్యాయం జరుగుతూనే ఉందన్నారు.అటు కేంద్రంలో ఇటు రాష్ట్రంలో కులాల లెక్కలు తీయకుండా బిసిల సమగ్ర అభివృద్ధిని అడ్డుకుంటున్నారని వారు మండిపడ్డారు. ఇదేవిధంగా కేంద్రరాష్ట్ర ప్రభుత్వాలు బిసిల వ్యతిరేక వైఖరి అవలభిస్తే వచ్చే ఎన్నికల్లో బిసిల ఓటుపోటుతో తగిన బుద్ధి చెబుతామని హెచ్చరించారు. లేనిపక్షంలో జాతీయ రహదారులు, రైల్వేదారులను లక్షలాదిమంది బిసిలతో ముట్టడించి తమ సత్తా చూపిస్తామన్నారు. ఈ ఆందోళనలో యువజన సంఘం అధ్యక్షులు కనకాల శ్యాంకురుమ, విద్యార్థి సంఘం కేంద్రకమిటీ అధ్యక్షులు విక్రంగౌడ్, మహిళా సంఘం వర్కింగ్ ప్రెసిడెంట్ బి.మనిమంజరి, యువజన సంఘం వర్కింగ్ ప్రెసిడెంట్ ఈడిగ శ్రీనివాస్‌గౌడ్, జాజుల లింగంగౌడ్, గూడూరు భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.



హైదరాబాద్ కలెక్టరేట్ ముందు ధర్నా చేస్తున్న వివిధ బిసి సంఘాల నేతలు

## న్యాయవాది దామోదర్‌రావును అరెస్టు చేయాలి

### డిజిపి అంజనీకుమార్‌కు సిఎల్పీ నేత భట్టి విక్రమార్క, ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి వినతి

**జగిత్యాల బ్యూరో, ప్రభాతవార్త :** జగిత్యాల జిల్లా నర్సింగాపూర్ గ్రామానికి చెందిన రైతు గడ్డం జలపతిరెడ్డి బలవన్మరణానికి కారణమైన న్యాయవాది కె.దామోదర్‌రావుపై చట్టరీత్య కఠినమైన చర్యలు తీసుకోవాలని కోరుతూ సీఎల్పీ నేత భట్టి విక్రమార్క,ఎమ్మెల్సీ టి.జీవన్‌రెడ్డి సోమవారం డిజిపి అంజనీకుమార్‌ను కలిసి వినతిపత్రం అందజేశారు. రైతు బలవన్మరణంపై జగిత్యాల రూరల్ పోలీస్ స్టేషన్‌లో తేదీ 2023 ఫిబ్రవరి 4 రోజున ఎఫ్ఐఆర్ 34/2023 కేసు నమోదు చేసిన పోలీసులు ఇప్పటివరకు నింది తుడిని అరెస్టు చేయకుండా, విచారణ జాప్యం చేస్తున్న విషయమై డిజిపికి వారు ఫిర్యాదు చేశారు. న్యాయవాది కె.దామోదర్‌రావు మానసిక హింస వల్లనే రైతు జలపతిరెడ్డి సూసైడ్ చేసుకున్నట్లు లేఖ రాయడంతోపాటు సెల్ఫ్ విడియో తీసుకొని ఆత్మహత్య చేసుకున్న విషయాన్ని డిజిపికి వివరించారు. రైతు జలపతిరెడ్డి ఆత్మహత్య చేసుకోవడానికి ముందు తనకున్న ఇద్దరు ఆడపిల్లలను వ్యవసాయ బావిలో పడవేసిన సంగతి హృదయవిదారకరమని చెప్పారు. ఇంతటి సీరియస్ కేసులో అక్కడి పోలీసులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని ఫిర్యాదులో పేర్కొన్నారు. సూసైడ్ నోట్, విడియో క్లిప్పింగ్‌ను డిజిపికి వారు అందజేశారు.

కాంగ్రెస్ శాసన సభాపక్షం ఇచ్చిన ఫిర్యాదుపై డిజిపి సానుకూలంగా స్పందించారు. రైతు కుటుంబానికి న్యాయం జరిగే విధంగా చర్యలు తీసుకుంటామని డిజిపి అంజనీకుమార్ భరోసా ఇచ్చినట్లు ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి తెలిపారు.

# విద్యార్థులతో తెలుగు సంక్షేమభవన్ ముట్టడి

- బిసి విద్యార్థులపై వివక్ష తగదు: ఎంపి ఆర్.కృష్ణయ్య
- ఖైదీలకు నెలకు రూ.2,100.. హాస్టల్ విద్యార్థులకు రూ.950!

**హైదరాబాద్ (మెహిదీపట్నం), ఫిబ్రవరి 13, ప్రభాతవార్త:** బిసి విద్యార్థుల పట్ల వివక్ష చూపు తున్న ముఖ్యమంత్రి కెసిఆర్ ప్రభుత్వానికి తగిన గుణపాఠం తప్పదని, రానున్న ఎన్నికల్లో బిసిల సత్తా ఏమిటో చూపిస్తామని రాజ్యసభ సభ్యుడు, జాతీయ బి.సి. సంక్షేమ సంఘం అధ్యక్షుడు ఆర్. కృష్ణయ్య హెచ్చరించారు. సిఎం కెసిఆర్ బిసిలను అణగదొక్కే ప్రయత్నం చేస్తున్నా బిసి మంత్రులు మాత్రం నోరుమెదపకపోవడం సిగ్గుచేటని, రాష్ట్రంలో బిసి మంత్రులను అడ్డుకొని తీరుతామన్నారు. పెరిగిన ధరల ప్రకారం రాష్ట్రంలోని 8 లక్షల మంది ఎస్సీ, ఎస్టీ, బి.సి హాస్టల్, గురుకుల పాఠశాల, కాలేజీ హాస్టల్ విద్యార్థుల మెస్‌చార్జీలు, స్కాలర్‌షిప్‌లను పెంచాలని కోరుతూ బిసి యువజన సంఘం రాష్ట్ర అధ్యక్షుడు నీల వెంకటేష్, బి.సి విద్యార్థి సంఘం అధ్యక్షులు జి.అంజి, నాయకులు వేముల రామకృష్ణ ఆధ్వర్యంలో సోమవారం వేలాదిమంది విద్యార్థినీవిద్యార్థులతో మాసబ్‌ట్యాంక్‌లోని తెలుగు సంక్షేమ భవన్‌ను ముట్టడించారు. ఈ సందర్భంగా 'ముఖ్యమంత్రి కెసిఆర్ మా హాస్టల్ పిల్లలను చూడండి.. మా బతుకులు బాగుపరచండి' అంటూ పెద్దఎత్తున నినాదాలు చేశారు. కార్యక్రమంలో ఆర్. కృష్ణయ్య పాల్గొని మాట్లాడారు. ఆరు సంవత్సరాల క్రితం నిర్ణయించిన ధరల ప్రకారం మెస్‌చార్జీలు, స్కాలర్‌షిప్‌లను కొనసాగిస్తున్నారని అవి ఏమూలకు సరిపోవడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్రంలోని మంత్రులు, ఎమ్మెల్యేలు, ఉద్యోగుల జీతాలు పెంచుతారు కానీ.. హాస్టల్ విద్యార్థుల మెస్‌చార్జీలు పెంచరా అంటూ ప్రశ్నించారు. ఇటీవల నిత్యావసర వస్తువులైన నూనె, పప్పులు, కూరగాయలు అన్ని ఆహార వస్తువుల ధరలు మూడు రెట్లు పెరిగాయని, హాస్టల్ విద్యార్థుల మెస్‌చార్జీలు మాత్రం పెరగలేదన్నారు. నిత్యావసర ధరలు పెరగడంతో హాస్టల్ విద్యార్థులకు నాసిరకం ఆహారం పెడుతున్నారని, హాస్టల్ మెనూ పాటించడానికి సరిపడా డబ్బులు సరిపోవడం లేదన్నారు. ఇదే సాకుగా చూపిస్తూ గుడ్లు, పండ్లు అసలే పెట్టడం లేదన్నారు. భవిష్యత్తు తరాల విద్యార్థుల కోసం ముఖ్యమంత్రి కెసిఆర్ ఆలోచించకపోవడం దుర్మార్గమన్నారు.

హత్యలు, దోపిడీలు, నేరాలకు పాల్పడిన ఖైదీలకు నెలకు రూ.2100 ఇస్తూ, హాస్టల్ విద్యార్థులకు మాత్రం రూ.950 ఇవ్వడం న్యాయంగా లేదన్నారు. రాష్ట్రంలో ఇతర కులాల విద్యార్థులకు పూర్తి ఫీజులు మంజూరు చేస్తూ కేవలం బిసి విద్యార్థులకు మంత్రం మంజూరు చేయకపోవడం అన్యాయం కాదా అని ప్రశ్నించారు. బిసిలు ఏం పాపం చేశారని, బిసిలుగా పుట్టడమే పాపమా.. బిసిలు పన్నులు కట్టడం లేదా.. దేశ సంపదను సృష్టించడం లేదా అంటూ ధ్వజమెత్తారు.

పెరిగిన ధరల ప్రకారం హాస్టల్ విద్యా ర్థుల మెస్‌చార్జీలు, స్కాలర్‌షిప్‌లను పెంచడంతోపాటు హాస్టల్స్‌కు సొంతభవనాలను నిర్మిం చాలని లేనిపక్షంలో పెద్దఎత్తున ఉద్యమిస్తామని, బిసి మంత్రులను రాష్ట్రంలో తిరుగనివ్వమని హెచ్చరించారు. ఈ ముట్టడిలో బిసి సంఘం నాయకులు తిరుపతి, భాస్కర్ ప్రజాపతి, అనిల్, సంతోష్, రాజు, నిఖిల్, నిరంజన్ విద్యార్థినీవిద్యార్థులు పెద్దసంఖ్యలో పాల్గొన్నారు.



మాసబ్‌ట్యాంక్‌లోని సంక్షేమ భవన్‌ను ముట్టడించిన ఆర్.కృష్ణయ్య, విద్యార్థులు.

## ఐపిఎల్ వేలంలో అన్‌సోల్డ్‌గా మిగిలిపోయిన

# తెలంగాణ అమ్మాయి



**ముంబయి:** ముంబై వేదికగా ఇవాళ జరుగుతున్న తొట్టతొలి మహిళల ఐపిఎల్ మెగా వేలంలో టీమిండియా క్రికెటర్లు అనూహ్య ధరలు దక్కించుకున్నారు. తొలి రౌండ్ వేలం పూర్తయ్యే సరికి అత్యధిక ధర దక్కించుకున్న ప్లేయర్‌గా స్మృతి మంధాన ఉంది. స్టార్ ఓపెనర్ అయిన స్మృతిని రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు ఫ్రాంచైజీ 3.4 కోట్లకు ధర వెచ్చించి సొంతం చేసుకుంది. ఈమె తర్వాత దీప్తి శర్మ, జెమీమా రోడ్రిగెజ్, షెఫాలీవర్మ, రిచాఘోష్, పూజావస్త్రాకర్, టీమిండియా కెప్టెన్ హర్మన్ ప్రీత్ కౌర్, రేణుకాసింగ్, యస్తికా భాటియా భారీ ధర పలికిన వారిలో ఉన్నారు. మెగా వేలంలో తెలుగు రాష్ట్రాలకు చెందిన ఇద్దరు ప్లేయర్లు ఇప్పటివరకు లిస్టింగ్‌లోకి రాగా కర్నూలుకు చెందిన కేశవరాజుగారి అంజలి శర్వాణిని యూపి వారియర్జ్ 55 లక్షలకు దక్కించుకుంది. తెలంగాణ బిడ్డ గొంగడి త్రిష 10 లక్షల బేస్‌ప్రైజ్ విభాగంలో లిస్టింగ్‌కు వచ్చినప్పటికీ ఏ ఫ్రాంచైజీ ఆసక్తి కనబరచలేదు. వేలం ట్రెండ్‌ను బట్టి త్రిషకు భారీ ధర దక్కుతుందని అంతా ఊహించారు. అయితే ఈ అమ్మాయిని జట్టులో చేర్చుకునేందుకు ఏ జట్టు ఆసక్తి కనబరచకపోవడం ఆశ్చర్యాన్ని కలిగించింది. వేలంలో మరో దఫా లిస్టింగ్ అయ్యే ఛాన్స్ ఉండటంతో చివర్లో అయినా ఏదో ఒక జట్టు అమ్మాయిని దక్కించుకోవచ్చు. 17 ఏళ్ల స్పిన్ బౌలింగ్ ఆల్‌రౌండర్ అయిన త్రిష ఇటీవల జరిగిన అండర్ 19 టీ20 వరల్డ్‌కప్‌లో సత్తాచాటడం ద్వారా వెలుగులోకి వచ్చింది. సీనియర్ జట్టుకు ఆడకపోవడం ఈ అమ్మాయి మైనస్ అయిఉండవచ్చునని క్రికెట్ ఫాలోవర్స్ అనుకుంటున్నారు. తెలంగాణలోని భద్రచలానికి చెందిన త్రిష అండర్ 19, వరల్డ్‌కపల్ 2023 ఫైనల్లో కీలక ఇన్నింగ్స్ ఆడి టీమిండియా జగజ్జేతగా నిలపడంలో కీలక పాత్ర పోసించింది. రైట్‌హ్యాండ్ బ్యాటింగ్, లెగ్‌బ్రేక్ బౌలింగ్ చేసే త్రిష ఫీల్డింగ్‌లోనూ అదరగొడుతుంది. వేలం ప్రక్రియ ఇవాళ రాత్రి వరకు సాగనుండడంతో ఏదో ఒక జట్టు త్రిషను సొంతం చేసుకోవాలిన ఆశిద్దాం. కాగా వేలంలో తొలి రౌండ్ పూర్తయ్యేసరికి త్రిషతో పాటు భారత్‌కు చెందిన క్రికెటర్లు తాన్యా భాటియా, సుష్మవర్మ, పూనమ్ యాదవ్, ప్రిషిత బసు, సౌమ్యతివారి, అర్చనాదేవి, మన్నత్ కశ్యప్, నజ్లా సిఎంసి, సోనమ్‌యాదవ్, ఫబ్నమ్ షకీల్, ఫలక్‌నాజ్, సోనియా మెండియా, శిఖా షాలోట్, హర్లీ గాలా అన్‌సోల్డ్‌గా మిగిలిపోయారు. ఇప్పటివరకు కేవలం 78 మాత్రమే వేలానికి రాగా ఇంకా 412 మంది తమ అదృష్టాన్ని పరీక్షించుకోవాల్సి ఉంది.

## కోహ్లీ తర్వాత ఆ ఫీట్ సాధించిన అందరినీ కొనేసిన ఫ్రాంచైజీ?

**న్యూఢిల్లీ:** ఐపిఎల్‌లో బలమైన జట్లలో ఢిల్లీ క్యాపిటల్స్ ఒకటి. ఈ లీగ్ ప్రారంభమైన కొత్తలో ఢిల్లీ డేర్‌డెవిల్స్‌గా ఉన్న ఈ ఫ్రాంచైజీ ఆ తర్వాత తమ పేరును ఢిల్లీ క్యాపిటల్స్‌గా మార్చుకుంది. టోర్నీలో బలమైన జట్లలో ఒకటిగా పేరొందింది. ఈక్రమంలోనే ఇప్పుడు మహిళల ఐపిఎల్‌లో కూడా అడుగుపెట్టింది. మహిళల ఐపిఎల్‌లో ఢిల్లీ క్యాపిటల్స్ జట్టును ఏర్పాటు చేసింది. ఈ టీంలోకి కొందరు కీలక ఆటగాళ్లను కూడా వేలంలో కొనుగోలు చేసింది. వీరిలో జెమీమా రోడ్రిగెజ్, షెఫాలీ వర్మ వంటి ప్లేయర్లు కూడా ఉన్నారు. ఇక్కడ ఢిల్లీ ఫ్రాంచైజీ తను చాలా కాలంలో ఫాలో అవుతున్న రూల్‌ను కొనసాగించింది. ఇప్పటివరకు అండర్ 19 వరల్డ్‌కప్ గెలిచిన టీమిండియా కెప్టెన్లు అందర్నీ ఢిల్లీ ఫ్రాంచైజీనే కొనుగోలు చేసింది. ఐపిఎల్ తొలి సీజన్లో విరాట్ కోహ్లీనీ మాత్రమే తమ జట్టులో చేర్చుకోవడంలో విఫలమైంది. ఆ తర్వాత కప్పు కొట్టిన టీమిండియా యువకెప్టెన్ ఉన్ముక్త్‌చంద్, ఆ తర్వాత పృథ్వీషా, చివరగా యష్‌ధుల్ ముగ్గుర్నీ ఈ ఫ్రాంచైజీనే కొనుగోలు చేసింది. ఈ క్రమంలోనే ఇటీవల ముగిసిన మహిళల అండర్ 19 వరల్డ్‌కప్ గెలిచిన భారతకెప్టెన్‌ను కూడా కొనుగోలు చేసింది. ఈ టోర్నీలో భారత్‌కుసారథ్యం వహించిన షెఫాలీ వర్మను మంచి ధరకు ఢిల్లీ ఫ్రాంచైజీ దక్కించుకుంది. మిగతా ఫ్రాంచైజీల నుంచి గట్టి పోటీ వచ్చినా ఎదుర్కొన్న ఢిల్లీ ఆమె కోసం భారీ ధర పెట్టింది. బేస్ ధర రూ.50 లక్షలలతో వేలంలో నిలిచిన ఆమెకు రూ.2కోట్లు చెల్లించి తమజట్టులోకి తీసుకుంది. తొలి మహిళల ఐపిఎల్‌లో ఆమెకే జట్టు పగ్గాలు అందించినా ఆశ్చర్యం లేదు. అదే జరిగితే చాలా కాలంపా టు ఆ జట్టు సారథ్య బాధ్యతలు షెఫాలీ చేతిలోనే ఉంటాయని అనిపిస్తోంది.



## మళ్లీ పెళ్లి చేసుకోబోతున్న హార్దిక్ పాండ్యా

**న్యూఢిల్లీ:** టీమిండియా స్టార్ ఆల్‌రౌండర్ హార్దిక్ పాండ్య మళ్లీ పెళ్లి చేసుకోబోతున్నాడు. అవును మీరు విన్నది నిజమే! అయితే పాండ్య రెండో పెళ్లి చేసుకోవడం లేదు. తన సతీమణి, సెర్బియా నటి నటాషా స్టాంకోవిచ్‌ను మరోసారి వివాహం చేసుకోబోతున్నాడు. వీరిద్దరికి ఇదివరకే పెళ్లయి ఓ కుమారుడు కూడా ఉన్న సంగతి తెలిసిందే. 2020 లాక్‌డౌన్‌లో వీరు రిజిస్టర్ మ్యారేజ్ చేసుకున్నారు. దీంతో ఆత్మీయులు, బంధుమిత్రుల సమక్షంలో సంప్రదాయబద్ధంగా మరోసారి వివాహం చేసుకోవాలని పాండ్య ఎప్పటినుంచో భావిస్తున్నాడట. ఈ క్రమంలోనే ఈ ఫిబ్రవరి 14న హార్దిక్ , నటాషా జోడీ ఘనంగా పెళ్లి చేసుకోవాలని నిర్ణయించుకున్నట్లు తెలుస్తోంది. ఈ వేడుకకు రాజస్థాన్‌లోని ఉదయ్‌పూర్ వేదిక కానుంది. ఫిబ్రవరి 13 నుంచి ఫిబ్రవరి 16 వరకు వివాహ వేడుకలు జరుగుతాయని సమాచారం. ఈ నాలుగు రోజుల్లో హల్దీ, మెహందీ, సంగీత్ వేడుకలు నిర్వహిస్తారని తెలుస్తోంది. ఈ విషయంపై హార్దిక్ నటాషా ఇంకా స్పందించలేదు. 2019 డిసెంబరు 31న దుబాయ్‌లో పాండ్య నటాషా చేతికి ఉంగరం తొడిగి వినూత్నంగా తన ప్రేమను వ్యక్తపరిచి ఎంగేజ్‌మెంట్ చేసుకున్నాడు. ఆమె కూడా పాండ్య ప్రేమను అంగీకరించింది. ఆ తర్వాత కుటుంబ సభ్యుల సమక్షంలో ఆమెను పెళ్లి చేసుకున్నాడు. 2020లో లాక్‌డౌన్‌లో తన భార్య గర్భవతి అని సోషల్ మీడియాలో పెట్టినప్పుడే అతడికి పెళ్లయిందని తెలిసింది. అదే యేడాది జులైలో పండంటి మగబిడ్డకు జన్మనిచ్చింది నటాషా. ఆ బాబుకి అగస్త్య పాండ్య అని నామకరణం చేశారు.

## భారత్, ఆసీస్ మూడో టెస్టుకు ఇండోర్ వేదిక కానుంది!

**న్యూఢిల్లీ:** బోర్డర్ గవాస్కర్ సిరీస్‌లో భాగంగా భారత్, ఆస్ట్రేలియా మధ్య మార్చి 1 నుంచి ధర్మశాలలో జరగాల్సిన మూడో టెస్టును మరో చోటుకు తరలించారు. మూడో టెస్టుకు ఇండోర్‌లోని హోల్కర్ స్టేడియం ఆతిథ్యం ఇవ్వనున్నట్లు బిసిసిఐ ఒక ప్రకటనలో తెలిపింది. ధర్మశాలలో ఔట్‌ఫీల్డ్ సిద్ధంగా లేకపోవడమే అందుకు కారణమని బిసిసిఐ ఒక ప్రకటనలో తెలిపింది. ధర్మశాలలో ఔట్‌ఫీల్డ్ సిద్ధంగా లేకపోవడమే అందుకు కారణమని బిసిసిఐ వర్గాలు తెలిపాయి. బిసిసిఐ క్యురేటర్ తపోష్ ఛటర్జీ ఇప్పటికే హిమాచల్




ప్రదేశ్ క్రికెట్ సంఘం స్టేడియం పిచ్, ఔట్‌ఫీల్డ్‌ను తనిఖీ చేసి బోర్డుకు నివేదిక అందించాడు. అయితే తొలుత ఈ మ్యాచ్‌ని విశాఖపట్నం లేదా బెంగళూరుకు తరలిస్తారని వార్తలొచ్చాయి. చివరికి ఇండోర్‌ని వేదికగా ఖరారు చేస్తూ బిసిసిఐ నిర్ణయం తీసుకుంది. ఇక సిరీస్ విషయానికొస్తే నాగ్‌పుర్‌లో జరిగిన తొలి టెస్టులో టీమిండియా ఇన్నింగ్స్ 132 పరుగుల తేడాతో విజయం సాధించింది. ఢిల్లీ వేదికగా ఫిబ్రవరి 17 నుంచి రెండో టెస్టు మ్యాచ్ ప్రారంభం కానుంది. ఈ మ్యాచ్‌లో కూడా కంగారు జట్టును కంగుతినిపించాలని టీమిండియా భావిస్తోంది. తొలి టెస్టులో ఘోర ఓటమిపాలైన ఆసీస్ ఈ మ్యాచ్‌లో గెలిచి పుంజుకోవాలని చూస్తోంది. ఇందులో భాగంగానే కొత్త స్పిన్నర్ మాట్ కుహ్నెమాన్‌ను జట్టులోకి తీసుకుంది.




# మహిళల ఐపిఎల్ వేలం

### భారీ ధర పలికిన ఆటగాళ్ల జాబితా!

ముంబయి: వుమెన్స్ ప్రీమియర్ లీగ్ అరంగేట్ర సీజన్‌కు సంబంధించిన వేలంలో మహిళా క్రికెటర్ల పంట పండింది. ఆటగాళ్లపై ఫ్రాంచైజీలు కోట్ల వర్షం కురిపించాయి. ముంబైలోని జియో కన్వెన్షన్ సెంటర్ వేదికగా జరుగుతున్న వేలంలో తమకు కావాల్సిన ఆటగాళ్ల కోసం ఫ్రాంచైజీలు ఎంతకైనా తెగిస్తున్నాయి. భారత వైస్ కెప్టెన్ స్మృతి మంధాన రూ.3 కోట్ల 40 లక్షల రూపాయలు పలుకగా, కెప్టెన్ హర్మన్‌ప్రీత్‌కౌర్ రూ.1.8 కోట్లు దక్కించుకుంది. టీమిండియా ఆల్‌రౌండర్ దీప్తిశర్మ రూ.2.6 కోట్లు పలికింది. వేలంలో ఆస్ట్రేలియా మహిళా క్రికెటర్లకు జాక్ పాట్ ధర లభిస్తోంది. బిగ్‌బాష్ లీగ్ ఆడిన అనుభవం ఉండటంతో ఆస్ట్రేలియా ఆటగాళ్ల కోసం ఫ్రాంచైజీలు ఎగబడుతున్నాయి. స్మృతి మంధానను రాయల్ చాలెంజర్స్ బెంగళూరు రూ.3.4 కోట్ల భారీ ధరకు కొనుగోలు చేసింది. ఇదే అత్యధిక ధర కాగా ఆస్ట్రేలియా ప్లేయర్ నాట్ సివర్ రూ.3.2 కోట్లకు ముంబై ఇండియన్స్ తీసుకోగా అష్లేగ్రహమ్‌ను గుజరాత్ జెయింట్స్ రూ.3.2 కోట్లకు కొనుగోలు చేసింది. దీప్తిశర్మను రూ.2.6 కోట్లకు ఉత్తరప్రదేశ్ ఫ్రాంచైజీతీసుకుంది. స్మృతి మంధానా రూ.3.4కోట్లు, నాట్ సివర్ రూ.3.2 కోట్లు అష్లే గార్డనర్ రూ.3.2 కోట్లు, దీప్తి శర్మ రూ.2.6 కోట్లు, జెమీమా రోడ్రిగ్స్ రూ.2.2 కోట్లు, షెఫాలీ వర్మ రూ.2 కోట్లు, బెత్ మూనీ రూ.2 కోట్లు, హర్మన్‌ప్రీత్ కౌర్ రూ.1.8 కోట్లు, ఎక్లెస్టోన్ రూ.1.8 కోట్లు, తహిళా మెక్‌గ్రాత్ రూ.1.4 కోట్లు, రేణుకసింగ్ రూ.1.5 కోట్లు, ఎల్లిస్ పెర్రీ రూ.1.7 కోట్లు.

# టీమిండియా కెప్టెన్లు ఇద్దరూ ముంబై దగ్గరే!




**ముంబయి:** ఐపిఎల్‌లో ముంబై ఇండియన్స్ జట్టుకు అరుదైన ఘనత ఉంది. పురుషుల ఐపిఎల్‌లో ఎక్కువ సార్లు ట్రోఫీ నెగ్గిన జట్టు ఇదే. ఇప్పుడు మహిళల ఐపిఎల్‌లో కూడా ఇలాంటి ఫీట్ సాధించేందుకు ముంబై సిద్ధమైంది. అందుకే మహిళల ఐపిఎల్ వేలంలో మంచి ఆటగాళ్లను టార్గెట్ చేసి కొనుగోలు చేసింది. ఈ క్రమంలోనే భారత మహిళల జట్టు సారథి హర్మన్‌ప్రీత్‌కౌర్‌ను ముంబై ఇండియన్స్ జట్టు కొనుగోలు చేసింది. 50 లక్షల బేస్ ప్రైజ్‌తో ఉన్న ఆమెను ముంబై జట్టు 1.8 కోట్ల రూపాయలు చెల్లించి తమ జట్టుతో కలుపుకుంది. ముంబై ఇండియన్స్ పురుషుల జట్టులో ప్రస్తుత టీమిండియా సారథి రోహిత్ శర్మ ఉన్న సంగతి తెలిసిందే. అతనే ముంబైకి ఎన్నో విజయాలు అందించాడు. అతని సారథ్యంలో ఈ జట్టు ఎన్నో ట్రోఫీలు కూడా ఖాతాలో వేసుకుంది. ఇప్పుడు అదే ఫీట్‌ను మహిళల జట్టుతో కూడా సాధించాలని ముంబై ఫ్రాంచైజీ ఉవ్విళ్లూరుతోంది. కానీ ఇలా ఐపిఎల్ ట్రోఫీ నెగ్గాలంటే మంచి కెప్టెన్ అవసరం చాలా ఉంటుంది. అందుకే వేలంలో టీమిండియా సారథి హర్మన్‌ప్రీత్‌కౌర్ కోసం గట్టిగా పోటీ పడి ఎట్టకేలకు తమ సొంతం చేసుకుంది. హర్మన్‌ప్రీత్‌తో పాటు ఇంగ్లండ్ మహిళల జట్టు స్టార్ ఆల్‌రౌండర్ నటాలీ సివర్‌ను కూడా ముంబై కొనేసింది. ఆమె కూడా 50లక్షల బేస్ ధరతో తన పేరు నమోదు చేసుకోగా నటాలీ కోసం ముంబై జట్టు రూ.3.2 కోట్లు ఖర్చు పెట్టడం గమనార్హం. వీళ్లతో పాటు రాయల్‌ఛాలెంజర్స్ బెంగళూరు, గుజరాత్ జెయంట్స్, యూపి వారియర్జ్,ఢిల్లీ క్యాపిటల్స్ కూడా వేలంలో హుషారుగా పాల్గొన్నాయి. కీలకమైన ఆటగాళ్ల కోసం ఈ ఫ్రాంచైజీలు గట్టిగా పోటీ పడ్డాయి. మహిళల ఐపిఎల్‌కోసం 1525 మంది క్రీడాకారిణులు తమ పేర్లు నమోదు చేసుకున్నారు. అయితే వీరిలో 409 మంది మాత్రమే మహిళల ఐపిఎల్ వేలంలో పాల్గొంటున్నారు. వీరిలో 246 మంది భారతీయ ప్లేయర్లు కాగా 163 మంది విదేశీ క్రీడాకారిణులు.

ఫారెన్ ప్లేయర్లలో 8 మంది అసోసియేట్ దేశాలకు చెందిన వారు. అలాగే వేలంలోని ప్లేయర్లలో తమ తమ దేశాల తరఫున అంతర్జాతీయ మ్యాచులు ఆడిన క్యాప్డ్ ప్లేయర్లు 202 మంది. మిగతా వారిలో 199 మంది అంతర్జాతీయ అరంగేట్రం ఇంకా చెయ్యలేదు. మహిళల ఐపిఎల్‌లో మొత్తం అయిదు జట్లు ఉన్నాయి. టైటిల్ కోసం ఇవే పోటీపడతాయి. ఈ అయిదుజట్ల వద్ద మొత్తం 90 స్లాట్స్ ఉన్నాయి. వీటిలో 30 స్లాట్లు విదేశీ ప్లేయర్లకు కేటాయించారు.

## పైలట్ల జీతాలు పెంచనున్న ఇండిగో !

**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 13:** దేశంలో విమాన ప్రయాణాలు కొవిడ్ పూర్వస్థాయికి చేరుకున్నాయి. విమానయాన సంస్థల ఆర్థిక పరిస్థితి క్రమంగా మెరుగుపడుతోంది. ఈ నేపథ్యంలో ఉద్యోగులకు ఇచ్చే ప్రోత్సాహకాలకు క్రమంగా కంపెనీలు పునరుద్ధరిస్తున్నాయి. తాజాగా ఇండిగో ద్వారా తెలియజేసింది. కరోనా సంక్షోభ సమయంలో విమాన యాన సంస్థలన్నీ తీవ్ర ఆర్థిక ఇబ్బందుల్లో కూరుకుపోయిన విషయం విదితమే. దీంతో ఉద్యోగులకు ఇచ్చే అన్ని రకాల ప్రోత్సాహకాలను ఉపసంహరించుకున్నాయి. వేతనాల్లోనూ కోత విధించాయి. తాజాగా కార్యకలాపాలు కరోనా పూర్వస్థాయికి చేరుకున్న నేపథ్యంలో కంపెనీలు తిరిగి పాత వేతన పద్ధతులను పునరుద్ధరిస్తున్నాయి. తాజాగా ఎటిఆర్ విమానాలను నడిపే పైలట్ల వేతనాలను కూడా పెంచే యోచనలో ఉన్నట్లు ఇండిగో ఫ్లైట్ ఆపరేషన్స్ విభాగ ఉపాధ్యక్షుడు ఆశీమ్ మిత్ర తెలిపారు. దీనికి సంబంధించిన ప్రకటన త్వరలో ఉంటుందని పేర్కొన్నారు. సాధారణంగా ఎయిర్‌బస్ పైలట్లతో పోలిస్తే ఎటిఆర్ విమానాల పైలట్లకు వేతనాలు తక్కువగా ఉంటాయి. మరోవైపు ఇండిగో నవంబరులోనే తమ పైలట్ల వేతనాలను కరోనా పూర్వస్థాయికి పెంచింది. డిసెంబరుతో ముగిసిన మూడో త్రైమాసికంలో ఇండిగో రూ.1,422 కోట్ల నికర లాభాలను నమోదు చేసింది. ఆదాయం 60.7 శాతం పెరిగి రూ.14,933 కోట్లకు చేరింది. అంతకుముందు వరసగా మూడు త్రైమాసికాల్లో కంపెనీ నష్టాలు చవిచూసింది.




తమ పైలట్ల వేతనాల్లో వార్షిక పెంపు ప్రక్రియను పునరుద్ధరించనున్నట్లు ప్రకటించింది. ఏప్రిల్ నుంచి దీన్ని అమల్లోకి తీసుకురానున్నట్లు ఉద్యోగులకు ఇ-మెయిల్

# మరిన్ని షేర్లు తాకట్టు పెట్టిన అదానీ

**ముంబై, ఫిబ్రవరి 13:** రోజురోజుకూ తన కంపెనీ షేర్ల విలువ తగ్గిపోవడం అదానీ గ్రూప్ కంపెనీలకు పెద్ద తలనొప్పిగా మారింది. ఈ క్రమంలో గ్రూప్‌కు చెందిన మూడు కంపెనీల షేర్లు అదనంగా తాకట్టుపెట్టాలని నిర్ణయించింది. షేర్లను తాకట్టు పెట్టి అదానీ గ్రూప్ ప్రభుత్వ రంగ బ్యాంకింగ్ దిగ్గజం ఎస్‌బిఐ వద్ద లోన్ పొందింది. అయితే ప్రస్తుతం మార్కెట్లో కంపెనీ షేర్ల పతనం కారణంగా అదానీ పోర్ట్స్, అదానీ ట్రాన్స్‌మిషన్, అదానీ గ్రీన్ ఎనర్జీ కంపెనీల షేర్లను అదనంగా ఎస్‌బిఐకి తాకట్టు పెట్టాయి. హిండెన్‌బర్గ్ వివాదం కారణంగా దాదాపు 120 బిలియన్ డాలర్లు అదానీ గ్రూప్ కంపెనీలు నష్టపోయాయి. దీంతో తరిగిన విలువకు సమానమైన షేర్లను తనఖా పెట్టాల్సి వచ్చినట్లు తెలుస్తోంది. అదానీ గ్రూప్ మూడు కంపెనీల షేర్లను ఎస్‌బిఐ క్యాప్ ట్రస్టీ కంపెనీకి తాకట్టు పెట్టింది. అదానీ గ్రూప్ ఇప్పటి వరకు తన షేర్లలో ఒక శాతం ఎస్‌బిఐక్యాప్ తాకట్టుపెట్టింది. దీని కింద 75 లక్షలకు పైగా ఎపిసెజ్ షేర్లు తనఖాలో ఉన్నాయి. అలాగే అదానీ గ్రీన్ కంపెనీకి చెందిన మొత్తం 1.06శాతం షేర్లను 60లక్షల అదనపు షేర్లలో తాకట్టు పెట్టింది. స్టాక్ ఎక్స్ఛేంజ్ ఫైలింగ్ ప్రకారం అదానీ ట్రాన్స్‌మిషన్‌లోని మొత్తం 0.55 శాతం షేర్లతో పాటు 1.3 లక్షల అదనపు షేర్లు తాకట్టు పెట్టబడ్డాయి. ఆస్ట్రేలియాలోని అదానీ గ్రూప్ కార్మైకేల్ కోల్ మైనింగ్ ప్రాజెక్ట్ కోసం ఎస్‌బిఐ అందించిన చెల్లింపులకు హామీగా ఎస్‌బిఐ మరొక బ్యాంకుకు జారీచేసిన 300 మిలియన్ డాలర్ల క్రెడిట్ లెటర్‌లో భాగంగా అదానీ గ్రూప్ అదనపు హామీగా సోమవారం మూడు కంపెనీల షేర్లను



తాకట్టు పెట్టినట్లు ఎస్‌బిఐ ఒక ప్రకటన విడుదల చేసింది. ఏదైనా మార్క్-టు-మార్కెట్ నష్టాల ఖాతాలో టాప్ అప్ చేయాల్సిన అవసరం ఉందో లేదో అంచనా వేయడానికి ప్రతి నెలాఖరులో కొలేటరల్ సమీక్షించబడుతుందని బ్యాంకు వెల్లడించింది. షేర్ల పతనం కారణంగా ఏర్పడిన నష్టాల తర్వాత అదానీ గ్రూప్ తాజాగా తన ఆదాయ వృద్ధి లక్ష్యాన్ని 40 శాతం నుంచి దాదాపు సగానికి తగ్గించుకుంది. ఇప్పటి వరకు అదానీ గ్రూప్ మార్కెట్ క్యాప్ సుమారు 117 బిలియన్ డాలర్ల మేర తగ్గడంతో ఈ నిర్ణయం తీసుకుంది. ఆదాయ లక్ష్యం 15-20 మధ్య ఉండవచ్చని కంపెనీ భావిస్తోంది. ఇటీవల గౌతమ్ అదానీ కంపెనీ షేర్లను తాకట్టు నుంచి విడిపించనున్నట్లు వెల్లడించారు. అయితే పరిస్థితులు పూర్తి వ్యతిరేకంగా ఉన్నందున సోమవారం ఎస్‌బిఐకి మరిన్ని షేర్లను కంపెనీ తాకట్టుగా ఇవ్వాల్సి వచ్చింది.


## బ్యాంకు లాకర్‌లో దాచుకున్న డబ్బుకు చెదలు

**జైపూర్, ఫిబ్రవరి 13:** రాజస్థాన్, ఉదయ్‌పూర్‌లోని పంజాబ్ నేషనల్ బ్యాంకులో ఇటీవల ఊహించని ఘటన చోటు చేసుకుంది. బ్యాంకు లాకర్‌లో దాచిన డబ్బుకు చెదలు పట్టడంతో ఓ కస్టమర్ దిమ్మెరపోయారు. కాలాజీ గోరాజీలోని పిఎన్‌బి బ్రాంచ్‌లో సునిత మెహతా అనే మహిళ సుమారు రూ.2 లక్షలు దాచుకున్నారు. ఇటీవల ఓ రోజు ఆమె లాకర్‌లోని డబ్బును ఇంటికి తెచ్చుకున్నారు. తీరా డబ్బు ప్యాకెట్‌ను తెరచి చూస్తే కొన్ని కరెన్సీ నోట్లు పొడిపొడిగా అయిపోయి కనిపించాయి. చెదలు పట్టడంతో నోట్లు నాశనమయ్యాయని గుర్తించిన ఆమెకు నోట మాట రాలేదు. రూ.15 వేల విలువ గల చిన్న నోట్లన్నీ పూర్తి స్థాయిలో నాశనమవగా, రూ.500 నోట్లు పాక్షికంగా దెబ్బతిన్నాయి. ఈ క్రమంలో బ్యాంకుకు వెళ్లిన ఆమె సిబ్బందిపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. తక్షణం తన డబ్బు వాపస్ చేయాలని డిమాండ్ చేశారు. ఈ మేరకు బ్యాంకు మేనేజరుకు లిఖిత పూర్వకంగా ఫిర్యాదు చేశారు. దీంతో బాధితురాలు నష్టపోయిన మొత్తాన్ని బ్యాంకు అప్పటికప్పుడు తిరిగిచ్చేసింది. స్థానిక కథనాల ప్రకారం, బ్యాంకు అధికారులు కూడా ఈ పరిణామంతో షాకైపోయారు. లాకర్‌లో దాచిన కరెన్సీ నోట్లలో చాలామటుకు చెదలుపట్టి నిరుపయోగంగా మారినట్లు గుర్తించి నివ్వెరపోయారు. స్థానికంగా ఈ వార్త కలకలం రేపడంతో కస్టమర్లు బ్యాంకుకు పోటెత్తారు. సిబ్బందిపై ఆగ్రహం వ్యక్తం చేశారు. చెదలు నివారణ కోసం బ్యాంకు పటిష్ట చర్యలు తీసుకోలేదని ఆరోపించారు.



## నష్టాల్లో ముగిసిన స్టాక్ మార్కెట్లు

**ముంబై, ఫిబ్రవరి 13:** దేశీయ స్టాక్ మార్కెట్లు సోమవారం నష్టాల్లో ముగిసాయి. ఉదయం ఫ్లాట్‌గా ప్రారంభమైన సూచీలు కాసేపటికే నష్టాల్లోకి జారుకున్నాయి. రోజంతా అదే ధోరణిలో కొనసాగాయి. అంతర్జాతీయ మార్కెట్లలోని ప్రతికూల సంకేతాలు సూచీలను కలవరపర్చాయి. దీనికి దిగ్గజ కంపెనీల షేర్ల పతనం కూడా తోడైంది. చివరికి సెన్సెక్స్ 250.86 పాయింట్లు క్షీణించి 60,431.84 పాయింట్ల వద్ద నిలిచింది. నిఫ్టీ కూడా 85.60 పాయింట్లు దిగజారి 17,770.90 పాయింట్ల వద్ద స్థిరపడింది. టైటాన్ కంపెనీ, ఎల్‌అండ్‌టి, ఎన్‌టిపిసి, పవర్‌గ్రిడ్ కార్పొరేషన్, ఐటిసి, హెచ్‌డిఎఫ్‌సి, హెచ్‌డిఎఫ్‌సి బ్యాంకు, కోటాక్ మహీంద్రా బ్యాంకు, హెచ్‌సిఎల్ టెక్నాలజీ వంటి షేర్లు లాభాల్లో ముగిసాయి. ఎస్‌బిఐ, ఇన్ఫోసిస్, టిసిఎస్, బజాజ్ ఫైనాన్స్, టెక్ మహీంద్రా, విప్రో, యాక్సిస్ బ్యాంకు, బజాజ్ ఫిన్‌సర్వ్, టాటా మోటార్స్, మహీంద్రా అండ్ మహీంద్రా వంటి షేర్లు క్షీణించాయి. మూడో త్రైమాసికంలో బిహెచ్‌ఇఎల్ ఫలితాలు అంచనాలను అందుకోలేకపోయాయి. దీంతో ఈ సంస్థ షేరు సోమవారం 4.97 శాతం పతనమై రూ.71.65 వద్ద నిలిచింది. అదే విధంగా అదానీ గ్రూప్ కంపెనీల షేర్లు కూడా నష్టాల్లోనే కొనసాగాయి. సిటి యూనియన్ బ్యాంకు షేరు 15.34 శాతం దిగజారి 135.50 రూపాయల వద్ద నిలిచింది.



## విస్కీ దిగుమతుల్లో ఫ్రాన్స్‌ను దాటేసిన భారత్!

**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 13:** ఖరీదైన ఫారిన్ మద్యం స్కాచ్ విస్కీ దిగుమతుల్లో భారత్ ఫ్రాన్స్‌ను అధిగమించింది. 2021తో పోలిస్తే 2022లో ఈ విస్కీ దిగుమతులు ఏకంగా 60 శాతం పెరిగాయి. స్కాట్‌ల్యాండ్‌కు చెందిన స్కాచ్ విస్కీ అసోసియేషన్ లెక్కల ప్రకారం, భారత్ 2021లో 205 మిలియన్ల 70సిఎల్ బాటిళ్ల విస్కీని దిగుమతి చేసుకుంటే 2022లో 219 మిలియన్ల బాటిళ్లను దిగుమతి చేసుకుంది. ఈ లెక్కన భారత్ స్కాచ్ మార్కెట్ పదేళ్లలో 200 శాతం వృద్ధి చెందింది. మరోవైపు రెండంకెల వృద్ధి ఉన్నప్పటికీ, ఇండియన్ విస్కీ మార్కెట్‌లో స్కాచ్ విస్కీ వాటా కేవలం రెండు శాతమే. యూకే-భారత్ స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందం కారణంగా భారత్ తమ మార్కెట్‌ను మరింత విస్తరించుకునేందుకు స్కాట్‌ల్యాండ్ విస్కీ కంపెనీలకు వీలు కలిగిందని స్కాచ్ విస్కీ అసోసియేషన్ పేర్కొంది. రానున్న ఐదేళ్లలో ఒక బిలియన్ బ్రిటిష్ పౌండ్ల మేర వృద్ధి ఉంటుందని అభిప్రాయపడింది. 2021లో భారత్‌కు స్కాచ్ ఎగుమతుల విలువ 282 మిలియన్ బ్రిటిష్ పౌండ్లు. తైవాన్, సింగపూర్, ఫ్రాన్స్‌ల తర్వాత ఇది అయిదో స్థానం. 2022 లోనూ యూరోపియన్ యూనియన్‌ను ఆసియా పసిఫిక్ రీజియన్ అధిగమించి అతిపెద్ద ప్రాంతీయ మార్కెట్‌గా అవతరించింది. కోవిడ్ అనంతరం భారత్ సహా తైవాన్, సింగపూర్, చైనాలకు స్కాచ్ ఎగుమతుల్లో రెండంకెల వృద్ధి నమోదైంది.



# వాణిజ్యం

## నిస్సాన్, రెనాల్ట్ రూ.5,300 కోట్ల పెట్టుబడులు

**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 13:** ప్రముఖ వాహన తయారీ సంస్థలైన నిస్సాన్, రెనాల్ట్ తమ భాగస్వామ్యాన్ని పునరుద్ధరించిన తర్వాత సంయుక్త వ్యాపార వ్యూహాలను సోమవారం ప్రకటించాయి. అందులో భాగంగా ఇరు కంపెనీలు ఉత్పత్తి, ఆర్‌అండ్‌డి కార్యకలాపాలను పెంచడం, ఎలక్ట్రిక్ వాహనాలు, కార్బన్ న్యూట్రల్ తయారీకి మారడం వంటి లక్ష్యాలను నిర్దేశించాయి. వీటికోసం ఇరు కంపెనీలు సుమారు రూ.5,300 కోట్ల పెట్టుబడులు పెడతామని చెప్పాయి. చెన్నైలోని ప్లాంట్ నుంచి రెండు పూర్తి ఈవీలతో పాటు కొత్త వాహనాల తయారీ కోసం ఈ నిధులను వినియోగించనున్నట్లు తెలిపాయి. దీని ద్వారా చెన్నైలోని రెనాల్ట్ నిస్సాన్ టెక్నాలజీ అండ్ బిజినెస్ సెంటర్‌లో పెట్టుబడులతో కొత్త 2వేల మందికి ఉద్యోగ అవకాశాలు లభించనున్నాయి.




ఇరు కంపెనీలు మూడు మోడళ్ల చొప్పున దేశీయంగా తయారీ చేయనున్నాయి. అందులో నాలుగు ఎస్‌యువి మోడళ్లు, రెండు ఎలక్ట్రిక్ కార్లు ఉంటాయి. ఈ మోడళ్లను భారత వినియోగదారుల అభిరుచులకు అనుగుణంగా తయారు చేయడమే కాకుండా ఇక్కడి నుంచి విదేశాలకు ఎగుమతి చేసే లక్ష్యంలో భాగంగా రూపొందిస్తామని కంపెనీలు పేర్కొన్నాయి. అంతేకాకుండా చెన్నైలోని తమ ప్లాంట్ 2045 నాటికి కార్బన్ న్యూట్రల్‌గా మారుతుందని, ఇప్పటి నుంచి ప్లాంటులో ఇంధన వినియోగాన్ని 50 శాతం తగ్గిస్తూ, 100 శాతం పునరుత్పాదకతకు మారేందుకు చర్యలు తీసుకోనున్నట్లు కంపెనీలు హామీఇచ్చాయి. ఇప్పటికే ఈ ప్లాంటులో 50 శాతానికిపైగా విద్యుత్ సౌర, బయోమాస్, విండ్ రూపాల్లో వినియోగిస్తున్నారు. కాగా ఇటీవల ఇరు కంపెనీల భాగస్వామ్యాన్ని సమతుల్యం చేసేందుకు నిస్సాన్‌లో రెనాల్ట్ తన వాటాను 15 శాతానికి తగ్గించుకోనున్నట్లు ప్రకటించిన విషయం విదితమే.

Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 396, Lower Tankbund, Hyderabad - 500 080 Phone : 2764 4999. Fax: 040-27642512, RNI No. 62142/95, Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act. Regd.: No.HSD/337/21-22 Air Surcharge: Delhi : 40 Ps.